RNI No. APTEL/2003/12253 Reffered Journal & Peer Reviewed Journals

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 22 Issue No. 11 Monthly November 2025 ISSN No. 2456-4702 Rs. : 15/-



'నవ్య మానవతావాది'

## త్రిపురనేని గోపీచంద్

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(SPECIAL MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **నవంబర్ - 2025** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

*Founder :*
Kolla Sri Krishnarao (Late)

*E-mail :*
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 22 - Issue. 11 - November 2025 - Reffered Journal & Peer Reviewed Journals - Rs. : 15/-**
**| ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253 |**



## EDITORIAL BOARD

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

## ADVISORY COMMITTEE

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Former Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** (Rtd.) M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD, Dept. of Telugu
Sri A.S.N.M. Govt. Degree College,
Palakollu, West Godavari Dist., A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

## ASSOCIATE EDITORS

1. **Prof. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHU BABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. CHINTHAM PRAVEEN KUMAR**
HOD, Dept of Telugu
University Arts & Science College (UASC),
Kakatiya University Subedari - 506001
Hanumakonda,Warangal, Telangna.

7. **Prof. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Prof. N. Eswar Reddy,** M.A., PhD.
Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu
Central University, Gachibowli, Hyderabad,
Telangana.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Associate Professor, Dept. of Telugu
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11 Brodipet, Guntur - 522 002,
Andhra Pradesh. Cell : 7386529274, 7989781963, E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# 'నవ్య మానవతావాది' త్రిపురనేని గోపీచంద్

(జననం : 08 సెప్టెంబర్ 1910 - మరణం : నవంబర్ 1962)

త్రిపురనేని గోపీచంద్ తెలుగు సాహితీ వేత్త, రచయిత,హేతువాది, మన వైజ్ఞానిక సాహితీ వేత్త, తెలుగు సినీ దర్శకుడు మరియు సంపూర్ణ మానతావాది.

గోపీచంద్ 1910 సెప్టెంబర్ 8న కృష్ణా జిల్లా అంగులూరు గ్రామంలో త్రిపురనేని రామస్వామి చౌదరి, పున్నాంబలకు జన్మించాడు. తండ్రి కవి రాజు త్రిపురనేని రామస్వామి చౌదరి గొప్ప సాహితీవేత్త మరియు సంఘ సంస్కర్త. వీరికి కొమ్మ నారయ్య గారి పుత్రిక శకుంతలాదేవితో వివాహం జరిగింది. ఆ తరువాత మద్రాసులో లా డిగ్రీ చదివాడు. కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ పెట్టి ఆ వృత్తిలో ఇమడలేకపోయాడు. వీరి అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా ఆరుగురు సంతానం. ముగ్గురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు వీరిలో ఆఖరి కుమారుడు త్రిపురనేని సాయిచంద్ సినీ నటుడు మరియు దర్శకుడు.

త్రిపురనేని గోపీచంద్ రచనలు మానవతా విలువల మధ్య పోరాటం ముఖ్యంగా చెప్పుకోదగినవి. ఇతని మీద తన తండ్రి త్రిపురనేని రామస్వామి చౌదరి ప్రభావం ఉందని చెప్పవచ్చు. వీరి రచనలలో మార్క్సిస్ట్ భావజాలం చాలా కనిపిస్తుంది. వీరు ప్రారంభంలో కథా సాహిత్యం పైన తర్వాత నవలా సాహిత్యంపై దృష్టి సారించాడు. వీరి రచనలలో "అసమర్థుని జీవన యాత్ర", "పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా" గొప్ప పేరు గాంచిన నవలలు. అసమర్థుని జీవన యాత్ర తెలుగులో మొదట వైజ్ఞానిక నవల. 1963 లో పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

గోపీచంద్ జీవితంలో ఎన్నో ఘర్షణలను అనుభవించాడు. తత్వంతో ధాగుడు మూతలు ఆడుకున్నాడు. కాబట్టి సమస్యలను ఎదుర్కొనే తత్వం అలవర్చుకున్నాడు. కాబట్టి అతను ఒక తత్వవేత్తగా నిలదొక్కుకోవడానికి కారణమైంది. ఫలితంగా అతని జీవిత చలరేగిన ఘర్షణలు అతని రచనలలో మనకు కనిపిస్తుంది. గోపీచంద్ రచనలలో సామ్యవాద భావాలతో పాటు, ఏం ఏన్ రాయ్ నవ్య మానవతా వాదం కనిపిస్తుంది. రాడికల్ డెమోక్రటిక్ పార్టీ కార్యదర్శిగా నవ్య మానవ వాదాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. కావున గోపీచంద్ రచనలలో మానవ సంబంధాలు స్పష్టంగా కనిపిస్తాయి. మానవ సంబంధాలు గురించి గోపీచంద్ ఈ విధంగా ప్రస్తావించారు "మానవులు జీవనదులు లాగా ఉండాలి కానీ, చైతన్యం లేని చెట్లు పర్వతాల లాగా ఉండకూడదు". మానవ జీవితం ఒక చైతన్య స్రవంతి ఎన్నో మలుపులు తిరుగుతుంది. అలాగే మనం కూడా నిరంతరం అన్వేషణలో ఉండాలి. అప్పుడే మనకు సత్యం అంటే ఏమిటో తెలుస్తుంది. నిన్న మనం సత్యం అని నమ్మింది ఈ రోజు సత్యం

కాకపోవచ్చు. కాబట్టి దాన్ని వెంటనే వదిలి మళ్లీ సత్య అన్వేషకుడిలా ప్రయాణం కొనసాగించాలి అని నమ్మాడు ఇదే విషయాన్ని జిడ్డు కృష్ణమూర్తి,చలం కూడా చెప్పారు. జీవితాంతం నిత్యా అన్వేషణ.

భారత ప్రభుత్వం 2011 సెప్టెంబర్ 8న గోపీచంద్ జయంతి సందర్భంగా అతని తపాలా బిళ్ళ విడుదల చేసింది. అంతకుముందే 1987వ సంవత్సరంలో జరిగిన కవిరాజు త్రిపురనేని జయంతి వేడుకలలో త్రిపురనేని రామస్వామి చౌదరి స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. తెలుగు వారిలో తండ్రి కొడుకులు ఇద్దరికీ తపాలా బిళ్ళను విడుదల చేసిన అరుదైన గౌరవం త్రిపురనేని గోపీచంద్‌కి దక్కుతుంది. ఈ గొప్ప మానవతావాది, ప్రముఖ ప్రజ్ఞాశాలి 1962 నవంబర్ 2 అనగా 52 సంవత్సరాలు వయసులో గోపీచంద్ గుండె గుండెపోటుతో ఆకస్మికంగా మరణించాడు. త్రిపురనేని గోపీచంద్ తెలుగు వారి హృదయాలను శాశ్వతం స్థానం దక్కించుకున్నాడు.

\- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | మధ్యయుగాంధ్ర దేశ చరిత్రలో నతవాడి-చారిత్రక పరిశీలన | - డా॥. ముసుగు శ్రీనివాసరావు | 9 |
| 2. | తెలంగాణ ప్రాంత భాషాసాహిత్యాల విశిష్టత - ఆంధ్ర కవి పండితుల దృష్టి | - డా॥. కోయి కోటేశ్వరరావు | 16 |
| 3. | దండోర సాహిత్యం - పరిశీలన | - డా॥. పుల్ల కుమారస్వామి | 21 |
| 4. | ఆదర్శ వ్యక్తిత్వానికి ప్రతీక ప్రవరాఖ్యుడు | - డా॥. మెండా దేవానంద్ కుమార్ | 24 |
| 5. | మహాభారతానికి మణిహారాలుగా ఉపాఖ్యానాలు - వ్యక్తిత్వ వికాస నిర్మాణ ప్రతీకలు | - డా॥. రేచర్ల శ్రీలక్ష్మి | 28 |
| 6. | సూర్యా ధనుంజయ్ కథల్లో బంజారా బాల్య జీవన చిత్రణ | - డా॥. యడవల్లి సైదులు | 35 |
| 7. | అంబటి నారాయణ కవిత్వం - 'మోత' - వ్యక్తిత్వ విత్రణ | - ఆరె రాజు | 39 |
| 8. | ఆధునిక సాహిత్య వైతాళికుడు - గురజాడ | - డా॥. డకర వెంకటరమణ<br>- డా॥. మొండి స్వామి | 43 |
| 9. | అచ్చ తెలుగు రామాయణంలో భాషా విశేషాలు పరిశీలన | - రాజు మోరె | 47 |
| 10. | నెల్లూరు జిల్లా కథలు - వృద్ధ మహిళల వెతలు | - రాయ అరుంధతీరాయ్<br>- ఆచార్య మూలే విజయలక్ష్మి<br>- డా॥. డి. యువశ్రీ | 52 |
| 11. | అన్నవరం దేవేందర్ కవిత్వం - శిల్ప సౌందర్యం | - కాపర్తి స్వరాజ్యం | 56 |
| 12. | రాయలసీమ చారిత్రక నాటకాలు - మహనీయులు | - ఎం. గాయత్రీదేవి | 61 |
| 13. | అట్టాడ అప్పల్నాయుడు సాహిత్యం - గిరిజన జీవితం | - మునకాల ధనలక్ష్మి<br>- ఆచార్య కొలకలూరి మధుజ్యోతి | 65 |
| 14. | "పి.వి.ఆర్. శివకుమార్ కథలు - మధ్యతరగతి మనస్తత్వ చిత్రణ" | - కట్టా సత్య హరీష్<br>- ఆచార్య జర్రా అప్పారావు | 71 |
| 15. | కర్నూలు జిల్లా కథలు (2000 - 2020) - ప్రాంతీయ సామాజిక జనజీవన విశ్లేషణ | - కె. వెంకట స్వామి<br>- డా॥. పి. కుమారి నీరజ | 76 |
| 16. | బీ.సీ.వాద కవిత్వం - ఒక పరిచయం | - చీరబోయిన తిరుపతి<br>- డా॥. చిత్ర రాజుగౌడ్ | 86 |
| 17. | "నాకు నచ్చిన నా కథ (కథా సంకలనాలు 1, 2) మానవ సంబంధాల ప్రాముఖ్యత" | - బళ్ళ లక్ష్మణ కుమార్<br>- ఆచార్య జర్రా అప్పారావు | 91 |

18. రావి నూతల ప్రేమ కిషోర్ హైకూలు - సామాజిక స్పృహ - చెరుకూరి వేణు 99
- ఆచార్య ఎస్. చిన్న రెడ్డయ్య

19. బోయి భీమన్న కవితా లక్ష్యం-పీడిత ప్రజల అభ్యుదయం - బానోత్ అనిల్ కుమార్ 103

20. పాకాల యశోదరెడ్డి కథల్లో సాంస్కృతికాంశాల విశ్లేషణ - దండెం రాజశేఖర్ 107

21. తెలుగులో అభ్యుదయ కవిత్వం - ఆవిర్భావ వికాసాలు - ధర్మకారి అశోక్‌బాబు 112

22. కొలకలూరి ఇనాక్ నవలలు - శిల్పసమాలోచన - జి. రమేష్ బాబు 117

23. మద్దూరి నగేష్ బాబు దళిత కవిత్వం - 'మీరేవుట్లు' - జి. గిరిప్రసాద్ 121

24. డాక్టర్ మన్నవ భాస్కర నాయుడు గారి శతక సాహిత్యం - విలక్షణత - ఎరికంబట్టు రాజేష్ 126

25. ఆదివాసి జీవనం - సమస్యలు - పరిష్కార మార్గాలు - కొప్పిశెట్టి కుశరాజు 129
- ఆచార్య జర్రా అప్పారావు

26. కర్నూలు జిల్లా క్షేత్ర స్థల పురాణాల ఐతిహ్యాలు - కె. రంగనాయకులు 134
- ఆచార్య ఎం. రామనాథం నాయుడు

27. దేవులపల్లి కృష్ణశాస్త్రి - సాహిత్య సౌందర్య అనుశీలనం - పెందోట వీణ 139

28. చిత్తూరు జిల్లా కళలు - సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబాలు - యస్. రాజేంద్రుడు 143

29. నందమూరి తారక రామారావు సాంఘిక పాత్రలు - ఒక పరిచయం - టి. కరుణాకర్ 147

30. Culture of Banjara Wome : A case study - Gugulothu Lalitha 151

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# మధ్యయుగాంధ్ర దేశ చరిత్రలో నతవాడి – చారిత్రక పరిశీలన



– డా॥. ముసుగు శ్రీనివాసరావు
పీఠాధిపతి (ఐ/సి), చరిత్ర సంస్కృతి పురావస్తు శాస్త్ర పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీశైల ప్రాంగణం.

మధ్యయుగ ఆంధ్రదేశ చరిత్రలో సామంతరాజులకు ఒక ప్రత్యేక స్థానం గలదు. ఇట్టి సామంత రాజవంశాలలో నెల్లూరు, పొత్తపి, కొణిదెనలలో తెలుగు చోడులు, చందోలు, నాదెండ్లలలో దుర్జయులు, నతవాడి మరియు విజయవాటికలందు చాగిరాజులు, పల్నాడు, కోనసీమలందు హైహయలు మరియు కొండపడమట దేశమందు కమ్మ నాయకులు మొదలగువారు తీరాంధ్ర లోని మాండలిక రాజ్యాలలో ముఖ్యమైనవారు[1]. వీరు కాకతీయులకు, పశ్చిమ చాళుక్యులకు సామంత రాజులైనప్పటికీ, వారి వారి ప్రాంతాలందు పరిపాలనా వ్యవహారాలలో ఎవరికి వారే స్వతంత్రులుగా నిర్ణయాలు గైకొని పరిపాలన కొనసాగించారు. ఈ మాండలిక రాజులు స్వతంత్రించుకుని వ్యవహరించుట వల్లనే ఈ యుగము ఆంధ్రదేశ చరిత్రలో "మాండలిక యుగం"గా పిలువ బడినది.

క్రీ.శ. 1070 సంవత్సరం నుండి క్రీ.శ. 1477వ సంవత్సరం వరకు నతవాడి, విజయవాడ విషయములను దుర్జయవంశజులైన త్యాగి (చాగి) రాజులు గుడిమెట్టను కేంద్రంగా చేసుకుని పాలించారు. వీరు తమ పాలనా కాలంలో కాకతీయులతోను, కొండపడమటి వారితోను వివాహ సంబంధాలను ఏర్పరచుకుని దౌత్య సంబంధాలను కలిగి ఉన్నారు. వీరు తమ సొంత నాణెముపై రాజముద్రను కూడా ముద్రించుకొనిరి. వీరి మూల పురుషుడు దుర్జయుడు. కాగా, చారిత్రకంగా ఈ వంశ పాలకుడు ముప్ప భూపాలుడు. ముప్ప భూపాలుడే నతవాడి రాజధాని నరమైన గుడిమెట్ట నగరాన్ని నిర్మించెను. గుడిమెట్ట యన్.టి.ఆర్. జిల్లాలోని నందిగామకు 16 కి.మీ.దూరంలో ఉన్న గ్రామం. ముప్పభూపాలుని అనంతరం అతని కుమారుడైన మొదటి ధోరభూపాలుడు క్రీ.శ. 1118వ సంవత్సరంలో రాజ్యమునకు వచ్చెను. ఇతని పెద్ద కుమారుడైన మొదటి పోతరాజు (పోత-1) క్రీ.శ. 1161వ సంవత్సరం నుండి క్రీ.శ. 1182 వ సంవత్సరం వరకు పాలించెను. ఇతడు గొప్ప యుద్ధవీరుడేగాక, చక్కని పాలనాధ్యక్షుడుగా కీర్తింపబడెను. ఇతని తరువాత రెండవ ధోరాధిపుడు (క్రీ.శ. 1182-1197), ఆ తరువాత రెండవ పోతరాజు (క్రీ.శ. 1197-1230) పాలించినారు. ఇతడు నతవాడి త్యాగిరాజులందరిలో పేరెన్నికగన్నవాడు. ఇతని కాలంలో సుభిక్షమైన పాలన సాగింది.

రెండవ పోతరాజు తరువాత చాగి గణపయ (ధోరా-III) (క్రీ.శ. 1230-1257) తరువాత చాగి మన్మపోతరాజు (మన్మ గణపయ) (క్రీ.శ. 1257-1268 సంవత్సరం) రాజ్యమునకు వచ్చెను. ఇతని కాలంలోనే చాగి మన్మ

గణపయ దేవరాజు తరువాత మన్మ పోతరాజు (పోత-III) రాజ్యమునకు వచ్చెను. ఇతని తరువాత క్రీ.శ. 1268-1292 సంవత్సరాల మధ్య మన్మ చాగిరాజు రాజ్యమునకు వచ్చెను. అనంతరం పాలించిన వారిలో నాల్లవధోరా ధిపుడు, రుద్రయచాగి (క్రీ.శ. 1292-1305 సం॥లు) రాజులు ముఖ్యులు.

'చాగి' వంశం లేదా 'త్యాగి', చాగి 'సాగి' అను పదాలు - పర్యాయ పదాలు. ఈ వంశంలో త్యాగి పోతరాజు సుప్రసిద్ధుడు. వీరు దుర్జయుని వంశీయులని చెప్పుకొనిరి. వీరు చతుర్థాన్వయులు. వీరి గోత్రనామం "విప్పర్ల". క్రీ.శ. 1199 నాటి ముక్త్యాల శాసనం ప్రకారం త్యాగి వంశ మూల పురుషుడు దుర్జయుడు. సామంతరాజులు ఎక్కువగా తాము దుర్జయ వంశీయులమనియూ, సూర్యవంశ క్షత్రియులమనయూ వారి వారి శాసనాలలో పేర్కొనబడి నారు. కాని చాగి వంశంలో ప్రముఖ రాజైన మన్మచాగి గణపతి దేవరాజు వేయిచిన అనుమంచి పల్లి శాసనము నందు మన్మ గణవతి దేవరాజు బహుకులా భరణుడనియూ, విప్పర్ల వంశజడనియూ ప్రకటించు కొనెను. కాని వినుకొండ శాసనం ప్రకారం చాగి వారు విష్ణుపాదపద్మోదయులని తెలియుచున్నది. ముక్త్యాలలోని ముక్తేశ్వరస్వామి దేవాలయము నందు గల చాగి రెండవ పోతరాజు ముక్త్యాల శాసనం ద్వారా వీరి వంశ క్రమం క్రింది విధంగా పేర్కొనెను.

దుర్జయుడు - ముప్ప భూపాలుడు - గొంకధోర భూపతి - పోతరాజు - 1, చాగి అనుధోర (చాగిరాజు) - చాగి పోతరాజు - 2

పై ముక్త్యాల శాసనము వలెనే కొద్దితేడాతో విజయ వాడ శాసనములో కూడా దాగి వంశక్రమము గూర్చి చెప్పుచున్నది.

అరయుడు - ధోరరాజు - పోతరాజు - త్యాగిరాజు - త్యాగిపోత నరసింహ వర్ధన.

క్రీ.శ. 1197వ సంవత్సరంలోని విజయవాడ శాసనం ప్రకారం త్యాగి పోతరాజు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామికి "నొంచిండ్ల" "జక్కమపూడి" గ్రామాలను సమర్పించి నప్పుడు పై వంశావళిని తన శాసనంలో పేర్కొనెను. అదే త్యాగి పోతరాజు బెజవాడలోని శ్రీ దర్గామల్లేశ్వరస్వామి దేవాలయంలోని వేరొక శాసనంలో శాసనంలో వీరి వంశా వళిని గూర్చి క్రింది విధంగా పేర్కొనెను.

అరయ - ధోరమహీపతి - కల్లమనాయకుడు - భీమ - ధోర - పోత.

ఈ శాసనంలోనే త్యాగి ధోర భూపతి భార్య చిమ్మాం బిక, వీరి ఇరువురు కుమారులు కాగా మొదటివాడు కల్లమనాయకుడు, రెండవవాడు భీమరాజు, కల్లమ నాయకుడు దుర్జయ వంశోద్భవుడైన ముచ్చయ కుమార్తె (జక్కాంబిక) ను వివాహము చేసుకొనెను. భీమరాజు కుమారుడు దోరయ, దోరయ కుమారుడు పోతరాజు అని చెప్పబడింది.

క్రీ.శ. 1199వ సంవత్సరంలో చాగి రెండవ పోతరాజు వేయించిన ముక్త్యాల శాసనం ప్రకారం చాగి వంశ మూల పురుషుడైన దుర్జయుడు గొప్పవాడని పేర్కొనెను. చాగిరాజులలో మొదటి పాలకుడైన ముప్పభూపాలుడు (ముప్పదొర - 1) దుర్జయుని కుమారుడైనందునే ఈ వంశం దుర్జయ వంశమైనది. ముప్పభూపాలునికే "అరియ" ఆర్యా, దొర అను నామాంతరాలు కలవు. ఇతడు నెలనాటి చోళుల రాజైన మొదటి కులోత్తుంగచోళు నకు (క్రీ.శ. 1038-1118) కళింగ యుద్ధంలో తోడ్పడి అతనిచే "మండలేశ్వరుని" బిరుదు పొందెను. దీనితో పాటుగా సామంత రాజ్య చిహ్నాలైన భాల్లో, భేర, శంఖము, ఆనకము మరియు కాహళమనే పంచమహాశబ్దాలను, అరయుతా పట్టకాన్ని, బంగారు పల్లకినీ మరియు హేమదండము మొదలగు వాటిని పొందెను. మొదటి ముప్ప దొరాధిపుని కుమారుడైన మొదటి ధొరభూపతి (దొర-1) (క్రీ.శ. 1118-1160) కూడా తన తండ్రి వలే గొప్ప యుద్ధవీరుడుగా "త్యాగిదొర" బిరుదు పొందెను. మొదటి దొరధిపుని తరువాత అతని కుమారుడైన మొదటి పోతరాజు (పోత-1) (క్రీ.శ. 1161-1182) సంవత్సరము వరకు పాలించెను. ఇతడు "త్యాగి సత్య శౌరాధి గుణమణి విభూషితుడి"గా కీర్తించబడెను. ఇతని కాలంలోనే పల్నాటి యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలోనే మొదటి పోతరాజు

మరణించి ఉండవచ్చును. ఇతడు గుడిమెట్టలోని విశ్వేశష్వర దేవరకు, చోడనారాయణులకు దేవాలయాలను నిర్మించినట్లు గుడిమెట్ట శాసనం తెల్పుతున్నది". చాగి పోతరాజు-1 గోదావరి మండలంలోని పెద్దాపుర సంస్థానికులైన వత్సవాయి వారికి మూలపురుషుడనియూ, ఇతని కాలంలో గుడిమెట్ట నగరం సిరిసంపదలతో తులతూగినట్లు ఏనుగు లక్ష్మణకవి గారి "రామ విలాస ప్రబంధకం" వర్ణించినట్లు చిలుకూరి వీరభద్రరావు గారు పేర్కొనిరి.

మొదటి త్యాగి పోతరాజు మరణానంతరం (క్రీ.శ. 1182) పోతరాజు రాజాంబికల కుమారుడైన రెండవ దోరాధిపుడు (దోర-॥) క్రీ.శ. 1182వ సంవత్సరంలో గుడిమెట్ట రాజ్యమునకు వారసుడాయెను. రెండవ దోరాధిపుడు రాజ్యమునకు వచ్చిన వెంటనే తన రాజ్యమును మహా సామ్రాజ్యముగా రూపొందింపనెంచి తన రాజధానిని 'గుడిమెట్ట' నుండి 'విజయవాడ' (విజయవాటిక)కు మార్చెను. ఇతడు త్యాగి సామ్రాజ్యమును సుమారుగా పదునైదు సంవత్సరాలు (క్రీ.శ. 1197) పరిపాలించినట్లు విజయవాడ శాసనము తెలియజేయుచున్నది. ఇతడు త్యాగధనుడుగా కీర్తింపబడెను. దోరాధిపుడు-॥ యురాజుగా ఉండగానే గుడిమెట్ట నగరంలో తన తండ్రిచేత ప్రతిష్టించబడిన విశ్వేవ్వర దేవరకు, దాస దాసీ జనులకు అంగరంగ వైభోగాలకు మాన్యములను ఇచ్చి ఒక చెరువును కూడా నిర్మించినట్లు గుడిమెట్ట శాసనం ద్వారా తెలుపబడినది. ఇతడు గొప్ప త్యాగధనునిగా కీర్తించబడెను. ఇతనికి త్యాగిదోరయ రాజులు అని, నతవాడి 'విషయాధీశ్వర' మరియు 'త్యాగిరాజు' అను పేర్లు కూడా కలవు. మొదటి పోతరాజు కాలంలో నతవాడి రాజ్యము సామ్రాజ్యముగా విస్తరించి, రెండవ దోరాధిపుని కాలంలో ఈ సామ్రాజ్యము చక్కని రూపు దాల్చినది. ఇతనికి పోతరాజు (పోత-॥) గణపయ, భీమరాజు అను ముగ్గురు కుమారులు కలదు. ఇతడు 'మహామండలేశ్వరుని।గా కూడా కొనియాడవడినట్లు విజయవాడ శాసనం ద్వారా తెలియుచున్నది. ఈ శాసనము ఇంద్రకీలాద్రిపై నున్న మల్లేశ్వర దేవాలయమునందు ఉన్నది. మహామండలేశ్వర చాగి దోరయరాజుల (రెండవ దోరాధిపుని) సేనాని కొన్నతాడి గంధసిరి బొల్లిరెడ్డి కుమారుడు సూరపరెడ్డి క్రీ.శ. 1190 వ సంవత్సరం మాఘ బహుళ చతుర్దశి శుక్రవారం నాడు మల్లేశ్వర దేవరకు అఖండ దీపమునకూ 25 గోవులను దానం చేసెను.

రెండవ దోరాధిపుని మరణానంతరం ఇతని కుమారుడైన రెండవ పోతరాజు (పోత-॥) 'నరసింహ వర్ధ' బిరుదు ధరించి క్రీ.శ. 1197వ సంవత్సరంలో గుడిమెట్ట రాజ్యమునకు వచ్చి క్రీ.శ. 1230 వరకు రాజ్యపాలన గావించెను. విజయవాటిక విషయమును, గుడిమెట్ట (నతవాడి) విషయములను రెంటికీ విజయవాటిక (విజయవాడ ప్రధాన కేంద్రంగా చేసుకుని పరిపాలించెను. చాగి వారి కాలంలో రెండవ పోతరాజు పరిపాలనా కాలం స్వర్ణ యుగమని చెప్పవచ్చును. ఇతడు గొప్ప శక్తివంతమైన రాజుగానూ, గొప్ప యుద్ధవీరునిగా, శత్రువలను హత మార్చే రాజుగా చెప్పుకొనెను. ఇతని కాలంలో నతవాడి రాజ్యము గుడిమెట్ట ప్రాంతం నుంచి సింహాచలం వరకు విస్తరించెను. రెండవ పోతరాజు తన పాలనా కాలంలో అనేక దానధర్మాలు చేసెను. క్రీ.శ. 1199 సంవత్సరములో ముక్త్యాలలోని ముక్తేశ్వర దేవాయలమును నిర్మించి దేవాలయమునకు బంగారు కలశాలను ఏర్పర్చెను. ఇంకా సింహాచల నారశింహునకు చాగి పోత సముద్రము అనే చెఱువును త్రవ్వించెను. శ్రీశైలంలోని శ్రీ మల్లిఖార్జున దేవరకు నందీశ్వరుని ప్రతిష్టించి దేవభోగముల నిమిత్తం కంభంపాడు, ముచ్చింతాల, బూదపాడు (నాచనాపురం) గ్రామాలను దానంగా సమర్పించెను. అంతేకాక ముక్త్యాల ముక్తేశ్వరస్వామికి హవిర్చల్యర్చనాదులకై ముక్తి (ముక్త్యాల) అను గ్రామమును, మూడు వందల గోవులను మరియు రత్నములతో పొదిగిన కిరీటమును సమర్పించినట్లు కూడా ముక్త్యాల శాసనంలో చెప్పబడినది. రెండవ పోతరాజు తన వంశ రక్షణార్థమై స్వయంభూదేవిని కూడా ప్రతిష్టించెను. రాజేంద్రచోడుని ద్వారా ప్రాప్తించిన తన సామంత రాజ్యమునకు గుర్తుగా కులోత్తుంగ రాజేంద్ర చోడునిపై గల ఆదరణతో గుడిమెట్టలో చోడ నారాయణ స్వామి ఆలయమును నిర్మించెను. నాడు శైవమతంతో

పాటుగా వైష్ణవమతం కూడా ఆదరింపబడింది. రెండవ పోతరాజు తనను "శ్రీయోగానంద నారసింహదేవ దివ్య పాద పద్మారాధకుని"గా అభివర్ణించుకుని "నరసింహ వర్ధన" అను బిరుదును కూడా ధరించెను. ఇతడు విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామికి హవిర్బ ల్యర్చనాదులకు "నోచెండ్ల" గ్రామాన్ని, జక్కమపూడిలోని రెండు భాగాలను దానంగా సమర్పించెను. జక్కమపూడి లోని మిగిలిన భాగాలను రాజనారాయణ దేవరకు దానమొనర్చెను. క్రీ.శ. 1230వ సంవత్సరంలో తన సోదరకుడు గణపతితో కలిసి కురుక్కూరు (నవాబు పేట)లోని సోమనాథ దేవరకు స్వయంభూదేవర) మాన్యములను ఇచ్చెను. ఇంకా ఇతడు అనుమంచిపల్లి గ్రామంలో శివాలమయును నిర్మించి మహాదేవరకు కూడా భూములను దాని మొసంగెను. అంతేకాక తన పేర "పోతవరం" అనే అగ్రహారమును పెంపొందించి హింతాల, తాల, అగరు, నారికేళ మొదలగు వృక్షములతో విలసిల్లునట్లుగా చేసెను. ఈ విధంగా ముప్పది మూడు (33) సంవత్సరాలకు పైగా రాజ్యపాలన చేసిన ఘనుడు రెండవ పోతరాజు. త్యాగి వంశంలోనే కలికితురాయి అనదగిన వీరుడు ఈ నరసింహవర్ధన పోతరాజు. ఇతడు పై విధంగా దేవతారాధనయే గాక "నతవాడి" సీమను సస్యశ్యామలంగా, పాడిపంటలతో పచ్చగా ఉంచుటకు క్షీరనది (పాలేరు) నుండి పంటకాలువలను త్రవ్వించి నట్లుగా ఇతని అనుమంచిపల్లి శాసనం ద్వారా తెలియు చున్నది. నరసింహవర్ధన త్యాగి పోతరాజు (పోత-॥)కు సంతానం లేకపోవటతో ఇతని తరువాత ఇతని సోదరుడైన గణపయరాజు గుడిమెట్ట (నతవాడి) రాజ్యము నకు వచ్చెను. క్రీ.శ. 1230వ సంవత్సరంలోని నవాబుపేట శాసనంలో రెండవ పోతరాజు, గణపయలు కలిసినట్లుగా శాసనంలో ప్రస్తావించబడినది. క్రీ.శ. 1212వ సంవత్సరం నుండి క్రీ.శ. 1230వ సంవత్సరం మధ్యకాలంలో అన్న దమ్ములైన రెండవ పోతరాజు, గణపయరాజులు కలిసి పరిపాలించారు. రెండవ పోతరాజు, గణపయ రాజులు కలిసి వేయించినటువంటి కురుక్కూరు, కోనవీడు శాసనాల్ని పరిశీలిస్తే సంతానం లేని నరసింహవర్ధన పోతరాజు (పోత-॥) తన తమ్ముడినే అనురాగంతో దగ్గరకు చేరతీసి ఆదరించి తన రాజ్యంలో అంతర్భాగమైన కొంత భూభాగమును అప్పగించెను. అందుచేతనే నవాబుపేట శాసనంలో అన్నతమ్ములు ఇరువురు చేసిన దానములను గురించి చెప్పబడినది. రెండవ పోతరాజు గుడిమెట్టను పాలిస్తుండగా చాగి గణపయ "పెనుగంచిప్రోలు గణపయదేవుడు"గా సంభోధించబడెను. రెండవ చాగి పోతరాజు సామ్రాజ్య విశాలమైనందున పరిపాలనా సౌలభ్యం కొరకై పోతరాజు తన తమ్ముడైన త్యాగి గణపయను పెనుగంచిప్రోలు ఉపకేంద్రమునకు పాలకునిగా నియమించెను. రెండవ పోతరాజు పాలనా కాలంలో అతనికి సంతానం లేనందున తన తమ్ముడైన చాగి గణపయరాజు, భీమరాజులు యువరాజులుగా ఉండి అన్నకు పరిపాలనా విషయంలో సహాయ సహకారాలు అందించినారు. దీనిని బట్టి రెండవ దోరాధి పుని (దోర-॥) కుమారులైన నరసింహవర్ధన (పోత-॥), చాగి గణపయ, చాగి భీమరాజులు నతవాడి సీమలో ఏక ఛత్రాధిపతులుగా పాలించినారు. పోతరాజు-॥ విజయ వాడ కేంద్రంగా పాలిస్తున్నపుడు గణపయరాజు పెనుగంచి ప్రోలును, చాగి గణపయ విజయవాడ (బెజవాడ) రాజధానిగా వెళ్ళగానే వేరొక సోదరుడైన భీమరాజు పెనుగంచిప్రోలుకు పాలకుడుగా ఉన్నాడు.

రెండవ పోతరాజు (పోత-॥) తరువాత అతని తమ్ముడైన చాగి గణపయ రాజ్యానికి వచ్చి క్రీ.శ. 1230 నుండి 1257 వరకు పాలించెను. చాగి గణపయ తల్లియైన ముక్తాంబ (ముప్పలాదేవి)తో కలసి క్రీ.శ. 1242వ సంవత్సరంలో త్రిపురాంతకం వెళ్ళి త్రిపురాంతక దేవరకు అఖండ దీపమునకై ఇరువది ఐదు గోవులను దానంగా సమర్పించెను. ఇతని కాలంలో చాగి వారి రాజ్యం సింహాచలం నుండి త్రిపురాంతకం వరకు విస్తరించినట్లు క్రీ.శ. 1246వ సంవత్సరము నాటి శాసనం ద్వారా తెలుస్తుంది. చాగి గణపయ తరువాత చాగి మన్మ పోతరాజు (క్రీ.శ. 1257-1268) పాలించెను. ఇతనికే మూడవ పోతరాజుగా మరొక పేరు ఉన్నట్లు బెజవాడ శాసనం ద్వారా తెలుస్తుంది.

వీరి కాలంలో పన్నులను వస్తురూపంలోనో, ధనరూపంలోనో వసూలు చేసేవారు. నిల్వ ఉండని పంటల మీద (మామిడి, తమలపాకు, పుష్పాలు, కూరగాయలు మొదలుగునవి) పన్నులను ధనరూపంలోనే వసూలు చేసేవారు. కొన్ని ప్రత్యేక సందర్భాలయందు తప్ప మిగిలిన పంటల మీద పన్ను వస్తురూపంలోనే ఉండేదని తెలియుచున్నది. ఎక్కువగా పన్నుల భారము పేదవారిపైనే మోపబడేది. సామంత మాండలిక రాజులు కొందరు తమకు పన్నులు విధించు అధికారం లేకపోయినప్పటికీ పన్నులను విధించేవారు. దీనివల్ల వీరు ఎవరికైతే సామంతులుగా ఉంటారో (కాకతీయులకు చాగివారు, హైహయలు, తెలుగు చోడులు మొదలగువారు) ఆ ప్రభువులు విధించే పన్ను కూడా పదే ప్రజలే కట్టవలసి వచ్చేది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో సంపన్నులు దేవాలయాలకు భూములను గానీ పన్నులను గానీ ఇవ్వవలసి వచ్చినప్పుడు ముందుగా గ్రామ సర్వసభ్య సమావేశంలో ప్రజల ఆమోదం పొందుట ఒక ప్రత్యేకమైన అంశంగా చెప్పవచ్చును.

పండిన పంటలో ఎంత పన్ను విధించినది ఖచ్చితంగా చెప్పలేము. కానీ దిగుబడిలో మూడవ వంతు వరకూ పన్ను ఉండవచ్చుననీ ''శుక్రనీతి'' తెలియజేస్తుంది. ప్రభుత్వాదాయంలో ప్రధాన భాగం ఉప్పుపై పన్ను విధించుట ద్వారా కూడా వచ్చేది. ఇంకా అన్ని వృత్తుల వారిపై వృత్తి పన్నుతోపాటుగా పుల్లరిపన్ను, గానుగలు, ఎద్దుల బండ్లు, దుకాణాల మీద పన్ను మంచి ఆవులమీద, ఎద్దులమీద పన్ను, చేపలు పట్టినా పన్ను, అర్జీ పెట్టుకుంటే పన్ను, మగ్గం పన్ను, బెల్లం తయారీ పన్ను, తలారీ పన్ను ఈ విధంగా ప్రతి దానిపై పన్నుల మీద పన్నులతో పాటు చివరికి తలమీద పన్ను కూడా వసూలు చేసేవారు.

మధ్యయుగ ఆంధ్రదేశంలో నాడు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అను నాలుగు వర్ణములే కాక అష్టాదశ వర్ణమల వర్ణముల (చాగిరాజులకు ముందు నందిగామ తాలూకాలోని దానార్ణవుని మాంగల్లు శాసనం క్రీ.శ. 950) వారు ఉన్నట్లు తెలియుచున్నది. పై నాలుగు వర్ణాలే కాక వారు చేయుచున్న వృత్తులను బట్టి వర్ణంలోను ఉన్న వివిధ కుటుంబాల మధ్య అంతరాలు ఏర్పడినవి. వ్యవహారికులు (రాజోద్యోగులు) పంచాణం వారు (కంచరులు, కమ్మరులు, వడ్రంగులు) కుమ్మరివారు, సాలెవారు వస్త్ర బేధకులు (అద్దకపు పనివారు) తెలికవారు, వస్త్ర రక్షకులు (వస్త్రములు కుట్టేవారు) (దర్జీ), కురంటీకులు (పెరియవారు), దేహంగులు (నూలువడికేవారు), పెరికవారు (సరుకులు, మూటలు మోసేవారు) గొల్లవారు, కిరులు, (బోయవాండ్రు, ఆటవికులు) చాకలివారు, మంగలివారు, వీరే కాక కురమవాండ్రు, చర్మకారులు, ఛంఢాలురు మొదలగువారు కూడా సంఘంలో ఉన్నారు. అదే కాకతీయులు, చాగి వారి కాలంలో మరికొందరు కూడా ఉండేవారని క్రీడాభిరామం, ప్రతాప చరిత్రము మొదలగు గ్రంధాల ద్వారా తెలియుచున్నది. ధనిక వర్తకులు పద్మనాయకులు (వెలమ దొరలు) ఈడిగవారు, విశ్వ బ్రాహ్మణులు, పట్టుసాలెవారు, మేదరివాండ్రు, బెస్తవారు, తెనుంగువారు, మాలవారు, పూటకూటివారు, జక్కులవారు, సంగరులు, బంటెలవారు, బలిజవారే కాక వేశ్యలు మొదలగువారు కలరు. అయితే మధ్యయుగ ఆంధ్రదేశ చరిత్రలో చతుర్వర్ణ వ్యవస్థ అమలులో ఉన్నది. క్షత్రియ రాజ వంశాలు అయిన చాళుక్య, రాష్ట్రకూట, హైహయలు, తూర్పు గాంగులు, వెలనాటి చోళులు, కోటరాజులు, కొండపడుమటి రాజులు, పరిచ్ఛేయులు, చాగివారు అందరూ చతుర్ధ కులజులే. అయినా వీరు సైనిక పరిపాలనా వ్యవహారాలలో పాల్గొన్నారు. ఆంధ్రదేశం మొత్తమును తమ ఆధిపత్యంలోకి తెచ్చుకున్న కాకతీయులు సైతం క్షత్రియులు కారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ నాటి సమాజంలో క్షాత్రమును ప్రదర్శించే వారంతా క్షత్రియ పరమైన కార్యకాలాపాలనే నిర్వహించేవారు. బ్రాహ్మణులకు దానాలు చేసి సూర్య, చంద్ర వంశయులను ఆపాదించుకున్నారు. చాగివారు నతవాడిలోని గుడిమెట్ట, వేదాద్రి, జజ్జూరు, ముక్త్యాల, నవాబుపేట, మాగల్లు, మరియు పెనుగంచిప్రోలు నందు దేవాలయాలను నిర్మించుటతోపాటుగా దేవాలయానికి అనుబంధంగా సప్తసంతానములో భాగంగా చెరువులు త్రవ్వించటం అనేది పుణ్యకార్యంగా భావించారు. ఈ చెరువులు

దేవాలయాలకు అనుబంధంగా ఉన్న పొలాలకు ఇతర అవసరాలకు నీటిని అందించేవి. ప్రజల యొక్క ప్రధాన వృత్తి వ్యవసాయమైనప్పటికీ విజయవాడ వర్తక కేంద్రం గాను, మైసోలియా వస్త్ర పరిశ్రమకు ప్రసిద్ధి గాంచినవి.

నతవాడి, విజయవాడలలోని శాసనాలను పరిశీలించినట్లయితే నాడు శైవమతం యొక్క ఉచ్ఛస్థితిని తెలియ జేస్తున్నాయి. మధ్యయుగ ఆంధ్రదేశ చరిత్రలో నతవాడి సీమగా, నతవాడి విషయంగాను, నతవాడి రాజ్యంగాను, పెన్నతవాడి విషయంగాను, శ్రీనాధవాటి సీమగాను వివిధ పేర్లతో పిలువబడి ఒక ప్రత్యేక స్థానమును పొందినది.

**అథోఃజ్ఞాపికలు :**


1. సోమశేఖర శర్మ, యం. - ఆంధ్రదేశ చరిత్ర సంగ్రహము, హైదరాబాదు, 1967, పుట - 57.
2. దక్షిణ భారతదేశ సంపుటి ((దభా.శా.సం) - 10 - శాసనం నంబరు, 242, ఢిల్లీ, 1948 మరియు, ఎ.ఆర్. 300 ఆఫ్ 1924.
3. ద.భా.శా.సం : 10-శాసనం నంబరు, 373, ఢిల్లీ, 1948, పుటలు - 193-194.
4. ....... ఎ.ఆర్. 527 ఆఫ్ 1913
5. ద.భా.శా.సం : 10 - శాసనం నంబరు, 242, ఢిల్లీ, 1948 మరియు ఎ.ఆర్. 123 ఆఫ్ 1924.
6. ద.భా.శా.సం : 4 - శాసనం నంబరు, 795, మద్రాసు, 1923 మరియు ఎ.ఆర్. 300 ఆఫ్ 1842.
7. ద.భా.శా.సం : 4 - శాసనం నంబరు, 748, మద్రాసు, 1923 పుటలు 244 మరియు ఎ.ఆర్. 2294 ఆఫ్ 1892.
8. ద.భా.శా.సం : 4 - శాసనం నంబరు, 242, ఢిల్లీ, 1948 పుటలు - 123.
9. ............. ఎ.ఆర్. 313 ఆఫ్ 1924.
10. వీరభద్రరావు చిలుకూరి, హిస్టరీ ఆఫ్ ఆంధ్రాస్, సమపుటు - 5, పుట - 415.
11. ............... ఎ.ఆర్. 316 ఆఫ్ 1930-31.
12. ద.భా.శా.సం : 10 - శాసనం నంబరు, 542, ఢిల్లీ, 1948 పుటలు 294 - ఎ.ఆర్. 316 ఆఫ్ 1924.
13. వీరభద్రరావు చిలుకూరి : ఆఫ్.సిట్ పుట - 414.
14. .............., ఎ.ఆర్. 296 ఆఫ్ 1982.
15. ద.భా.శా.సం : 10 - శాసనం నంబరు, 242, ఢిల్లీ, 1948 మరియు ఎ.ఆర్. 300 ఆఫ్ 1924.
16. శాస్త్రి బి.ఎన్., బెజవాడ దుర్గా మల్లేశ్వరాలయ శాసనాలు, హైదరాబాద్, 1995. పుటలు - 65-66.
17. ................. ఎ.ఆర్. 301 ఆఫ్ 1892.
18. ................. ఎ.ఆర్. 301 ఆఫ్ 1924.
19. ఎ.ఆర్. 300 ఆఫ్ 1924 ద.భా.శా.సం : 10 - శాసనం నంబరు, 242, ఢిల్లీ, 1948.
20. ................. ఎ.ఆర్. 335 ఆఫ్ 1892.
21. ................. ఎ.ఆర్. 272 & 275 ఆఫ్ 1924.
22. ఈశ్వరదత్తు కందూరి, ప్రాచీన చారిత్రకాంధ్ర భూగోళము, హైదరాబాదు, 1963, పుట. 185.

23. ................. ఎ.ఆర్. 284 ఆఫ్ 1924.

24. ఈశ్వరదత్తు కందూరి, ప్రాచీన చారిత్రకాంధ్ర భూగోళము, హైదరాబాదు, 1963, పుట. 185.

25. ద.భా.శా.సం : 6 - శాసనం నంబరు, 221, ఢిల్లీ, 1948 పుట - 221.

26. ................. ఎ.ఆర్. 194 ఆఫ్ 1905.

27. ................. ఎ.ఆర్. 234, 235 & 256 ఆఫ్ 1905.

28. ................. ఎ.ఆర్. 245 ఆఫ్ 1905.

29. ద.భా.శా.సం : 10 - శాసనం నంబరు, 543, ఢిల్లీ, 1948.

30. సత్యనారాయణ. కె - ఆంధ్రుల చరిత్ర సంస్కృతి - చరిత్ర, హైదరాబాద్, 1993, పుటలు - 25-26.

31. పరబ్రహ్మ శాస్త్రి. పి.వి. - విజ్ఞాన సర్వస్వం, మొదటి విభాగం, హైదరాబాద్, 1983.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# తెలంగాణ ప్రాంత భాషాసాహిత్యాల విశిష్టత – ఆంధ్ర కవి పండితుల దృష్టి



– డా॥. కోయి కోటేశ్వరరావు

అధ్యక్షులు, తెలుగుశాఖ, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్.

**సంక్షిప్త పరిచయం**

ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత తెలుగు భాష, తెలంగాణ భాష విశిష్టతల గురించి విస్తృతమైన చర్చ జరిగింది. స్వల్ప వైషమ్యాలు ఆవేశకావేశాలు కూడా ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఉద్యమ సందర్భంలో ఆత్మగౌరవ ప్రాభవాన్ని చాటు కొనే క్రమంలో ఈ ప్రాంత కవులు రచయితలు కళాకారులు సహజంగానే తెలంగాణ భాషా సంస్కృతులను ఉన్నతీ కరిస్తూ రచనలు చేశారు. ఈ సందర్భంలో తెలంగాణ భాషను తూలనాడిన ఆంధ్రప్రాంత కవి పండితులను నిందించారు. అయితే ఎంతో మంది ఆంధ్రప్రాంత కవులు తెలంగాణ భాషా సాహిత్యాల విశిష్టతను గొప్పగా అభి వర్ణించిన విషయం చాలా మందికి తెలియదు. నాణేనికి రెండు వైపుల చూసి నిజాల్ని నిగ్గు తేల్చాలి. ఈ రకమైన అభిప్రాయాలను తెలియజెప్పటమే ఈ వ్యాస లక్ష్యం.

**ముఖ్యమైన పదాలు :**

తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర విభజన, భాషా సంస్కృతులు, ప్రజాసాహిత్యం, గోలకొండ పత్రిక, జాతీయోద్యమం, సజీవ భాష, అస్తిత్వ పరిశీలన, అచ్చ తెనుగు కబ్బము.

తెలంగాణ తెలుగు మాగాణం. ప్రభావశీలమైన, సువిశాల సాహిత్య ప్రాంగణం. మలిదశ తెలంగాణ ఉద్యమం తెలుగు భాషా సాహిత్యాల మూలాలను, చరిత్ర ఆనవాళ్ళను పునర్నిర్వచించింది. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషా సాహిత్యాలు నవనవోన్మేషంగా వర్ధిల్లాయని అంగీకారయోగ్యమైన ప్రతిపాదనలు వెలుగులోకి వచ్చాయి. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన ఎన్నో ప్రక్రియలకు తెలంగాణ కవులే నారుపోసి, నీరుపోశారనిహో రవ్వా శ్రీహరి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, నందిని సిధారెడ్డి, కె శ్రీనివాస్, నలిమెల భాస్కర్, సంగిశెట్టి శ్రీనివాస్, గుడిపాటి, మామిడి హరికృష్ణ లాంటి పరిశోధకులు విమర్శకులు నిరూపించారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరాదరణకు గురైన తెలంగాణ ప్రాంత భాషా సాహిత్యాలవైభవ ప్రాభవాలను ఈ ప్రాంత కవులు చాటి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర విభజన వర్తమాన తెలుగు భాషా సాహిత్యాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత విద్యా సాంస్కృతిక రంగాల్లో వినూత్న మార్పులు చోటు చేసుకున్నాయి. నన్నయహో కృషిని గుర్తిస్తూనే ఆయన పరిమితులను విశ్లేషించడంతో పాటు పాల్కుర్కి సోమనాథుని స్వతంత్ర సాహిత్య వ్యక్తిత్వానికి జేజేలు పలుకుతూ, ఆది కర్తృత్వ

దశా, దిశలను తెలంగాణ పరిశోధకులు నిర్ధారించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో తెలంగాణలో రాశిలోను వాసిలోను ఎన్నదగిన ప్రజాసాహిత్యం వెలు వడింది. అంతగా భాషాధ్యయనం, సాహిత్య పరిజ్ఞానం లేని ఎంతోమంది యువకులు, రచయితలు, కళా కారులు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం నేర్పిన పాఠాలతో సజీవ మైన మైన పాటలు, కవితలు రాసి, వర్తమాన సాహిత్యానికి కొత్త ఊపిరి పోశారు. జాతీయోద్యమ సాహిత్యం కంటేహో తెలంగాణ ఉద్యమ సాహిత్యం మరింత విస్తృతమైనది. జాతీయోద్యమ సాహిత్యలో అక్కడక్కడా మత వాసనలు గుప్పు మంటాయి. తెలంగాణ ఉద్యమ సాహిత్యంలో మట్టిపరిమళాలుదాగుంటాయి. ఆనాడు "నిజామ్ రాష్ట్రంలో కవులు పూజ్యమని" ముడుంబ రాఘవా చార్యులు దురహంకారాన్ని ప్రదర్శిస్తే గోలకొండకవుల సంచిక ద్వారా 'సురవరం' తెలంగాణా సాహిత్య ప్రతాపాన్ని చాటి చెప్పాడు. ఉద్యమ సందర్భంలోహో "తెలంగాణ కవుల రాజ్యమని" ఈ ప్రాంత సృజన కారులు ఆత్మగౌరవ జెండా ఎగుర వేశారు.

తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 'తౌరక్యాంధ్రమని' తెలంగాణ భాషను తక్కువజేసి మాట్లాడిన ఆంధ్రా కవులపై కవులు కళాకారులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.హో సంస్కృత భాషా ఉధృతిలో ప్రాకృత భాషకు ప్రాధాన్యత తగ్గినట్లుగానే, ప్రామాణిక భాషామోజులో మిగాతా ప్రాంతీయ భాషలను నిరాదరించారనిహో ఆధునిక భాషా శాస్త్ర వేత్తలు వాదించారు. తెలుగు సినిమాల్లో కోస్తాంధ్ర దర్శక నిర్మాతలు తెలంగాణ భాషను కించ పరిచారని ఈ ప్రాంత కళాకారులు కవులు నిరసించారు. ఈ ప్రాంత పాఠ్య ప్రణాళికల్లో తెలంగాణ ప్రాంత కవుల రచయితలకు అగ్రస్థానం లభించింది. ఇవాళహో తెలంగాణ ప్రాంత నేపథ్యంలో సాగే కథలతోనే దర్శక నిర్మాతలుఎక్కువ సినిమాలను నిర్మిస్తున్నారు. ఈ ప్రాంత సజీవ భాష కేంద్రంగానే నాయికా నాయకుల పాత్రలను తీర్చి దిద్దుతున్నారు. ఈ విధానం 'టాలీవుడ్'కు గెలుపు నమూనా మారింది. సాహిత్య కళారంగాల్లో తెలంగాణ ప్రజలభాషకు ప్రాముఖ్యత విస్తరిస్తుంది. సంగిశెట్టి శ్రీనివాస్ లాంటి పరిశోధకులు విమర్శ వ్యాసాల్లో కూడా తెలంగాణ భాషను సగర్వంగా ప్రయోగిస్తున్నాడు.

సీమాంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది పాత తరం కవి పండితులు,సృజన కారులు తెలంగాణా ప్రాంత భాషా సాహిత్యాల ఔన్నత్యాన్నిగుర్తించి ప్రశంసించారు. ప్రాంతాలకతీతంగా తెలంగాణా సారస్వత ఘనతను కీర్తించారు. ఈ ప్రాంత భాషా సంస్కృతుల ప్రాధాన్యతను ప్రస్తుతించారు. తెలంగాణ భాషను నిందించిన వారిని నిలదీయాల్సిందే కానీ ఈ భాషా సాహిత్యాల గురించి సమున్నతంగా స్పందించిన వారిని కూడా యాది చేసుకోవాలి. "కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన ఎంతోమంది కవులు, పండితులు, సాంస్కృతిక కార్యకర్తలు తెలంగాణ వికాసానికి నడుం బిగించారు. ఇక్కడి సాంస్కృతిక ఉద్యమాలతో మమేకమయ్యారని (ఆత్మకథల్లో ఆనాటి తెలంగాణ) గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి గుర్తు చేశాడు. "ప్రాణంబైనది తెల్గు గడ్డకు ధరాప్రాలంబమౌ నీ తెలంగాణము / విన్నాణంబైన కవిత్వసంపదలకు కేంద్రబిందువని (కీర్తితోరణం) ఇంద్రగంటి హనుమ చ్ఛాస్త్రి) తెలుగు దేశానికి తెలంగాణ ప్రాంతము ప్రాణం లాంటిదని డెబ్బయ్యోదశకంలో హనుమచ్ఛాస్త్రి వ్యాఖ్యా నించడం అరుదైన విషయం. భూమి మీదకాలు పెడితే శరీరము పుల్కరిస్తుందని ఈ ప్రాంతసాంస్కృతిక, చారిత్రక, కళా ప్రాభవాలకు ఆనాడే హనుమఛాస్త్రి కీర్తి తోరణాలను అలంకరించాడు. "తెలుగు దేశ చరిత్రకు తెలంగాణ విత్తనమని"ఒక్క మాటతో కొమర్రాజు లక్ష్మణ రావు పంతులు లాంటి వారు ఎంతో పరిశీలనాత్మకంగా తెలంగాణ ఔన్నత్యాన్ని వ్యాఖ్యానించాడు.

ప్రాచీన కాలం నుండి తెలంగాణ,ఆంధ్ర ప్రాంతాల సాహిత్య స్వరూప స్వభావాలు విభిన్నంగా ఉన్నాయి. ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు రంగనాథ రామాయణ పీఠిక (1942)లో ఈ అభిప్రాయాన్ని దార్శనిక దృష్టితో విశ్లేషించారు. "పశ్చిమాంధ్రుల (తెలంగాణ ప్రాంతం) కును, ప్రాగ్దేశాంధ్రు (ఆంధ్ర ప్రాంతం)లకును సారస్వత సృష్టిలోను, సారస్వత సేవలోను కొంత భేదమున్నది. మన వ్మాయమున గల మార్గదేశి శాఖలలో పూర్వకాలమున

మార్గశాఖ ప్రాక్సీమలోను, దేశిశాఖ పశ్చిమ సీమలోను ఎక్కువ వృద్ధియైనదని బాహుళ్యము మీద చెప్పవచ్చును. ఇటులనుటచే పడమట మార్గకవిత్వము పుట్టలేదనికాని, తూర్పున దేశి రచనలు లేవని కాని యర్థము కాదు... పర్వతారణ్య రహితమును ఫలవంతమును ఐన భూభాగ మగుటచే ఔత్తరాహుల ప్రదేశమునకును వారి విద్యా భ్యసతల వ్యాప్తికిని ఎక్కువ అవకాశమిచ్చినది. సంస్కృత సారస్వతానుకరణముగా సారస్వత సృష్టి జరుగుటయు దానిఫలమే.ఎన్నటి మాటలే ఎందుకు వర్తమానహో కాలమున కూడ వంగ సాహిత్యానుకరణము ఈ సర్కారులో వలె పశ్చిమాంధ్రమున లేదు. ఇక పశ్చి మాంధ్రులు వీరి యంత అదృష్టవంతులు కారు. నిరంతరము ప్రకృతితో పోరుచు పాటుపడవలసిన కష్టజీవులు. ఆ కృషి జీవనమే వారిని దృఢకాయులుగా వీరులుగా, స్వాతంత్ర్య తత్పరులుగా చేసింది. తాతల నాటి తల్లిభాషయే వీరికి చాలును. తమ సంఘములో మహోదారమైన జీవితము గడిపి తరలి పోయిన వీరుల చరిత్రలే వారి కావ్యములకు ఇతివృత్తములు. ఇది యీ సీమలో నుత్పన్నమైన ప్రాచీన సారస్వతమునకు సాధారణమైన ధర్మము. కాల ప్రభావమును బట్టి అర్వాచీన కాలమున కొంత సడలినను ఆ జనుల సారస్వాతాభిరుచి మాత్రము పూర్వ సంప్రదాయములకే మొగ్గు చూపుచుండును. దేశీయతా మహితమైన యా అభిరుచిని తృప్తి పరుఛగల కవులే మహాకవులుగా జాతీయ కార్యకర్తలుగా పూజింపబడుదురు.'' ఆనాటి ఆంధ్ర, తెలంగాణా భాషా సాహిత్యాల విశిష్టతను, విలక్షణతను అందుకు గల కారణాలను పింగళి లక్ష్మీకాంతం సముచితంగా వివేచించాడు.

కృష్ణా జిల్లానుండి వలసవచ్చిన శేషాద్రిరమణ కవులు (దూపాటి శేషాచర్యులు, దూపాటి వెంకట రమణా చార్యులు) తెలంగాణలో స్థిరపడి ఈ ప్రాంత చరిత్ర, సాహిత్య చరిత్ర, సంస్కృతుల పరిశోధనకు తమ జీవితాలను అంకితం చేశారు. 'తెలంగాణ పరిశోధ నోద్యమం, శేషాద్రి రమణ కవులు పర్యాయ పదాలు అన్నా అతిశయోక్తికాదు'' (తెలంగాణ సాహిత్య వికాసం) కె శ్రీనివాస్ మాటల్లో శేషాద్రి రమణ కవుల అపురూపమైన పరిశోధనా కృషి అర్థమవుతుంది. వంద సంవత్సరాల క్రితమే శేషాద్రి రమణ కవులు కాలికి బలపం కట్టుకొని తెలంగాణ ప్రాంతమంతా పర్యటించి అపూర్వమైన వాఙ్మయ విశేషాలను, అమూల్యమైన సాహిత్యా సమాచారాన్ని రాశిపోశారు''. నిజాము రాష్ట్రమున పరి శుద్ధమగు నాంధ్రభాషాస్వరూపము ద్యోతకమగు తావులు కలవు'' అని వేయి కన్నులతో పరిశీలించి, తెలంగాణ ప్రాచీన సాహిత్య చరిత్రను తవ్వి పోశారు. సుప్రసిద్ధ కవులలో చాలామంది నిజాము రాష్ట్రమునకు చెందిన వారేనని నిర్ధారించారు. తొలి తరం పరిశోధకులు బ్రిటీష్ ఆంధ్ర ప్రాంతంలోనేహో తమ దృష్టిని కేంద్రీకరించటం వల్ల. నిజాము రాష్ట్ర చరిత్ర కొంత విస్మృతికి గురయిందని శేషాద్రి రమణ కవులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. 'నిజాం రాష్ట్ర కావ్య ప్రశంస' కావ్యంతో తెలంగాణ వైభవ ప్రాభావా లకు శేషాద్రి రమణ కవులు నీరాజనాలు పలికారు. 'పరిశోధనా వ్యాసమంజరి' అనే గ్రంథం ద్వారా ఈప్రాంత చరిత్ర పై కొత్తవెలుగులు ప్రసరించారు. 'సురవరం ప్రతాపరెడ్డితోపాటు శేషాద్రి రమణ కవులు తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వ పరిశీలకలని'' (సమకాలీన వాదాలు సాహిత్య విమర్శ) డాక్టర్ గుమ్మన్నగారి బాల శ్రీనివాస మూర్తి పేర్కొన్నాడు. తెలంగాణ ప్రాంతంలోని వివిధ జిల్లాలకు చెందిన దాదాపు యాభై మంది ప్రాచీన సంస్కృతాంధ్ర కవిపండితుల వివరాలను,అజ్ఞాత కవుల కృతుల విశేషాలను శేషాద్రి రమణ కవులు సేకరించి ప్రతాపరెడ్డికి అందించారు.

''తొల్లికబ్బము లెన్నియో/మన పల్లియలలో దాగి యున్నవి'' (నిజాము రాష్టాంధ్ర ప్రసంశ) జాతికి కర్తవ్యాన్ని బోధించారు. ఆదిపూడి సోమనాథరావు గోదావరి జిల్లా ప్రాంతానికి చెందిన కవి. వీరికి గద్వాల, మునగాల సంస్థానాలతోపాటు హైదరాబాద్ నగరంతో, శ్రీకృష్ణదేవ రాయాంధ్ర భాషా నిలయంతో ఎక్కువ సంబంధాలు న్నాయి. హైదారాబాద్ రాష్ట్రంలోని కవులతో పరిచయాలు ఉన్నాయి. అందుకనే తెలంగాణ ప్రాంత భాషా విశిష్టతను పద్యాల్లో కొనియాడాడు.

"అచ్చతెనుంగు కబ్బమున కాదిపదంబయి పొల్చు భాగ్యమున్ హెచ్చుగ గన్న దేశమిది" (శ్రీకృష్ణదేవ రాయాంధ్ర భాషా నిలయం రజతోత్సవ సంచిక) అచ్చతెలుగు భాష విలసిల్లిన ప్రాంతం తెలంగాణ అని స్పష్టంగా ప్రకటించాడు. గుర్రం జాషువాకి కూడా హైదరబాద్ రాష్ట్ర సాహితీవేత్తలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. "ఉరుదు శారదయూరేగుధరణిలోన /తెలుగు బిబ్బోకవతి పేరు నిలుపుచున్న సరసులకు మీకు వలపుటంజలి ఘటింతు" (జామీను రైతు-20-8-1937) తెలంగాణ సాహిత్యానికి, కవులకు జాషువ కితాబు ఇచ్చాడు. ఉర్దు సాహిత్యం ఊరేగుతున్న ప్రాంతంలో, తెలుగు సాహిత్యనికి సేవచేసే సరససాహితీవేత్తలకు జాషువ వలపు టంజలి ఘటించాడు. "ఉరుదు, ఫారసి, ఆంగిలేయ, మరబీయున్నిన్ను స్నేహింప, నీ/సరసు ల్కింకరులై, నినుంగొలువ, నిచ్చాలీలశ్రీకృష్ణభూ/వరు నాఖ్యందన రారుసుందర సుధావాసంబులో మెట్ల కి/న్నర మ్రోయింపుము, రేబవల్ దెలుగు రాజ్ఞీ రాజ హంస ధ్వనిన్" బహుభాషల సాహిత్య సంగమక్షేత్రమై అలరారే హైదరాబాద్ తెరుతెన్నులను జాషువా విశేషంగా వర్ణిం చాడు. తెలంగాణలో గొప్ప త్రోవలోకవితాసంచారము సాగుతుందని పల్లా దుర్గయ్య పాలవెల్లి కావ్యానికి ముందుమాటలో విశ్వనాథ అభినదించాడు. "తెలం గాణలో మాట్లాడే తెలుగు భాషకు కొన్ని ప్రత్యేకతలు, కొంత వైశిష్ట్యము ఉన్నది" అని 1953 లోనే శ్రీశ్రీ పేర్కొన్నాడు. మిగతా ప్రాంతాలవారు పరిహసిస్తారని సందేహించకుండా తెలంగాణ రచయితలు తమప్రాంత ప్రజల దైనందిన జీవిత భాషనే రచనలల్లో ప్రయోగిం చాలని సూచించాడు. అలంపూరు మహాసభల్లో సురమ మౌళి కథవిన్న విశ్వనాథ ఇది సజీవభాష ఇలాగే రచనా కొనసాగించమని సురమౌళి ని అభినందించాడు.

"చాలామంచి తెలుగు పదాలు తెలంగాణ, రాయల సీమ గ్రామ గ్రామాల్లో ఉన్నాయి. వాటిని సాదరంగా స్వీకరించి అందరూ అందుకొని ఉపయోగించాలి" (పందిరి మల్లిఖార్జున రావు శతజయంతి సంపుటం) జమ్మల మడుగు మాధవ శర్మ కవి పండితులకు హితవు చెప్పాడు. ప్రకాశం జిల్లా ఏదుబాడు నుండి వచ్చి, నల్లగొండ జిల్లా చండూరు లో స్థిరపడిన అంబటి పూడి వెంకట రత్నం ఈ ప్రాంత సాహిత్యానికి ఎనలేని సేవ చేశాడు. అంబటిపూడి ప్రాంతాలకతీతంగా 'సాహితీ మేఖల 'సంస్థను స్థాపించి, దాశరథి, దేవులపల్లి రామానుజ రావు లాంటి ఎంతోమంది కవుల రచనలను ప్రచురించాడు. నైజాము రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల కొత్తతరం కవులకు 'సాహితీమేఖల' ఒకవేదిక లాగా ఉపయోగపడిందని, అంబటిపూడి అరుదైన కృషిని రామానుజారావు అభినందించాడు. జయధీర్ తిరుమలరావు సంపాదకత్వంలో వెలువడిన 'సురవరం ప్రతాపరెడ్డి గారి సన్నిధికి కవిపండితులు రాసిన లేఖలు' పుస్తకం చదివితే ప్రతాపరెడ్డితో, తెలంగాణతో అప్పటి ఆంధ్ర ప్రాంత రచయితలుకు ఉండే సాహిత్య అనుబంధం అవగత మవుతుంది. అయితే రాయప్రోలు సుబ్బారావు. కురుగంటి సీతారామయ్య లాంటి పండితులు, కవులు ఎంతోకాలం తెలంగాణలో ఉన్నప్పటికి ఈ ప్రాంత భాషాసాహిత్యాల విశిష్టను వారు గౌరవించలేదని, వీరి రచనల్లో తెలంగాణ అస్మితకుతావులేదని తెలంగాణ వాదులు విమర్శించారు.

తెలంగాణ ప్రాంతంలోని భాషా సాహిత్యాలనే కాకుండా వీరోచితమైన తెలంగాణా పోరుతత్వానికి ఆంధ్రప్రాంతకవులు అక్షర జేజేలు పలికారు. "తెలంగాణ తెలంగాణ ధీరుల మొగసాల/తెలంగాణ తెలంగాణ విప్లవోజ్వలగాథ"అని ఆవంత్స సోమసుందర్ సాయుధ పోరాటానికి వజ్రాయుధాన్ని అందించాడు, ఆరుద్ర, బొల్లిమంత శివరామకృష్ణ, గంగినేని, మహీధర, తుమ్మల వెంకటరామయ్య లాంటి అభ్యుదయ కవులెందరో తెలంగాణా సాయుధ పోరాటాన్ని కలమెత్తి గళమెత్తి గానం చేశారు. సురవరం ప్రతాప రెడ్డి కాలం నుండి తెలంగాణా ప్రాంత కవి పండితుల ఆనాటి ఆంధ్రప్రాంత కవి పండితు లను సమాదరించారు. అక్కడి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య ఉద్యమాలతో కలిసి నడిచి ప్రజా చైతన్యాన్ని ప్రజ్వలింపజేశారు. భాగ్యరెడ్డి వర్మ ఆది ఆంధ్ర ఉద్యమానికి జవ జీవాలను అందించాడు. బ్రిటీషాంధ్రలో దళిత చైతన్యానికి తాత్విక స్పృహను సమకూర్చాడు. తొలి

దళిత కవి కుసుమ ధర్మన్నకు ప్రేరణగా నిలిచాడు. జాషువా, విశ్వనాథ, శ్రీశ్రీ, అడవి బాపిరాజు లాంటి ఎంతో మంది కవుల సాహిత్యాన్ని నైజామాంధ్రులుహొ గుండెలకు హత్తుకున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి సంఘీభావంగా 45 మంది సీమాంధ్ర కవులు కావడి కుండలు (కోయి కోటేశ్వరరావు) సంఘీభావ కవిత్వంతో జై కొట్టిన ముచ్చట చరిత్ర ఎప్పటికీ మరిచిపోదు. తెలంగాణాను తల్లిలాగా ఆరాధించి, వీరోచిత పోరాట వారసత్వాన్ని గానం చేశారు. 'జిలుగు వెలుగుల తెలుగు జాబిల్లి' 'విప్లవాలమల్లి', 'ప్రజాపోరులో పునీతమైన పుడమి', 'సామ్యవాదానికి గుండెకాయ', 'వేలాది అమరత్వాలను పెనవేసుకున్న యోధ', 'చరిత్రలో పోరు కేతనాల విత్తనాలు నాటుకొని త్యాగాల పంటల్ని సంచుల కెత్తిన వీర మాగాణం' ఇలాంటి ఔచితీ మంతమైన విశేషణాలతో బహుముఖీనమైన తెలంగాణ గొప్పతనాన్ని సీమాంధ్ర కవులు అభివర్ణించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో, తెలంగాణ భాషాహొ సాహిత్యాలను అవహేళన జేసిన ఆంధ్ర కవి పండితులను ఘాటుగా విమర్శించారు. నిరాధారమైన వారి వ్యాఖ్యలను తెలంగాణ వాదులు వ్యతిరేకించారు. తెలంగాణ ప్రాంతంలో సమున్నతంగా విలసిల్లిన సారస్వత వరివస్యను నిజాయితీగా ప్రస్తుతించిన సీమాంధ్ర కవి పండితుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో అణగారిన వర్గాలనుండి వచ్చిన కవులు రచయితలు, ప్రజా వాగ్గేయ కారులేహొ సజీవ భాషకు పట్టం కట్టారు. ఈ విషయాన్ని ప్రత్యేకించి అధ్యయనం చేయవలసిన అవసరముంది. రెండు ప్రాంతాల కవులు, రచయితలు ఆత్మగౌరవాన్ని చాటి చెప్పుకుంటూనే పరస్పర సంఘీభావ ఎరుకతో భాషా సాహిత్యాలను మరింత సంపద్వంతం చేయాలి.

**ఆధార గ్రంథాలు :**


1. ఆత్మకథల్లో ఆనాటి తెలంగాణ - గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి
2. రంగనాథ రామాయణ పీఠిక - ఆచార్య పింగళి లక్ష్మీకాంతం
3. కీర్తితోరణం-ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి
4. తెలంగాణ సాహిత్య వికాసం - కె శ్రీనివాస్
5. నిజాం రాష్ట్ర కావ్య ప్రశంస - శేషాద్రి రమణ కవులు
6. పరిశోధనా వ్యాసమంజరి - శేషాద్రి రమణ కవులు
7. పందిరి మల్లిఖార్జున రావు శతజయంతి సంపుటి
8. కావడి కుండలు (సంకలనం) - కోయి కోటేశ్వర రావు


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# దండోర సాహిత్యం – పరిశీలన



– డా॥. పుల్ల కుమారస్వామి

తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, హన్మకొండ.

**పరిచయం**

ఈ నిచ్చెన మెట్ల భారత సమాజంలో అసమానతలు ఉన్నవనేది కాదనలేని సత్యం. ఇదే తరహాలో దళితుల్లో సైతం ఇలాంటి వ్యవస్థ వ్యవహారంలో ఉంది. అయితే నేడు దళితులుగా గుర్తించబడిన షెడ్యూల్డ్ క్యాస్ట్ వారు మాకు అన్ని రంగాలల్లో అన్యాయం జరుగుతుందని, అగ్రవర్గాల మీద అనునిత్యం నిలబడి కొట్లాడటం, పోట్లాడటం, తిట్టడం. జరుగుతుంది. మరి దళితుల్లో కూడా అగ్రవర్ణాల మాదిరిగా నేడు వ్యవహారంలో కన్పిస్తుంది. అగ్రవర్ణాలను మారు మారు తిట్టడం కాదు, నీ దళితుల్లోనే అసమానతలు కన్పిస్తున్నాయి కాదా వీటిని ఎందుకు ప్రశ్నించట్లేదు అని బయలు దేరిన ఉద్యమము నకు మాదిగ దండోరా ఉద్యమం. ఈ ఉద్యమం 1994 జూలైలో మందకృష్ణ మాదిగ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఏర్పడింది.

షెడ్యూల్డ్ క్యాస్ట్‌లో దాదాపు 61 కులాలు ఉన్నాయి. మరి ఆఖరికి అందరికి సరైనా న్యాయం జరుగుతుందా అని గమనించినప్పుడు సమానత్వం కన్పించట్లేదు. కేవలం కొన్ని కులాలకు చెందిన వాళ్ళు మాత్రమే అన్ని రంగాల్లో (విద్యా, ఉద్యోగ, ఆర్థిక మొ॥) ముందంజలో ఉన్నారు. వీరి తర్వాత కొంచెం మాదిగలు కన్పిస్తున్నారు. కానీ మిగిలిన 58 కులాల పరిస్థితి ఏంటి? వారికి కూడా సరైన సామాజిక న్యాయం జరగాలి కదా అని ప్రశ్నిస్తూ బయలు దేరిన సంఘం దండోరా (యం.ఆర్.పి.యస్), ఇది అనేక పరిశీలనల ద్వారా తేలింది. 15 శాతంగా ఉన్న యస్.స్సి రిజర్వేషల్లో ప్రతి రంగంలో దాదాపు పదిశాతం మాల కులస్తులే ఉన్నారు. మరి మిగతా దళిత కులాలకు అన్యాయం జరుగుతుందని గుర్తించిన సంఘం దండోరా (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఈ అసమానతను పూడ్చడానికి బలమైన ఉద్యమంగా బయలుదేరిందే దండోరా (మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి) ఉద్యమం. గ్రామ కమిటీలను ఏర్పరచి నేడు జాతీయ స్థాయి ఉద్యమ సంస్థగా గుర్తింపు పొందింది.

ఇది 1994లో కేవలం 20 మంది డిగ్రీలు కూడా పూర్తి చేయని యువకులతో బయల్దేరి నేడు నాలుగు రాష్ట్రాలలో అతిపెద్ద సంఘంగా గుర్తింపు పొందింది. జనాభా ప్రాతిపాదికన రాష్ట్రంలో ఎక్కువ ప్రజలు ఎవరైతే ఉంటారో వారందరిని దృష్టిలో ఉంచుకొని అట్టడుగు స్థాయి కులాల వారికి సరైన న్యాయం జరుగాలంటే యస్.సి.ల్లో, ఏ, బి, సి, డి వర్గీకరణ అవసరమని చెప్పి వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేస్తుంది దండోరా ఉద్యమం. “అలాగే దండోర ఉద్యమం సందర్భంగా

అన్నికులాల దళితులు ఉమ్మడిగా కనబరిచిన ఆశ్చర్య కరమైన ఒక పరిణతి ఇండియన్ రాజకీయాలలో ఒక విస్మయకరమైన విశిష్టత వర్గీకరణ ఉద్యమం పొడుగున ఎక్కడ ఎప్పుడు భిన్న దళిత ఉపకులాల మధ్య హింసాత్మక సంఘటనలేని జరుగలేదు విభేదాలు, వాద ప్రతి వాదాలు అన్న చర్చ రూపు తీసుకున్నారు" ఇది గొప్ప పరిణామం. దండోరా ఉద్యమం దళితులుగా గుర్తింపు పొందిన అనగా ఆర్థికంగా వెనుకబడిన అనేక కులాల వారందరిని దళితులే అని గుర్తు చేస్తూ వారి పక్షాన నిలబడి అనేక సందర్భాలలో ఉద్యమం చేసిన చరిత్ర దండోరా ఉద్యమానికుంది.

యస్సీలను వర్గీకరణ పేరుతో విభజించడమంటే దళిత సమైక్యతను దెబ్బ తీయడమేనని మాలమహానాడు యం.ఆర్.పి. ప్రత్యమ్నాయంగా ఉద్యమం మొదలు పెట్టింది. యస్సీలలోని అరవై ఒక్క ఉపకులాలకు సమాన హక్కులు కావాలని మాదిగ హక్కుల దండోరా పోరాటం చేస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలు (ఆంధ్ర, తెలంగాణ) మాదిగల సమస్యను సానుభూతితో అర్థం చేసుకున్నాయి. అందువల్ల అసెంబ్లీలలో వర్గీకరణ కోసం తీర్మానాలు చేశాయి. అంతే కాకుండా మాదిగల హక్కులను సత్వరం కాపాడే దిశగా ప్రత్యేక వర్గీకరణ చట్టాన్ని కూడా తీసుకు వచ్చారు. ఈ చట్టాన్ని రద్దు చేయించడంలో మాల మహానాడు విజయవంతమైన పాత్ర నిర్వహించింది. సుప్రీం కోర్టు వరకు వెళ్ళి లాబీ చేసి ఆ చట్టాన్ని కొట్టి వేయించింది.

ఇలా మాలమహానాడు మాదిగ, మాదిగ ఉపకులాల హక్కులను అడ్డుకోవడమే ప్రధాన ఎజెండాగా తన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నది. పైకి మాత్రం దళితులకు హక్కులన్ని ఉమ్మడిగా ఉండాలని సమైక్యత నాశనం కాకూడదని చెపుతుంది. ఈ రెండు ఉద్యమాలు ఈ కాలంలో కన్పిస్తున్నాయి.

ఇక్కడ చాలా జాగ్రత్తగా మనం ఒక్క విషయం గమనించాలి. 1994 తర్వాత దళిత సాహిత్యం, 1994కు ముందు దళిత సాహిత్యం. దళిత అనే పదం ఉప యోగించే నాటికి ఆ పదం వాడటం అది గొప్ప మార్పుగా చెప్పవచ్చు. కాని దండోర ఉద్యమం వచ్చిన తరువాత సాహిత్యంలో మరో నూతన మార్పు వచ్చింది. మాదిగ, చిందు, ఉక్కల వంటి పేర్లతో సాహిత్యం మొదలైంది. ఒకప్పుడు తెలుగు సాహిత్యము అగ్రవర్ణాల సొత్తుగా ఉండి వారు రాసిందే సాహిత్యం, పద్యాలు కేవలం వారికి మాత్రమే సాధ్యం అనే భావన ఉండేది. కాని దండోరా వచ్చిన తర్వాత దళిత సాహిత్యం మాదిగ సాహిత్యంలో అంతర్భాగం మాత్రమే అన్నారు. వర్గీకరణ కోసం మొదటగా "మాదిగ సాహిత్యవేదిక " అనే ఒక సంస్థ హైదరాబాదు నడిబొడ్డున ఏర్పడి మాదిగచైతన్యం అనే కవితా సంకలనాన్ని తీసుకువచ్చారు, హైదరాబాదు విశ్వవిద్యాలయం విద్యార్థులు. ఆ తర్వాత నాగప్పగారి సుందరాజు సంపాదకత్వంలో మాదిగోడు (కథాసంపుటి), ఆచార్య గుండెడప్పు కనకయ్య సంపాదకత్వంలో మాదిక్కేక, ఎండ్లూరి సుధాకర్ రాసిన వర్గీకరణీయం (దీర్ఘ కవితా సంపుటి), కొత్త గబ్బిలం, ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు రాసిన ఒక మాదిగ స్మృతి, దళిత సాహిత్యం మాదిగ దృక్పథం నాగన్నగారి సుందర్రాజు సంపాదకత్వంలో గుండెడప్పు (కవితాసంకలనం), పొనుగొంటి కృపాకర్ మాదిగ, జూపాక సుభద్ర సంపాదకత్వంలో రైతునకల దండెం (కవితా సంపుటి), జూపాక సుభద్ర, గుర్యాదుల సంపాదకత్వంలో నల్లరేగడి సాల్లు, గోగుశ్యామల సంపాద కత్వంలో నల్ల పొద్దు, పసునూరి రవీందర్ సంపాద కత్వంలో మాదిగపొద్దు, వేముల ఎల్లయ్య కక్క, సిద్ధి (నవలలు), ముత్యం చిందుల ఎల్లమ్మ, గోగు శ్యామల నేనే బలాన్ని (టి.ఎన్. సదాలక్ష్మి జీవిత చరిత్ర), డప్పోల్ల రమేష్ కువ్వ (కవితా సంకలనం), చిటికకోల దండోర (వర్గీకరణ ఉద్యమ దీర్ఘ కవిత). ఇలా అనేక రచనలు డైరెక్టుగా మాదిగ, ఉప కులాల పేరుతో పుస్తక శీర్షికను పెట్టడం లేదా తన రచనల్లో మాదిగ, ఉపకులాల అంగాలను తెలుపడం జరిగింది. మాదిగోడు కథల సంపుటిలో ఇప్పుడు నడుస్తున్నది మాదిగ సాహిత్యోద్యం అన్నాడు నాగప్పగారి సుందర్రాజు.

**ముగింపు :**

అంతేకాక సాహిత్య పదజాలంలో కూడా గొప్ప మార్పు

వచ్చింది. దళిత సాహిత్యం రాకముందు వరకు సాహిత్య పదజాలం ఇప్పుడున్న విధంగా లేదు.

అగ్రవర్ణాల వారి పదజాలం ఎక్కువగా సాహిత్యంలో కొనసాగేది. అస్తిత్వ ఉద్యమాలు మొదలైన తర్వాత మాదిగ సాహిత్యం ద్వారా సాహిత్య పదజాలంలో కూడా మార్పు వచ్చింది. మాపల్లె ఉత్పత్తిలో వాడే పదాల సౌందర్యంతో సాహిత్యాన్ని కొనసాగిస్తాము అని రచనలు కొనసాగించారు. అలాంటివి సియ్య, బువ్వ, చెప్పు, గూటం, డప్పు, చిత్రా, చిటికెనపుల్ల, వట్టితునకలు, ఇలా అనేక పదాలు కూడా సాహిత్యంలో విస్తృతంగా ప్రయోగించబడి దళితకులాల సంస్కృతి, అలవాట్లను, కట్టుబాట్లు సాహిత్యంలో చోటు చేసు కున్నాయి. దండోరా ఉద్యమం దళిత సాహిత్యాన్నే కాదు, ఆ మాటకొస్తే మొత్తం ఆధునిక సాహిత్యాన్ని, సమాజ, రాజకీయ చరిత్ర నుంచి వేరు చేసి, చర్చించడం, విభేదించటం, విమర్శిం చడం జరిగింది.

**పాద సూచికలు :**

1. కత్తి పద్మారావు కులం ప్రత్యామ్నాయ సంస్కృతి,
2. యస్వీ సత్యనారాయణ, దళితవాద వివాదాలు,
3. జే.యస్ రఘుపతిరావు, దళిత ప్రస్థానం,
4. దార్ల వెంకటేశ్వర రావు, వీచిక,
5. జిలుకర శ్రీనివాస్, పడవల చిట్టి బాబు, దళిత సాహిత్యం చేసిన విషప్రయోగం'
6. కె. సత్యనారాయణ 'ఆంధ్రప్రభ' జూన్ 5

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# ఆదర్శ వ్యక్తిత్వానికి ప్రతీక ప్రవరాఖ్యుడు



- డా॥. మెండా దేవానంద్ కుమార్
తెలుగు శాఖాధ్యక్షులు, డాక్టర్ లకిరెడ్డి హనుమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం, ఎన్టీఆర్ జిల్లా.

**1.0. ఉపోద్ఘాతం :**

శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన 'అష్టదిగ్గజ' కవీంద్రులో అల్లసాని పెద్దన ప్రముఖుడు. ప్రబంధ రచనకు ఆద్యుడు. తెలుగు సాహిత్యంలో పంచ మహా కావ్యాలుగా ప్రసిద్ధ చెందిన వాటిలో మొదటి మహాకావ్యం "మను చరిత్ర" రచించిన పండిత పురుషోత్తముడు పెద్దన. తన వంశమును గూర్చి వివరముగా పెద్దన్న ఎక్కడ పేర్కొనక పోయిన చొక్క నామత్యుని పుత్రుడని తెలుస్తుంది. పెద్దన రాయల ఆస్థానమున చేరక మునుపు కడప ముండల మున 'కోకోట' గ్రామ సమీపమునందు నివసించెను. పెద్దన నందవరీక స్మార్త బ్రాహ్మణుడు, పెద్దన గురువు శఠకోపయతి. రాయులు స్వయంగా పెద్దన కాలికి గండపెండేరము తొడిగి, కవులలో పెద్దన్నగా గౌరవించి కోకటము అను అగ్రహరము బహుకరించెను.

'ఆంధ్ర కవితా పితామహుడు' బిరుదును పొందిన సత్కవి. తాను రచించిన 'మను చరిత్రమును' రాయలకు అంకితమిచ్చిన ధన్యజీవి. వీరు రచించిన మరొక కృతి 'హరికథాసారము' దీనిని తన గురువగు శఠకోపయతికి అంకితమిచ్చెను. స్థూలముగా పెద్దన కవి పదునారవ శతాబ్దము పూర్వ భాగమును జీవించి యున్నాడు. రాయలు తనకు ఇచ్చిన అగ్రహారములను తిరిగి దేవాలయములకు ఇచ్చివేసిన పుణ్యమూర్తి, ఉదారుడు అల్లసాని పెద్దన.

**2.0. కీలక పదాంశాలు :**

పుణ్యమూర్తి, ఉదారుడు, అగ్రహారము, సత్కవి, గండపెండేరము, అష్టదిగ్గజములు, పితామహుడు, గురువు, ఆస్థానము, పండిత పురుషోత్తముడు, మహా కావ్యాలు.

**3.0. గ్రంథ నామము :**

"మను చరిత్ర" అనునది కావ్య ప్రసిద్ధ నామము. కాని ఆశ్వాసాంత గద్యములలో పెద్దన గారు "స్వారోచిష మనుసంభవము" అని మాత్రమే వ్యవహరించారు. శ్రీ కృష్ణదేవరాయలు కూడా స్వారోచిష మనుసంభవమను" గ్రంథమును రచింపమని కోరి ఉన్నారు. అయితే గ్రంథ భాగమున, అనగా ఆరవ ఆశ్వా సాంతమున ఫలశ్రు తిగా చెప్పిన పద్యములో స్వారోచిష చారిత్రమని పేర్కొనుట జరిగింది.

**4.0. మను చరిత్ర - మూలము :**

మను చరిత్రకు మూలము వ్యాస విరచిత సంస్కృత మార్కండేయ పురాణము. ఇందులో స్వారోచిష మను సంభవ వృత్తాంతము సమగ్రముగ గలదు.

**5.0. కథా సంగ్రహము :**

మను సంభవము'నకు కారణభూతుడగు వాడు ప్రవరాఖ్యుడు. అతని వర్ణనతోడనే కథారంభమైనది. ప్రవరుడు అరుణాస్పద పురమున నివసించే బ్రాహ్మ ణోత్తమ్ముడు.

"ఆపురి బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞ
మూర్తి, భా
షాపర శేషభోగి వివిధాధ్వర నిర్మల ధర్మకర్మ దీ
క్షాపరతంత్రు డంబురుహ గర్భకులాభరూం, బనారతా
ధ్యాపన తత్పరుండు ప్రవరాఖ్యుడ్ లేఖ్య తనూ
విలాసుడై"..... అని

ప్రవరుని విశిష్ట గుణ సంపదను పెద్దన్న వివరించారు. శిరీషకుసుమ పేశల (మృదువైన ) సుధామ యొక్తుల తోడనే పై పద్యము వె లుగొందిన చున్నది. ప్రవరుడు "మకరాంక (మన్మథ) శశాంక(చంద్రని) మహోజ్ఞ్మ మూర్తి అనుట' అతడు మిక్కిలి సౌందర్యము గలవాడు అని తెలుస్తుంది. ఆ గుణము కథా కథనమునకు బీజప్రాయ మైనది. "మరున్నారి శిరోరత్నమైన వరూధిని" యక్తతన యందు వసంతకంతులన్ చక్కదనంబునన్ గెలువ జాలిన వాడని ప్రశంసించింది. ఆతని సౌందర్య గుణం రాబోవు కథకు జవము జీవమునైనది. ప్రవరుని కుటుంబ మతి పవిత్రమైనది. భార్య అన్నపూర్ణకు సాటి అయినది. తలిదండ్రులు పరమ పూజ్యులు. వారి ఇంటికి ఎంత మంది అతిథులు వచ్చినా లేదనకుండా వండి పెట్టేది. వారికి కావలసిన పాడి పంటల గలవు. ప్రవరుడు నిర్మల ధర్మకర్మలు గలవాడు.

క్రమమం తప్పకుండ యజ్ఞ యాగాదులు నిర్వహించే వాడు. తీర్థయాత్రలు అన్న ప్రీతి. తీర్థయాత్రలు చేసే వారు తమ ఊరు వస్తే ఎదురేగి అతిథి మర్యాదలతో సత్క రించేవాడు. ఒకరోజు సిద్ధుడు ప్రవరుని గృహమునకు వచ్చెను. అతిథి సత్కారములచే ప్రవరుడు వారిని సంతృప్తి పరిచాడు. సిద్ధుడు ఇంత చిన్న వయసులో పెక్కు తీర్థ యాత్రలు చేసిన రీతి అడిగి తెలుసుకున్నాడు. ప్రవరునికి తీర్థయాత్రలు అంటే ఎంతో మక్కువ అన్న సంగతి సిద్ధుడు గ్రహించి తన వద్ద ఉన్న ఒక పాద లేపనం ఇచ్చి దానిని పాదములకు పూసుకొని కోరిన తీర్థములకు వెళ్ళవచ్చునని చెప్పి వెళ్లిపోయినాడు.

"తుహిన భూధర శృంగ శ్యామల కోమల
కానక హేమాడ్య దరీ జరీ నిరీక్షాపేక్షన" చనినాడు.

ఈ సన్నివేశం సిద్ధ ప్రవర సంభాషణ రమణీయ నాటకీయ విధానమున కమనీయంగా ఉన్నది. ఇందు పెద్దన "చతురు వచోనిథిత్వము" ప్రచురమగుచున్నది శబ్దార్థా లంకార ధ్వనులతో "శిరోష కు సుమపే శల సుధామ యొక్తులు" స్ఫూరించుచున్నవి. గృహస్థాశ్రమ ధర్మకర్మల స్వరూప స్వభావములు అలరారుచున్నవి. ప్రథమాశ్వాస కథాకథన విధానము పెద్దన కవితా చాతుర్య మాధుర్యంగానున్నది. పాద లేపన ప్రభావమున ప్రవరుడు హిమగిరి కేగినాడు.

"అటజని కాంచె భూమి సురుడంబర చుంబి శిరస్సర
జరీ
పటల ముహుర్ముహుర్లు రదభంగ తరంగ మృదంగ
నిస్వన
స్ఫుట నటనానుకూల పరిపుల్ల కలాప కలాపి
జాలముం
గటక చరత్కరేణు కర కంపిత సాలము శీతశైలమున్"

ప్రవరుడు హిమాలయమున కేగి వివిధములగు వింతలు విశేషములు చూసినాడు. మధ్యాహ్నం అవటం చేత సూర్యరశ్మికి పాద లేపనం కరిగిపోయినది. అనుకోని ఈ సంఘటనతో మిగుల విచారించినాడు. అంతలో గాన ఘూర్జిత మగు ఒక కోన చూసినాడు. అచ్చటకు వెళ్లి ఒక భవనమందలి అప్సరస అయిన 'వరూధిని' ని చూచినాడు. మా యూరికి బోవు మార్గము తెలుపుమని అడిగాడు. ఆమె ప్రవరుని చూచినంతనే వాని సౌందర్యమునకు అబ్బురము చెందినది. ప్రవరునియందు మోహము నొందినది. తన వలపు తలపు తెలిపినది. అచట ఉండుమని ప్రార్థించినది. అందుకు ప్రవరుడు తిరస్కరించినాడు.

ఆమె తళుకు బెళుకులు చూపించినది అవి వ్యర్థ మైనవి. యుక్తులు, ప్రయుక్తులు, పలికి నిలువరింప చేసింది. ఫలితము లేకుండా పోయింది. ఇక లాభం

లేదనుకొని తటాలున వానిని కౌగలించుకున్నది. ప్రవరుడు ఆమెను త్రోసి వేశాడు. అగ్నిహోత్రుని ప్రార్థించి హిమగిరి ఉత్తుంగ శృంగము నుండి "కలచునే సతుల మాయల్ ధీర చిత్తంబూలన్ " అని వెడలి పోయినాడు. "ప్రవరుని వియోగము వలన వరూధిని ప్రబలమగు విరహ వేదన చెందినది. ఆమె ప్రణయ వృత్తాంతము ఒక గంధర్వుడు తెలిసికొనినాడు. మాయ ప్రవరరూపం ధరించి, వరూధినితో సంభోగ సౌఖ్యము ననుభవించి వెడలిపోయినాడు. వారికి "స్వరోచి" యను సుతుడు దయించినాడు. అతడు పెరిగి పెద్దవాడై సర్వలక్షణ సంపన్నుడైనాడు. ముగ్గురు పత్నులను వివాహమాడినాడు. వారియందు ముగ్గురు పుత్రులు జన్మించారు. వారిని ఒక్కొక రాజ్యమునకు అధిపతుల గావించినాడు.

ఒకనాడు స్వరోచి వేటకిగి ఒక లేడిని సంహరింప యత్నించినాడు. అంతట ఆ లేడీ "తన్ను కౌగిలింపమని" ప్రార్థించినది. అతడట్లు చేయగా, ఏది శాపవిముక్తినొంది ఒక వన దేవతగా మారిపోయింది. ఆమె నీ వలన నాకు 'మనువు' జనింపగలడని దేవతలు పలికినారు అని తెలిపినది. స్వరోచి అంగీకరించి, ఆమెతో చాల కాలము సర్వ సుఖములను అనుభవించెను. వారికి 'స్వారోచిష మనువు' జన్మించెను. అతడు వృద్ధినొంది, నారాయణ గూర్చి తపమొనరించెను. అచ్యుతుడు ప్రత్యక్షమై 'నీవు రెండువ మనువువై చాల కాలము రాజ్య పాలన చేయుదని ఆశీర్వదించి ఆరోహితుడయ్యెను. స్వారోచిష మనువు చాల కాలము రాజ్యపాలన చేసెను. అంతటితో మను చరిత్ర పూర్తయినది.

### 6.0. ప్రవరాఖ్యుని ఆదర్శ వ్యక్తిత్వం :

తన శృంగార రసోద్దీపక చర్యలతో వలపు వలను పన్నిన "వన్నెలాడి" కి చిక్కక .. కలంచునే సతుల మాయల్ ధోరచిత్తంబులన్" అంటూ ఉత్తుంగ హిమవత్పర్వత శృంగం నుంచి ప్రపంచమంతటికీ చాటి న దీర శాంతుడు ప్రవరుడు. పాత్ర చిత్రణ విషయంలో పెద్దనార్యుడు చూపిన ఔచిత్యం, సజీవ పాత్ర నిర్మాణ దక్షిణత పరమాద్భుతం. ఈ మహాశిల్పి చెక్కిన శిల్పాలు - వరణధిని, ప్రవరులు. వలపు ప్రయోగానికి, జితేంద్రియత్వానికి ప్రతీకలై భావకుల మనః ప్రపంచంలో చిరంజీవులయ్యారు. మను చరిత్రను చదివిన వాళ్ళెవరు ప్రవరుడు వలచి వచ్చిన వనితను దయావిహీనుడై, తిరస్కరించిన శుద్ధ శ్రోతయుడని తలంపరు. వరూధిని పలికినట్లు "ఇతని చదువేల" అని చింతిపరు. పైగా వరూధిని వలలో పడకుండా ధీరుడై తప్పంచుకున్న ప్రవరుడిని తలచుకుని భక్తి పూర్వకంగా నమస్కారం చేస్తారు. ప్రవరుడు ధర్మ కర్మ దీక్ష పరతంత్రుడు. కనుకనే ఇంతటి సౌందర్య వల లోకనములో నిమగ్నమైనా నిత్య అగ్నిహోత్ర కార్యాల నుంచి ప్రవరుడి దృష్టి మరలలేదు. అంతేకాదు ప్రవరుడు "వివిధాధ్వర నిర్మల ధర్మ కర్మ పోక్షా పరతంత్రుడై' అగ్నిదేవుణ్ణి ఉపాసించాడు. కాబట్టే తత్ కరుణ దృష్టిని పొంది సౌఖ్యాలు పొందాడు. ప్రవరుడు అనారతాధ్యాపన తత్పరుడు" అప్రతిహతంగా శిష్య గణాలకు వేద విద్యను నేర్పడంలో ఆసక్తి మెండు కనుకనే హిమాలయ పర్వత ప్రాంతంపై దారి తప్పినప్పుడు కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులను తలపోస్తు నిత్య కృత్యాలలో ఇది ఒకటని తలంచాడు. ఇది అతని శిష్యవాత్సాల్యానికి తార్కాణం.

ప్రబంధంలోని ప్రధాన విషయం 'మనుసంభవం' మనువు ధర్మశాస్త్ర రచయిత కనుక అతనిలో మానవ కోటికి స్మృతి రాయగలిగిన వారి ఐహిక ఆయుష్మిక ధర్మాలను పరిపాలించదగిన లక్షణాలుండాలి. మనువు సకల భువన రక్షాదక్షుడు, తేజోవిధుడు ధర్మ స్వరూపుడు. ఇటువంటి మనుసంభవంలో జన్మ సంస్కారాది సద్గుణ గుణ నిరూపణ నిగూఢమై ఉంటుంది. అటువంటి మనువు పుట్టుకకు బీజము ప్రవరుడు. ప్రవరుడు మోక్ష పురుషార్థ సాధకుడయిన ధీరశాంతుడు.

"రశముమనని పేరొకనిన ధీరశాంతుడు. ప్రవరుడు 'వ్రతుడై దినములు గడిపే విప్రుడు. అప్సర సంభోగాది సుఖమైన సశరీర స్వర్గ సుఖము ఎన్ని భవంబులకో కలుగును అన్న వరూధిని ప్రశ్నకు కాములకు అది వర్తిస్తుంది" అని జవాబు ఇచ్చిన అకాముకుడు ప్రవరుడు. ప్రవరుడు అర్థకామాల కంటే అతీతంగా ధర్మ మోక్షాలని ఉపాసించాడు. వలచి వచ్చిన వరూధిని కామానికి

దాసుడు కాలేదు. అది అతని పరిపూర్ణ వ్యక్తిత్వానికి తద్వారా సంపాదితమైన దైవీగుణ సంపదకు నైష్ఠిక శిఖామణి తత్వానికి నిదర్శనం.

**7.0. ముగింపు :**

భారతీయ సంప్రదాయ సిద్ధమైన ఏకపత్నీతత్వం, పవిత్ర ధర్మం, పరనారి మాతృభావం, ఇంద్రియ నిగ్రహం, స్వధర్మ నిర్వహణ విశ్వాసం, ఇత్యాది మహోన్నత గుణాల పీఠిక ప్రవరాఖ్యుడు. శాంత వైరాగ్యాలతో కూడి వీరానికి పరాకాష్టగా నిలచిన ప్రవరాఖ్యుడు సాహిత్య లోకంలో తన పేరును శాశ్వతం చేసుకున్నాడు. ఆనంద పరవశాన పాఠక లోకానికి నీతినియమాలు, సంప్ర దాయాలు కట్టుబాట్లను సుతిమెత్తగా బోధిస్తాడు.

**8.0. ఆధార గ్రంథాలు :**


1. ఎం.వి.ఎల్.నరసింహారావు, కావ్యపరిచయాలు - మనుచరిత్ర,ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ. 1974, హైదరాబాద్
2. పింగళి లక్ష్మీకాంతం, ఆంధ్ర సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2005, హైదరాబాదు
3. ద్వా.నా. శాస్త్రి, తెలుగు సాహిత్య చరిత్ర, ప్రతిభ పబ్లికేషన్స్, 2004, హైదరాబాదు.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# మహాభారతానికి మణిహారాలుగా ఉపాఖ్యానాలు - వ్యక్తిత్వ వికాస నిర్మాణ ప్రతీకలు



- డా॥. రేచర్ల శ్రీలక్ష్మి
తెలుగు ఉపన్యాసకురాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శృంగవరపుకోట.

కాలం చెక్కిన కమనీయ కవితా శిల్పం మహాభారతం. మానవ జాతి మనుగడకు, జీవన గమనానికి కావాల్సిన ధర్మాలను బోధించి వాటిని ధర్మమార్గంలో నడిపించగల మంచి క్రమశిక్షణతో కూడిన నాయకత్వము గలిగిన అద్భుత కవితాఖండం మహాభారతం. నుడికారపు సొంపులతో, ఆఖ్యాన కథాగమనంతో, అంతర్గతమైన ఉపాఖ్యానాల మణిదీపాలతో, కవితాగతమైన శయ్యా మాధుర్యంతో, గుణేతిహాసంగా, ధర్మనిరతను చాటి చెబుతూ మానవ జాతికి అందిన మహనీయ లిఖిత పూర్వ వరం మహాభారతం. చైతన్యమే ఊపిరిగా, సజీవ కళయే శరీరంగా, ఉత్కృష్టమైన ధర్మం, నీతి, సాంప్రదాయం వంటి అంశాలే అంగాలుగా, భారతీయతే ఆత్మగా పరిఢవిల్లిన అక్షర మానవ రూపం మహాభారతం. అందుకే దాశరథి రంగాచార్య " భారతానికి భగవద్గీత ఆత్మ పాండవుల చరిత్ర శరీరం, చతుర్విధ పురుషార్థ విజ్ఞానం జీవితం. ఇతిహాసాలు, ఉపాఖ్యానాలు, మానవ జీవిత మనే సముద్రాన్ని బంధించి బాదరాయణుడు మానవాళికి, అందించిన అమృతకలశం", (దాశరథి, ఆది పంచకం : 94) అని మహాభారతాన్ని గూర్చి పలికిన వాక్కులు అక్షర సత్యాలు. ఎంతో మహిమాన్వితంగా, మరెంతో ఆహ్లాద భరితంగా, ఇంకెంతో హృదయా మోదయోగ్యంగా అనవతరం వికసిస్తూ గుభాళించు నవ వసంతం మహాభా రతం. అలుపెరగని మహాయోధుని పోరాట పటిమలా, ముగ్ధనాయిక సౌందర్య విలసితంలా, ధర్మవిచక్షణుడి ధర్మసారంలా, కృద్ధ ప్రతినాయక విఖండితముగా, అపూర్వమైన శాంతి కాముకుల ప్రియనేస్తంగా, పండిత జనభాజకంగా,రస ప్రియుల మానసోల్లాసంగా, అలంకార ఛందో భూషితంగా భ్రాజిల్లుతూ భారతజాతికి గర్వకారణమే కాక ప్రపంచానికంతటికి తరగని పెన్నిధిగా, విజ్ఞానసర్వస్వంగా విలసిల్లుతున్న మహాభారతం విశ్వ మానవజాతిలో మనకు ప్రతిష్టను, పూజ్యభావాన్ని కలిగింప చేస్తోంది. మహాభారతం గురించి ఒక్క మాటలో చెప్పాలంటే మానవ ధార్మిక జీవన ప్రవృత్తికి మహాభారతం ప్రాణాధారం.

ఇంతటి దివ్యేతిహాసంగా, చతుర్విద పురుషార్థాల సాధనే ధ్యేయంగా, భారతీయ వాఙ్మయంగా భారతాన్ని తీర్చిదిద్దిన అపూర్వ కవితా విలసితుడు, విశిష్ట తపోనిధి, భారతానికి బీజప్రాయుడు, కవితా విరించి శ్రీ వేదవ్యాస మహర్షి. మానవ జాతి ఉద్ధరణకు వ్యాసుడు పడిన శ్రమ, తపన, ఆర్తి, ఆవేశం, ఆవేదన భారతంలోని ప్రతి అక్షరంలో కనిపిస్తుంది. అపూర్వ అక్షయపాత్ర అనే భారతాన్ని అందించిన సాహితీ స్రష్ట, మహిమాన్విత ద్రష్ట, మహనీయుడు

వ్యాసుడు. మానవ జాతి సాంతం ఋణపడిన మహోన్నతుడు, శ్యామాంగుడు శ్రీకృష్ణ ద్వైపాయనుడు. సంస్కృతంలో వ్యాస ప్రోక్తమైన ఈ మహాభారతం కాలగమనంలో దేశంలోని పలు ప్రాంతీయ భాషల్లోనూ అనువదింపబడుతూ వచ్చింది. అన్నింటిని తోసి రాజని తెలుగు భాషలో మహాభారతం ఒక స్వతంత్ర కావ్యంలా విలసిల్లింది.

తెలుగు తల్లికి మణిహారంగా, తెలుగు జాతికి ఆదర్శంగా, తెలుగు సాహితీ క్షేత్రానికి ఉద్దీప్త గంధమయ పారిజాత వృక్షంలా వికసించినది ఆంధ్ర మహాభారతం. ఇంతటి ఉజ్జ్వల మణిమయ సువర్ణ భూషితంగా తెలుగు భారతాన్ని నిర్మించిన సారస్వత శిల్పులు "కవిత్రయం" అని ప్రశస్తినొందిన నన్నయ, తిక్కన, ఎర్రనలు. వీరు వేరు వేరు కాలాలలో, వేరు వేరు ప్రాంతాలలో తమ రచనల్ని సాగించినప్పటికి కవిత్రయ భారతం స్వరూపం లోనూ, సందేశంలోనూ ఏకవాక్యతతో విలసిల్లుతూ ఉంది. ఈ ఘనతను సాధించుటకు ఆద్యులు, అన వంద్యులు, అపర వాల్మీకిలు నన్నయభట్టు. విశ్వనాథ "ఋషి వంటి నన్నయ రెండవ వాల్మీకి" అని ప్రశంసిం చారు. క్రీ॥శ॥ 11వ శతాబ్దికి చెందిన రాజరాజనరేంద్రుని ఆస్థాన కవిగా, రాజపురోహితునిగా విలసిల్లిన నన్నయ ప్రసన్న కథా కవితార్థయుక్తి, అక్షర రమ్యత, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం అనుతన కవితా గుణాలతో మహాభారతాన్ని ప్రకాశింపజేశాడు. నన్నయ అద్భుత కథాకథన శిల్పి. ఈతని కవితా నిపుణత తన 2 1/2 పర్వాల మహా భారతంలో ఉపాఖ్యానాల్లో తారాస్థాయిన గోచరమౌతుంది. ఇతివృత్తి నిర్వహణ సామర్థ్యంతో, చతురమైన సంభాషణా చాతుర్యంతో, సుబోధకంగా విలువల ఆపాదనలో నన్నయ చూపిన నేర్పు, కూర్చిన కూర్పు అత్యద్భుతం. "శ్రుత స్వార్థస్య కథన ముపాఖ్యానం ప్రచక్షతే " అనగా ఇతరుల వలన విన్న దానిని చెప్పటం ఉపాఖ్యానం. ఉపాఖ్యానం స్వయం సమగ్రంగా ఉండి ప్రధాన కథలో ఏదో ఒక ప్రయోజనాన్ని సాధించడానికి చెప్పబడుతుంది. నన్నయ కథల రూపంలో ఉన్న ఈ ఉపాఖ్యానాలలో నీతి, ధర్మం, మంచితనం, ఉత్తమ విలువలు, వ్యక్తిత్వ నిర్మాణ ప్రాతిపదికాంశాలు వంటివాటిని విలక్షణంగా జొప్పించి అపూర్వ కథా నిర్వహణ సాగిస్తే కథలు త్వరగా జన బాహుళ్యంలోకి వెళ్తాయి. కనక అతను ఆశించిన విలువలు కూడా అంతే వేగంగా జనులలో సిద్ధపడ తాయని అతని అభిమతం కావచ్చు. అందుకే ఉపాఖ్యా నాలను ఇంతటి క్రాంతిదర్మితాలుగా రచించాడు. నన్నయ జొప్పించిన పలు అంశాలలో మానవ జీవన క్రియలకు ప్రవర్తిత మార్గదర్శకంగా, చుక్కానిలా భాసించే వ్యక్తిత్వ వికాసాంశాలు ఉత్కృష్టమైనవి. వ్యక్తిత్వ వికాస అంశాలతో కూడిన ఉపాఖ్యానాలు వ్యక్తిత్వ నిర్మాణక్షేత్రాలుగా, మోడరన్ కౌన్సిలింగ్ సెంటర్స్‌గా వర్ధిల్లాయి. నన్నయ భారత ఆదిపర్వంలోని ఈ క్రింది ఉపాఖ్యానాలు వ్యక్తిత్వ నిర్మాణానికి ప్రతీకలుగా మలచబడిన తీరును పరిశీలిస్తే నేటి సమాజానికి యువతకు మార్గదర్శకాలుగా నిలుస్తా యనే విషయం అవగతమౌతుంది. ఆ అంశాల అవ లోకనం ఈ వ్యాసంలో చుద్దాం. అవి ప్రధానంగా ఆది పర్వంలో

1. ఉదంకోపాఖ్యానం
2. గురుడోపాఖ్యానం
3. యయాతి చరిత్ర
4. శకుంతలోపాఖ్యానం
5. గంగా-శంతనుల కథ
6. మాండవ్యోపాఖ్యానం
7. తపతీ సంవర్ణోపాఖ్యానం
8. సుందోపసుందోపాఖ్యానం
9. మందపాలోపాఖ్యానం

అను ఉపఖ్యానాలున్నాయి. వీటిలో మరల అంతర తంగా కథలు కూడా ఉన్నాయి. వ్యక్తిత్వ, వికాస నిర్మాణా నికి మెరుపు తునకలుగా, సాధనాలుగా ఈ అంశాలు కన్పిస్తున్నాయి.

**1. సవాళ్లను అధిగమించి విజయాన్ని చేరుకోవడం :**

మనిషి జీవితం సవాళ్ళమయం. సమస్యలు, ఆటం కాలు ఎదురైనపుడు వాటిని చూసి అధైర్యపడక వాటిని ఎదురించి నిబడటమే శూరత్వం. వ్యక్తిత్వ నిర్మాణంలో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం అనే అంశం ప్రధాన భూమిక వహిస్తుంది. ఆవిషయాన్ని ఓసినీకవి "తగిలే రాళ్లను పునాదిగా మార్చి ముందుకెళ్లాలని" అంటాడు. సవాళ్ళను సాహసంగా ఎదిరించి చివరకు విజయ

తీరాలను చేరిన వారిగా ఉదంకుడు, గరుడుడు, శకుంతల, గంగ కన్పిస్తారు. ఉదంకోపాఖ్యానంలో ఉదంకుడి ప్రధాన సవాలు తక్షకుడి నుండి కుండలాల ను తిరిగి పొందటం. తక్షకుడు నాగరాజు, పైగా తను కష్టపడిన కుండలాలను అపహరించి నాగలోకానికి వెళ్ళిపోయాడు. తానొక మానవుడు ఐనప్పటికీ భయపడకుండా గురు భక్తితో సంకల్పబలంతో కుండలాలు సంపాదించి గరు దక్షిణ చెల్లించాడు. శకుంతలోపాఖ్యానంలో పెళ్లైన కొద్ది కాలానికి భర్తకు దూరంగా ఉండాల్సి వచ్చి అతని రాకకై వేయికళ్ళతో ఎదురుచూస్తూ పుట్టిన బిడ్డను తండ్రి ఒడికి చేర్చాలనే తపన ఒకవైపు, భర్త ప్రేమకి పాత్రురాలవ్వాలనే ఇచ్ఛ మరోవైపు ఉండి ఈ రెండు లక్ష్యాలను సాధించడంలో ఆమె ముందు న్న ఆటంకాలు (1) తాను పట్నపు పోకడ తెలియని అమాయకపు మునిపుత్రిక, (2) పెళ్లై కొన్ని సంవత్స రాల పాటు భర్తకి దూరంగా ఉంది. (3) తనని వలచింది ఒక రాజు ఎప్పటికీ తన పట్ల పెళ్లికి ముందు ఉన్నంత ప్రేమతోనే ఉన్నాడో లేడో తెలియదు. (4) లేదని తెలిశాక అతణ్ణి కనువిప్పు కలిగించేందుకు ప్రయ త్నించడం, ఇన్ని సమస్యలున్నప్పటికీ కొంత కొంత తన అమాయకత్వాన్ని పోగొట్టుకొని అతడు రాజైనా అది నిండుసభైనా ధైర్యంగా అతడిని భర్తగా అంగీకరించమని అడుగుతుంది. సామంతో మొదలుపెట్టి ధర్మనీతు లు చెప్పి అతడు నిరాకరించినా పంచభూతాలు, వేదాలు సాక్షాలను ఋజువులు చెప్పి చివరకు తాను అనుకున్న లక్ష్యాలు చేరుతుంది. గరుడోపాఖ్యానంలోనూ ఎంతో శక్తిశౌర్యాలు, అమేయ విక్రమం కలిగినప్ప టికీ తన తల్లి దాస్యం అనే సమస్య గరుక్మంతున్ని భాదిస్తుంది. కానీ ఎదురయ్యే ఒక్కో ఆటంకాన్ని అధిగ మిస్తూ లక్ష్యాన్ని చేరిన గరుడుడి పాత్ర ఆదర్శనీయం. గంగా శంతను కథలో అష్టవసువులకి శాపవిమోచనం, మరోవైపు శంత నుడి అపూర్వ ప్రేమను పదిలంగా కాపాడుకోవటం ఇవి రెండు గంగ ముందున్న ప్రధాన సమస్యలు. గంగానది అపూర్వ తెలివితేటలను ప్రదర్శించి కథను ముందుకు నడిపించింది. తాను కోరుకున్న ప్రేమదూరమైనా అష్ట వసువుల శాపవిమోచనానికి కట్టుబడిన ధీర వనితలా కన్పిస్తుంది. తను చేయని తప్పు కు శూలశిక్షకి గురైనప్పటికీ దానిని ధైర్యంగా ఎదుర్కొన్న వ్యక్తిగా మాండవ్యుడు కన్పిస్తాడు. ఈ పాత్రలన్నీ సవాళ్ళను ఎదుర్కొనడం వల్లనే తరువాతి తమ లక్ష్యాలను విజయవంత తీరాలను చేరుకున్నారు. అలా పరిస్థితులకు భీతిల్లకుండా సాహసంతో వాటిని ఎదుర్కొని నిలవాలని నన్నయ్య ఈ

ఉపాఖ్యానాల పాత్రల ద్వారా నిరూపించాడు. పటిష్ఠ వ్యక్తిత్వం ఏర్పరచుకోవాలని ఉపదేశించాడు.

**సత్యనిష్ఠ – ధర్మనిరత :**

లోకంలో విలువైన రత్నాలు సత్యము, ధర్మము. మామూలు రత్నాలు మనిషి మరణించాక అతని శరీరంతోనే ఉండి ఆగిపోయి ఆత్మతో వెళ్ళలేవు. కాని సత్యనిష్ఠ - ధర్మనిరత అనే రత్నాలు పరమున కూడా ఆత్మను అనుసరిస్తాయి. కాబట్టి మనిషి ఇహము కన్నా పరముపైనే తన దృష్టిని నిల్పాలి. అందుకు తోడ్పడు కల్పవృక్ష పారిజాతాలు ఈ సత్యము, ధర్మము. మానవుడు సత్యాన్ని పలుకుతూ ధర్మమును ఆచరిస్తూ ఆదర్శవంతమైన మూర్తిగా జీవించడమే సమగ్ర మూర్తిమత్వం. నన్నయ్య ప్రత్యేకంగా ఈ అంశాలను ప్రస్ఫుటీకరిం చేందుకు ఉపాఖ్యానాలను ఉత్తమ సాధనాలుగా ఎంచుకున్నాడు. ఉదంకోపాఖ్యానంలో ''కుండలమ్మ వేగ కొనిరమ్ము నాలవ నాటికి నని పూని నన్ను బనిచె ...... నేడు పోవని వాడు నిష్ఫలం బిమ్మహామత్నమంతము న నిమదికా ....... '' (మహాభారతం ఆదిపర్వం 2) అని ఉదంకుడు గురుపత్నికి ఇచ్చిన మాట ఎక్కడ నెరవేర్చలేకపోతానో అని తల్లడిల్లి పోగా అతని సత్యనిష్ట, కార్యదీక్షకు పర్జన్యుడిచ్చిన అశ్వం సాయంతో విజయుడౌతాడు. శకుంతలోపాఖ్యానంలో తనని భార్యగా అంగీకరిస్తానని, ఆమెకి తన ద్వారా పుట్టిన కొడుకుకే రాజ్యాభిషేకం చేస్తా నని మాట ఇచ్చి ఇప్పుడెవరో తెలియదన్న దుష్యంతునితో ''నుతల జల పూరితంబులగు నూతులు నూఱిటి కంటె సూనృత వ్రత ......... సూడగన్'' (మహాభారతం ఆదిపర్వ : 348) నూరు దిగుడుబావులు, యజ్ఞాలు, పుత్రులకన్నా ఒక సత్య వాక్యం మంచిదని చెప్పించాడు నన్నయ. ఇక్కడ మణిహారం లాంటి ఉపాఖ్యానంలో శకుంతలాంటి మణి

పూసచే సత్యవాక్య గొప్పతనాన్ని తెలియచేసి సత్యాన్ని ఆశ్రయించిన వ్యక్తి జీవితం, దాన్ని పాటించిన వ్యక్తి మంచి వ్యక్తిత్వానికి ప్రతీక అని తెలియజేశాడు కవి.

గంగా శంతనుల కథలో సత్యవ్రతాన్ని పాటించిన వ్యక్తిగా గంగ కన్పిస్తుంది. శంతనుడు పుట్టిన పిల్ల ల్ని చంపే స్త్రీ ఎక్కడైనా ఉంటుందా అని పరుషవాక్యాలు పలికినా వసువులకిచ్చిన మాటకోసమే అలా చేసి తన మాతృత్వాన్నే ఫణంగా పెట్టిన స్త్రీ మూర్తిగా గంగ దర్శన మిస్తుంది. సత్యవాక్కుకు కట్టుబడే గంగ అలా చేసింది. శంతనుడు కూడా తండ్రికిచ్చిన మాట ప్రకారమే గంగానది తీరంలో ఉన్న స్త్రీ పుట్టుపూర్వోత్తరాలు అడుగకనే వివాహ మాడాడు. మాండవ్యోపాఖ్యానంలో మౌనవ్రతంలో ఉన్న మాండవ్యుడు ఆ నిరతకు కట్టుబడే రాజభటులు తనను దొంగగా భావించినా, రాజు శిక్షించినా అంగీకరిం చాడు. ఇంతటి ధర్మమూర్తి కనుకనే యముడిని సైతం శపించగలిగి అతనిని విదురుడిగా జన్మించేలా చేయగలి గాడు. సత్యమును పలుకుతూ ధర్మబద్ధమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని పై అంశాల ద్వారా తెలియచేశాడు.

**బాధ్యతలు నెరవేర్చడం :**

మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తి ఏదో ఒక పని చేస్తాడు. అది జీవనాధారమైన పని. అలా బ్రతకటంతో పాటు తను నెరవేర్చాల్సిన బాధ్యతల్ని సైతం తను భుజాన వేసు కుంటాడు. అసలు భగవద్గీతలో కృష్ణుని ఉపదేశం సైతం అదే నీవు చేయాల్సిన పనిని మాత్రమే చేయి. ఫలితం, పర్యవసానం నాకు వదిలెయి అంటాడు. గరుడుడు తల్లి అయిన వినత దాస్యం తొలగించడం కొడుకుగా తన బాధ్యత అని భావించడం అందుకు అవిరళ కృషి చేసి విజయం సాధించడం, దాని ద్వారా అతని శక్తిసామర్థ్యాలు వెల్లడికావడంతో పాటు శ్రీమహా విష్ణువు నిత్యసేవ అనే కైవల్యం ప్రాప్తించింది. తల్లి చేత సర్పయాగంలో కాలిపొమ్మని శపించబడిన నాగులను ఉ ద్ధరించే పనిని భుజాన వేసుకున్నాడు వాసుకి. వాసుకి తాను సాగరమథనంలో సాయపడి అద్భుత వరాలు పొంది ఎలాంటి ప్రమాదం లేనివాడైనప్పటికీ "జననీ శాపంబు నురగకుల ప్రలయం బగుటకు మనోదు:ఖంబు ..... మేమి సేయువార ? మని చింతించుచున్న యనా నగరాజు ..." (మహా, ఆది : 152) వచ్చిన కష్టానికి దు:ఖించి, ఏ విధంగా ఈ ఆపద తొలగించాలా అని ఆలోచిస్తాడు. తన చెల్లె లు జరత్కారువుకి పుట్టే ఆస్తీకుడిచే ఈ యాగం ఆగిపోతుందని తెలుసుకొని సంతోషించి ఆ సుమూహూర్తం కోసం ఎదురుచూస్తాడు. అలాగే శకుంతలోపాఖ్యానంలోనూ శకుంతల తన భర్తని అతని బాధ్యతలని గుర్తించమంటుంది. ఇలా బాధ్యతలను నిర్వర్తించడమనే అంశానికి ప్రతీకలుగా పై వ్యక్తులను, సన్నివేశాలను చిత్రించి నన్నయ వ్యక్తిత్వ వికాసానికి హక్కులు అనుభవించడమే కాదు బాధ్యతలను సైతం నెరవేర్చాలని చెప్తాడు. బాధ్యతలు నెరవేర్చబడినపుడు వాటి ద్వారా సంపాదించిన అనుభవం, జ్ఞానం పొందిన విజయాల ద్వారా వ్యక్తిత్వం భాసిస్తుంది. అందుకే బాధ్యతలు నెరవేర్చడం కూడా వ్యక్తిత్వ వికాసానికి ప్రతీక.

**క్రోధావేశాలు విడనాడటం :**

అహం నేను అనే భావన సంకుచితున్ని చేస్తుంది. నా అనే పొరలు కళ్లకు కమ్మినపుడు మనిషి ఆశకు లోనై విచిత్రంగా ప్రవర్తిస్తాడు. నా అనే భావానికి కొంచెం భంగం వాటిల్లినా కోపం, ఆవేశాలకు లోనై చేయకూడని పనులు చేసి కష్టాలు కొని తెచ్చుకుంటాడు. అందుకే పెద్దలు ఆవేశం పనికిరాదని అంటారు. ఉదంకోపాఖ్యానంలో అన్నంలో చిన్నవెంట్రుక కనిపించిందని ఆవేశంలో పౌష్యుడికి గ్రుడ్డివాడివవమని శాపం ఇస్తాడు ఉదంకుడు. ఆ ఆవేశం వల్లనే పౌష్యుడి నుండి నిస్సంతుగా ప్రతి శాపాన్ని పొందుతాడు. గురుదక్షిణనిచ్చిన శిష్యుడికి సత్ సంతానం కలుగుతుందని ఉపనిషద్వాక్యం. ఉదంకుడు గురు దక్షిణనిచ్చి సేవచేస్తే అతనికి కలిగేది వంశాభివృద్ధి. ఆవేశం, కోపం ఉదంకునికి ఆ కోరిక తీరకుండా చేశాయి. గురుదక్షిణ చెల్లించి చాలా కాలం తపస్సు చేసి కూడా తక్షకుడిపై కోపాన్ని మర్చిపోలేకపోయాడు. ఆ కోపముతోనే జనమేజయునికిసర్పయాగబుద్ధి కలిగేలా బోధచేశాడు, సర్పయాగానికి బీజం వేసినవాడయ్యాడు. గరుడో పాఖ్యానంలో వినత చేసిన పొరపాటుకు కొడుకు అనూరుడు 500 ఏళ్ల దాసిత్వాన్ని శాపంగా ఇస్తాడు. ఈ

ఉపాఖ్యానంలోనే ఇంద్రుడు కోపంతో అమృతాన్ని గ్రహించి తీసుకెళ్తున్న గరుడిపై వజ్రాయుధం ప్రయోగించగా అది గరుడుకి అనుమతిపై ఈకను మాత్రమే తాకుతుంది. ఇక్కడ ఆవేశంగా ఆయుధాన్ని వదలిన ఇంద్రుడికి గర్వభంగం తప్పలేదు. అందుకే తర్వాత స్నేహంగా గరుడుడితో మెలుగుతాడు. సుందోపసుందులు సైతం గర్వంతో ఒకరికంటే ఒకరు బలవంతులమని కలబడుతూ ఆఖరికి ఇద్దరూ మరణిస్తారు. ఇలా కోపం, గర్వం పనికిరాదని పై విషయాల ద్వారా తెలియపరిస్తూ, వ్యక్తిత్వ వికాస నిర్మాణంలో కోపాన్ని వదిలివేయడం పచ్చులపతకమని నన్నయ తేటతెల్లం చేశాడు.

**ఆత్మవిమర్శ :**

పరనిందకంటే ఆత్మ విమర్శ మేలు. తనకు తానుగా తాను చేస్తున్నది మంచిపనో, చెడ్డపనో విమర్శించు కుంటే ఇతరుల నుండి అవమానాలు, నిరాదరణలు ఎదురు కావు. వ్యక్తిత్వ దిద్దుబాటులో ఆత్మ విమర్శ అమూల్యమైన వజ్రం లాంటిది. నన్నయ తన ఉపాఖ్యానాలలో ఈ అంశాలను పరోక్షంగా చొప్పించాడు. గరుడోపాఖ్యానంలో కద్రువ కొడుకుల కడకేగి "..................... ననిన పాములెల్ల ననయ మిదియ దల్లి పనిచెనని యధర్మువు సేయంగ నగునె? మెఱుక గలరె మగువు లెందు " (ఆం.మ, ఆది : 116) అని వారిలో వారు ఆత్మ విమర్శ చేసుకుంటారు. అధర్మం చేయడానికి ఇష్టపడకపోగా తల్లిశాపానికి గురౌతారు. గరుడుడిని ఇంద్రుడు అతని బలాన్ని చెప్పమని కోరగా "పరనిందయునాత్మగుణోత్కర పరికీర్తనము జేయగా సుచితమె సత్పురుషులకైనను ........." (ఆం.మ, ఆది:146) అని ఇతరులని నిందించడం, తమ గుణాలను మెచ్చుకోవడం చేయడం సజ్జనులకు తగునా అని ఆత్మ విమర్శ చేసుకుంటాడు. శకుంతలో పాఖ్యానంలో దుష్యంతున్ని సాక్షులు లేరని అబద్ధమాడుతున్నావని, పంచభూతాలు, వేదాలు, ధర్మం మొ॥వి ఎప్పుడూ చూస్తుంటాయని కనుక ఆత్మ విమర్శ చేసుకోమని అంటుంది. వీటి ద్వారా మనకై మనమే ఒకసారి ఆత్మావలోకనం చేసుకొంటే పొరపాటున ముందు చెడుగా ఆలోచించినా వెంటనే కనువిప్పు కలిగి మంచివైపు ఆలోచన చేసి ఉత్తమ వ్యక్తిగా రూపొందవచ్చు.

**అన్యవస్తువాంఛ కూడదు :**

ఇతరుల వస్తువులను కాని, ధనాన్ని కాని ఆశించడం తగదు. అందుకే మన వాళ్ళు పరుల సొమ్ము పాము వంటిదని అంటారు. అందుకే భగవద్గీత, బుద్ధుని బోధనలు సైతం ప్రపంచంలో దు:ఖానికి కారణం ఏదో ఒకటి ఆశించడమని, కోరికలని చెప్తాయి. మనం ఇతరులవి అవి వస్తురూపమైనా మరే రూపమైనా వాటికి ఆశపడక పోతే జీవితం సాఫీగా సాగుతుంది. ఆ విధమైన మనస్తత్వాన్ని కలిగి ఉండాలి. అప్పుడే మనిషి జీవితం సుఖప్రదం అవుతుంది లేదంటే దు:ఖభాజనమవుతుంది. ఉదంకోపాఖ్యానంలో తక్షకుడు పౌష్యరాణి కుండలాలు ఆశించడమే కాక, వాటిని ఉదంకుడి నుండి దొంగిలిస్తాడు. ఆ పాపమే ఉదంకుని క్రోదాగ్నిలో నాగలోకం అంతా విలవిలలాడేలా చేసింది. అంతటితో ఆగక సర్పయాగానికి సైతం బీజంపడేలా చేసింది. ఇంతకూ కారణం తక్షకుడి దురాశే. అది అతడ్ని ఒక్కడినే బాధించక యావత్ నాగజాతికి శాపంలా మారి సర్పయాగం రూపంలో మూల్యం కూడా చెల్లించింది. అందుకే కులములో ఒకడు గుణవంతుడున్నా, దుర్మార్గుడున్నా వీరిద్దరి వల్ల కులం వృద్ధి, క్షయం అవుతుంది. నాగులు సైతం తమదికాని అమృతాన్ని ఆశించి నాలుకలు రెండులా చీలేలా చేసుకున్నాయి. యాయాతి వృత్తాంతంలో తను భార్యతో సరిపెట్టుకోక శర్మిష్ఠను సైతం స్వీకరించి శుక్రుని శాపానికి గురై ముసలివాడయ్యాడు. తర్వాత కొడుకు పూరుడికి ఆశాపాన్నిచ్చి తిరిగి మళ్లీ వృద్ధాప్యంలో తీసుకున్నాడు. అదే ఉన్న దానితో తృప్తిపడితే ఇలా కష్టపడాల్సి వచ్చేది కాదు. గంగా శంతనుల కథలో మహాభిషుడు అన్నేళ్లు తపస్సు, యాగాలు చేసి బ్రహ్మత్వం పొందికూడా స్త్రీ విషయంలో మామూలు మానవుడిగా ప్రవర్తించి బ్రహ్మ శాపానికి గురైనాడు. ఇలా ఇతరమైన వాటిని ఒక్క పరము తప్ప ఏది కోరినా మనిషి ఆ తరువాత ప్రతిఫలం చెల్లించుకోవాల్సిందే. కనుక అన్యవస్తువులను ఆశించనటు వంటి వ్యక్తిత్వం కలిగి ఉండాలి. అని ఈ ఉపాఖ్యానాల్లో అంతర్భూతంగా వివరించాడు నన్నయ.

**ఆత్మ విశ్వాసం :**

ఆత్మవిశ్వాసం నిండైన వ్యక్తిత్వానికి ప్రతీక. ఆదిపర్వ మందలి ఉపాఖ్యాల్లోని పలుపాత్రలు ఆత్మ విశ్వాస మూర్తులుగా కన్పిస్తాయి. శకుంతల, గంగ, తపతి వంటి స్త్రీ పాత్రలు వ్యక్తిత్వం గల జీవితం, దాంపత్యం, సామాజిక జీవితం వంటి పలు కోణాలలో ఆత్మ విశ్వాసాన్ని నింపు కొని నడయాడు సజీవ చైతన్యమూర్తులుగా దర్శన మిస్తారు. ఉదంకుడు, గరుడుడు, సంవర్ణుడు ఆత్మ విశ్వాసం తోడుగా ఎంతటి శ్రమకైనా వెనుదీయక సాహసంతో విజయాలందుకున్న కార్యశీలురుగా కని పిస్తారు. ఇలా ఉపాఖ్యానాల్లో ఆత్మవిశ్వాసం ధీటుగా కనపడేలా రచన చేసి యువతకు, లోకానికి గొప్ప మేలు చేశాడు నన్నయ.

**సఖ్యత – పరస్పర సహకారం :**

కలిసి జీవించడం, సహకారంతో మెలగడం మన భారతీయ సాంప్రదాయం. ఇది మానస వికాసానికి అద్భుతమైన గుళిక వంటిది. ఇతరుల పట్ల స్నేహభావం కలిగి ఉండటం జాతి పురోగతికి సైతం తార్కాణము. సహకారం, కృతజ్ఞత అనేవి జీవితానికి రెండు కళ్ళ వంటివి. ఈ రెండు కళ్ళ ఆరోగ్యంపై మూర్తిమత్వం ఆధార పడుతుంది. ఇందుకు ప్రతీకలను నన్నయ ఉపాఖ్యాల్లోని పాత్రల ద్వారా తెలియజేశాడు. గరుడోపాఖ్యానంలో ఎదుటి వ్యక్తి తన బలంతో లొంగకపోతే స్నేహంతో పరస్పర సహకారం ద్వారా జరుగవలసిన కార్యాల్ని చేపట్టడం ఇంద్రుడు, గరుడుడు ద్వారా చూపించాడు నన్నయ. అమృతాన్ని పాములకిచ్చి తల్లి దాస్యం విడిపించాక చాక చక్యంగా ఆ భాండాన్ని తీసుకెళ్లేందుకు గరుడుడు ఒప్పుకోగా, పాములనే తినేలా గరుడుని అంగీకరింప చేశాడు ఇంద్రుడు. ఇలా పరస్పర సహకారం వారిద్దరి స్నేహం వల్లనే సాధ్యమైంది “ ......... నీవు నాతో నెప్పుడు బద్ధ సఖ్యుండవై యుండవలయు .....” (ఆంధ్ర, ఆది : 146) అని ఇంద్రుడు అనడమే ఇందుకు నిదర్శనం. మందపాలోపాఖ్యానంలో కూడా మందపాలుని ప్రార్థన విని అతని పిల్లలున్న వృక్షాన్ని కాల్చకుండా అగ్ని వది లేస్తాడు. ఇక్కడ మందపాలుని ప్రార్థనతో పాటు పక్షిపిల్లల ప్రార్ధన కూడా అగ్ని మనసు మార్చింది. యయాతి చరిత్రలో కూడా యమాతి తను ముసలితనాన్ని కొంత కాలం పురూరుడికిచ్చి, అతని యవ్వనాన్ని పొంది తర్వాత మలిదశలో తన వృద్దాప్యం తాను తీసుకొని పురూరుడికి తన రాజ్యాన్ని ఇచ్చాడు.

ఇలా ఉపాఖ్యానాల్లో పరస్పర సహకారతను చెప్పటం ద్వారా వ్యక్తిత్వ నిర్మాణంలో సఖ్యత మేలుబంతి అని చ్పెవచ్చు.

- తార్కికమై, హేతుబద్ధమైన ఆలోచనతో మనిషి వ్యక్తిత్వం వికసించాలి. అలా లేకుంటే గరుడుడి శక్తి గూర్చి బృహస్పతి ఎంత చెప్పినా తార్కిక ఆలోచన లేకపోవుటచే ఇంద్రుడు గరుడుడి చేతిలో భంగపడ్డాడు.
- నలుదిశల నుండి, నానా పురాణోపనిషత్తుల నుండి వచ్చు జ్ఞానాన్ని స్వీకరించి జ్ఞానమయ మూర్తిగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలి. అందుకు మహాభారతం జ్ఞానహిమాలయమే.
- సమయస్ఫూర్తిని కలిగి ఉండటం వ్యక్తిత్వాన్ని దీప్తింపచేస్తుంది. ఈ ఉపాఖ్యానాల్లో సమయ స్ఫూర్తితో పనులు నెరవేర్చుకున్న వారిగా ఉదం కుడు, గరుడుడు, ఇంద్రుడు, యయాతులు కన్పిస్తారు.
- దానం పరమగుణం. జీవన్ముక్తి సోపానాలలో దానం ఉత్తమమైనది. దాన గుణం అనే తేజస్సుతో వ్యక్తిత్వం అపురూపంగా భాసిస్తుంది. శకుంతల పాత్ర ద్వారా సత్యం, దానం, ధర్మం విశిష్టతలను తెలియజేశాడు.

**ఉపసంహారం :**

“భాసిరతమ్ భారతం” పరంజ్యోతి యందు ఆసక్తిని పెంచునది భారతము వేద వాఙ్మయం, అష్టాదశ పురాణాలు, భారత, భాగవతాది గ్రంథాలు వంటి అమృత కలశాన్ని లోకానికి అందించిన మహోత్కృష్టుడు వ్యాస మహర్షి. భారతము సంపూర్ణ జ్ఞానదాయకమై, విశిష్టతల పవిత్రతల మేలు కలయికగా భాసిల్లి “భారత:పంచమో వేద :” అని ప్రసిద్ధి గాంచినది. మహారత్నోదధివంటి మహా

భారతంలో లభించిన మేలిమి వజ్రాలు, రత్నపు ప్రవాళములు ఉపాఖ్యానాలు. కాల ప్రవాహంలో వస్తున్న మార్పులు సంస్కృతి, ఆచార వ్యవహారాలపై దుష్ప్రభావాన్ని కలుగజేయకుండా అడ్డుగా నిలచిన రక్షణరేఖలు. నరుడిని మానవుడిగా తీర్చిదిద్దుటకు అసలు సిసలైన సానపెట్టు ఆ సాధనం వ్యక్తిత్వం. దుర్లక్షణ సమాజపు నీడలు హైందవ సంస్కృతిపై భారతీయులపై పడకుండా ఉండేందుకు, ఒక వేళ అలాంటి పరిస్థితులు ఎదురైతే వాటి నుండి మన వ్యక్తిత్వాన్ని కాపాడుకొని నిలబెట్టుకొనుటలో ఉపకరించు ప్రబోధామృత వైఢూర్యములు ఈ ఉపాఖ్యానాలు. అసలు భారతమే మానవ జీవనానికి, జన్మకు సార్ధకత చేకూర్చే మార్గదర్శకాల నిక్షిప్తము. అందులో ఈ ఉపాఖ్యానాలు మణిహారాల వంటివి. ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో, సత్యనిష్ఠ, ధర్మ నిరతలతో, పరస్పర సహకారంతో, ఉత్తమ విలువలతో, నిబద్ధతతో మనసునంటిన మాలిన్యాలను, సంకుచితాలను వదిలించుకుని నిర్మల సుమధుర అనవరత అరవిచ్చిన పుష్ప వీచికల వంటి హృదయాలను, వ్యక్తిత్వాన్ని నిర్మించుకొని భారతీయ జన సౌరభాలు విశ్వవ్యాప్తం కావాలని, పవిత్రత లోకమందు ప్రతిబింబించాలనే దీక్షాదక్షతలతో నన్నయ రచించిన ఉపాఖ్యానాల తీరుశతథా సహస్రదా ప్రశంసనీయం.

**ఉపయుక్త గ్రంథ సూచి :**


1. అనుశీలన - జి.వి. సుబ్రమణ్యం - పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్ - 1996.
2. కథా భారతం - పుత్తాపుల్లారెడ్డి - ఆర్.కె. గ్రాఫిక్స్, కడప - 2009.
3. కవిత్రయ విరచిత - నన్నయ మహాభారతం (ఆదిపర్వం) - తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి - 2000
4. కవిత్రయ విరచిత - నన్నయ మహాభారతం (ఆదిపర్వం), 2వ సంపుటి - తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి - 2000.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# సూర్యా ధనుంజయ్ కథల్లో బంజారా బాల్య జీవన చిత్రణ



- డా॥. యడవల్లి సైదులు
తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీతాఫల్‌మండి.

**పరిచయం :**

ఆచార్య సూర్యా ధనుంజయ్ తెలంగాణ భూభాగం లోని బంజారా/ట్రైబల్ సమాజంలో నుంచి వచ్చిన విద్యావంతురాళ్ళలో ఒకరు. ఆమె జననం నల్గొండ జిల్లా, బల్లు నాయక్ తండా లో జరిగింది. తన బాల్యంలో విద్యా అవకాశాలు తక్కువ ఉండగా, ఆమె తన చదువును నిలిపి వేయకుండా కొనసాగించి డాక్టరేట్ (PhD) వరకూ సాధించింది. ఆతర్వాత ప్రొఫెసర్ అయ్యి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం ఆమె ఒక వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో వైస్-చాన్సలర్ స్థాయిలో భాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మరోపక్క బంజారా సాహిత్యం, సంస్కృతి విషయాల్లో మంచి కృషి చేస్తు తెలుగు సాహిత్యంలో మంచి కథా రచయిత్రిగా సృజన చేస్తున్నారు. అందులో భాగంగా బంజారా సమాజంలొని పిల్లల విద్య, మహిళా విద్య, తండా జీవితం వంటి అంశాలను వెలుగులోకి తెస్తూ రచనలు చేసి నిర్మాణాత్మక పరిశోధన చేశారు. బంజారా సాహిత్యం, తెలుగు సంస్కృతి మీద ప్రత్యేక దృష్టి పెట్టి రచనలు, సంపాద కత్వం చేశారు. విద్యారంగంలో ఎదురైన సామాజిక, ఆర్థిక, లింగ అసమానలతో పోరాడారు. ఆచార్య సూర్యా ధనుంజయ్ జీవితం ప్రయత్నం, ధైర్యం, లక్ష్యసాధనతో నిండినది. తండా, పల్లెల నుంచి వచ్చిన యువతకు, ట్రైబల్ సామాజిక సమూహాలకు ఆమె ఆదర్శంగా నిలుస్తోంది.

సూర్యా ధనుంజయ్ కథలు తెలంగాణ బంజారా సమాజ జీవనాన్ని, ఆ సమాజంలోని పిల్లల నిరాడంబర మైన జీవితాన్ని సజీవంగా చిత్రిస్తాయి. బంజారా తండాలలో పుట్టి పెరిగే పిల్లలు ప్రకృతితో మమేకమై, కష్టాల్లోనూ ఆనందాన్ని కనుగొంటారు. పేదరికం, నిరుపేదత, విద్యా సదుపాయాల లోపం ఉన్నప్పటికీ ఆ పిల్లల్లో కలలు, ఆశలు, ఆత్మగౌరవం బలంగా ఉం టాయి.

సూర్యా ధనుంజయ్ రాసిన ఝోలి కథా సంపుటిలో ఝోలి, ఉత్తరమొచ్చింది, మస్తానన్న డబ్బా, క్యాంపస్, హిమ్మత్, అంబాలి, ధర్మిబాయి దొకాన్, పారుబాయి, యాడి కో ఉత్తరం, పల్లీబుట్ట, మనాది, కేసులా అనే కథలున్నాయి.ఇందులో పారుబాయి, యాడి కో ఉత్తరం కథల్లో బంజారాల బాల్య జీవన చిత్రణ ఎంతో సహజంగా చూపబడింది. ఈ కథల గురించి ప్రస్తావిస్తూ ప్రముఖ కథా రచయిత్రి ఓల్గా " 'ఝూళి' కథా సంపుటిలో పన్నెండు కథలున్నాయి. ప్రతి ఒకటీ బంజారాల గురించిన ప్రత్యేక

వాస్తవ జీవిత కోణాన్ని తెలియజెప్పే కథే. 'ఝూళి' అంటే ఊయల. ఎంతో చక్కని పదం. రెండు భాషలలోనూ బాల్యంతో, ఆటలతో, కదలికతో, ఉత్సాహంతో ముడి పడిన పదం కానీ ఈ కథా సందర్భంలో మాత్రం అది భయంగొలిపే పదం. ప్రధాన స్రవంతి సమాజం బంజారా కమ్యూనిటీలో ఆడపిల్లలను ఒదిలేయటం, అమ్ముకోవటం జరుగుతున్నదని వార్తా పత్రికలలో చదువుతున్నది. వారికది ఒక వార్త. దాని వెనుక బంజారాలలో ఉన్న ఆర్థిక సమస్యలు, నిరుద్యోగం, తాగుడు వంటి కారణాలున్నాయని చెబుతుంది ఈ కథ" అన్నారు. దిన్ని బట్టి ఈ కథల సారం అర్థం చేసుకోవచ్చు.

**"పారుబాయి" కథ**

**కథా నేపథ్యం**

సూర్యా ధనుంజయ్ రాసిన "పారుబాయి" కథ కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ బంజారా తండాలలో చోటుచేసుకున్న సామాజిక మార్పులను, భయాలను, మానవత్వం క్షీణతను ప్రతిబింబిస్తుంది. ఈ కథ నాయిక పార్వతీబాయి (పారుబాయి) స్వతంత్ర భావాలు గల, విద్యావంతురాలు. హైదరాబాద్‌లో చదువుకొని, ఉద్యోగం చేస్తూ స్వగ్రామమైన మంత్రియానాయక్ తండాకు తిరిగి వస్తుంది. కరోనా వ్యాప్తి కారణంగా తండాలో ఉన్న జనాల మధ్య భయం, అపోహలు పెరిగి మానవ సంబంధాలు దెబ్బతింటాయి. ఒకరికి ఒకరు దూరమవుతున్న పరిస్థితుల్లో, ప్రేమ, సహానుభూతి, మానవత్వం లాంటి విలువలు మాయమవుతున్నాయనే వాస్తవాన్ని కథ నేపథ్యంగా రచయిత్రి చిత్రించింది.

తండాలోని లల్లి అనే బాలిక చదువుపై ఆసక్తి ఉన్నా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆన్లైన్ క్లాసుల కోసం సెల్‌ఫోన్ కొనలేక నిరాశతో ఆత్మహత్యకు ప్రయత్నిస్తుంది. సమాజంలోని నిరాదరణ, భయపెట్టే పుకార్లు, కరోనా అనే పేరుతో పెరిగిన అనుమానాలు ఆ పాప నిర్ణయానికి కారణమవుతాయి. పారుబాయి ఈ సంఘటన ద్వారా తండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, భయాలను వదిలి మానవత్వాన్ని మళ్లీ వెలిగించాల్సిన అవసరాన్ని తెలియజేస్తుంది. ఈ నేపథ్యం ద్వారా రచయిత్రి సూర్యా ధనుంజయ్ బంజారా సమాజంలోని నిజమైన జీవితాన్ని, అక్కడి ఆచారాలను, పిల్లల కలలను, మరియు మానవతా విలువల పునరుద్ధరణను స్ఫూర్తిదాయకంగా ఆవిష్కరించారు. రచయిత్రి "పారుబాయి" కథలో లల్లి అనే చిన్నారి పాత్ర ద్వారా బంజారా బాల్యంలోని అమాయకత్వం, చదువుపై ఆసక్తి, ఆర్థిక కష్టాలతో పోరాటం ఎంతో సహజంగా ప్రతిబింబించింది.

లల్లి వంటి బంజారా బాలికల బాల్యం కేవలం ఆటపాటలతో నిండినది కాదు, జీవన పోరాటంతో కూడుకున్నది. విద్య అనే వెలుగును అందుకోవాలనే తపన ఉన్నా, వనరుల కొరత వాళ్ళ అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుంది. సెల్‌ఫోన్ లేక ఆన్లైన్ క్లాసులు వినలేకపోవడం వంటివి లల్లిలాంటి పిల్లల్లో నిరాశను కలిగిస్తాయి. రచయిత్రి ఈ పరిస్థితుల వెనుక ఉన్న సామాజిక అసమానతలను, పెద్దల నిర్లక్ష్యాన్ని చమత్కారంగా చూపిస్తుంది. కానీ అదే సమయంలో ఆ పిల్లల మనసుల్లో ఉన్న సున్నితమైన భావాలను, వారిలోని నిర్దోషమైన ఆశలను సున్నితంగా ఆవిష్కరిస్తుంది.

సూర్యా ధనుంజయ్ కథల్లో బంజారా బాల్యం బాధతో పాటు ఆశను కూడా ప్రతిబింబిస్తుంది. పారుబాయి వంటి విద్యావంతురాలు లల్లికి మార్గదర్శకురాలవడం ద్వారా రచయిత్రి బంజారా బాలికలకు విద్యే శక్తి అనే సందేశాన్ని అందిస్తుంది. భయాలు, అపోహలు, సామాజిక వెనుకబాటుతనాన్ని అధిగమించి విద్యతోనే వెలుగు చూడగలమనే భావన ఈ కథల్లో ప్రధానంగా కనిపిస్తుంది. అందువల్ల సూర్యా ధనుంజయ్ రచనలు బంజారా బాల్య జీవనాన్ని కేవలం వర్ణించడం మాత్రమే కాకుండా, ఆ బాల్యానికి ఆశ, చైతన్యం, మార్పు అనే దిశ చూపించే సాహిత్య దిక్సూచిలుగా నిలుస్తాయి.

**బంజారా బాల్యంలో ఉన్న నిష్కల్మషత**

బంజారా బాల్య జీవితం ప్రకృతికి దగ్గరగా, నిరాడంబరంగా, సత్యసంధతతో నిండినది. తండాలలో పెరుగుతున్న బంజారా పిల్లలు పల్లెలు, అడవులు, మైదానాలు తమ ఆట స్థలాలుగా చేసుకుంటారు. వారిలో కపటత్వం, స్వార్థం లేవు. తల్లిదండ్రులు, పొరుగువారితో

కలసి జీవిస్తూ పరస్పర సహాయం, కలివిడిని నేర్చు కుంటారు. ఆ పిల్లల హృదయాలు మట్టి వాసనలతో, మానవ విలువలతో మమేకమై ఉంటాయి.సూర్యా ధనుంజయ్ రాసిన "పారుబాయి" కథలో లల్లి అనే చిన్నారి పాత్ర ఈ నిష్కల్మషతకు ప్రతీక. ఆమెకు చదువుపై ఉన్న మక్కువ, తల్లిదండ్రులపై ప్రేమ, తండా వారిపై విశ్వాసం అన్నీ ఒక చిన్నారి మనసులోని సున్నితమైన స్వచ్ఛతను ప్రతిబింబిస్తాయి. సెల్‌ఫోన్ లేక ఆన్లైన్ క్లాసులు వినలేక బాధపడిన లల్లి ఆత్మహత్యకు ప్రయత్నించి నప్పటికీ, ఆమె మనసులోని ఆశలు, కలలు, నిర్లిప్తమైన భావాలు చిన్నారి అమాయకత్వానికి దర్పణం.

బంజారా బాల్యంలో కనిపించే ఈ నిష్కల్మషతే వారి సంస్కృతికి ప్రాణం. వారు మాయా లోకానికి దూరంగా, మనుషుల మధ్య ప్రేమ, పంచుకునే స్వభావంతో జీవిస్తారు. రచయిత్రి సూర్యా ధనుంజయ్ ఈ స్వచ్ఛమైన బాల్యాన్ని సున్నితంగా చిత్రించి, మనిషి మనసులోని మానవత్వం, ప్రేమ, సానుభూతి వంటి విలువలను గుర్తుచేస్తుంది.

**లల్లిపాత్రలో పేదరికం – ఆశ – అణచివేత**

సూర్యా ధనుంజయ్ రాసిన "పారుబాయి" కథలో లల్లి అనే చిన్నారి పాత్ర బంజారా సమాజంలోని పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రతిబింబిస్తుంది. తండ్రి, తల్లి దూరప్రాంతాల్లో కూలి పనులు చేస్తూ బతుకుతుండగా, లల్లి తన దాదీ చాంది బాయితో జీవిస్తుంది. విద్యాపట్ల మక్కువ ఉన్నప్పటికీ సెల్‌ఫోన్ లేక ఆన్లైన్ క్లాసులు వినలేక ఆమె తీవ్ర నిరాశకు గురవుతుంది. ఈ నిరాశ వెనుక ఉన్న కారణం పేదరికం మాత్రమే కాదు, ఆ పేదరికాన్ని అర్థం చేసుకోలేని సమాజపు నిర్లక్ష్యం కూడా.

లల్లిలో ఉన్న చదువు పట్ల తపన, భవిష్యత్తుపై ఆశ ఆమెను ఇతర బాలికల కంటే ప్రత్యేకంగా నిలబెడతాయి. కానీ కరోనా సమయంలో తండా ప్రజల్లో వ్యాపించిన భయం, అనుమానాలు ఆమె కుటుంబాన్ని ఒంటరిని చేస్తాయి. సమాజపు అణచివేత, నిరాదరణ ఆమె బాల మనసును గాయపరుస్తాయి. చివరికి ఆత్మహత్యకు ప్రయత్నించిన లల్లి, పారుబాయి చైతన్యంతో మళ్లీ ఆశతో జీవించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వారా పేదరికం, అణచివేతలతో కూడిన జీవితంలో కూడా ఆశ అనే వెలుగు మానవత్వానికి దారితీస్తుందని రచయిత్రి సున్నితంగా చూపిస్తుంది.

**"పారుబాయి" కథలో తండా సంస్కృతి – ఐకమత్యం**

సూర్యా ధనుంజయ్ రాసిన "పారుబాయి" కథలో బంజారా తండా జీవనం, వారి సంస్కృతి, పరస్పర బంధాలు ఎంతో సహజంగా ప్రతిబింబించబడ్డాయి. తండాలోని ప్రజలు సాధారణంగా కలిసిమెలసి జీవిస్తూ, పండుగలు, పనులు, బాధలు అన్నింటినీ పంచు కుంటారు. ముఖ్యంగా తీజ్ పండుగ తండా ఐకమత్యానికి ప్రతీక. ఆ పండుగలో ఆడపిల్లలు దేవతల పూజలు చేస్తూ ఆనందంగా పాటలు పాడతారు. ఈ విధంగా తండా జీవితం ప్రకృతితో మమేకమై, సాంప్రదాయ విలువలతో నిండినది.

అయితే కరోనా మహమ్మారి సమయంలో ఈ ఐక మత్యం క్రమంగా దెబ్బతింటుంది. భయం, అపోహలు, అనుమానాలు తండా ప్రజలను ఒకరినొకరు దూరం చేయిస్తాయి. కానీ పారుబాయి జోక్యం చేసుకొని మానవత్వం, పరస్పర సహకారం ఎంత ముఖ్యమో వారికి తెలియజేస్తుంది. ఆమె చైతన్యంతో తండా మళ్లీ కలిసివచ్చి తీజ్ పండుగను వైభవంగా జరుపుకోవడం, ఐకమత్యం తిరిగి నెలకొనడం కథలో ప్రధాన సందేశంగా నిలుస్తుంది. ఈ విధంగా రచయిత్రి సూర్యా ధనుంజయ్ తండా సంస్కృతిలో ఉన్న మానవ విలువలను, కలివిడిని, ప్రేమను సమాజానికి ఆదర్శంగా చూపిస్తుంది.

**బాల్య జీవన చిత్రణలో రచయిత్రి సునిశిత పరిశీలన**

సూర్యా ధనుంజయ్ తన "పారుబాయి" కథలో బంజారా పిల్లల బాల్యాన్ని ఎంతో సున్నితంగా, సహజంగా చిత్రించింది. ఆమె చూపిన లల్లి అనే చిన్నారి పాత్రలోని భావాలు, ఆలోచనలు, ఆశలు అన్నీ నిజజీవిత అనుభవా ల్లాగా కనిపిస్తాయి. లల్లికి చదువు పట్ల ఉన్న ఆసక్తి, సెల్‌ఫోన్ లేక చదవలేకపోయిన బాధ, ఆర్థిక ఇబ్బందులు - ఇవన్నీ రచయిత్రి లోతైన పరిశీలనతో గమనించిన

బంజారా బాల్యంలోని వాస్తవాలను తెలియజేస్తాయి. చిన్నారి మనసులో కలిగే నిరాశ, నిర్లిప్తత, ఆశల మధ్య జరిగే పోరాటాన్ని ఆమె సున్నితమైన శైలిలో ఆవిష్కరించింది. సూర్యా ధనుంజయ్‌కి బంజారా సమాజంపై లోతైన అవగాహన ఉంది. అందుకే ఆమె కథలో పిల్లల భాష, ఆచారాలు, ప్రవర్తన, వారి నిరాడంబరత అన్నీ సహజంగా ప్రతిబింబిస్తాయి. లల్లిలోని అమాయకత్వం, పారుబాయిలోని మానవతా దృక్పథం రెండింటి మధ్య ఉన్న సంబంధం ద్వారా రచయిత్రి బాల్యంలోని నిష్కల్మషతను, జీవన సత్యాలను స్పష్టంగా చూపించింది. ఈ విధంగా ఆమె సునిశిత పరిశీలన వల్ల కథ వాస్తవానికి దగ్గరగా, హృదయానికి తాకేలా మారింది.

**ముగింపు**

సూర్యా ధనుంజయ్ రాసిన "పారుబాయి" కథ బంజారా సమాజంలోని జీవన సత్యాలను, మానవత్వాన్ని, విద్యా విలువలను ప్రతిబింబించే స్ఫూర్తిదాయక సృష్టి. లల్లి వంటి చిన్నారి పాత్ర ద్వారా రచయిత్రి పేదరికం, ఆశ, అణచివేతలను చూపిస్తే, పారుబాయి పాత్ర ద్వారా అవగాహన, చైతన్యం, మార్పు అనే శక్తిని వ్యక్తపరుస్తుంది. తండా సంస్కృతి, ఐకమత్యం, ఆచారాలు కథకు జీవం పోస్తాయి. కరోనా వంటి సంక్షోభ సమయంలో భయం, అపోహల కంటే మానవత్వం గొప్పదని రచయిత్రి ఈ కథ ద్వారా మనకు తెలియజేస్తుంది. బంజారా బాల్యంలో ఉన్న నిష్కల్మషత, చదువుపై తపన, ప్రేమ, సహానుభూతి వంటి విలువలు కథ అంతరార్థంగా నిలుస్తాయి. మొత్తానికి "పారుబాయి" కథ బంజారా సమాజాన్ని మాత్రమే కాకుండా, ప్రతి మనిషి హృదయంలోని మానవత్వాన్ని మేల్కొలిపే సాహిత్య కృతిగా నిలిచింది.

**ఆధార గ్రంథాలు**

1. ఝోలి కథా సంపుటి - సూర్యా ధనంజయ్, శీతల్ పబ్లికేషన్స్, హైదరాబాద్, 2022.

★★★

Vol. 22 | Issue 11 | November 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# అంబటి నారాయణ కవిత్వం – 'మోత' – వ్యక్తిత్వ చిత్రణ



- ఆరె రాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్, బైంసా, నిర్మల్.

సమాజంలో ప్రతి ఒక్కరికి ఒక్కో రకమైన ఆలోచన ఉంటుంది. వారి వారి ఆలోచన తీరుకు తగినట్టుగానే లక్ష్యాలు, ఆశయాలు, ప్రవర్తన మొదలైనవన్ని ఆధారపడి ఉంటాయి. మానవ మనస్తత్వ నిపుణులు ఈ ప్రత్యేక లక్షణాన్ని వారి వ్యక్తిత్వం (ఇండివిజాలటీ)గా చెప్పారు. మనిషి తనను తాను మార్చుకుంటున్న క్రమంలో ఆధుని కత చెందుతున్న క్రమంలో వ్యక్తిత్వాన్నిఇంకా వదులు కోలేదని చెప్పవచ్చు. ఈ వ్యక్తిత్వమే మనుషులని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందనడంలో సందేహం లేదు. ఈ వ్యక్తిత్వానికి సంబంధించి పాశ్చాత్య శాస్త్రవేత్తలే కాదు ప్రాచీన శాస్త్రవేత్తలు వివిధ సందర్భాలలో చెప్పారు. సాహిత్యంలో కూడా వ్యక్తిత్వానికి సంబంధించి కవిత్వం, కథ ,నవల, నాటికలు... ప్రక్రియలు వచ్చాయి. గోపీచంద్ అసమర్థుని జీవిత యాత్ర (చైతన్య స్రవంతి) లో మనిషి వ్యక్తిత్వాన్ని కనులకు కట్టినట్టుగా చూపించారు.

నిర్మల్ జిల్లాలోని అంబటి నారాయణ కవిత్వంలో వ్యక్తిత్వ ధోరణి కనిపిస్తుంది. మోత కవిత సంపుటిలోని కొన్ని కవితలు మనిషి భావజాలాలు, ఆలోచన దృఢంగా ఉన్నట్లయితే అతని వ్యక్తిత్వం, ప్రవర్తన దృఢంగా ఉం టుందని తెలియజేశారు. కవిత్వంలో ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని చూపించడం చాలా తక్కువ సందర్భాలలో జరుగుతుంది కానీ అంబటి నారాయణ కవిత్వంలో ఈ వ్యక్తిత్వాన్ని చూపించే తీరు సహజంగా ఉండటమే కాదు ఒక్కసారిగా మనల్ని మనం అద్దంలో చూసుకున్నట్టుగా ఉంటుంది.

అంబటి నారాయణ కవిత్వం సామాజిక విశ్లేషణ చూపించేది. మానవ సమాజంలో మనిషి రోజురోజుకు ఎలా అభివృద్ధి చెందుతున్నాడో, అదేవిధంగా పతనమై పోతున్నాడు, ఇలాంటి ఎన్నో అంశాలను తన కవిత్వంలో చూపించాడు. ముఖ్యంగా వ్యక్తిత్వాన్ని చూపించే కొన్ని కవితల్లో ప్రత్యేక శైలి కనిపిస్తుంది. వివేకానందుడు, రమణ మహర్షి, రామకృష్ణ పరమహంస వంటి మహానుభావుల మార్గదర్శకత్వంలో నడవడం మన అదృష్టంగా చెప్పవచ్చు. అందరి జీవితాలు అలాగే ఉంటాయని చెప్పలేము,ఎవరి దారి వాళ్లకే ఉంటుంది. రహదారి కవితలో అంబటి నారాయణ వ్యక్తి జీవన చిత్రాన్ని చూపిస్తూనే, అతని వ్యక్తిత్వాన్ని కనులకు కట్టినట్టుగా తెలియజేశారు.

నీ దారి నీకే అది ఒక రహదారి
ప్రకృతిని ప్రేమించేటోడివి
సుకృతంగా నిలిచిటోడివి
నియమాలను పాటించేటోడివి
నియంతలపై కిరికిరి బిగించేటోడివి

నీ మాట అన్యాయం పైకి దూసుకెళ్లే తూట
- మోత, రహదారి, పుట: 83

ప్రత్యేకమైన దారిని ఎంచుకొని ఆ మార్గంలో కష్టాలు, ఆటుపోట్లు వచ్చిన వదలకుండా వెళ్లే వారు తక్కువ ఉంటారు. నేడు సమాజంలో మంచిగా బ్రతకాలంటే చాలా కష్టం, ప్రేమ, జాలి, దయ, ధర్మం,న్యాయం... నియమాలను పాటిస్తూ ఎక్కడ న్యాయం జరిగితే అక్కడే నిలదీసి అడిగేవాళ్లు చాలా తక్కువ.కవి ఈ కవితలో అన్యాయాన్ని ఎదిరించే దారెంత కష్టమైనా అదే బాటలో సాగే వ్యక్తిత్వం గురించి చెప్పారు. ఈ వ్యక్తిత్వమే అందరి కంటే ముందుంచుతుంది. ప్రతి వ్యక్తి అన్యాయాన్ని ఎదిరిస్తూ ధర్మం వైపు పయనిస్తే సమాజాభివృద్ధి తేలిక.

భారతదేశానికి స్వాతంత్రం రావడానికి ముఖ్య కారణం ఐక్యమత్యం, భారతీయులందరినీ ఒక తాటి పైకి తీసుకొని రావడానికి కృషి చేసింది గాంధీ. తర్వాతి కాలంలో ప్రజల్లో చైతన్యాన్ని తీసుకుని రావడానికి ఎంతో మంది నడుము కట్టి ముందుకు వచ్చారు. ఎందరో కృషి వల్ల మన దేశం సుభిక్షంగా ఉందని చెప్పవచ్చు. ఇలాంటి వ్యక్తిత్వం గల వారు సమాజంలో ఒక్కడున్న ఆ సమాజం తల ఎత్తుకొని ముందుకు సాగుతుంది. ఇదే కవితలో జాతి ఆదర్శాలను ముందుకు తీసుకొని పోయే ఉన్నత భావాలు కలవారి గురించి చెప్తూ

నీ ఆవేశం కొంతమందికి ఆదర్శం
నీ జీవితం ఎంతోమందికి నిలువెత్తు నిదర్శనం
నీ అడుగులు ఒక శతాబ్దానికి పురుడిపోయాలి
నీ చూపులు జాతికి జాగృతం కావాలి

ఇలా సాగే కవితలో భారత ఔన్నత్యాన్ని చాటిన ఎందరో గొప్ప జీవితాలు కనిపిస్తాయి. ప్రతి వారి జీవిత చరిత్ర మనకు మార్గదర్శకం. వివేకానందుడు చూపిన బాటలో నడుస్తూ ఎందరో ఆదర్శంగా జీవిస్తున్నారు. సాహిత్య లోకంలో గురజాడ, రాయప్రోలు, శ్రీ. శ్రీ, దాశరథి, సినారె దేశం, సమాజం కోసం ఎలా ఉండాలో చెప్పిన గేయాల్లో మానవ, సామాజిక వ్యక్తిత్వ ధోరణి కనిపిస్తుందని చెప్పవచ్చు. ఎన్నికష్టాలు వచ్చినా ఆపదలో ఉన్నవారికి నేనున్నానని ధైర్యం ఇవ్వడమే నిజమైన మనిషి. అందుకే...

చీకటి వనంలో చిందులేసే చిరుతవై సాగిపో
జీవన తాత్వికుడవు నీవే....
రేపటి తరానికి శక్తివి నీవే... యుక్తివీ నీవే!
భక్తివి నీవే... భోక్తవు నీవే!

కవిత ముగింపులో మనిషిలో వివిధ రకాల వ్యక్తిత్వాలున్నప్పటికీ సమాజ రహితంగా కాకుండా, సమాజానికి మేలు చేసే లాగా ఉన్నప్పుడే ఆ వ్యక్తిత్వానికి విలువ, ఆదర్శం లభిస్తాయని అంతర్లీనంగా చెప్పాడు. అంబటి నారాయణ కవిత్వమంతా సామాజిక సంక్షేమాన్ని చూపించేది అనడానికి ఈ కవిత మంచి ఉదాహరణ. వీరి కవితల్లోని ప్రతి పదం మన లోపలికి మనం తొంగి చూసే లాగా చేస్తాయనడం అతిశయోక్తి కాదు.నాణెనికి రెండు వైపులు, ఒక వైపు చూసి మరోవైపు చూడకపోతే నిజం తెలియదు.మనిషికి రెండు కోణాలు ఉంటాయి, పైకి కనిపించేదొకటి, లోపల కనిపించని మరోకోణం ఉంటుంది. వేమన వంటి సామాజిక కవులు ఈ మనిషి నైజాన్ని చెప్పడానికి

మేడిపండు చూడు మేలిమై ఉండు
పొట్ట విప్పి చూడు పురుగులుండు....
- వేమన శతకం, వేమన.

పైకి చూడడానికి బాగున్నా లోపల పురుగులుంటాయి మేడి పండుకు. మనిషి పైకి మంచి గానే కనిపించినా ఆలోచనల్లో, వ్యక్తిత్వంలో, భావాలలో మరొక రూపు ఉంటుంది. మనిషిలో దాగి ఉన్న వ్యక్తిత్వాన్ని కనిపించే వ్యక్తిత్వాన్ని నిరాశ కవితలో కొత్తగా చూపించాడు కవి.

మతాల మడతలు, కష్టాల నడతలు
మరణం నిండిన ముసి ముసి నవ్వు
కర్మం అంటూ, ధర్మం అంటూ ఆడే దొంగ నాటకాలు
ఒకే మనుషులో రెండు రూపాలు, రెండు పార్శ్వాలు
వంచిత ఒకటి, కాంక్షిత మరొకటి
- మోత,నిరాశ,పుట : 78

నిరాశ వాదంతో మనిషి తన అసలైన వ్యక్తిత్వాన్ని

మరిచిపోయి కొత్త వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటాడు. ఈ నేపథ్యంలో మంచిని వదిలి చెడు వైపుకు ప్రయాణం చేసే వారే ఎక్కువని చెప్పవచ్చు. అప్పటివరకు మంచిగా ఉన్న వ్యక్తులు స్వార్థంతోనో, మరింక దేనితోనో పూర్తిగా మారి,నాటకాలు ఆడుతూ ఉంటారు. పైకి నవ్వుతూనే ధర్మం, చట్టం, న్యాయమంటూనే వెన్నుపోటుపోవడానికి సిద్ధమవుతారు. మాటలు మంచులా చల్లగా, చేతల రహస్యం మనకే తెలియకుండా మనల్ని కారుచిచ్చులో కాల్చేస్తుంది.జీవితసత్యం చూపించిన కవిత మానవ వ్యక్తిత్వాలు, సమాజంలోని మోసవ్యవస్థను చూపుతుంది.

ఒక సంఘటనతో మనిషి తనను తాను పూర్తిగా మార్చుకుంటాడు పాత జీవితాన్ని మరిచిపోగలుగుతాడు. బోయవాడు వాల్మీకిగా మారిన వృత్తాంతం తెలిసిందే. నేటి సమాజంలో మానవుని మనుగడ నిరంతర పోరాటంతో సాగుతుందని చెప్పవచ్చు. తన ఉనికి కోసం చేసే పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొం టున్నాడు. ఈ తరుణంలో తనను తాను కొత్తగా సృష్టించు కుంటున్నారు. అంబటి నారాయణ నన్ను నేనే కవితలో కొత్తగా తనను తాను సృష్టించుకుంటున్న వ్యక్తి వ్యక్తిత్వాన్ని తెలియజేశారు.

నన్ను నేను ఆవిష్కరించుకుంటా...
అక్రమ విక్రమార్కుల మధ్యలో నిలబడి...
ఆశలు చంపుకొని నిరాశ నిస్ప్రహలు నిండిన జీవితాల మధ్య
ఆకలితో అలమటిస్తున్న అనాథల మధ్య
నన్ను నేను ఆవిష్కరించుకుంటా...
- మోత, నన్ను నేనే, పుట: 75

ఇది తిలక్ రచించిన ఆర్తగీతాన్నితలపిస్తుంది.‘ నేను చూశాను నిజంగా ఆకలితో అలమటించిన పేదవాన్ని’ భారతదేశ స్థితిని చూపిస్తుంది. అంబటి రచించిన ‘నన్ను నేనే’ కవిత దౌర్జన్యాలు, అన్యాయాలు, బలహీనులు, బలవంతుడు... అందరి మధ్యలో బ్రతుకుతున్న నేను కొత్తగా మళ్లీ జీవిస్తానంటాడు. ఎప్పటికప్పుడు తన వ్యక్తిత్వాన్ని మార్చుకుంటూ సమాజంలో తనవంతు పాత్రను పోషిస్తానంటాడు. అదే నేటి సమాజానికి సరైన పరమార్థాన్ని చేకూర్చుందనేది కవి అంతరార్థంలో దాగి ఉన్న సత్యమని చెప్పవచ్చు.

ఆకలితో అలమటిస్తున్న అనాథల మధ్య నన్ను నేను ఆవిష్కరించుకుంటాననడంలో గొప్ప ఆంతర్యముంది. అన్నార్తులు, అనాథలు లేని దేశాన్ని చూడాలని ఎందరో కలలు కన్నా నేటికీ సాధ్యం కాలేదు. ఉన్నవాళ్ల మధ్యలో నిలబడి సుఖ భోగాలతో తనను తాను సృష్టించు కుంటాననకుండా ఆకలితో అలమటించే పేదవారి మధ్య తాను కూడా ఆకలిని ఓర్చుకుంటూ కొత్తగా మార్చు కుంటాను అంటాడు. అనాథల మధ్యలో నన్ను నేను ఆవిష్కరించుకుంటారు అనడం మానవ వ్యక్తిత్వానికి ప్రతిబింబమని చెప్పవచ్చు. ప్రతి పంక్తి దేశ సౌభాగ్యం కోసం మార్చుకోవాల్సిన మానవ వ్యక్తిత్వాన్ని చూపినట్టుగా ఉంటుంది. కత్తితో చేయలేనిది కలంతో సాధించవచ్చు అనేది ఎంత నిజమో మాటలతో పొందలేనిది మౌనంతో పొందగలమనేది అంతే. ప్రతి సమస్యకు పరిష్కారం ఉన్నట్టుగానే కొన్ని ఆవేశానికి అంకారాలకి మౌనం సమాధానం. శత్రువులను ఓడించడానికి మౌ నం గొప్ప ఆయుధమని చెప్పవచ్చు. ఋషులు మహర్షిలు మునులు మౌనంతో విశ్వ సాక్షాత్కారంతోపాటు జ్ఞాన సమూపార్థులను కూడా పొందాలని పురాణ చరిత్ర తెలుపుతుంది. అంబటి నారాయణ మౌనంతో ఏమేమి సాధించవచ్చును తన కవితలో చెప్పాడు.

మౌనం అవ్యక్త భావన...
సమస్త దృక్కోణాలకు ఆలంబన
అంతరాత్మను కదిలించే అశ్వాసన
మాటలకు అందని భావవిస్ఫోటన...
- మోత, మౌనం, పుట:65.

మనిషిలో దాగి ఉన్న అనేక ఆలోచనలకు ప్రతిరూపం మౌనం అంటాడు కవి. లోతైన ఆలోచనలకు మౌనం ఒక ఆలంబన అంటే ఆధారమనే అర్థంలో చెప్పడం జరిగింది. ఊపిరి ఆడని సమయంలో ప్రతి శాసనం అందించి అంతరాత్మను అంతఃపొర నుంచి కదిలించే ఔషధం మౌనం. ఇలా చెప్పుకుంటూ పోతే మౌనంతో యుద్ధాన్ని కూడా గెలవవచ్చును అంటాడు అందుకే అది

మాటలకు అందరి ఒక భావ విస్ఫోటనం. మాటలు మాట్లాడుతూ పోతే ఎదుటి వ్యక్తికి మనపై కోపం ఆవేశం ఎక్కువ దేనికైనా దారి తీయవచ్చు. శత్రువుతో కూడా గెలవాలంటే మాటల్ని మానేసి మౌనంగా ఉండడం ఉత్తమమైనటువంటి సాధనం. నీ మౌన సాధన అందరికీ సాధ్యమయ్యేది కాదు. ఉన్నత వ్యక్తిత్వం కలవారికి మాత్రమే ఈ మౌన సాధన సాధ్యమని చెప్పవచ్చు.

మహాభారత యుద్ధాన్ని గెలవడానికి కౌరవులు ఆయుధాన్ని చేపడితే పాండవుల పక్షాన నిలబడిన కృష్ణుడు కనుసైగతో యుద్ధాన్ని సాధించాడు. అంటే ఒక్క చిరునవ్వుతో కురుక్షేత్ర సంగ్రామానికి విజయ శంఖా రావాన్ని పూరించాడు. ఈ కథ శత్రువు ఎదురైనప్పుడు మాటలతో మనల్ని మనం తక్కువ చేసుకోవడం కంటే మౌనంతో గెలిచి మనల్ని మనమే ఎక్కువ చేసుకోవడం మంచిదని చెప్తుంది. అంబటి నారాయణ మౌనంతో మనల్ని మనం గెలవడం ఎలా ఇతరులను గెలవడం ఎలా కూడా తన కవితలో తెలియజేశారు. ఇదే కవితలో

మబ్బులు కరిగిపోయిన వేటికవే బలంగా గుద్దు కున్నప్పుడు
ఉరుములు భయంకరంగా గర్జించినా
తల తల మని మెరుపులు కమ్ముకొచ్చినా
మౌనం వర్షమై హృదయమును తడుపుతుంది....
అందుకే మౌనం ఆత్మఘోష ...
ఆలోచనల శ్వాస...
అంతరంగపుద్యాస... ఆత్మీయపు భాష...

ఏది జరిగినా చెల్లించని హృదయం వ్యక్తిత్వం మన ఆత్మ విశ్వాసానికి ప్రతీ. చదరంగంలో పావులు కదిపి నట్టుగా స్వంతవ్యక్తిత్వంతో ఆత్మబలంతో ముందుకు సాగడమే నిజమైన దీక్ష అంటారు కవి.

**ముగింపు :**

తెలంగాణ ప్రాంతంలో కవులకు కొదవలేదు నిర్మల్ జిల్లా ప్రాంతంలోని కవిత్వం విభిన్న వస్తువేవిద్యాన్ని కలిగి ఉండడమే కాదు ఇక్కడికి కవల యొక్క ఆలోచన తీరు భావజాలాలు కూడా వేరుగా ఉంటాయని చెప్పవచ్చు అంబటి నారాయణ కవిత్వం సామాన్య పాటకునికి కూడా అర్థమయ్యేలాగా ఉంటుంది వీరి మూత కవిత సంపుటి లోని కొన్ని కవితలు వ్యక్తిత్వ చిత్రనను చూపించాయి ప్రతి వ్యక్తిలో అసహనం నిజాయితీ కష్టం ఇట్లా అనేక రకాలైన ఒత్తిడిలో ఉంటాయి ప్రతి ఒత్తిడిలో తనను తాను కొత్తగా మార్చుకుంటాడు చీకటిలో వెలుగు కావాలంటే ఎక్కడ దొరకదు అది మన నుండే ఉద్భవించాలి అప్పుడే మన వ్యక్తిత్వం వికాసం అభివృద్ధి చెందుతుంది. వీరి కవితల్లోని వ్యక్తిత్వ వికాసం పాఠకుని చైతన్యవంతులను చేయడమే కాదు కొన్నిసార్లు నూతన ఉత్సాహాన్ని కూడా కలిగిస్తాయని చెప్పవచ్చు.

మనిషి తనను తాను ప్రేరేపించుకున్నప్పుడే తన వ్యక్తిత్వాన్ని కూడా ముందుకు తీసుకొని వెళ్లగలుగుతాడు అలాంటి వ్యక్తిత్వ చరిత్రను చూపించిన తీరు అంబటి నారాయణ కు మాత్రమే సాధ్యమని చెప్పవచ్చు. ఇనందు కవితలు యువతకు చాలా అవసరం లేకుండా చాలా మంది వెనుకడుగు వేస్తున్నారు. తమను తాను తక్కువగా చేసుకుంటున్నారు. చైతన్యం నింపే ఇలాంటి కవితలు ఆత్మ వ్యక్తిత్వాన్ని కూడా నిలబెడతాయి.

**ఉపయుక్త గ్రంథ సూచి :**

1. తెలుగు సాహితి మంజీర, ఆచార్య ఎన్ గోపి, తెలుగు అకాడమీ, కనకదుర్గ ప్రింటర్, హైదరాబాద్, 2015.
2. మోత, అంబటి నారాయణ, నిర్మల భారతి ప్రచురణలు, శారద గ్రాఫిక్స్, నిర్మల్, 2014.
3. వేమన పద్యాలు, ఆచార్య జి శివారెడ్డి, రెడ్డి సేవా సమితి, ఆర్ కె. గ్రాఫిక్స్, కడప, మూడవ ముద్రణ 2011.
4. తెలంగాణ ఆధునిక సాహిత్య చరిత్ర, ఆచార్య రవ్వ శ్రీహరి, తెలుగు అకాడమీ, ఎమ్మెస్ జై వెబ్సైట్ ప్రింటర్స్, హైదరాబాద్, 2016.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# ఆధునిక సాహిత్య వైతాళికుడు – గురజాడ



– డా॥. ఉకర వెంకటరమణ
టీజీటీ తెలుగు, ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, తామాడ, శ్రీకాకుళం జిల్లా.

– డా॥. మొండి స్వామి
బోధకులు, తెలుగుశాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.



ఆధునిక సాహిత్య వైతాళికుడు. సాహిత్య లక్ష్యలక్షణాలలో విప్లవాన్ని సాధించిన మహాకవి. నాకటం, కథ, వ్యాసం, విమర్శ ఇత్యాది సాహిత్య రూపాలన్నింటా సమర్థుడు. జీవితానికీ, సాహిత్యానికీ సాన్నిహిత్యాన్ని సమకూర్చిన మహాపురుడు. అన్ని దేశాలకు జాతీయ గేయంగా ఉండదగ్గ "దేశభక్తి" నుండి మొత్తం ఆంధ్ర జీవిత సర్వస్వమనదగ్గ "కన్యాశుల్కం" నాటకం వరకు అనేక ప్రయోగాలు సాధించిన మనిషి. కల్పనీకతకు ప్రయోగాలు సాధించిన మనిషి. కాలని కథకు దూరంగా ఉండే వాస్తవికతను ప్రదర్శించిన శిల్పి. "నాది ప్రజల ఉద్యమం" ఎవరిని సంతోష పెట్టడానికి దానిని వదులుకోను అన్న స్రష్ట.

గురజాడ అప్పారావు సెప్టెంబరు 21, 1862లో వెంకట రామదాసు, కౌసలమ్మ దంపతులకు విశాఖపట్నం జిల్లా రాయవరంలో జన్మించాడు. గురజాడ వంశ ప్రతిష్ఠకు అప్పారావు జీవితం ప్రతీకకగా చెప్పవచ్చు. వీరికి ఆట పాటలంటే అమిత ప్రాణం కావడంతో వీధి భాగవతాలు వినోదాలు, తోలు బొమ్మలాట బాల్యం నుంచే అమితంగా ఆకర్షించాయి. విజయనగర సంస్థాన దివాను శ్రీ పెనుమెత్స జగన్నాథరాజు సహాయంతో 1872 జనవరి 5న విజయనగరం చేరాడు. గిడుగు, గురజాడలు రెండు వేర్వేరు గ్రామాలకు చెందిన వారైన ఒకే బడిలో చదువు కోవడం, ఇద్దరి మనస్తత్వాలు ఒకటే కావడం విశేషం. గురజాడ చిన్నతనం నుంచి హాస్య ప్రియులు కావడంతో "కన్యాశుల్కం" నాటకంలో హాస్యానికి ప్రాముఖ్యం కలిగించారు.

"1896లో అప్పారావు గారు ఆనంద గజపతిరాజు సంస్థానంలో శాసన పరిశోధకునిగా, డిబేటింగ్ క్లబ్‌కు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అలా... అలా... మహారాజా వారికి అంతరంగికుడిగా మద్రాసు, బెంగుళూరు, బెజవాడ, శ్రీకాకుళం వంటి పట్టణాలు తిరిగి ఎంతో చరిత్ర సేకరించాడు". (తెలుగు వైతాళికులు, గురజాడ అప్పారావు, రచన శ్రీ బీరం సుందరరావు, సంపాదకులు డా॥ నాగభైరవ కోటేశ్వరరావు, పుట.12) 'కలింగ దేశ చరిత్ర'ను రాయాలనుకున్నారు కాని 23.05.1897న ఆనంద గజపతిరాజుగారు మరణించారు. అప్పారావుగారి 'కన్యాశుల్కం' నాటకాన్ని ఆనంద గజపతిరాజుగారికి అంకితమిచ్చి ఋణం తీర్చుకున్నాడు. రాజు అనంతరం సంస్థాన లావాదేవీల వ్యవహారాలు మోయవలసి రావటం, అంతే కాకుండా 1898లో రేవ మహారాణి అప్పల కొండయమ్మకి అంతరంగిక కార్యదర్శిగా నియమింప బడ్డారు.

అప్పారావుగారు 1882లో "కుకూ" రాశారు. "కుకూ" అంటే కోకిల అని అర్థం. అలాగే 1883లో ఆంగ్లంలో రాసిన పద్య కావ్యం "సారంగధర", "ది ఇండియన్ లీజర్ ఆవర్" అనే పత్రికలో అచ్చయింది. 1887లో విక్టోరియా మహారాణి స్వర్ణోత్సవ సందర్భంలో ఆమె గూర్చి ప్రశంసా పద్యాలు రాశారు. అలాగే 1907లో తొలి ముద్రణ పొందిన "నీలగిరి పాటలు" రాశారు. "ఋతు శతకం" కూడా రాయడం జరిగింది. 1911లో "కోరుకొండ" గేయం రాయడం జరిగింది. గురజాడ రాసినవి ఐదు కథలు. అవి 1) దిద్దుబాటు, 2) సంస్కర్త హృదయం, 3) మెటిల్డా!, 4) పెద్ద మసీదు, 5) మీపేరేమిటి. ఈ ఐదు కథలు సంస్కరణోద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ప్రతి కథలోను ఏదో ఒక సామాజిక సమస్యను వస్తువుగా చేపట్టి ఈ కథలను తీర్చిదిద్దారు.

తెలుగు సాహిత్యంలో నాటక ప్రక్రియకు విశిష్టమైన స్థానం ఉంది. సమాజాన్ని ఉన్నత మార్గంలో నడిపించ డానికి ప్రజలలో అభ్యుదయ భావాలు రేకెత్తించడానికి సాంఘిక దురాచారాలు పోగొట్టడానికి మంచిని ప్రచారం చేయడానికి నాటకాలు ఎంతగానో దోహద పడతాయ నంటో సందేహం లేదు. ఈ సందర్భంలో ఈ పరిశోధన పత్రం ద్వారా గురజాడ అప్పారావు "కన్యాశుల్కం" నాటకాన్ని విశ్లేషించే ప్రయత్నం చేస్తాను.

**కన్యాశుల్కం :**

'కన్యాశుల్కం' నాటకం మహాకవి గురజాడ మహత్తర సృష్టి, తెలుగు నాటక రంగంలో 'కన్యాశుల్కం' గొప్ప ప్రయోగం. వ్యవహారిక భాషకు పట్టం గట్టిన ప్రథమ దృశ్య కావ్యం, ప్రజా సాహిత్యంలో వెలసిన ప్రథమ నాటకం. సాహిత్యంలో సంఘంలో, సంస్కరణ అంటే గిట్టనివాళ్ళు తలబాదుకున్న సరే! గురజాడ తాను నమ్మిన ప్రయోజ నాన్ని ఆశయాన్ని వదులుకోకుండా ఈ నాటకం రాశారు. కన్యాశుల్కంలో భాషా విషయంలో గురజాడ వంద సంవత్సరాల ముందుచూపుతో అడుగు వేశారు. తెలుగు నాటకాల్లో పాత్రోచిత భాషను ప్రవేశపెట్టింది తొలిసారిగా గురజాడ వారే!

అగ్నిహోత్రావధాన్లు బ్రాహ్మణ యాస, గిరీశం వచ్చి రాని ఇంగ్లీషు లెక్చర్లు, రామప్పపంతులు దభాయింపులు, మధురవాణి కొంటెతనం, బుచ్చమ్మ అమాయకత్వం - ఒకటేమిటి అన్ని పాత్రలు అద్భుతంగా మాట్లాడుతాయి. నాటకం చూసినంత సేపు, చదివినంత సేపు చుట్టు ఉన్న సమాజం మన మెదళ్ళలో మెదులుతూనే ఉం టుంది. సమాజంలోని క్రౌర్యానికి, నీచానికి, మోసానికి, స్వార్థానికి ప్రతీకలు ఇందులోని పాత్రలు.

"సాయంకాలమైంది. పూటకూళ్ళమ్మకు సామాను కొనిపెడతానని నెల రోజుల కిందట యిరవై రూపాయలు పట్టుకెళ్ళి డాన్సింగ్ గర్లు కింద ఖర్చు పెట్టాను...." అంటా గిరీశం మాటలతో నాటకం మొదలవుతుంది. నాటకం చివరికి "కొంతకాలం కింద గిరీశం అనే ఫూలిష్ యంగ్ మాన్ ఒకడు ఉండేవాడు. మధురవాణి అనే ఆ బ్యూటీఫుల్ నాచి డెవిల్ ఒకతి ఉండేది. వాడి సత్యము, గరువుల ఉపదేశం కొంత కాలానికి జ్ఞప్తికి తెచ్చుకొని, ఆ అంధకారంలోంచి వెలువడి గురువుల పాదములు చేరుకుని గతం కలగా భావించి, మరచి, మంచి తోవలో పడ్డారు. ఆ గిరీశమే యీ గిరీశం - ఆ మధురవాణే యీ మధురవాణి! స్వర్గానికి ఒక్క చీడీ తరువాయిగా ఉన్న నన్ను నరకానికి లాగడానికి తిరిగి యిక్కడ నా పూరాకృతం వల్ల ఆవిర్భవించింది! ఐ ఎర్నడ్ ఆల్ టుగేదర్ న్యూలైఫ్ - పాపంలో కాలు జారి, పశ్చాత్తాపపడి రిఫార్మ్ అయినాను. నావంటి సిన్నర్స్‌కి సహాయం చేసి మంచివాళ్లని చెయ్యడం తమ బిరుదుగాని, బ్రతుకు చెరచడం న్యాయం కాదు. ఏ క్రేవ్ ఫర్ యువర్ మెర్సీ! డామిట్! కథ అడ్డంగా తిరిగింది" అంటూ గిరీశం మాటతో పూర్తవుతోంది. (గుర జాడలు, ప్రధాన సంపాదకులు - పెన్నేపల్లి గోపాలకృష్ణ, పుట:420).

**కొండు భట్టీయం :**

1906లో రచించిన గురజాడ అప్పారావు "కొండు భట్టీయం" మరో అద్భుతమైన నాకటం. ఇది రైలు ప్రయాణంలో పోవడంతో 1910లో తిరిగి గుర్తుకు తెచ్చుకొని మూడు అంకాలు మాత్రమే రాయబడిన నాటకం. ఈ నాటకం సమాజంలోని దురాచారాల మీద

సూటిగా దాడి చేసింది. సాంఘిక, మత సంస్కరణలను గురజాడ గట్టిగా కృషి చేసినట్లు దీనిని బట్టి తెలుస్తుంది.

ముంజవాణి, కొండుభట్టు, వెంకన్న, సాహెబ్ మొదలైన పాత్రలు గిరీశం పాత్ర కన్యాశుల్కం లోనే కాదు, కొండు భట్టీయంలోనూ ఉంది. కాకపోతే విస్టర్ గిరీశం, బి.ఏ.గా మారి ఇంగ్లీషు లెక్చర్లుకు బదులు ఉపనిషత్తులు, వేదలు ధారాళంగా వల్లె వేస్తుండాడు ఇలా "నా మతం నాకే పోల్చడానికి దుస్థరంగా ఉందనుకుంటాను. మతం ఉపాధి వేసి కడతారనుకున్నారు కాబోలు మామగారు యెండవేళ నొకమతం - చల్లనివేళ ఒక మతం కడుపు కాల్తాఉన్నప్పుడు ఒక మతం - కడుపు నిండినప్పుడు ఒక మతం - అందులో అంబలి మతం - పప్పు నెయ్యి మతం - గోధుమ రొట్టె మతం - మద్య మాంస మతం - యేరుకు తినే ఒక పళ్ళ మతం - డబ్బిచ్చి కొనే మామిడిపళ్ళ మతం - వంటరిగా ఉన్నప్పుడూ మతం - అతివ చంతనున్నప్పుడు ఒక మతం - లంగరు లేని నావలాగా మతం - మనస్సు యొక్క శరీరము యొక్క స్థితిని బట్టి చెలిస్తూ ఉంటుంది. కొన్ని వెర్రులు మాత్రం నాకు ఉన్నాయి అనుకుంటాను. మనసుకు మాటకు విడాకులైప్పుడు మాటునున్న మాట మార్కెట్‌లో పెట్టాలనే పట్టలేని ఉత్సాహం ఒకటి - సూదంటే రాయిని యినుమంటినట్లు మంచివాళ్లు కనిపిస్తే వాళ్లను అనుకొను స్వభావం రెండు - యెదిరించిన వాడి మీద కయ్యానికి కాలు దువ్వడం మూడు - కష్ట సాధ్యమైన పని తటస్థించి ఫలితం మంచిదని తోస్తే ముందూ వెనుకా చూడకుండా అందులో ఉరకడం నాలుగు - లైఫ్‌లో చమత్కారాలు వెతుక్కుంటూ పోవడం అయిదు - తమ వంటి పెద్దల శలవు ప్రకారం నడుచుకోవడం ఆరో మతం. అక్కడికి షణ్మతాలు స్థాపన అయినాయి. ఇన్ని మతాలు ఒక్కచోట గూడిన ఒక తెన్ను యెలా వెళతాయి. ఈ విధంగా సమాజంలోని కుళ్లుని, వింత పోకడల్ని, వ్యక్తుల ప్రవర్తనల్ని, చంచల మనస్తత్వాల్ని, తన నాటక సృష్టి ద్వారా చిత్రించారు అప్పారావుగారు. ఏది ఏమైనా "కొండు భట్టీయం" నాటకం పూర్తిగా దొరికి ఉంటే అప్పారావుగారి అసమాన ప్రతిభ లోకానికి తెలిసేది.

**దిద్దుబాటు :**

వక్రమార్గంలో నడుస్తున్న భర్త ప్రవర్తనలో భార్య ఎలా మార్పు తీసుకురా గలిగిందో తెలియజేసే కథే "దిద్దుబాటు". ఇందులో గోపాలరావు, కమలిని మరియు రావుడు ముఖ్య పాత్రలు.

**సంస్కర్త హృదయం :**

ఇది సమకాలీన ఉద్యమాన్ని నిశితంగా విమర్శించిన కథ. సమకాలీన ఉద్యమంలో భారతీయ జీవితం ప్రతిబింబిస్తునట్లు చెప్పాడంటే సామాజిక జీవితాన్ని సమాజ పరిణామ క్రమంలో ఆలోచించాడని అర్థమవుతుంది. ఈ కథ ఆంగ్లంలో రాసినా, ఆంగ్లేయులకు ఈ కథ వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. మన ఉద్యమాల్లో ఉండే లోసుగులు వెలుగులోకి రావడం తప్ప. గురజాడలో ఉన్న నిజాయితీని తెలియజేసే కథ ఇది. దానితోపాటు రచనలో వస్తువు పట్ల గురజాడకు ఉన్న సమకాలీన దృష్టి ప్రతిస్పందనలు అర్థం చేసుకోవాలి.

సమాజాన్ని పీడించే సాంఘిక సమస్యల విషయంలో గురజాడకు ఆవేశం కంటే ఆలోచనే ఎక్కువ. తన సమకాలికులలో కొందరి ఆవేశాల్ని చూసే గురజాడ ఈ కథ రాశారేమో అనిపిస్తుంది. మనిషికి ఆదర్శాలు ఉండవలసిందేగాని, అవి ఆచరణకు సాధ్యమై శారీరక మానసిక పరిధికి లోబడే ఉండాలన్నది గురజాడ ఉద్దేశ్యం. లోకం విచక్షణతో చూడకుండా అసహ్యించుకునే దానిలో కూడా అంతర్గతంగా దాగి ఉన్న కాస్త మంచిని గ్రహించ గలగడం ఆయనలోని మానవతా దృష్టికి నిదర్శనం. నీతులు చెప్పడం కాదు, ఆచరించడం అనేది ముఖ్యం అనే సందేశం.

**మెటిల్డా :**

ప్రేమను పంచినా, ద్వేషాన్ని పెంచుకున్నా మగవాడి వంతే, వీటిలో మొదటిది కలలోనే కాదు అసలు ఆలోచనలకు అందనంత దూరంలో ఉంది మెటిల్డాకు. ఈ వాస్తవాన్ని తెలిపే కథ మెటిల్డా. భిన్న వయస్సు గల భార్యాభర్తల జీవితగాథే ఈ కథ. శిథిలావస్థలో ఉన్న వివాహ వ్యవస్థకు మూలమైన స్త్రీల దుస్థితిని చిత్రంచడంతోపాటు విభిన్న వయస్సుల వారి మధ్య వివాహం సఫలంకాదని తెలియజేయడం ఈ కథ ఉద్దేశ్యం. మెటిల్డా కథలో ముసలి పులిగి పిలువబడే మెటల్డా భర్తను కాలేజీ

కుర్రవాడు మార్చగలిగాడు. దీనితో మెటిల్డాకు కొంత ఊరట లభించినట్లైంది. అంతకు ముందు గృహ నిర్బంధంలో ఉండి చీటికిమాటికి చివాట్లతో గడిచేది ఆమె జీవితం. ఇటువంటి దుస్థితి ఆకాలం నాటి స్త్రీలకే కాదు నేటి స్త్రీలకు కూడా అడపాదడపా ఎదురవుతూనే ఉంది. ఆ దుస్థితి పోవాలంటే పురుషల ఆలోచనా ధోరణుల్లో మార్పు రావాలి. కథలో కాలేజీ కుర్రవాడి పాత్ర ఎంతో ప్రభావవంతమైంది.

**పెద్ద మసీదు (మతము – విమతము) :**

గురజాడ రాసిన కథల్లో చాలా చిన్న కథ "పెద్ద మసీదు" (మతము-విమతము). గరజాడ కాలానికి సంబంధించిన ఇతివృత్తం ఇందులో కనబడదు. క్రీ.శ.16వ శతాబ్దం నాటి చారిత్రక వాస్తవంతో కూడుకున్న కథే ఇది. ఈ వాస్తవానికి అక్షర రూపానిన కల్పించి పాఠకులకు తెలియజేసే క్రమంలో గురజాడ సఫలీకృతుడయ్యాడనే చెప్పాలి.

ఈ కథలో నారాయణభట్టు, పుల్లంబొట్లు, సాహెబు ముఖ్య పాత్రలు. మనుషుల్ని విడగొట్టి సంస్కృతి కలవారిని, అసమానతల్ని, అస్పృశ్యతని పెంచి పోషించే మనస్తత్వం కలవారిని ఖండించడం ఈ కథ ఉద్దేశ్యం. ఈ కథ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేదిగా ఉంది. భారతదేశం భిన్న జాతులు, విభిన్న మతాలతో కూడి భిన్నత్వంలో ఏకత్వంగా ఉంది అనడా నికి ఈ కథ నిదర్శనం. ఇటీవల కాలంలో మత వైషమ్యాలు, కుల వివక్షలు పెచ్చరిల్లుతున్నాయి. వాటిని రూపు మాపేందుకు ఆ కాలంలోనే వీటిని ఊహించి గురజాడ "పెద్ద మసీదు" కథ రాయడాన్ని బట్టి గురజాడ లోని ఆలోచనా శక్తి, సమస్యల పట్ల అతడికి గల అవగాహన ఎంత పటిష్టమైందో అర్థం చేసుకోవాలి.

**మీ పేరేమిటి :**

దేవుడు చేసిన మనుషుల్లారా / మనుషులు చేసిన దేవుల్లారా! మీ పేరేమిటి? ఈ కథ మతం పట్ల ఎంత మూర్ఖంగా ఉన్నాదో తెలుపుతుంది. మూఢ నమ్మకాలతో, స్వార్థ ప్రయోజనా లను సాధించుకునేందుకు ఎలా ప్రయత్నించారో ఈ కథలో చూడోచ్చు. ఈ కథలో ముఖ్య పాత్రలు శరభయ్య, మనవాళ్ళయ్య, సారధినాయుడు, రామినాయుడు, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, నాంచారమ్మ. ఈ మతం గట్టిది, ఆ మతం ఒట్టిది అంటూ విభజన చేసి దుష్ప్రచారం చేసే మత మూఢులు ఈ సమాజంలో తక్కువేమీ లేరు. ఇందుకు ఉదాహరణగా మీపేరేమిటి కథలో శరబయ్యను, మనవాళ్ళయ్యను చెప్పుకోవచ్చు.

ఈ కథలో స్వార్థపరులు మతం పేరిట సంఘాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తూ దాని కోసం కఠోరమైన విధానాన్ని అవలంబిస్తూ తమ స్వప్రయోగజాల కోసం మతాన్ని ఎలా వాడుకుంటున్నారో తెల్పటంతోపాటు మత మౌఢ్యాన్ని వ్యతిరేకించడమే దీని ఉద్దేశ్యం.

వీరు తమ స్వప్రయోగజనాలను సాధించుకునేందుకు మత మార్పిడ్లు చేపట్టడానికి కూడా వెనుకాడలేదు. కథలో నాంచారమ్మ మనవాళ్ళయ్యను, రామినాయుణ్ణి "ఏం కావాలి" అని ప్రశ్నించినప్పుడు ఏమి వద్దంటారు. వాళ్ళను పరీక్షించేందుకు నాంచారమ్మ మనవాళ్లయ్యను రామి నాయుణ్ణి గుండం తొక్కమంటే సాకు చెప్పి తప్పించు కుంటారు. దీన్ని బట్టి వారిలో దోషాలున్నాయని స్పష్టమవు తుంది. ఆ దోషాల్నే వారి వారి మతాలకు పులిమే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి పోకడ ఆనాడే కాదు, ఈనాడు కూడా ఉందని తెలుస్తుంది. ఇలా అప్పారావు గారు సమాజాన్ని చైతన్య పరిచేందుకు దురాచారాల్ని రూపు మాపేందుకు నాటకం, కథ, ప్రక్రియల ద్వారా పూనుకొని ఆ దిశలో సఫలీకృతుడయ్యారని చెప్పడంలో సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు :**


1. కన్యాశుల్కం - గురజాడ అప్పారావు.
2. గురజాడ వ్యాసం - నాగరాజు అసిలేటి.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# అచ్చ తెలుగు రామాయణంలో భాషా విశేషాలు పరిశీలన



- రాజు మోరె

తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల,

"వేసిన దారంట వెళ్లటం సులభం పదిలం" అంటారు పెద్దలు. నూతన అన్వేషణ దృక్పథం,నూత్న బాటలను వేస్తూ, ప్రయాణిస్తూ మార్గదర్శకులవుతారు. చిన్న బాటలు కాలగర్భంలో కలిసినా నడయాడిన గుర్తులు చెరిగిపోవు. సాహిత్యంలో వివిధ ప్రయోగాలు కాలగర్భంలో కలిసి పోయినా అన్వేషణతో చదువుతున్నప్పుడు ఆ ప్రయోగ కర్తలపై గౌరవం కలుగుతుంది.అభివ్యక్తి రూపంలో భాషా సంబంధి "అచ్చ తెలుగు", నిజానికి "అచ్చ తెలుగు"లో రాయాలనుకోవటం భాషాభిమానము. పొన్నగంటి తెలుగన "యయాతి చరిత్రము" తొలి అచ్చ తెలుగు కావ్యం, కూచిమంచి తిమ్మకవి "అచ్చతెలుగు రామా యణము" రచించినారు. అచ్చ తెలుగు రామాయణంలో భాషా విశేషాల అంశాలను ప్రస్తావిస్తాను.

## కూచిమంచి తిమ్మన - కాలం కృతులు :

కూచిమంచి లక్ష్మిల కుమారుడు దెందులూరి లింగ నారాధ్యుడని తిమ్మన తన గురువుగా "లింగన గురుని డెందమున దలతు" అచ్చ తెలుగు రామాయణంలో పేర్కొన్నాడు తొలి రచన "రుక్మిణీ పరిణయము" ఆధారంగా కాలం క్రీ.శ. 1690-1760."లక్షణసార సంగ్రహం"లో "కందరాడ పుర సంస్థితుడ"ని చెప్పడాన్ని బట్టి, తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం సమీప గ్రామంగా, పిఠాపుర కుక్కుటేశ్వర స్వామికి రచనలను అంకితమివ్వటం,'సకల దోషాపనోదక శక్తినలరు పుణ్య సారంబు పీఠికాపురవరంబ(రుక్మిణీ పరిణంయం)అనడం పిఠాపురంలోనే నివసించి ఉండవచ్చనే ఊహ కూడా ఉంది.

## తిమ్మకవి రచనలు :

1.రుక్మిణీ పరిణయము 2. రాజశేఖర విలాసము 3. కృష్ణ దండకము 4. చిర విభవశతకం 5. సింహాచల మహాత్మ్యం 6. నీలా సుందరీ పరిణయము 7. అచ్చ తెలుగు రామాయణం 8. సారంగధర చరిత్రము మొదలైన వాటితో పాటు చాటువులు రచించాడు". సకల సంస్కృతాంధ్ర లక్షణ కళా కౌశలాభిరాముడి"గా, "అభినవ వాగనుశాసనుడి"గా కీర్తినొందిన తిమ్మన చివరి దశలోఆధ్యాత్మిక జీవితాన్ని గడిపి మరణించాడు.

## అచ్చ తెలుగు - పదవిచారం :

అచ్చ తెలుగు మాటను ముందుగా ఉపయోగించింది మూలఘటిక కేతన. తత్సమేతర పదాత్మకమైన తెలుగును "అచ్చతెనుగు"గా "ఆంధ్ర భాషాభూషణం"లో పేర్కొన్నాడు. కేతన తెలుగు పదాలను "తత్సమ, తద్భవ, అచ్చతెనుగు, గ్రామ్య,దేశ్యము"లని పేర్కొని "తత్సమము తక్క మిగిలిన నాలుగు అచ్చ తెనుగులందు రఖిల

జనులు''ని చెప్పాడు.దీనికి ముందు నన్నె చోడుడు, సోమనలు "జాన తెనుగు, దేశి" పదాలు వాడి "జాను తెనుగు"న రచిస్తామన్న తత్సమ పదాలుండటం వల్ల అచ్చ తెనుగుగా గుర్తించలేదు.ప్రక్రియా, వైవిధ్యాల, ప్రయోగాల పరంగా, తత్సమ సమాసాల ప్రయోగం వల్ల సోమన కావ్యాలు "అచ్చతెనుగు"గా గుర్తింపు పొందలేదు. విన్నకోట పెద్దన తెలుగు పదజాలాన్ని 'తత్సమ, తద్భవ, సహజాంధ్ర దేశభవం, దేశ్యోద్భవం, గ్రామ్యం', దేశ్యోద్భవం (అన్యదేశ్యం)గా చెప్పాడు. పెద్దన దృష్టిలో తత్సమ, తద్భవ, దేశ్యోద్భవములలో చేరనివి అచ్చతెనుగై ఉం డవచ్చు.

నన్నయ 'ఆంధ్ర శబ్ద చింతామణి', అప్పకవి 'అప్ప కవీయం' లో నాలుగు రకాల విభజన చేసినా 'అచ్చ తెనుగు' ఊసులేదు. కూచిమంచి తిమ్మకవి "లక్షణసార సంగ్రహం"లో తత్సమ, తద్భవ, దేశ్య, గ్రామ్యాలుగా పదాలన్ని విభజించి, దేశ్యమునే 'అచ్చతెలుగు'గా కొందరు చెబుతారని పేర్కొన్నాడు. చిన్నయసూరి బాల వ్యాకరణంలో "సంస్కృత సమేతరంబైన భాషయచ్చ యనంబడు" సంస్కృత సమాసాలు లేనిది అచ్చ' యందురు. ఆదిభట్ల నారాయణదాసు 'అచ్చ తెలుగు' ను 'నాటు తెలుగు'గా వ్యవహరించారు సమాస రహితంగా, వీలైనంత దేశీసాహిత్యాన్ని, పదజాల రచనలు అచ్చ తెలుగువి. తెలగన్న ప్రారంభించిన రచనల్లో పర్షి- అరబిక్ పదాల ప్రయోగం, రాజ సత్కారం (తెలుగన్న కాలానుగుణంగా) కొరకై ఉండవచ్చు. తదనంతర అచ్చ తెలుగు కవులు కూడా దీన్నే అనుసరించారు. పొన్నగంటి తెలగన్న

"తెనుగునను మాఱు పేళ్ళిడి
పెనచిన వినగూడదనుచు బిరుదులు చెళ్లున్..."

సంస్కృతంలోని పేర్లు, బిరుదులు యథాతథంగా వాడి, మిగిలిన పదాలు, సమాసాలు వాడకుండుటయే అచ్చ తెలుగు కావ్యానికి తానెంచుకున్న నియమమన్నాడు. తిమ్మన కూడా అదే పాటించినారు.

**కూచిమంచి తిమ్మకవి – అచ్చ తెలుగు రామాయణము :**

రామాయణం భారతజాతి నిత్యపారాయణేతిహాసం, అన్ని భాషల్లో, అన్ని ప్రక్రియల్లో రామకథని రచించారు. తిమ్మకవి రామాయణాన్ని అచ్చతెలుగు ప్రబంధంగా రచించారు. తెలుగు సాహిత్యంలో కావ్య విషయకంగా ప్రాచుర్యంలోకి వచ్చిన 'ప్రబంధం' ,ఆధునిక విమర్శకుల దృష్టిలో ఒక ప్రత్యేక శాఖగా మారింది. ఆశ్వాసాంత గద్య లలో "తిమ్మయ నామధేయ ప్రణీతంబై యచ్చతెలుగు రామాయణమను ........" అని పేర్కొన్నాడు. తిమ్మన దృష్టిలో అచ్చ తెలుగు రామాయణం మహాకావ్యమే. రామాయణానికి సంక్షిప్త కథారూపం, మొదటి నాలుగు కాండలు ఒక భాగంగానూ, చివరి రెండుకాండలు ఒకభాగం. సుందరకాండ,యుద్ధకాండలే సగ భాగం, రచయితపై ఆ కాలపు సామాజిక పరిస్థితుల ప్రభావం, ఆధ్యాత్మిక నేపథ్యం మొదలైనవి ఉండవచ్చు.

**అచ్చ తెలుగు రామాయణం– భాషా విశేషాలు :**

**వర్ణాలు :**

భాషలో లిపిసంకేతాల్లో కనిష్టాంశం వర్ణం తిమ్మకవి తన "లక్షణ సార సంగ్రహం"లో

అఇఉ లు ఏఓ లు నది దీర్ఘ సహితంబు
లై ఔ లు కగచజ లరయ టడణ
తదన లు పలుమలు దగ యరలవసహ

ళఱ లును తెనుగున వరలు గాని తక్కిన వర్ణములు దగలవు... అన్నారు. దీనిలో ప్రాకృతం ఠ,కన్నడ హ,పర్షియ-అరబిక్ ఫ(ఎఫ్),జ(జడ్) ఉన్నాయి.తెలుగులో మహాప్రాణాలు లేవు కాని ఠ వంటి ప్రాకృతాలు తెలుగుగా చెప్పారు.

"ఓరి ఠవలికాడ! యొడక మిగుల....."
(యుద్ధకాండ, 220వ పద్యం)

"ఫౌజు నప్పుడె వడిలగ్గ బట్టబునిచె"
(యుద్ధకాండ, 125వ పద్యం)

**పదాలు :**

పేర్లు, బిరుదులు సంస్కృతం నుండి యథాతథంగానే ఉంచారు. దశరథుడు... మొ..., అన్యదేశ్యాలు కూడా అచ్చతెలుగు రామాయణంలో కన్పిస్తాయి. ఉదా. ఫౌజు (యుద్ధకాండ,125వ పద్యం) తద్భవాల మూలపదాల్లోని

'య' కారం 'జ'కారంగా మారగా, పద మధ్యలో, పదాంతంలోనూ 'క్ష' ద్విరుక్త 'క' కారంగా మారుతుంది.

**ఉదా :** యక్షులు- జక్కులు ('క్ష' కారం మరో హల్లుతో సంయుక్తమైనప్పుడు ద్విరుక్త కకారం రాదు).

లక్ష్మి లచ్చి (ద్వితీయ వర్ణాలు ప్రథమ వర్ణాలుగా, చతుర్ధ వర్ణాలు తృతీయ వర్ణాలుగా మారుతాయి).

భేరి - బేరి (యుద్ధకాండ, 201వ పద్యం)

భట్టు - బట్లు (యుద్ధకాండ, 204వ పద్యం)

పదాది హల్లు మీద ఉత్వం ఒత్వమవుతుంది. కుమారులు - కొమరులు (బాలకాండ, 25వ పద్యం). తత్సమ శబ్దాల వాడుక అచ్చ తెలుగు రామాయణంలో లేకపోవడంతో సంస్కృత సంధులు దాదాపుండవు. బిరుదులు, పేర్లు యథాతథంగా వాడటం వల్ల ఏవైనా ఉంటే ఆయా సంధులు వస్తాయి.

**ఉదా :** ధూమ్రాక్షుడు. (తెలుగు సంధులైన యడాగమ, పుంప్వాదేశ, ద్రుత ప్రకృతి కాదులు కన్పిస్తాయి). జక్కుల యెకిమీడు..... మొ.నవి. సరళాదేశ సంధికి, 'కెంజాయ' వంటి **ఉదా :** ఎఎలు, లుప్త విశేషానికి ద్విత్వం రావటానికి ముయ్యేడు మారులు (బాలకాండ, 175వ పద్యం) వంటివి కన బడతాయి.

**సంఖ్యావాచకాలు :**

ఈ కావ్యంలో సంఖ్యావచకాలు విశేషణాలుగా, నామ వాచకాలుగా వాడటం గుర్తిస్తాము, పెద్ద సంఖ్య వేయి, ఒక్కటి, ఒండు పదాలు యుద్ధకాండలోని 333, 555 పద్యాల్లో కన్పిస్తాయి. రెండు, మూడు, నాలుగు, ఆరు, పదకొండు మొ..సంఖ్యావాచకాలకు 'అవ' పూరణార్థకాన్ని ఉపయోగించి రెండవ, మూడవ, నాల్గవ, ఆరవ, పదకొండవ మొ..గు పదాలు ప్రయోగించారు. "ఇర్వురు", "మువ్వురు" వంటి ప్రయోగాలు కన్పిస్తాయి.

ప్రాకృత భవాలైన దుగ, తిగ, సత మొ౹ఎగు పదాలు వాడినారు. ప్రస్తుతం పచ్చీసు ఆటలో మన నిత్య వ్యవహారంలో ఇవి ఇంకా ఉన్నాయి. "వే సుద్దు లికేటికి వినుడా!/ సద్దేమియు జల్పబోక జతనం బోడవన్" (బాలకాండ -145వ పద్యం) లో 'వేయి' శబ్దం వాడ బడింది.

"ఈరైదు కుత్తుకల పొలయోరెపు....."

(బాలకాండ 131వ పద్యం)

"ముయ్యేడు మారులెక్కటి కయ్యంబులు....."

(బాలకాండ - 130వ పద్యం)

ఇలాంటి వాటిద్వారా కూడికలు, తీసివేతలు, హెచ్చ వేతల ద్వారా సంఖ్యావాచకాలను తెలియజేశారు.

**విభక్తి ప్రత్యయాలు :**

తిమ్మకవి 'లక్షణసార సంగ్రహం'లో విభక్తి ప్రకరణలో విభక్తి ప్రత్యయాలు గురించి వివరించారు.

ప్రథమా విభక్తి ఏకవచనంలో ము, మ్ము, ంబు, వు లను ప్రయోగించాడు

**ఉదా :** అంగదుండు (యుద్ధకాండ, 189వ పద్యం), హనుమంతుడు... మొ?నవి

ప్రథమా విభక్తి బహువచనంలో లు, రు, ంద్రు. ళ్లులు.

**ఉదా :** పూజలు, వాండ్రు, మీగాళ్ళు మొ.నవి.

ద్వితీయా విభక్తి ప్రత్యయాలుగా "న్, ని, ను"లు .

**ఉదా :** మగవానిన్ (అరణ్యకాండ, 10వ పద్యం)

తృతీయ విభక్తి ప్రత్యయాలైన "చేతన్, చేన్, తోడన్, తోన్"లు, చతుర్ధికి "కొఱకున్, కై", పంచమికి "వలనన్, కన్నన్, కోలె", షష్ఠికి "కిన్, కున్, లోన్, లోపల" మొ.నవి సప్తమికి 'అందు', 'న' కన్పిస్తాయి. సంబోధనా ప్రథమా విభక్తి రూపాలు విస్తృతంగా ప్రయోగించారు.ఉదా. రాయడ! (అరణ్యకాండ, 34వ పద్యం). ఓ, ఓరి లను, 'కాన'ను కూడా ప్రయోగించారు. ఓరి వెడంగు ప్రాన్కనికి యెంటరికాన! (యుద్ధకాండ, 101వ పద్యం)

**సమాసాలు :**

'లక్షణసార సంగ్రహం'లో సమాసం నిర్వచనమే లేదు. అలాగే, అచ్చతెలుగు రామాయణంలో సాంస్కృతిక సమాసాలు ఉండే అవకాశం లేదు. "సంధి"లో చెప్పు కున్నట్లే పేర్లు, బిరుదులు తత్సమ శబ్దాలు కావున వాటిని యథాతతంగా ఉంచినపుడు వచ్చే సమాసాలే **ఉదా :** రోమపాదుడు, ఋష్యశృంగుడు మొ.నవి, తత్సమ

శబ్దాలు లేవు కనుక మిశ్ర సమాసాలు ఉండవు. ఇక మిగిలినది అచ్చిక సమాసాలు. తెలుగులో ముక్కంటి, వే వెలుగు, మోటబరి వంటి పరిమిత బహువ్రీహి సమాసాలు మాత్రమే కన్పిస్తాయి. 'అచ్చ తెలుగు' కావ్యమైన, మూలం 'సంస్కృతం' కాబట్టి అనువదించే టపుడు కేవలం పేర్లు, బిరుదులు కాకుండా ఇతరత్రా విశేషణాలను అనువదించేటపుడు కొంత కృతక సమాసాలను సృష్టించాల్సి వచ్చినట్లు కన్పిస్తుంది.

**ఉదా** : రోమపాదుడు - వెంట్రుక యడుగుల దొర (బాలకాండ, 28వ పద్యం).

తత్పురుష సమాసాల్లో ద్వితియకు ఉదా. నెలతాల్పు, జింక, తొల్పరి వంటివి, షష్ఠికి ఉదా. జక్కుల దొర, సప్తమికి ఉదా. మిన్నేరు వంటివి. తృతీయ, చతుర్థి, పంచమీ, న తత్పురుష సమాసాలు దాదాపుగా లేవనే చెప్పవచ్చు.

కర్మధారయ సమాసాల్లో, బలుకబ్బము వంటి విశేషణ పూర్వపద కర్మధారయం, చిగురుకేలు వంటి ఉపమాన పూర్వపదకర్మధారయం, ఉల్లపుదామర వంటి ఉపమాన ఉత్తర పద కర్మధారయ సమాసాలను చూడవచ్చు రేయింతి (రూపక సమాసం), వెండి కొండ (సంభావన పూర్వపద కర్మధారయ సమాసం) ఉదా?లు కన్పిస్తాయి. అయితే ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమానం కానీ, ఉభయపద కర్మధారయ సమాసాలు మృగ్యం. ద్విగు సమాసాలు ఉదా? ఇరు నాల్గుకడలు, ద్వంద్వ సమాసాలు ఉదా? ఆలుమగలు యధోచితంగా ప్రయోగించినారు, అక్కడక్కడా వీధీ వీధులను (సుందరకాండ, 164వ పద్యం) అవ్యయీభావ సమాసాలను ప్రయోగించినారు. సమాసాలను అనువదించేటప్పుడు కొన్ని సందర్భాలలో పదాలకు యథాతథంగా అనువదించినా కొన్ని సందర్భాలలో వాటి వుత్పత్తులను అనువదించే ప్రయత్నం చేశారు. కొంత కృతకంగా అనిపిస్తుంది.

**ఉదా** :

| | |
|---|---|
| హనుమంతుడు | పాములమేత బుడతది |
| | మబ్బు త్రో పరికూన గాలిబుడత |
| సీత | ప్రొద్దు కొలుపు సామిముద్దియ |
| వేదాలు | తొలి పలుకులు |

**వాక్యం :**

సాధారణ ప్రయోగాలే ఉన్నాయి. ఆశ్వాసాంత గద్య లలో చెప్పకున్న "తిమ్మన నామధేయ ప్రణీతంబైన యచ్చ తెలుగు రామాయణమను ....." మొ॥ఎగు వాక్యాల్లో కర్మణి వాక్య ప్రయోగం చూడవచ్చు.... అలాగే యత్తదర్థక వాక్య ప్రయోగాలు తక్కువే. సంక్లిష్ట వాక్య ప్రయోగాలు తక్కువే, సందేహార్థక, ప్రశ్నార్థక, నిశ్చయార్థక, ప్రార్థనార్థక వాక్యాలు సందర్భానుగుణంగా వాడినారు.

**జాతీయాలు :**

ప్రతీ భాషలోనూ జాతీయాలు ఆ భాషకు వన్నెతెస్తాయి. జాతీయాలను యథాతథంగా అనువదిస్తే మూలార్థం చెడి పోతుంది. సమానార్థకమైన జాతీయాలు లేనపుడు కొత్త వాక్యాల సృజన అనివార్యం.అచ్చతెలుగు రామాయణంలో కూచిమంచి తిమ్మకవి తెలుగు జాతీయాలను సందర్భోచితంగా ఉపయోగించి తన రచనా పాటవాన్ని ప్రదర్శించారు. కావ్యానికి నూతన సౌందర్యాన్ని తీసుకు వచ్చారు.

**ఉదా** :

| | |
|---|---|
| కొఱకొఱయును | (బాలకాండ, 19వ పద్యం) |
| నారొలుకుట | (బాలకాండ, 20వ పద్యం) |
| మిడి మేలపు | (బాలకాండ, 128వ పద్యం) |
| ఉప్పిడులు | (అయోధ్య కాండ, 54వ పద్యం) |
| పడరాని పాట్లు | (అయోధ్య కాండ, 84వ పద్యం) |

మొ...

**సామెతలు :**

తమ జీవితానుభవం నుండి ఏర్పడ్డ సామెతలు తర తరాలుగా సందర్భోచితంగా నిత్య వ్యవహారంలో, సాహిత్యంలో వాడటం చూస్తాం. ఈ మహాకావ్యంలో కూడా అర్థవంతమైన సామెతలనెన్నింటినో రచయిత ప్రయోగించారు.

**ఉదా** :

"కోసం గాచిన వెన్నెలగా చేయదగునే"

(సుందరకాండ, 38వ పద్యం)

"కొరవిం జలగోకు కొనక"

(సుందరకాండ, 50వ పద్యం)

"గుడి ప్రాంగెడి వానికి లోనడరెడు వేల్పుట వడియము" (సుందరకాండ, 155వ పద్యం)...

**ఆలంకారిక శైలి :**

అచ్చ తెలుగు రామాయణం మహాకావ్యము, ప్రబంధము, కావున ప్రబంధంలో ఉండే అష్టాదశ వర్ణనల్లో ఎక్కువ వాటిని తిమ్మకవి వర్ణించారు. వర్ణనల్లో అలంకారాలను ప్రయోగించటం అనివార్యం. అర్థాలంకార ప్రయోగాలు అత్యంత సహజంగా నేర్పరి తనంతో సాగిం చారు. అలాగే శబ్దాలంకార ప్రయోగాల్లో యమక, అను ప్రాసాదలను అవలీలగా సహజంగా ప్రయోగించినట్లు చూడవచ్చు.

**ఉదా** : పెనురాచ ముంగిళ్ళ బెంపుడు తోటల

మావులు మావులు ప్రోవు మీఱ...

(బాలకాండ, 7వ పద్యం)

అను ప్రాసాలంకార

**ఉదా** : మేడలా రతనంపు గోడలా యవరంజి

మావులా బలితంపు టావులా చెంగల్వ

- (బాలకాండ, 114వ పద్యం)

తెలుగు నుడికారాన్ని, జాతీయాల్ని, దేశీ సామెతల సొగసుని నేర్పరితనంతో ఉపయోగించి తెలుగు సాహితీ అభిమానులు ఆదరించేలా అచ్చ తెలుగు రామాయణాన్ని రచించి కూచిమంచి తిమ్మకవి అజరామరుడైనాడు.

**ఆధార గ్రంథాలు :**

1. అచ్చ తెలుగు రామాయణం- కూచిమంచి తిమ్మకవి
2. అచ్చ తెలుగు రామాయణం డా? బులుసు వేంకట సత్యనారాయణమూర్తి
3. లక్షణ సారసంగ్రహము - తిమ్మకవి
4. అచ్చ తెలుగు రామాయణ భాషా విశేషాలు డా౹౹ కె.వి. సుందరాచార్యులు
5. బాల వ్యాకరణం - చిన్నయసూరి

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# నెల్లూరు జిల్లా కథలు - వృద్ధ మహిళల వెతలు



- రాయ అరుంధతీ రాయ్
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

- ఆచార్య మూలే విజయలక్ష్మి
పర్యవేక్షకులు, తెలుగు విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.



- డా॥. డి. యువశ్రీ
సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

**పరిచయం :**

వృద్ధుల జీవితం అనుభవాల పంట. వయస్సు మీద పడినా లోకజ్ఞానం అపారం. ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో పెద్దల మాటలకు ఆదేశాలకు విలువ, గౌరవం ఉండేది. నేడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమైంది. పిల్లలదీ, తల్లిదండ్రులదీ తలోదారి. ఉద్యోగ రీత్యానో, సంపాదన కోసమో కనీ, పెంచీ, పోషించిన తల్లిదండ్రులను వదలి దూర ప్రాంతాల్లోనూ, విదేశాల్లోనూ ఉంటున్నారు. ఏదాదికో, ఆర్నెల్లకో చుట్టపు చూపుగా వచ్చిపోతున్నారు. పిల్లలు ఎప్పుడు వస్తారా అని ఎదురుచూపులతో, నిరాసక్తంగా జీవిస్తున్నారు. ఆస్థిపాస్తులు లేకుంటే జీవనం గడపటం దుర్భరం. కూలీనాలీ చేయడానికి ఉడిగిన శక్తి సహకరించదు. ఆర్థిక ఇబ్బందులతో కష్టాలు, కడగండ్లు పడుతూ బతుకుబండి లాగాలి. ఆస్థులున్నా వృద్ధులు ప్రేమానురాగాలకు దూరం అయ్యారు. సంతానం వృద్ధులను చూడడం లేదు గానీ, వాళ్ళ ఆస్థిపాస్తుల వాటాల కోసం కొట్లాడుకుంటున్నారు. పేదరికంలో ఉన్నవాళ్ళు వృద్ధులకు అంత తిండి పెట్టడమే గగనం. చీదరింపులు, చీత్కారాలు, నిరాదరణ వారిని వదిలించుకోవడానికి గాను యత్నాలు. అనారోగ్యం పాలైతే అవస్థలు తప్ప ఆదరణ లేదు. సంతానం సంపాదన పరులై, దూరప్రాంతాల్లో ఉంటే వృద్ధాశ్రమాల్లో చేర్చి, నెలనెలా డబ్బులు పంపి చేతులు దులుపు కుంటున్నారు. కడసారి చూపులకు రావటం కూడా కష్టమైపోతోంది. భార్యాభర్తల్లో ఒకరు ముందుగా మరణిస్తే ఒంటరి జీవితం అగమ్య గోచరం.

మహిళ జీవితం అంతా ఇంటి చాకిరీకి పరిమితం. పిల్లల్ని కనిపెంచినా చివరకు కాసిన్ని గంజినీళ్ళు పోసే దిక్కుండదం లేదు. కాటికయ్యే ఖర్చులకు కూడా సంతానం తర్జన భర్జన పడుతున్నారు. భర్త మరణించి, కొడుకు సంపాదనాపరుడు కాకపోయి అప్రయోజకుడైతేనో కుటుంబ పోషణ భారం నెత్తిన పడుతుంది. కోడళ్ళు, కొడుకులు చులకనగా చూస్తే, ఆత్మాభిమానంతో

పాఠశాలల్లో ఆయాలుగానో, పాచి పనులు చేసుకుంటూనో, పండ్లు అమ్ముకుంటూనో బతుకు ఈడస్తున్నారు. వృద్ధులకు ప్రభుత్వ పథకాల ద్వారా, ఇల్లో, డబ్బో వస్తే అవి కూడా చేజిక్కించుకోవాలని చూస్తారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణాభారం వహించాలని చట్టాలు చెపుతున్నా కోర్టుకెళితే నూలుపోగులా ఉన్న బంధాలెక్కడ తెగిపోతాయోనని వెనుకాడుతారు. పెద్ద వయసులో తల్లిదండ్రుల పోషణ భారం వహించి, ప్రేమానురాగాలు పంచి బాధ్యతగా ప్రవర్తించే సంతానం లేకపోలేదు. ఎటొచ్చీ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోని సంతానం వల్లే వృద్ధుల సమస్య సామాజిక సమస్యగా పరిణమించింది. నెల్లూరి కథలలో వృద్ధ మహిళల వెతల్ని ఈ వ్యాసంలో పరిశీలిద్దాం.

తల్లిదండ్రుల ఆస్థిని హక్కుగా భావించే పిల్లలు ఒంటరిగా మిగిలిన తల్లి పోషణ భారం వహించని వైనం ఈతకోట సుబ్బారావు గారు రాసిన "బంధం" కథ.

రాములమ్మా, సీతయ్య దంపతులకి ముగ్గురు కొడుకులు. సీతయ్య చనిపోయాడు. రాములమ్మ పిల్లల్ని పెంచి పెద్ద చేసి, పెళ్ళిళ్ళు చేసి ఆస్థి పంచి ఇచ్చింది. కోడళ్ల కారణంగా కొడుకులు ఆమెను చూడలేదు. రోగం వచ్చింది ఆమెకు. ఆమెను కొడుకులు ఆసుపత్రికని చెప్పి స్మశానానికి తీసుకొనిపోతారు. చీటీ రాయించుకొనే వరకు తల్లిని అక్కడే ఉండమని చెప్పి, వాళ్ళు వెళ్ళిపోయారు. కానీ వాళ్ళు తిరిగి రాలేదు. రాములమ్మ కొడుకులు వస్తారని అక్కడే కూర్చుంది.

రాముడిని కన్న తండ్రి అడవులకు పంపితే, కన్న కొడుకులు బతికుండగానే తల్లిని స్మశానానికి పంపారు. ఆమె ఎదురుచూపులు నిరీక్షణకే పరిమితం అయ్యాయి.

కుటుంబం కోసం కష్టపడినా కడసారి సంస్కారాలకు కూడా కన్నబిడ్డలు లెక్క చూసుకుంటున్న కఠిన హృదయులైన కన్నబిడ్డలు కల వృద్ధురాలి గాథ డా॥. జయప్రద సోమిరెడ్డి గారు రాసిన "కర్పూర దీపం".

డెబ్బయి ఏళ్ల రమణమ్మకి పదిమంది సంతానం. ఎక్కిరాని సంతానాన్ని గురించి దిగులుబడి బి.పి., పెంచుకుని చనిపోయింది. బిడ్డలకు ఆమె తన నగలూ, మంగళసూత్రం కూడా ఇచ్చింది. బతికుండగా చూడని సంతానం చనిపోయాక ఏడ్పు మొదలుపెట్టారు. రమణమ్మను చూడడానికి ఆమె స్నేహితురాలు వచ్చింది. కొడుకులు వచ్చిన ప్రజలకు అన్నం పెట్టారు. ఇదంతా రమణమ్మ స్నేహితురాలు గమనించింది.

రమణమ్మ బిడ్డలందర్నీ సమానంగా చూసింది. దినం ఖర్చులు లెక్కలేసుకున్న సంతానం అంత ఖర్చు చేయలేం అని బాధపడ్డారు. వాళ్ళని చూసిన రమణమ్మ స్నేహితురాలు మనస్సులో బాధపడింది.

ఇది గమనించిన రమణమ్మ బిడ్డల దగ్గర జాగ్రత్తగా ఉండాలి అనుకొంది. డబ్బులుంటే అన్ని సంప్రదాయాలు. అందరూ సంపాదన, ఉద్యోగం కారణంగా రెండోరోజే కర్మ చేస్తున్నారు. అప్పుచేసి దినం చేస్తే అమ్మ ఆత్మ శాంతించదని రమణమ్మ స్నేహితురాలు. ఈరోజే కర్మ చేయమని ఆమె సలహా ఇచ్చింది.

మరి డబ్బు లేకనో, ఆమె సలహా నచ్చకనో, సమస్య పోతుందనో కర్మ కూడా మొత్తానికి ఆ రోజు ఖర్చుల్తోనే చేయాలని నిశ్చయించుకున్నారు.

పుట్టింటికి మెట్టింటికి సేవ చేసి వృద్ధాప్యంలో నిరాదరణకు గురై కడతేరిన ఇల్లాలి కథ వి. ప్రతిమ "ఇల్లాలి సుఖం".

అరుణ, అఖిల అక్కాచెల్లెళ్ళు. వారికి తల్లి చిన్నతనంలోనే చనిపోయింది. సుకవేణత్త వాళ్ళ నాన్న చెల్లెలు. వాళ్ల పిల్లలతో సమానంగా చూసింది. వాళ్ళని పెంచి పెద్దచేసి వారికి పెళ్ళిళ్లు చేసింది. కాపురాన్ని వదిలి ఆ బిడ్డల కోసం సుకవేణత్త నెలలో సగం కాలం పుట్టింటిలో ఉంది. ఆమెకు అత్తగారింట్లో అనుకూలత లేదు. వారి వల్ల ఆమెకు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. సుకణవేత్త ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది.

అఖిల తన భర్తను ఎదిరించైనా అత్తను ఇంటికి తెచ్చి డాక్టరు దగ్గర చూపించాలని, ఆమెను తన దగ్గర నాలుగు రోజులుంచుకోవాలని అనుకొంది. అత్తను చూసిన అఖిల చాలా దుఃఖానికి లోనైంది. ఎంతో చాకిరి చేసి కుటుంబాన్ని పైకి తీసుకొస్తే వాళ్ళు అత్తను చూడనందుకు అఖిల బాధపడింది. తన అత్త సుకవేణమ్మను డాక్టరుకు చూపిం

చమని ఆమె తన మామయ్యను వేడుకొంది. ఆయన చూపిస్తానంటూ మూడు రోజులు కాలయాపన చేశాడు. అంతలో సుకవేణత్త చనిపోయింది.

వృద్ధాప్యంలో కోడలి నిరాదరణకు గురై ప్రభుత్వ పెన్షను, ఇల్లు దక్కడంతో వాటిని అనుభవించాలని ఆ వృద్ధురాలి దగ్గర చేరాలనుకున్న వైనం పోట్టూరి సుబ్రహ్మణ్యం "గుడ్డి దీపం" కథ.

సాయమ్మ చిన్ననాటి నుంచీ కష్టజీవి. భర్త చనిపోయి కొడుకు దగ్గరికి చేరింది. ఆమె ఒక్కక్షణం కూడా ఊరికే ఉండేది కాదు. వయస్సు పోయింది కనుక మనవళ్లనీ, మనవరాళ్లని బాగా చూసేది. అత్తని ఇంటిలో నుంచి బయటకు పంపాలని భర్తతో చెప్పింది. ఈ మాటలు విన్న సాయమ్మ బయటకు పోయి మఱ్రిమాను కింద చేరింది. ఎవరన్నా పోస్తే గంజి, లేకుంటే పస్తులు. ఆమెకు అడుక్కోవడం చేతకాలేదు. ఎండకీ వానకీ ఆమె ఇబ్బంది పడింది, అనారోగ్యం పాలైంది. భారీవర్షం వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన కలెక్టరు ఆమెను చూసి, ఆమెకు ఫించను, ఇల్లు మంజూరు చేసి, ఆసుపత్రిలో చేర్చారు.

ఈ విషయం తెలిసిన కోడలు చుక్క ఇల్లు, పెన్షను అనుభవించడానికి అత్త దగ్గరికి పోవాలని భర్తను పట్టు పట్టింది. కానీ అప్పటికే రక్షణ లేక రెపరెప కొట్టుకుంటున్న గుడ్డిదీపం ఆరిపోయింది.

వృద్ధాప్యంలో సంతానం నిరాదరించినా ఆత్మాభిమానంతో సొంత కాళ్ళపై నిలబడిన వృద్ధురాలి కథ సుబ్బమ్మ "నానమ్మ నౌకరీ".

సుగుణమ్మకి అరవై సంవత్సరాలు. భర్త అన్న దురుసుమాటకి బాధపడి ఆమె కాన్వెంటులో ఉద్యోగం చేసింది. లావణ్య ఆమె మనవరాలు. నానమ్మ బాధకి కారణం అడిగింది. ఆమె ఉద్యోగం చేస్తున్నానని సమాధానం చెప్పింది.

సుగుణమ్మ భర్త తన కోపాన్ని మౌనంగా ప్రకటిస్తాడు. అందుకే ఆమె ముసలి వయస్సులో ఉద్యోగం చేయవలసి వచ్చింది. లావణ్య టెలిగ్రాఫ్ ద్వారా అమ్మానాన్నలను పిలిపించింది. సుగుణమ్మ వాళ్ళకి టిఫిన్ సిద్ధం చేసింది. ఆమె కూతురు కూడా వచ్చింది. ఆమె పాఠశాలకు బయలుదేరింది. అమ్మను కొడుకు, కూతురు విమర్శ చేశారు. ఆమె కోడలు, ఆమె భర్త ఆమెకు పెట్టే తిండి దండగన్నారు. ఆ విషయం వారికి చెప్పింది. ఆమె తాను ఎవరికీ భారం కాకూడదని నిశ్చయించుకుంది. ఆమె తనను తాను స్వయంగా పోషించుకుంది. రక్తం పంచుకుపుట్టిన పిల్లలు పట్టించుకోకుంటే హింస కింద కేసు పెడితే సంబంధాలు తెగిపోతాయని సూచిం చిన కథ సుబ్బమ్మ "కూలిన గోడలు".

లాయరమ్మ మంచిది. పేదలకి సహాయం చేసేది. లాయరమ్మ ఎన్నో కేసులు చేసింది. అయితే ఆమె జీవితం కేసుగా మారింది.

లాయరమ్మ కొడుకు దగ్గరికి వెళ్ళింది. కోడలు గిరిజన ఆమెను బాగానే చూసింది. కొడుకు రఘు ముక్తసరిగా పలకరించాడు. మనవడు, మనవరాలు నానమ్మను ప్రేమగా అల్లుకుపోయారు. లాయరమ్మ నాన్నకి బాగాలేదని కొడుకుకు ఫోను చేసింది. అయినా రఘు పోకుండా తండ్రి కోసం ఒక పనిమనిషిని ఏర్పాటు చేశాడు. ఈ విషయం ఆమె కొడుకుతో ప్రస్తావన చేసింది. ఆయన తనకి టైం లేదన్నాడు. దాంతో బాధపడిన లాయరమ్మ తన ఊరికి వెళ్ళిపోయింది.

"మాతృహింస" కోసం ఆమె చేసిన కష్టం ఫలించింది. ప్రభుత్వం దీనిని చట్టంగా చేసింది. ఆమె ఇంటిముందు విలేఖర్లు చేరారు. తల్లిదండ్రుల్ని చూడని పిల్లల కోసం ఈ చట్టం చాలా అవసరం అని వారితో చెప్పింది.

లాయరమ్మ రఘుపైన "మాతృహింస" చట్టం కింద కేసు వేసింది. లాయరమ్మ న్యాయంకోసం పోరాడుతుందో, లేక మానవీయతకు గోడలు కడుతుందో!

**ముగింపు :**

తల్లిదండ్రులు బిడ్లను కని, పెంచి ప్రయోజకుల్ని చేసి వారి ఆనందంలోనే తాము తమ సంతోషాన్ని చూసుకుంటారు. బిడ్డల కోసం జీవితమంతా ధారపోసిన తల్లి

దండ్రులు వృద్ధాప్యంలో నిరాదరణకు గురవుతున్నారు. వృద్ధుల కడకాలంలో పోషణాభారం వహించి ప్రశాంతంగా గడిచిపోయేలా చూడడం, కడతేరిన తర్వాత గౌరవంగా అంతిమ వీడ్కోలు పలకటం సంతానం బాధ్యత, కర్తవ్యం.

**పాదసూచికలు :**

1. పోడుగాలి కథా సంకలనం - ఈతకోట సుబ్బారావు, పుట - 24.
2. విభిన్న శ్వాసలు కథా సంకలనం - పెళ్ళకూరు జయప్రద, పుట - 7.
3. పక్షి కథా సంకలనం - వి. ప్రతిమ, పుట - 27.
4. మనిషి కథల సంపుటి - పోట్లూరి సుబ్రహ్మణ్యం, పుట - 29.
5. మా తొలినాటి కథలు - సుప్రజ, పుట - 25.
6. మా తొలినాటి కథలు - సుప్రజ, పుట - 24.

**ఆధార గ్రంథాలు :**


1. ఈతకోట సుబ్బారావు - పోడుగాలి కథలు, శ్రీశ్రీ ప్రింటర్స్, విజయవాడ, 2024.
2. పెళ్ళకూరు జయప్రద - విభిన్న శ్వాసలు కథలు, సాహితీ ప్రచురణలు, మే, 2000.
3. వి. ప్రతిమ - పక్షి కథలు, చైత్ర ఇంప్రెషన్, హైదరాబాద్, సెప్టెంబర్, 2024.
4. పోట్లూరి సుబ్రహ్మణ్యం - మనిషి కథల సంపుటి, మహీధర పబ్లికేషన్స్, నెల్లూరు.
5. మా తొలినాటి కథలు - సుప్రజ, ఎ.వి.కె. ఫౌండేషన్, కాచిగూడ, హైదరాబాద్, జనవరి, 2012.
6. సుప్రజ - మా తొలినాటి కథలు, ఎ.వి.కె. ఫౌండేషన్, కాచిగూడ, హైదరాబాద్, జనవరి 2012.


★★★

Vol. 22 | Issue 11 | November 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# అన్నవరం దేవేందర్ కవిత్వం – శిల్ప సౌందర్యం



– కౌపర్తి స్వరాజ్యం
పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం, హనుమకొండ.

ఆధునిక కవిత్వం నూతన ప్రక్రియలతో వస్తు వైవిధ్యంతో శిల్ప వైవిద్యంతో సాహిత్య లోకంలో ఎప్పటి కప్పుడు కొత్తగా రూపుదిద్దుకుంటుంది. ఎందరో కవులు కాలానుగుణంగా కవితలను రాస్తూ సామాజిక చైతన్యాన్ని అందిస్తున్నారు. జాతీయ ఉద్యమ కాలం నుండి నేటి వరకు వస్తున్న కవితల్లో ఎన్నో మార్పులు చోటు చేసు కున్నాయి. తెలంగాణ కవిత్వంలో ప్రాంతీయత్వమే కాదు భాష, యాస కూడా ఉన్నాయి. కవితకు వస్తువెంత ప్రధానమో శిల్పం అంతే ప్రధానం.కవితా శిల్పం అంటే కవిత్వంలో పదాలు, అలంకారాలు, రూపం, వస్తువుల కూర్పు వంటి వాటితో సృజనాత్మక నిర్మాణాన్ని సృష్టిం చడం. శిల్పి ఎలాగైతే శిలను మలిచి కళాఖండంగా మారుస్తాడో, అదే విధంగా కవి పదాలను, భావాలను మలిచి కవితగా తీర్చిదిద్దుతాడు. ఇది కేవలం భావ వ్యక్తీకరణ మాత్రమే కాదు, దాని వెనుక ఉన్న నిర్మాణ శిల్పం, లోతైన అర్థం, సాంస్కృతిక ప్రతిఫలనాలు కూడా.

అన్నవరం దేవేందర్ కవిత్వంలో శిల్ప సౌందర్యం పాఠకున్ని ఆసాంతం కట్టిపడేసేలా ఉంటుంది.రాయి పాతదైనా శిల్పి చేతిలో కొత్తరూపం పొందినట్టు వస్తువు పాతదైనా కవి చేతిలో కొత్తరూపం దాల్చుతుంది. పూర్వ కాలంలో శ్రమజీవులు పనికి పోయి మధ్యాహ్నం తినడానికి తీసుకుపోయే అన్నం ముల్లెను సద్ది అనేవారు. ఈ సద్ది ముల్లెను కవితా వస్తువుగా తీసుకొని కవితగా చెక్కిన తీరు అనిర్వచనీయమని చెప్పవచ్చు. అన్నవరమంటే గ్రామీణ పదాలు. వీరి కవిత్వమంతా పాత తరం ఛాయలు నిండి ఉండడం విశేషం. సద్ది కవితలో ఒకనాటి సద్ది పద్ధతికి, ఈనాడు సద్దికి పేరులోనే కాదు రూపంలోనూ తేడా వచ్చింది. ఈరోజు బడి పిల్లలకు, బడి పంతులకు , ఉద్యోగులకు, నిరుద్యోగులకు.... కట్టే సద్ది రకరకాల తేడా ఉంది. ఈ విషయాన్ని తన కవితలో చూపిస్తూ సద్ది కట్టడం పాత జ్ఞాపకం అంటారు. అలాగే తిరిగి వెళ్ళే చుట్టాలకు దారి మధ్యలో ఆకలి తీర్చుకోవడానికి సద్ది కట్టి పంపడం మన సంస్కృతి.

ఈ సద్ది అన్నిచోట్ల ఉంటుంది, పొలం గట్ల మీద నారు వేసేటప్పుడు, కలుపు తీసేటప్పుడు ఎక్కడైనా ఉంటుంది అంటాడు. సద్ది ముల్లె చిన్నిదే, వాడకం మాత్రం పెద్దది. అమ్మలక్కలంతా ఒకచోట కూర్చుని తినేటప్పుడు ఇది సద్దిముల్లే కాదు సమాచారాన్ని చేరవేసే సాధనం కూడా అవుతుందంటాడు. ఎంత చక్కని శిల్ప సౌందర్యం. అన్నవరం దేవేందర్ కవిత్వం అంటేనే కొత్తదనం, ఈ సద్ది అందరికీ తెలిసిన తీరులో చెప్తూనే కొత్తగా చూపించాడు. అడవిలో ఒకప్పుడు నక్సలైట్లు( అన్నలని )ఎక్కువగా

ఉండేవారు. ఈ అన్నలకు పోలీసులకు తెలియకుండా భోజనాలను పంపించేవారు ఊర్లో వారు. ఈ భోజనాలను సద్దుల్లో కట్టి పంపేవారు అంటూ సద్ది ముల్లె అన్నలకు ఎలా చేరిందో సౌందర్యాత్మకంగా చెప్పాడు. నిజమైన శిల్పికి ఏ రాయి అయినా ఒకటే, అన్నవరం దేవేందర్ కూడా ఏ వస్తువునైనా సౌందర్యాత్మకంగా చిత్రించగల డానికి ఈ కవిత నిదర్శనం.సద్దిని సంస్కృతి చిహ్నంగా...

సద్ది గిన్నె సంస్కృతి దేహాలకు ప్రాణప్రదం
వండి వార్చి సద్ది కట్టడం కడుపు నింపే సౌందర్యం
- అట్లనే, 12

సద్దంటే కడుపు నింపేదే కాదు సంస్కృతిని కాపాడే దంటూ సౌందర్యాత్మకమైన శిల్పాన్ని తయారు చేశాడు. వండడం దానిని మళ్లీ గిన్నెలోకి మూట(సద్ది) కట్టడం, వండినదాన్ని తినేవారి కడుపు నిండేలా చేయడం గొప్ప సౌందర్యం.

బడికి పోయే మా ఆవిడకు సద్ది గిన్నె
నెయ్యి పెరుగు ప్రేమ పోసి పంపిస్తున్న
- అట్లనే సద్ది పుట : 10

సద్ది ముల్లెతో పాట ప్రేమ నింపాడు కవి. ఉపాధ్యాయురాలైన భార్యకి ప్రేమతో సద్ది పంపుతున్నా నంటాడు వంట చేసేది భార్యని, సద్ది కట్టేది నేను అంటారు. ఆమె తినేటప్పుడు మగని చెయ్యి తగిలి కమ్మగా మారిందన్న మాటలు భర్త మనసు, తనువు పరవశంలో నిండిపోయిందంటారు. ఎంత చక్కని శిల్పమో. ఈ రోజుల్లో భార్య భర్తలందరూ ఉద్యోగాలు చేస్తున్న తరుణంలో ఒకరికొకరు సాయం చేసుకోవడం సహజం.ఈ చిన్న విషయాన్ని పదాలతో శిల్ప విన్యాసం కల్పించి వర్ణించిన తీరు శిల్పసౌందర్యాన్ని మరింత ఇనుమడింప చేసింది.

రాయిని దేవునిగా, శిల్పంగా, బండరాయిగా, వజ్రంగా చూసినట్టే లోకంలో ప్రతి దానిని విభిన్న రూపాలలో చూడవచ్చు మన చూపు లోతుగా ఉన్నప్పుడు. అన్నవరం దేవేందర్ పెంపుడు జంతువులు, పక్షులను గురించి చెప్పిన కవితలో ప్రతి పదంలో శిల్ప సౌందర్యం కని పిస్తుంది. ఒకప్పుడు గ్రామాలలో కుక్కలు, పిల్లులు, కోళ్లను సాదుకునేవారు, పూట తప్పకుండా ఆహారం పెట్టే యజమాని కనిపించకపోతే పెంపుడు జంతువులు మ్యావ్, మ్యావ్ అంటూ ఇల్లంతా తిరుగుతాయి. ఇంట్లో ఏదైనా వంటకాలు చేసినప్పుడు ఆ వాసనను పసిగట్టి ఆ గిన్నె చుట్టూ తిరుగుతాయి. యజమాని కనిపించగానే కాళ్ళల్లో, వేళ్లలో మెసులుతూ ఉంటాయి. సాయెత కవితలో వివిధ రకాల జంతువుల చేష్టలని చూపించాడు అన్నవరం.

పెరుగన్నం వాసన పసిగట్టి
మ్యావ్ మ్యావ్ మని నాసుపడుతది
- సాయెత, పుట : 688.

పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతుందని సామెత తెలిసిందే. పెరుగు వాసన పసిగట్టిన పిల్లి ఆ గిన్నె దగ్గరికి మ్యావ్ మ్యావ్ అరుస్తూ వెళ్తుంది. పిల్లి లక్షణాన్ని, చేసే పనులను చూపించాడు. ఇదే కవితలో...

వాకిట్లో కూకుంటే అరుగుల పొన్ననే
నడుం వాలిస్తే మంచం కోల్లకాన్నే...
ఎల్లప్పుడూ ఆ పిల్లికూన
నన్ను వీడని అనురాగాల జానా

శిల్ప సౌందర్యంతో పిల్లి పనులను, అల్లరి చేష్టలను వర్ణించిన తీరు కవితకు జీవం పోసినట్టుగా ఉంది. యజమాని చుట్టూ పిల్లి అరుస్తూ తిరుగుతూ నీడవలె ఉండే పిల్లిని అనురాగాల జానా అనడంలో శిల్ప సౌందర్యం మరింత ఇమిడింది. ఇదే కవితలో కుక్కను గురించి చెప్తూ ...

మనిషి లెక్క కడుపుల
ఇసం దాసుకోదు
అందుకే సంగసంగ
సయ్యాటలాడుతది...
ఎల్లప్పుడూ ఆ సాదుకం కుక్క
నన్ను వీడని గావురాల గన్నె

చిన్నపిల్లల్ని ముద్దాడుతూ గారాబం చేస్తూ పెంచు కుంటామో, సాదుకునే కుక్క గురించి చెప్తూ మనిషిలాగ విషం లేదంటాడు. అంటాడు. ఇక్కడ కుక్కను చిన్న పిల్లలతో పోల్చి, మూగజీవాలపై ప్రేమను తెలిపాడు.

అన్నవరం శిల్పసౌందర్యంతో పాటు ప్రేమ తత్వం తెలిపాడు. మరోచోట కోడి గురించి చెప్తూ ...

తెల్లారుతంది లే లెమ్మని
మేలుకొలిపే కొక్కొరో కోల రాగం...
ఎల్లప్పుడూ ఆ కోడి పుంజులు
నన్ను వీడని రంగు రంగుల రంజులు

తొలి కోడి కూతను పాల్కురికి సోమనాథుడు సహజంగా చెప్పినట్టుగా అన్నవరం దేవేందర్ కోడి కూతను చెప్పాడు. కోడి పుంజులు వీడని రంగురంగుల రంగు లంటూ శిల్ప సౌందర్యంతో వర్ణించాడు. సాధుకునే జంతువుల గురించి 'సాయెత' కవితలో చెప్తూ తమ కన్న పిల్లలు లేని నోట్లు తీరుస్తున్నాయంటాడు.

పిల్లికూన కుక్కపిల్ల కోడిపుంజులు
మాకు పాణాపాణ సహజీవులైతన్నై
మా పిల్లలు అమెరికలో ఉన్నరు మరి

తమ పిల్లలు దూర దేశాల్లో దూరంగా ఉన్న లోటు ఇలా తీరిపోయింది. ఇంట్లో పిల్లి, కుక్క, కోడి ఉండడం సహజం. తాము కన్న పిల్లలకు వీటికి సాంత్వన కుదిర్చి చెప్పడం సౌందర్యాత్మక శిల్పం. మనిషి పుట్టుక నుండి చావు వరకు ప్రతి అనుభవంలో తనను తాను కొత్తగా మార్చుకుంటాడు. బ్రతికుండగా మనం చేసిన పనులు ,చనిపోయిన తర్వాత గుర్తులుగా ఉండిపోతాయి. అన్నవర్ సమాజంలోని అంశాలనే కాదు మానవ జీవితంలోని ప్రతిఅంశాన్ని కవితగా చూపించారు. పుట్టినప్పుడు పండగ, చనిపోయిన తర్వాత బాధతో కూడిన కార్యక్రమాలు చేస్తారు. మరణించాక దింపుడుకళ్లం దగ్గర జరిపే కార్య క్రమాన్ని వర్ణిస్తూ కవిత రాసిన తీరు కన్నీళ్లు తెప్పించడమే కాదు మన వాళ్ళ గుర్తులను తలపిస్తాయి. "దింపుడు కళ్లం"ను వస్తువుగా తీసుకొని కవితా శిల్పాన్ని అందంగా కుదిర్చిన అన్నవరం దేవేందర్ వంటి కవి మరొకరు ఉండరు.

"వెంట నడుస్తుంటే వెంటాడుతున్న జ్ఞాపకాలు....
దారి పొడుగునా చిమ్మర్చిన దుక్క దారలు
అంతిమయాత్ర పొడుగుతా ఆవేదనలు"

- (అట్లనే, దింపుడు కళ్ళం, పుట:36).

శవం వెనకాల వెళ్లే బంధువులకు చనిపోయిన వారి జ్ఞాపకాలు, అనుబంధం గుర్తుకు వచ్చి కంటి నుండి నీరు దారాలుగా కారుతూనే ఉంటాయి. అంతిమయాత్ర జరిగే వరకి బాధను మర్చిపోవద్దని గుర్తు చేస్తూనే ఉంటాయి. మనకు కావలసిన వాళ్లు చనిపోతే దుఃఖంతో వారి జ్ఞాపకాలు వెంటాడి కుంగిపోయేలాగా చేస్తాయనే విషయాన్ని చక్కటి శిల్పంతో చూపించాడు. ఆ నలుగురు సినిమాలో " ఒక్కడై రావడం, ఒక్కడై పోవడం' అంతిమ యాత్ర గురించి మన కోసం కార్చే కన్నీళ్ళ విలువను చూపించారు. శవాన్ని స్మశానం వారికి మూసుకొని వెళ్ళిన తర్వాత ఒకచోట దింపి బంధువులంతా చెవులో చని పోయిన వ్యక్తిని పిలవడం హిందూ సాంప్రదాయం. ఒకవేళ కొన ఊపిరితో ఉండి ఉన్నట్లయితే తిరిగి లేస్తారని ఒక నమ్మకం కూడా. ఈ కవితలో దింపుడు కళ్ళం దగ్గర శవం తాలూకు వ్యక్తులు చెవిలో పిలుస్తున్న తీరును చెప్తూ...

"మల్లవ్వా... మల్లవ్వా... ఓ మల్లవ్వ
కనుల నిండుగా దుఃఖం పారంగ
గద్గద స్వరమైన పెనిమిటి పిలుపు"

భార్య చనిపోయిన తర్వాత ఏడుస్తూ దింపుడు కళ్ళం దగ్గర ఆనవాయితి ప్రకారం మల్లవ్వ, మల్లవ్వని భార్యను ఎంత పిలిచినా పలకదు, ఆ పిలుపు అందరికీ విని పిస్తుంది, ఆమెకు వినిపించడం లేదు. ఎంతకు పలకని భార్యను చూసి భర్త గుండె చెరువై, కన్నీటి పర్యంత మయ్యిందే కానీ ఆమె లేచి రాదు. బాధాకరమైన ఈ సంఘటన భర్త జీవితంలో చీకటిని నింపేదే కాదు, మరిచి పోలేనిది. మనవడు, మనవరాలు ,కొడుకు, కోడలు, బంధువులు జనాలు పిలిచినప్పటికీ మల్లవ్వ లేచి రాదు. మల్లవ్వ బ్రతికున్నప్పుడు అందరితో మాట్లాడాలనుకుంది, మాట్లాడడానికి ఎవరికీ తీరిక లేకుండా పోయింది. ఎవరికి వారు బిజీగా ఉంటూ మల్లవ్వను పిలిచే వారే లేరు. ఇప్పుడు మాత్రం అందరూ పిలుస్తున్నారు, మల్లవ ఈ లోకంలో లేదు. ఇదే కవితలో ...

"దింపుడు కళ్ళం ఆశా దిగిపోయింది
దప్పు సప్పుల మధ్యన కన్నీటి మేఘాలు

కన్నీళ్ళ నయనాలతో కడసారి చూపులు
ఒక్కొక్కరు ఒక్కొక్క కట్టే తెచ్చి పేరుస్తున్నారు
కనపడని లోకాలకు ఆమె అగ్గిలో వెళ్లిపోయింది"

ఎంత పిలిచినా మల్లవ్వ లేవలేదు, చివరిసారిగా ఆమెకు కన్నీటి వీడ్కోలు చెప్పి, ఒక్కొక్కరు ఒక్కో కట్టెను వేసి స్వర్గానికి సాగనంపగా మిగిలింది ఆమె గుర్తులు మాత్రమే. కన్నీటితో సాగనంపే ప్రయాణాన్ని అన్నవరం కవిత్వంలో చూపించిన తీరు చదివే వారికి చరమాంకం తెలిసిపోతుంది. మరణాన్ని కూడ కవితగా మార్చి శిల్ప సౌందర్యం కొత్తగా చూపాడు.

డ్యాములు ప్రాజెక్టుల కోసం ఎంతోమంది భూములను కోల్పోవాల్సి వచ్చింది. ప్రభుత్వం అవసరాల కోసం రైతుల భూమిని తీసుకున్నందుకు నష్ట పరిహారం చెల్లిస్తానంది. గౌరవెల్లి ప్రాంతంలో డ్యాం వల్ల భూములు కోల్పోగా, ఇస్తానన్న పరిహారం రాక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన రైతులను అరెస్టు చేసి జైల్లో వేశారు. అన్నవరం దేవేందర్ ఈ సంఘటనను వస్తువుగా తీసుకొని కవిత శిల్పాన్ని అందంగా చెక్కారు. 'నాగళ్లకు సంకెళ్లు' అంటే రైతుకు వేయబడిన సంకెళ్లు. ఎలాంటి సంకెళ్లు అంటే ముందుకు వెళ్లడానికి, వెనక్కి రావడానికి వీలైనంతగా.

రైతు నాగళ్లకు ఇనుప సంకెళ్లు
దుక్కి దున్నే కర్రుల మీద నిర్బంధ నిప్పులు
లాకప్ లో చిక్కుకున్న పచ్చని
వరిపైర్లు జైల్లో వ్యవసాయదారుల దుక్క పారకం
- 'నాగళ్లకు సంకెళు, పుట:924

పొలం దున్నే రైతు నాగలి లేకుండా ముందుకు సాగలేడు అలాంటి నాగలికి ఇనుప సంకెళ్లు పడ్డాయి. పొలం దున్నే నాగలి కర్రుల మీద ఆంక్షలు విధించబడ్డాయి. తమ భూములు తీసుకున్న ప్రభుత్వాన్ని ఎదిరించినందుకు గౌరవెల్లి ప్రజలను పోలీసులు అరెస్టు చేశారు. దీనితో రైతు నాగలికి పని లేకుండా పోయింది. ఆహారాన్ని పండించే రైతు అహర్నిశలు బాధపడాల్సి వచ్చింది. ఈ సంఘటనను శిల్పంగా తీర్చిన తీరు రైతు జీవితాన్నే కాదు ప్రభుత్వ నిర్లక్ష్యతను కూడా చూపించింది.

జీవితంలో ఒక్కొక్కరిది ఒక్కొక్క మార్గం. కొందరి మార్గాలు తర్వాత తరానికి ఆదర్శాలుగా నిలిస్తే మరి కొందరి మార్గాలు జీవితాలను చీకటిలో తీసుకెళ్లే లాగా ఉండి, గుణపాఠాలుగా మిగిలిపోతాయి. మనం నడిచే దారి మంచిదైతే మన వెనకాల ఎంతోమంది వస్తారు. ఒకవేళ మనం నడిచే దారి మంచిది కాకపోయినట్లయితే జీవితంలో ఒంటరిగా మిగిలిపోవాల్సి వస్తుంది. ఇలా జీవిత మార్గాన్ని సూచించే దారిని అన్నవరం దేవేందర్ 'తొవ్వ'కవితలో చూపించాడు.

నేను నడుస్తున్న దారి
చెమట చుక్కల పరిమళం
నడిచి వచ్చిన బాట
నెత్తుటి ప్రవాహం...
గబ్బిలాల పలకరింపులు
గుడ్లగూబల గుసగుసలు ఉంటాయి - తొవ్వ, 11

ప్రతి వారి బాట పూలతో ఉండదు, ఎన్నో ఒడిదొడుకులుంటాయి, దాటుకున్నప్పుడే అందమైన ప్రపంచం చేరువవుతుంది. నడిచే దారి సువాసనతో నిండింది కాదు చెమటతో నిండిందంటాడు, బాటంత రక్త ప్రవాహం, కత్తులతో కరచాలనాలు అనడంలో అవమానాలు, గొడవలు ఎదుర్కొని సాగినదారని అర్థం. జీవిత ప్రయాణంలో వచ్చిన కష్టాలని తేలికైన పదాలతో చెప్పి శిల్ప సౌందర్యం సృష్టించాడు. కష్టాల దారిలో పూల మకరందల కంటే ముళ్ళ పొదలు ఎక్కువ,జీవితంలో గెలవాలంటే వీటన్నింటిని అధిగమించాలి.

"ఎదురీదే చేతులుంటే ఏరు దారి యివ్వక ఏం చేస్తుంది?
పయనించే అడుగులుంటే బాట చేతులెత్తక ఏం చేస్తుంది?"

(తెలుగు సాహితీ మంజీరా, తెలుగు ఆకాడమీ,
ఆచార్యఎన్. గోపి, శ్రీ కనకదుర్గ ప్రింటర్స్,
హైదరాబాద్, మొదటి ముద్రణ 2015, పుట:62).

గొప్ప లక్ష్యానైనా సంకల్పంతో సాధించవచ్చు. సంకల్పం ముందు ఏదైనా తలవంచాల్సిందే. తను నడిచే దారిలో కోయిల గానాలు లేవు, కాకులగానం ఉంద

నడంలో ప్రేమ కంటే అవమానాలు, కష్టాలే ఎక్కువని చెప్పవచ్చు. ఇంకా తన దారిలో ఏమేమి అడ్డంగా ఉన్నాయో చెప్తూ...

వస్తున్న తొవ్వలో
పల్లేరు గాయలు మంగ తుమ్మ ముండ్లు
ఆ మట్టి పాదాల నుంచి
ఎరుపెక్కిన నెత్తురు రాలుతుంది

కష్టాలతో కూడిన మనిషి జీవిత ప్రయాణంలో వచ్చే అడ్డంకులు ఎదుర్కొంటూ ముందుకు సాగిపోతున్న క్రమంలో ఎన్నో గాయాలు తగులుతాయి. ఆ గాయాల వల్ల వచ్చే నొప్పి తట్టుకొని ముందుకు సాగుతాడు మనిషి. అలా సాగుతున్న ప్రయాణంలో పాదాల కింద రక్తం ఏరులై పారుతున్న పట్టించుకోకుండా జీవిత ప్రయాణాన్ని ఆపకుండా ముందుకు వెళుతూనే ఉండడం గొప్ప వారి యొక్క లక్ష్యం. అందుకే అన్నవరం దేవేందర్ లక్ష్యంతో ముందుకు సాగే వారి యొక్క గుణాన్ని తెలుపుతూ

నా జెండా ఆకలి పేగుల అలికిడి
నా గమ్యం నల్ల నల్లని సూర్యుడు

అంటూ కవితను ముగిస్తాడు. ఆకలితో ఉన్న వారి యొక్క గమ్యం ఎరుపు సూర్యుడు కాదు నలుపెక్కిన సూర్యుడు అంటే వేడిని కురిపించే సూర్యుని వలె మండిపోకుండా ప్రశాంతంగా ముందుకు సాగుతానం టాడు. తన జెండా త్రివర్ణ పతాకం రాకుండా ఆకలితో అలమటించిపోయే పేగుల అలికిడి అనడం మనిషి తన జీవిత ప్రయాణంలో ఎదుర్కొనే కష్టాలలో ఆకలి ఒకటి. 'తొవ్వ' కవిత వస్తువు చూడడానికి సాధారణంగా కనిపించి నప్పటికీ అంతరార్థంలో దాగి ఉన్న భావాన్ని, ఇతివృత్తాన్ని, సామాజిక కోణాన్ని చూసినట్లయితే అసలైన శిల్ప సౌందర్యం కనిపిస్తుంది. చిన్న కవితలో ఒక చరిత్రను చూపించిన ఈ కవిత శిల్ప సౌందర్యం లో ముందుం టుందని చెప్పవచ్చు.

**ముగింపు :**

అన్నవరం దేవేందర్ కవితల్లో శిల్ప సౌందర్యం కవిత్వానికి కొత్తదనం తెచ్చింది . చిన్న విషయాన్ని కూడా అందంగా చూపించడం అన్నవరం దేవేందర్ కు వెన్నతో పెట్టిన విద్య. అందుకే వీరి కవితల్లో వస్తువు కంటే శిల్పమే ప్రధానంగా కనిపిస్తుంది. గ్రామీణ పదాలతో గ్రామీణ జీవితం కూడా కనిపిస్తుంది. రైతును ఎన్ని విధాలుగా చూపించాలో అన్నవరానికి మాత్రమే తెలుసు. కవి గొప్ప తనం అంతా కవిత శిల్పం పైనే ఆధారపడి ఉంటుంది ఈ విషయంలో అన్నవరం దేవేందర్ నూటికి నూరు పాళ్లు విజయం సాధించాడని చెప్పవచ్చు. కొన్ని కవితల్లో శిల్ప సౌందర్యం కవి నైపుణ్యాన్ని మరింత ఇనుమడింప చేశాయి. పదాలకు పదును ఎక్కువగా ఉన్నప్పుడు శిల్పం సౌందర్యాత్మకంగా తయారవుతుంది. అలాగే కవి కలానికి చూపుకు దృష్టి నిశితంగా ఉన్నప్పుడు కవిత శిల్పం అందంగా ఉంటుంది. అన్నవరం దేవేందర్ కలానికి చూపుకి దివ్య దృష్టి ఉంది అందుకే వీరి కవితల శిల్ప సౌందర్యానికి నిదర్శనాలు.

**ఉపయుక్త గ్రంథ సూచి :**

1. తెలంగాణ ఆధునిక సాహిత్య చరిత్ర, ఆచార్య రవ్వ శ్రీహరి, తెలుగు అకాడమీ, ఎం ఎస్ జాయ్ వెబ్ ఆఫ్ సెట్ ప్రింటర్స్, హైదరాబాద్, 2016.
2. అన్నవరం దేవేందర్ కవిత్వం-1, అన్నవరం దేవేందర్, నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్, 2022.
3. అన్నవరం దేవేందర్ కవిత్వం-2, అన్నవరం దేవేందర్, నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్, 2022.
4. అట్లనే కవితా సంపుటి, అన్నవరం దేవేందర్, నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్,2025.
5. తెలుగు సాహితీ దుందుభి, ఆచార్య సూర్య ధనుంజయ్, తెలుగు అకాడమీ, జాయ్ వెబ్ ఆఫ్ సెట్ ఫ్రింటర్స్, హైదరాబాద్, 2021.
6. తెలుగు సాహితీ మంజీరా, తెలుగు ఆకాడమీ, ఆచార్యఎన్. గోపి, శ్రీ కనకదుర్గ ప్రింటర్స్, హైదరాబాద్, మొదటి ముద్రణ 2015.

★★★

Vol. 22 | Issue 11 | November 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# రాయలసీమ చారిత్రక నాటకాలు – మహనీయులు



– ఎం. గాయత్రీదేవి
పరిశోధకులు, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

**ప్రవేశిక :**

రాయలసీమ రాజులకు, యోగులకు, తత్వవేత్తలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ఆధ్యాత్మికవేత్తలకు పుట్టినిల్లు. ఇంకా సకల సంపదలకు ఆలవాలమైంది. ఈ నేపథ్యంలో చూసినపుడు వీరిలో ఆధ్యాత్మిక వేత్తలు చరిత్ర సృష్టించారు. ఈ ఆధ్యాత్మిక వేత్తలకు మహోన్నత మైన చరిత్ర ఉంది. దానిని ఆసరాగా చేసికొని రాయల సీమ నాటక కర్తలు అద్భుతమైన నాటకాలుగా మలిచారు. అందులోని మౌళికాంశాలు ఈ వ్యాసంలో పేర్కొనడం జరిగింది.

**అన్నమాచార్యుని కీర్తన – పురందరదాసు గానం :**

తాళ్ళపాక అన్నమాచార్యున్ని పదకవితా పితామహు డంటారు. ఆయన బాల్యమాదిగా శ్రీవేంకటేశ్వర స్వామి భక్తుడు. 32 వేల సంకీర్తనలు రాశాడు. అతనితోబాటు భార్య తిమ్మక్క, వారి సంతానం అందరూ స్వామి వారిపై సంకీర్తనలు రాసి తమ కీర్తిని శాశ్వతం చేసికున్నారు. ఈ క్రమంలో ఒకసారి కన్నడ దేశం నుండి పురందరదాసు అన్నమయ్య ఇంటికి వస్తాడు. ఇరువురు పదకర్తలు కీర్తనలు పాడతారు. ఒకరిలాగా మరొకరు రాసి పాడు తున్నారని ఒకరినొకరు పొగడుకుంటారు. ఆ సందర్భంగా వారిమధ్య జరిగిన సంభాషణను ఆచార్య ఎస్. గంగప్ప ఇలా తెలిపాడు.

పురం : నాజన్మ తరించింది. మీ పదం విన్నాను. శ్రీ వేంకటేశ్వరుని కన్నాను. మన సమాగమం చరిత్ర పుటల్లో నిలువగలదు. సెలవా మరి!

అన్న : స్వామి సెలవు.

పురం : (పాడుతూ వెళ్ళిపోతాడు)

"నారాయణ తే నమో నమో - భవ
నారద సన్నుత నమో నమో ॥పల్లవి॥
మురహర నగధర ముకుంద మాధవ
గరుడ గమన పంకజ నాభ
పరమ పురుష భవ భంజన కేశవ
నరమృగ శరీర నమో నమో ॥నారా॥

అన్న : ఓహో! ఏమద్భుతం! నేను ఇంతకు ముందే రచించి పాడిన సంకీర్తన వంటిదే పురందర దాసు పాడుతూ వెళ్లుతున్నాడే! నా జన్మ తరించింది."అని ఆనందిస్తాడు అన్నమయ్య.

(పదకవితాపితామహుడు - పు.52, ఆచార్య ఎస్.గంగప్ప)

ఒక కవి గొప్పదనాన్ని మరొక కవి త్రికరణశుద్ధిగా శ్లాఘించారని, అలా కుళ్ళు, కుతంత్రం పెట్టుకోకూడదని ఈ పదకర్తల కలయిక సన్నివేశం తెలుపుతున్నది.

**రత్నాంగి – సారంగధరుడు :**

రత్నాంగి సారంగధరుని తల్లి. చిత్రాంగి పినతల్లి. అంద చందాలతో విరాజిల్లుతున్న సారంగధరున్ని పినతల్లి అయిన చిత్రాంగి మోహించి అతని ద్వారా సుఖం పొందాలని సమయం కోసం చూస్తుంటుంది. తండ్రి రాజరాజ నరేంద్రుడు లేని సమయంలో బంతికోసం సారంగధరుడు చిత్రాంగి అంతఃపురంలోనికి వెళతాడు. ఇదే అదును భావించి ఆమె బలవంతం చేస్తుంది. అతడు ఆమె అంతఃపురం నుంచి చాకచక్యంగా తప్పించుకొని వస్తాడు. రాజ రాజ నరేంద్రుడు రాగానే తనపై అత్యాచారం చేయ యత్నించాడని చిత్రాంగి లేని పోనివి కల్పించి చెబుతుంది. దానిపై రాజు విచారణ జరుపుతాడు. చిత్రాంగి అంతః పురంలోని అందరినీ ఒక పథకం ప్రకారం తనకు అనుకూలంగా మలచుకొని ఉంటుంది. అందరూ సారంగ ధరునిదే తప్పని అంటారు. దాంతో కుమారుడని కూడా చూడకుండా రాజు అతని కాళ్ళు చేతులు నరికి వేయ మంటాడు. ఈ విషయం తెలిసి తల్లి రత్నాంగి ఇలా ఆవేదన చెందుతుంది.

సారంగ : తల్లీ! నీవది విశ్వసింపకుము. పతివ్రతా తిలకమని వాసికెక్కిన నీకుఁ గుమారుఁ డనిపించుకొన్నవాఁ డట్టి కార్యము చేయునా? ఆ దేవియే నన్ను మసలించి కవిసి నే నొప్పక పాఱుతెంచిన నాపై నిట్టి యపరాధముఁ గల్పించినది. నీ పాదములఁ బట్టి వచించెద.

రత్నాంగి : అయ్యో! తనయా! ఈ మాటలాస్థానమున నేల చెప్పవైతివి?

సారంగ : తల్లీ! నిజము చెప్పెదను. ఆ దేవికి వచ్చు నపకీర్తి నాకుఁగాదా యని నే నెవరికిని జెప్ప కుంటిని! నీకునుం జెప్పియుండను. నీవు నను సంశయించిన మాట లాడినందున నిట్టి దుర్మతియగు కొడుకును గంటినే యని నీవు ముందు దుఃఖింపకుండుటకై చెప్పితిని'' - అంటూ జరిగిన వాస్తవాన్ని వివరిస్తాడు.

(విషాద సారంగధర - పు.68, ధర్మవరం రామకృష్ణమాచార్యులు)

అపుడామె జరిగిన వాస్తవాన్ని ఎందుకు చెప్పలేదని దుఃఖిస్తుంది.

''అయ్యో! పుత్రా! ఏమి చేసితివి! నీ బాహు మృణాళములకా యీ ముప్పిరి త్రాళ్ళకట్లు? కుమారా! నేనెట్లు భరింతును? తండ్రీ? నే నొకటి, యా చిత్రాంగి యొకటియా? ఏమి కార్యము చేసితివి! ఎంత నిందపడి యెంత గతి తెచ్చుకొంటివి!

**మహా కవి యోగి వేమన :**

మహాకవి యోగి వేమన ప్రజాకవిగా, హేతువాదిగా, విమర్శకుడిగా ప్రఖ్యాతి గాంచాడు. ఈయన జీవితంపై ఎన్నో కట్టుకథలున్నాయి. వేశ్యాలోలుడని కొందరు, దేశద్రిమ్మరి అని కొందరు, తత్త్వవేత్త అని కొందరు అంటున్నారు. యోగీ, బైరాగి అని ఇంకొందరంటున్నారు. ఎవరెన్ని విధాలుగా చెప్పినా ఆయన కవి అన్నది మాత్రం చారిత్రక సత్యం.

వేమన, అభిరాముడు గురుశిష్యులని కొందరు కాదు మంచి మిత్రులని ఇంకొందరు అంటున్నారు. ఈ వేమన మీద అనేక పరిశోధనలు జరిగాయి. వారు వివిధ అభి ప్రాయాలను వెలిబుచ్చారు. ఈ క్రమంలో చూసినపుడు వి.ఎస్. కమ్మూ సాహెబ్ గారు వేమన జీవిత గాథను నాటకంగా మలిచారు. అందులో అభిరాముడు - వేమన చాలా కాలము తరువాత కలుసుకొన్నట్లు, ఆ సందర్భంగా అనేకాంశాలు చర్చించుకున్నట్లు నాటక కర్త ఇలా తెలిపారు.

అభిరాం : ఔనయ్యా! వెదుకబోయిన తీగ కాలికే తగులు కొన్నట్లు మనం కలుసుకోటం మహా పర్వదినమే, వేమయ్యా! నీవు సంస్థానము వదలి యెవ్వరికీ తెలియ కుండా వెళ్లి పోయావు కదా? నా జీవితముకూడా అంధ కార మయమైపోయింది. దిక్కు తెలియని స్థితిలో దేశ దిమ్మరినయ్యాను.

నేను : అభిరాం! కాలచక్రం తిరక్కుండా యెవరి కోసమూ ఆగదు. ఈ చక్ర పరిభ్రమణంలో యెన్ని సంవత్సరాలు గడచిపోయాయో లెక్కించి చెప్పడం కష్టమే ఔతుంది. నాకు వోపరికం వున్నంతవరకూ దేశంలో నాలుగు చరగులా సంచారం సాగించాను. యెన్నో క్షేత్రాలు సందర్శించాను. యెందరెందరో పెద్దలను ఆశ్రయించాను. అంబికా యోగి అనే మహనీయుడు నాకు మార్గము చూపినాడు. మూఢ విశ్వాసాలతో మునిగి తేలుతున్న మానవ సమాజాన్ని మార్పుచేయాలనే సంకల్పంతో నేనే గోసాయి వేషం స్వీకరించాను.

అభిరాం : అంబికా యోగివల్లనే నీవు క్షేమంగా వున్నావని తెలుసుకొన్నానయ్యా! మీ ఆలోచనకూడా సరైనదే, యోగులకూ, బైరాగులకే విలువ యిస్తున్నదీనాటి మహాలోకం." అంటాడు అభిరాముడు.

(మహాకవి యోగి వేమన - పు.82, వి.యస్. కమ్మసాహెబ్)

పైన పేర్కొన్న విధంగా వేమన తన పర్యటనలోని విశేషాలను వివరిస్తాడు. తమరు అంబికా యోగి ద్వారా మార్గం తెలుసుకున్నట్లు చెబుతున్నారని చాలా సంతోషంగా ఉందని అంటాడు అభిరాముడు.

**అమర త్యాగి :**

మంత్రి అనగానే మనకు మహామంత్రి తిమ్మరుసు గుర్తుకువస్తాడు. విజయనగర సామ్రాజ్యానికి దిశదశకు ఆయనే మూలకారకుడు. శ్రీకృష్ణదేవరాయలను రాజుగా చేశాడు. అయితే అవసానదశలో తిమ్మరుసు శ్రీకృష్ణదేవ రాయల కుమారుని చంపించాడనే అపవాదు వస్తుంది. దాంతో మంచి చెడ్డలు ఎంచకుండా దండనాథుల ద్వారా రాయలు తిమ్మరుసు కళ్ళుపీకిస్తాడు. ఆ సందర్భంగా తిమ్మరుసు - దండనాథుల మధ్య జరిగిన సంభాషణ ఇలా సాగింది.

"దండ : అప్పాజీ! మీ అభిమాన దండనాయకుడైన నన్ను యీ భయంకర కార్యనిర్వహణకై నియమించాలా ప్రభువులు! యేమిటి యీ అగ్నిపరీక్ష అప్పాజీ!

తిమ్మ : నరసింహరాయా! ఉద్యోగధర్మ నిర్వహణలో అభిమానానికి అనురాగానికి ఆశ్రయ ముండ కూడదు. ప్రభువాజ్ఞను పాలించి నీ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చు.

దండ : విద్యుక్తధర్మాన్ని నెరవేర్చాలి. యేమిటి ధర్మం? యెక్కడుంది న్యాయం మహా మంత్రి? మానవధర్మమని మీరు చేసిన మహా త్యాగమే కాలసర్పమై మిమ్ముల కాటేస్తూంటే యింకా యెక్కడుంది ధర్మం? ఒకనాడు మీ "బంగారు చేతుల యింద్రజాల విద్యా ప్రభావంచే" మా పరాక్రమ ప్రతాపాలు ప్రకాశించినవి. అట్టి మీ చేతుల -కిప్పుడు హత్యా పూరిత కళంకాన్ని అంటగడుతున్నారు ప్రభువులు. మీరు యోచించుచూ తల పంకించుచుండ అది శత్రురాజుల హృదయాలకే బాకుపోటు. అట్టి మీ ఆలోచనాశక్తిని అవనిందాగ్నికి ఆహుతి చేసున్నారీ ప్రభువులు, తెలుగు తేజస్సునకు ఉషస్సు నొసగిన మీ దివ్యనేత్ర కాంతులను యీ కటిక చీకట్లలో కలుపమనియా ఆ రాజాజ్ఞ? అట్టి రాజాజ్ఞను పాలించి నా విద్యుక్తధర్మాన్ని నెరవేర్చుకోమంటున్నారా ప్రభూ! మీ పవిత్ర స్వరూపాన్ని యీ చేతులతో చెరపివేయలేను క్షమించండి.

తిమ్మ : ప్రభుసేవాపరాయణుడైన దండనాయకుడేనా మాటలాడునది!

దండ : అవును ప్రభూ!

తిమ్మ : నాపై నీకు గల గౌరవాభిమానాలకు నేనెంతయు కృతజ్ఞుడను. అంతమాత్రాన రాజాజ్ఞ తిరస్కరించడం న్యాయం కాదు. ప్రభువాజ్ఞను పాలించడం నీకే కాదు నాకు కూడా

ప్రథమ కర్తవ్యమే.

దండ : మహామంత్రీ! మీ విశాలహృదయమే!

తిమ్మ : నా ఒక్కడి విశాల హృదయమే కాదు నాయనా! ప్రతి ఒక్కరికి విశాలహృదయ మవసరం. అప్పుడే యీర్ష్య, అసూయలు నశించి విశ్వశాంతి ఉదయిస్తుంది. నిజంగా నన్ను గౌరవింపదలచుకున్న తక్షణం రాజాజ్ఞను నెరవేర్చు అని విజ్ఞప్తి చేస్తాడు.'' - దండనాథుడు దుఃఖంతోనే తిమ్మరుసు కళ్ళు పీకిస్తాడు.

(అమరత్యాగి - పు.19, మండ్యాల శ్రీనివాసులు)

రాజులతో స్నేహం ఇలా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వారి తీర్పు వివేక శూన్యంగా ఉంటుంది.

తిమ్మరుసు అంతటి వాడికి శిక్ష వేయడానికి దండ నాథుని మనసొప్పదు. అప్పుడు తిమ్మరుసు కలుగజేసుకొని 'నన్ను గౌరవించదలచుకుంటే వెంటనే రాజాజ్ఞను అమలు చేయమంటాడు'. ఇక విధిలేక రాజాజ్ఞను పాటిస్తాడు దండనాథుడు.

**ముగింపు :**

రాయలసీమకు చెందిన యోగి వేమన తత్వవేత్తగా, మహామంత్రి తిమ్మరుసు రాజనీతిజ్ఞుడిగా, అన్నమయ్య సంకీర్తనాచార్యుడిగా, సారంగధరుడు నిర్దోషి అయినా కఠినమైన శిక్షకు గురైన వాడిగా, చరిత్రలో వాఙ్మయంలో ఒక పదిలమైన స్థానం సంపాదించుకున్నారు. ఈ మహనీయుల కీర్తి తెలుగు భాష, సాహిత్యం ఉన్నంతవరకు ఉంటుందని చెప్పవచ్చు.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. తెలుగు సాహిత్య సమీక్ష - రెండో సంపుటం - ఆచార్య జి.నాగయ్య
2. తెలుగు నాటక వికాసము - పి.ఎస్.ఆర్. అప్పారావు
3. సాహిత్య శిల్ప సమీక్ష - ఆచార్య పింగళి లక్ష్మీకాంతం
4. సాహిత్య భావలహరి - ఆచార్య యస్వీ జోగారావు
5. నాటకాలోకము - డా॥ సాధన వీరాస్వామి నాయుడు


★★★

Vol. 22 | Issue 11 | November 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# అట్టాడ అప్పల్నాయుడు సాహిత్యం – గిరిజన జీవితం



- మునకాల ధనలక్ష్మి
పరిశోధకురాలు, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

- ఆచార్య కొలకలూరి మధుజ్యోతి
పర్యవేక్షకులు, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.



**పరిచయం :**

గిరిజన జీవితం సాధారణంగా అటవీ, కొండ ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉంది. గిరిజనులు ప్రధానంగా కొండ ప్రాంతాల్లో దట్టమైన అడవులలో చిన్న చిన్న సమూహాలుగా ఏర్పడి స్థిరనివాసులుగా జీవిస్తున్నారు. అందువల్లనే వీరిని “అనాధలని, కొండ లేదా అడవి మనుష్యులని, అటవికులని, గిరిజనులని, దేశీయ ప్రజలని ఆదివాసులని”[1] అంటారు. వీరు శారీరక భౌతిక లక్షణాలలో భాష, మత విధానాలలో సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలలో నాగరిక మానవుడి కంటే ఎన్నో వ్యత్యాసాలను కలిగి ఉన్నారు. ఒకప్పుడు వీరు నాగరికతా ప్రపంచానికి దూరంగా, అజ్ఞానంతో, అనాగరికతతో ఉంటూ తమవైన ఆచార సంప్రదాయాలతో పేదరికంతో జీవించేవారు. నేడు నాగరికత పరిచయమై, కొంత మెరుగవుతూ ఉన్నా, దోపిడీకి గురికావటం తప్పడం లేదు. వీరి సంస్కృతి, జీవన విధానం అత్యంత ఆసక్తిని కలిగిస్తాయి. అడవి ఉత్పత్తులను తింటూ పోడు వ్యవసాయంచేస్తూ బతికే గిరిజనుల జీవితం అమాయకంగా అత్యంత సహజంగా ఉంటుంది. అడవిలో మైదాన ప్రాంతాల వారి ప్రవేశం వల్ల గిరిజనుల జీవితాల్లో ఆటంకాలు మొదలయ్యాయి. వీటికి తోడు తమ ఆచార వ్యవహారాల వల్ల కూడా గిరిజనులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.

**1. ఆవాసాలు :**

గిరిజనులు సాధారణంగా కొండలు, అడవులు వంటి ఏకాంత ప్రాంతాలలో నివసించారు. వీరి ప్రాథమిక అవసరాలు కూడు, నీడ, గుడ్డ, పురాతన కాలంలో గిరిజనులు చాలాకాలం గుహల్లో తలదాచుకొన్నారు. చెట్టు తొర్రల లోను తలదాచుకొన్నారు. తర్వాత గుడిసెల నిర్మాణం జరిగింది. వ్యవసాయం, పశుపోషణ చేపట్టిన తెగలవారు మైదానాల్లో నివసించాల్సి వచ్చింది. చిన్న చిన్న గుడిసెల సంస్కృతి అప్పుడే ప్రారంభమైంది. తర్వాత కావాల్సిన ఇటుకలను వాడుకొన్నారు. గృహవసతి కల్పించుకొనేందుకు ఎక్కువగా కలప, దబ్బగడ్డి, ఈతగడ్డి, బోద, తాటాకు, జొన్నసొప్ప వంటి వస్తువులను వినియోగించుకొన్నారు.

గిరిజనులు జీవనోపాధి ప్రధాన దృష్టిగా ఉంటారు. దీని వల్ల ఎక్కడ సౌకర్యం ఉంటే అక్కడ గుడిసెలు వేసుకొంటారు. గిరిజనుడు సంచారజీవి. అలాంటప్పుడు గృహ నివాసానికి అధిక ప్రాధాన్యత ఇవ్వరు. గిరిజనులు ఒకే ప్రాంతంలో సంవత్సరాలకొద్దీ గడపడం అరుదుగా జరుగుతుంది. దానికి తోడుగా ఫారెస్టు వాళ్ళ బెడద వల్ల వెళ్ళిపోతూ ఉంటారు.

గిరిజనుల ఇంటి నిర్మాణం విషయాన్ని తేలికగా

భావించటాని మరొక కారణం వలస. వీరు ఊర్లు వదిలి బతకడానికి దేశాలు, రాష్ట్రాలు, జిల్లాలు దాటి వెళ్తారు. దీనికి కారణం వారి ఆర్థిక స్థితే. వాళ్ళు ఎన్నిరోజులు ఉండాలనుకొంటే దానికి తగ్గట్టుగానే గృహనివాసాలు ఏర్పరుచుకొంటారు. ఈ అంశాన్ని అట్టాడ అప్పల్నాయుడు గారు పునరావాసం నవలలో చిత్రించారు. వాళ్ళే కాదు, వారికి ప్రభుత్వాలు పునరావాసం కల్పిస్తాయి.

వాటి వల్ల ఇబ్బందులు. పోడు వ్యవసాయం చేసు కొంటూ ప్రకృతిలో సహజంగా తమదైన జీవనం గడుపు తూండే సవరజాతి ప్రజలకు పునరావాసం కల్పిస్తూ కొండ మీద నుండి కిందికి పంపారు. 'పునరావాసం పథకం' కింద ప్రత్యేక 'కొలనీలను వారికై ప్రభుత్వం మంజూరు చేసింది. పునరావాసం నవల ప్రధానాంశం ఇదే. మంజూరై దాని వలన వారు ఎంతో నష్టపోయారు. వారి సంస్కృతిలో భాగం వారి ఆవాసాలు వాటిని కోల్పోయి, కొత్త చోటులో ఉండటం వారికి ఎంతో కష్టాన్ని మిగిల్చింది. ఆ పరిణామా లలో ఎంతో దోపిడీ దౌర్జన్యాలు వారిని, వారి నిర్మల జీవన విధానాన్ని నలిపేశాయి.

'పునరావాసం' నవలలో బంతి 'ఒకే వాసగా మట్టి గోడల పూరిల్లు గోడలన్నీ నున్నగా చేమకూలు పెట్టి జేగురు రంగులో అంచులు దిద్దివున్నాయి. అందంగా అందరి ఇళ్ళు పెరడుల్లోను రకరకాలుగా ఫలవృక్షాలు, జామ, సపోటా, నారింజ చెట్లూ పచ్చపచ్చగా కనిపిస్తు న్నాయి.' అంటూ తమ గృహ నిర్మాణాలను చూసి ఆనంద పడింది.

గిరిజనులు ఇళ్ళు విషయంలో ఒక్కొక్క తెగ ఒక్కొక్క ప్రత్యేకతను కలిగి వుంటారు. అడవి కలపతో అడవుల్లో గుడిసెలు వేసుకొంటారు. అయితే ఆధునిక కాలంలో గిరిజనుల గృహనిర్మాణ విధానం మారింది. గిరిజనులు ఊరికి దూరంగా ఉన్నప్పటికీ అభివృద్ధి దిశలో కొన్ని తెగలు ప్రయాణించాయి. వీటిలో గోండు తెగల గృహ నివాసాలు కొంతవరకు గ్రామీణ, పట్టణ ప్రాంతపు నిర్మాణాన్ని పోలి ఉంటున్నాయి. అంతేగాకుండా వాటి నిర్మాణంలో పాటించే విధానం కూడా ఆధునికమే.

## 2. జీవిక

గిరిజన ప్రజల జీవితంలో అత్యంత ప్రధానమైనది వేట. పోడు వ్యవసాయం ద్వారా పండించిన పంటలు కేవలం అరొకరగా తిండికి మాత్రమే సరిపోతాయి. మాంసా హారులైన గిరిజనులు వేట ద్వారానే తమకు కావాల్సిన మాంసాహారాన్ని తెచ్చుకొంటారు. వీరు వేటకు వెళ్ళడానికి అనువైన కాలం మార్చి, ఏప్రిల్, మే నెలలు.

ఈ సమయంలో చెట్లకు ఉన్న ఆకులు రాలిపోయి మోడులాగ మారిపోతాయి. దీనివల్ల అడవి అంతా ఆకులు లేకుండా ఉన్నప్పుడు రాలిన ఆకులకు వీరు నిప్పు అంటిస్తారు. వీరు పయనించడానికి మంచి మార్గం ఏర్పడుతుందని వీరి అభిప్రాయం.

గిరిజన ప్రజలు వేటకు వెళ్ళే ముందు తమ గ్రామ పూజార్లు అయినా దీసరి చేత తమ వేట సాధనాలైన విల్లంబులు, కొడవలి మిగిలిన ఆయుధాలకు పూజ చేయించుకొంటారు. వేటకు వెళ్ళేవారు. గ్రామదేవతలైన సంకుదేవుడు, ముత్యాలమ్మలకు పండుగచేసి కోడిని బలి ఇస్తారు. మరుసటి రోజు అడవికి వేటకు వెళతారు. గిరిజనులలో పురుషులు మాత్రమే వేటకు వెళతారు. వేటలో వీరికి చిక్కిన జింకను గాని, దుప్పిని గాని, అడవి పందిని గాని తమ గ్రామానికి తీసుకొని వస్తారు. గ్రామ దేవత దగ్గర మూడుసార్లు తిప్పుతారు. ఆ తర్వాత వేటకు వెళ్ళిన వారందరూ తెచ్చుకున్న మాంసాన్ని సమానంగా పంచుకొంటారు. అని అట్టాడ అప్పల్నాయుడు గారు పునరావాసం నవలలో చాలా వివరంగా పేర్కొన్నారు. ఇది వారి సమష్టి స్వభావాన్ని సామూహిక జీవన తీరును తెల్పుతాయి.

"గిరిజన ప్రజలు పక్షులు, జంతువులను వేటాడే టప్పుడు పలురకాలైన వేట సామాగ్రిని ఉపయోగిస్తారు. గంద్రగొడ్డలి, గుణపం, గాలం, వడిసెలి, బోడుకఱ్ఱ (చేపలు పట్టే కఱ్ఱ) విల్లంబులు మొదలైనవి. పులి, ఎలుగుబంటి వంటి వాటి నుండి రక్షించుకోవడానికి చురకత్తుల్ని ఉపయోగిస్తారు"[2].

అదే విధంగా అటవీ ఉత్పత్తులైన వేర్లు, పండ్లు, కాయలు సేకరిస్తారు ఇవి కూడా ప్రధాన జీవనాధారాలు.

అడవులలో నివసించటం వల్ల ఎక్కువగా అడవులలో దొరికే పండ్లు, ఫలాలు, పానీయాలు, వీరికి ఆహారం.

బియ్యం, సజ్జలు, పప్పులు వీరి ప్రధాన ఆహారం బియ్యంతోనో, సజ్జలతోనో కాచిన అంబలి, పప్పు, కూరలూ వీరి మామూలు ఆహారం. అనేక రకాల ఔషధాలు, దుంపలు, మామిడికాయలు, పనసపళ్ళను వీరు ఆహారంగా స్వీకరిస్తారు.

అట్టాడ అప్పల్నాయుడుగారి 'పునరావాసం' నవలలో గిరిజనులను గురించి పేర్కొన్నారు. సాధారణంగా ఆగష్టు మాసంలో వచ్చే కొర్రకొత్త (కొత్త పండుగ)తో ఆదివాసీల ఆహారపు క్రమం ఆరంభం అవుతుంది. ఆ కాలంలో పండిన పంట ఆ కాలం ఆఖరుకొచ్చేసరికి అయిపోతుంది ఏమి మిగలదు. ఆదివాసులు చేసి కొండపోడు వ్యవ సాయం, మిశ్రమ పంట వ్యవసాయంలో జొన్నలు, కొర్రలు, బుడమలు మొదలైన చిరుధాన్యాల్ని కలిపి జల్లుతారు. మొదటిగా పండిన పంటలు ఇంటికి కొర్రలు చేరుతాయి. కొత్త పంట చేతికి అందినంత వరకు సంతోషం. వరి పంట అయిపోయే సమయానికి కందులు ఉలవలు వస్తాయి. ఉప్పు వేసి నీళ్ళలో ఉడకబెట్టుకొని వీటిని తింటూ కాలం గడుపుతారు. అంతలో కొర్రలు, సాములు, ఊదులు వస్తాయి. ఇలాగ రకరకాల ఆహార పంటలు కాలనుగుణంగా అందుతాయి. ఇక మార్చి, ఏప్రిల్ నెలల్లో జీలుగుచెట్లు కాండాల్ని కొట్టుకొచ్చి ఎండ బెట్టి దాన్ని తిరగలిలో పిండిచేసి ఆ పిండిని జావకాచి తాగుతారు. మే-జూన్ నెలల్లో మామిడి పళ్ళే ఆహారంగా స్వీకరిస్తారు. జూలై మాసంలో మామిడి టెంకల్ని పిండిచేసి అంబలి కాచుకొని తాగుతారు. ఈ వివరాలన్నీ రచయిత తన రచనలలో పేర్కొన్నారు.

గిరిజనులు కొండ ప్రాంతంలో రకరకాల ఆహార ధాన్యాలు పండిస్తారు. కానీ ఏడాది పొడుగునా వరి అన్నమే తినలేరు. వరి పంటకు తీసుకొన్న అప్పు, వడ్డీలకు పోగా కొద్దినెలల గ్రాసానికే సరిపోతుంది. ఈ లోపు కరువుతో కాలిపోలేక అప్పులు చేస్తారు. దాని ఫలితంగా పంటను మొత్తాన్ని అప్పుల కింద జమచేసే దౌర్భాగ్యం గిరిజనుల. అలాంటి కరువు కోరల్లోనే ఒకరోజు బంతి భర్త కంతుడు ఇంటిదగ్గర ఉండడు. బంతి తాత కంతుడు అడివికి వెళ్లి మామిడి టెంకలను యేరి ఇంటికి తెచ్చాడు. వాటిని ఎండబెట్టి తిరగలిలో వేసి తిప్పి, పిండిచేసి జావకాచింది. బంతి అదే జావని ఇంటిల్లిపాది తాగారు. బంతికి ఉద్యోగం లేకపోవడం వలన ఇంతటి కరువు పరిస్థితులు ఎదురయ్యాయి.

బంతి భర్త భీముడికి కొద్దిపాటి పోడుభూమి ఉంది దానితోపాటు గెడ్డ పక్క చిన్న పల్లపు మడి చెక్క ఉంది. ఈ రెండింటిలో కష్టపడుతూ పండిన పంటలోని కాయా, పండు యేరుకోనేవారు. కట్టెలు కొట్టి అమ్ముకొని దానితో వచ్చిన డబ్బుతో జీవించేవారు. భీముడు కుటుంబాన్ని పోషించేందుకు ఇంతకుమించిన ఆధారం మరొకటి లేదు. అతడు బంతి కోసం అడవిలో దొరికే రకరకాల పళ్ళూ, కాయలూ, తేనే తెచ్చేవాడు.

'చిటికెనవేలు' కథలో సోమన్నగూడెం సవరులు కొండమీద పంటలు పండించేవారు. కొండమీద పండే పంటలను అడివిలో దొరికే దినుసుల్ని సేకరించి జీవనం సాగించేవారు. అదేవిధంగా సోమన్నదొర కూడా కొండమీద పంటలు, పండించడమే కాకుండా గెడ్డదిగువు పొలంలో కందులూ, చోలూ, నూలూ, వరి వంటి పంటలు పండించేవాడు. సవరులు తమకోసం పంటలు అనుకూల మైన ప్రాంతాలలో పండించటాన్ని ఈ కథలో రచయిత పేర్కొన్నారు.

'పోడు-పోరు' కథలో బిడ్డక మంగయ్యది తులసొలస అదే గ్రామం. జోగిపురం కొండ మీద చింత చెట్లలో ఉన్న చింతపండు సేకరించి కొండ దిగి గిరిజన వలసలోని గిరిజనేతరులకు అమ్మేవాడు. ఇదొక జీవనాధారం వీరికి.

'పంట' కథలో నవంబర్ మాసంలో పార్వతీపురం ఏజెన్సీలో అడవుల కింద వున్న వలసలో పండిన పంట చేతికి వస్తుంది. కొండగొర్రి బిక్కుం 'జుంబరి' అనే గ్రామా నికి చెందినవాడు. కొండలాగా ఉన్న గెడ్డగట్టు, తుప్పలూ, డొంకల్లో రెల్లి గడ్డిని తవ్వి మెరక దున్నాడు. గట్లుపోసి ఒక మడి కట్టాడు. పోడు పంటలకు తోడుగా గెడ్డొర పంటలు కలవడంతో బిక్కుంకి ఆ యేడాది తిండికి లోటులేదు. గిరిజనులు కష్టపడి కొండ ప్రాంతాలలో

పంటలు పండిస్తారు. ఆ పంటలు చేతికి రావడంతో కష్టానికి ఫలితం దక్కిందంటారు. సంబరపడిపోతారు. పండించిన పంట యేడాది పోషణకు ఏలోటు రాకుండా జీవనాధారమవుతుంది.

'ఖండగుత్త' కథలో ఉయ్యక భీముడు బట్టొలస గ్రామస్తుడు. ఈ నవలలో అతడు పోడు వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. పోడు మీద చింతపండు, కందులూ, పనసపళ్ళు వంటి పంటలను పండించి జీవనం సాగించేడు. పోడు పంటలు పండించిన పంట ఆ పంట కాలం ఆఖరుకొచ్చేసరికి అయిపోతుంది. ఏమి మిగలదు. పోడు పంటల మీద తీసుకొన్న అప్పు వడ్డీలకు పోగా చివరికి ఏమీ మిగలదు. గిరిజనుడు అయిన ఉయ్యాక భీముడుకి టెంక పిండంబలీ, గెడ్డనీరు తాగి గోచి గుడ్డతోటి మిగలడం కనబడుతుంది. గిరిజనుల వృధాభరిత జీవితాన్ని అట్టాడ అప్పల్నాయుడు గారు కళ్ళకు కట్టినట్టు చిత్రించాడు.

'నిరాయుధం' కథలో పనసపుట్టి గ్రామానికి చెందిన ఆదివాసీలు కొండభూమిలో పోడు వ్యవసాయం చేసే వారు. పనస, మమిడి, జామ, సీతాఫలం వంటి పండ్ల తోటల్లో అడవి పంటలను పండించేవారు. గిరిజన స్త్రీలు అడవిలో పండిన పంటలను, అడవి దినుసులను అమ్మేవారు.

'బుగతోడు-గూడుబండి' కథలో గెడ్డొలస గిరిజన ప్రజలు పోడు మీద వ్యవసాయం చేసి పంటలను పండిం చారు. వీరు పండించిన పంటలలో పెద్ద కందులు పంట బాగా పండుతుంది. గిరిజనులు కష్టపడి పండించిన పంట చేతికి వస్తుంది. వచ్చిన పంటను గిరిజనులు మైదాన ప్రాంతానికి చెందిన 'గుమడ' గ్రామం సంతలో మంచి ధరలకు విక్రయించేవారు. వచ్చిన డబ్బుతో వాళ్ళు జీవనాన్ని కొనసాగించచేవారు.

అట్టాడ అప్పల్నాయుడు గారు చిత్రించి రచించిన ఈ నవల, కథలలో గిరిజనలు కష్టించి పోడు వ్యవ సాయమూ చేశారు. ప్రకృతి అందించిన పంటనూ స్వీకరిం చారు. ఈ రెండు మార్గాలు వారిని బ్రతికి ఉంచటానికి పనికి వచ్చాయి. కాని, సంవత్సరం అంతా కడుపు నింపుకొనే పరిస్థితిలేని దుస్థితిని అట్టాడ అప్పల్నాయుడు గారు తన సాహిత్యంలో చిత్రించారు.

**వ్యవసాయం :**

నేటి ఆధునిక మానవుడు నాగరికుడై ఎంతో అభివృద్ధిని సాధించాడు. జీవన విధానంలో పెను మార్పులు సంభవించాయి. కానీ, గిరిజనుడు నేటికి అడవుల్లోనే జీవిస్తున్నాడు. అడవి ఉత్పత్తులు, పోడు వ్యవసాయం, పశుపోషణ, గృహ సంబంధ పరిశ్రమల మీద ఆధారపడి జీవిస్తున్నారు.

అడవుల్లో నివసిస్తూ తమ చుట్టూ ఉన్న భూమిని వీరు సాగుచేసి జీవనం సాగిస్తారు. ఈనాటికి కొన్ని గిరిజన తెగలకు వ్యవసాయమే ప్రధాన వృత్తిగా వున్నాయి. "గిరిజనులు చేసే వ్యవసాయాన్ని పోడు వ్యవసాయం అంటారు. గిరిజన ప్రాంతాలలో గల ప్రధాన వ్యవసాయా లలో పోడు వ్యవసాయం ఒకటి. దీనినే 'మారక వ్యవసాయం', 'జూమ్ వ్యవసాయం', స్లాష్ అండ్ బర్న్' "(నరికి కాల్చు వ్యవసాయం)"[3] అని కూడా అంటారు.

గిరిజన ప్రజలు అనాదికాలం నుంచి పోడు వ్యవ సాయ పద్ధతిని అనుసరిస్తున్నారు. ఈ రకపు వ్యవ సాయాన్ని కొండవాలులలో చెట్లను, తుప్పలను నరికిన తర్వాత ఏర్పడిన ఖాళీ ప్రదేశంలో చేస్తారు. గిరిజన ప్రజలు తమ పోడు వ్యవసాయానికి అవసరమైన స్థలం ఎంపిక కోసం కొన్ని సందర్భాలలో తమ సమాజంలోని వ్యవసాయ పూజారుల, మంత్రగాళ్ళ సహాయం కూడా తీసుకొంటారు. గిరిజనులు ఎంపిక చేసుకొన్న ప్రాంతంలో చెట్లను తుప్పలను ముందుగా నరుకుతారు. ఆ తర్వాత ఎండా కాలంలో వీటికి నిప్పు అంటిస్తారు. చెట్లు, తుప్పలు, గడ్డి మొదలగు వాటిని కాల్చి వేస్తారు. ఈ కాలిన బూడిదను ఆ పంటకు ఎరువుగా భావిస్తారు. తరువాత చేతి గునపంతో కాని చిన్న కొడవలితో గాని చిన్న చిన్న బొరియలు చేసి విత్తనాలు నాటుతారు. వానలు పడగానే విత్తనాలు మొలకెత్తుతాయి. పంట పండాక కోసుకొంటారు. చాలాసార్లు అలా వాడిన భూమి తిరిగి సారవంతమయ్యే వరకు (సాగు చేయకుండా) వదిలేస్తారు. అది వారేర్పర్చు కొన్నదే ప్రకృతి నేర్పినదే. అలా ప్రతీ సంవత్సరం కొంత

భూమిలో మళ్ళీ అడివి పెరుగుతుంది. దీన్నే 'పోడు' వ్యవసాయమంటారు.

కొందరు గిరిజనులు కొన్ని ప్రాంతాలలో విత్తనాలు నేలమీదనే జల్లుతారు. మరికొందరు వర్షాకాలం ప్రారంభం కాగానే విత్తనాలు వేస్తారు. ఇంకొందరు రెండు మూడు రకాల విత్తనాల మిశ్రమ పంట కూడా జల్లుతారు. ఈ విధంగా చల్లిన పంటలు ఒకదాని తర్వాత ఒకటి పంటకు వచ్చి గిరిజన ప్రజల జీవితానికి అవసరాలకు ఆదుకొంటాయి. ఈ మిశ్రమ పంట వల్ల ఒక పంట ఏ కారణం చేతనైనా చేతికి అందక నష్టపోయినా రెండవ పంట వారికి మిగులుతుంది.

'చిటికెన వేలు' కథలో సోమన్నగూడ సవరలు ప్రధాన వృత్తి పోడు వ్యవసాయం. పోడు వ్యవసాయంలో పండే కొండపంటలు, అడివి దినుసులు మొదలైన పంటలను సోమన్నగూడ సవరలు పండిస్తున్నారు. అంతేకాదు సోమన్నదొరకు ప్రభుత్వం స్థిర వ్యవసాయం చేసేందుకు కొంత ఆర్థిక సాయాన్నీ అందించింది.

ఉత్తర, దక్షిణాల్లో ఎత్తయిన పర్వతాలు, వాటికి దట్టమైన అడవిని ఆనించి సోమన్న గూడ ఉంది. ఆగూడ అరకిలోమీటరు దూరాన పర్వతాల మధ్యలోంచి ప్రవహించే గెడ్డ దిగువున ఉన్న ఎకరా భూమిని ప్రభుత్వం అతనికి ఉచితంగా ఇచ్చింది. భూమి పట్టాను మంజూరు చేసింది. దీని వలన సోమన్నదొర ఈ స్థిర వ్యవసాయాన్ని తమ ప్రధాన వృత్తిగా కొనసాగించాడు. ఆ భూమిలో సోమన్న దొర కందులూ, చోలూ, నూలు వరి వంటి పంటలు పండించాడు.

'పునరావాసం' నవలలో పచ్చని అడవి మీద జోగిపురం కొండ ఉంది. ఆ కొండ మధ్యలో తూర్పు, పడమర దిక్కులలో రెండు పాకలు ఉన్నాయి. తూర్పు పాకలో ఉయ్యికోడు, పడమర పాకలో కంతుడూ పోడుపంటలకు కాపలా ఉన్నారు. జమ్మొలస గిరిజనులకు కంతుడి పెద్దలకాలంలో యినాం కింద సాలూరు జమీందారులు గెడ్డపొలం ఇచ్చారు. అప్పటి నుంచి ఈ వలస గిరిజనులు ఉమ్మడిగా భూమిని వ్యవసాయం చేసుకొన్నారు.

'జమ్మొలస' గిరిజనులకు పల్లపు భూమి పదిహేను ఎకరాలుదాకా వుంది. ఆ భూమిని గిరిజనేతరుడు ఆక్ర మించుకొన్నాడు. అంతేకాదు గిరిజన ప్రజలను పోలీసుల చేత కొట్టించాడు. కంతుడు గురువు (గిరిజన సంఘం నాయకుడు) సహాయంతో తను గిరిజనుల సమస్యను పరిష్కరించుకొన్నాడు. గిరిజనులు వలసలన్నీ గురువు యెనకాల నిలబడ్డాయి. గురువు ఇచ్చిన మాట నిలబెట్టు కొన్నాడు. అప్పటి నుంచి వలసలన్నీ గిరిజన సంఘాలు అయ్యాయి. గిరిజన వలస భూములు గిరిజనుల సొంతం అయ్యాయి. ఆ తరువాత భీముడికి కొద్దిపాటి ఆస్తిగా పోడుభూమి, గెడ్డపక్క చిన్న మడిచెక్క మిగిలింది. గిరిజన ప్రజలకు పోడు మీద పండే వ్యవసాయ పంటలు కొర్రలూ, సామలూ, చోళ్లూ, నువ్వులు, ఉలవలు, కందులు; అడవిలో పండిన ఆహార దినుసులూ పసుపు, అల్లం, కందమూలం దుంపలు; అడవిలో దొరికే పళ్లూ, కాయలు, పనసపళ్ళు, అరటిపళ్ళు అన్నీ వారివే. భీముడు తాను పండించిన కందులు పంటను గంపల్లో నింపి కావిడితో 'గొరడ' సంతలో అమ్మాడు. కొండపంటలకు సరియైన గిట్టుబాటు కోసం కామ్రేడులు పోరాడేవారు. వారి పోరాటానికి భీముడు ఆకర్షితుడయ్యాడు. మళ్ళీ కొండల్లో మంచి రోజులు వచ్చాయని భావించాడు.

వ్యవస్యాం ఎంత కష్టంగా ఉత్తరాంధ్ర గిరిజనులకు ఉందో, వారి అమాయకత అజ్ఞానం వారిని దోచుకోవ టానికి ఎలా తోడ్పడ్డాడు, వారిని కష్టంలో నుంచి గట్టెం క్కించటానికి సంఘం ఎలా పూనుకొందో అట్టాడ అప్పల్నా యుడు గారు తన రచనలలో పేర్కొన్నారు.

**ముగింపు**

నాగరికతతో ఎటువంటి సంబంధమూ లేకుండా తమవైన ఆచార వ్యవహారాలను గిరిజనులు కాపాడు కుంటున్నారు. ఆధునిక ప్రపంచానికి దూరంగా ఉండి అటవీ వ్యవసాయం వేట, అటవీ ఉత్పత్తుల సేకరణ వంటి వాటిపై వారి జీవనాధారం ఆధారపడి ఉంటుంది.

స్త్రీలు కూడా పురుషులతో సమానంగా వ్యవసాయంలో భాగస్వాములవుతారు. పెళ్ళి అయిన వెంటనే వేరు కాపురం పెడతారు. ఇలా చేయడం వలన సంసార

జీవితంపై బాధ్యత వహిస్తారు అని, కష్టపడి సంపాదించి కుటుంబాన్ని పోషిస్తారని వీరి అభిప్రాయం.

ఇలా ఉత్తరాంధ్ర రచయిత అయిన అట్టాడ అప్పల్నాయుడు గారు గిరిజన జీవితాన్ని దగ్గరగా లోతుగా గమనించారు. వారి జీవితాలు, వారి ఆవసాలు, వారి జీవిక, వారి వ్యవసాయం మొదలయినవి ఎన్నో చిత్రించారు. వారిని మోసం చేసి భూస్వాములు, దళారీలు, కాంట్రాక్టరులు, ప్రభుత్వాధికారులు లాభపడ్డారు. వీరు నష్టపోయారు. ఎంతో వైవిధ్యంతో అట్టాడ అప్పల్నాయుడు గారు తన సాహిత్యంలో వీరిని చూపారు.

**ఆధార గ్రంథాలు :**


1. ఆదివాసులు వైద్యం సంస్కృతి అణచివేత, గిరిజనులు - గిరిజనుల సంస్కృతి, కె. బాలగోపాల్, పుట.10.
2. ఆదివాసులు వైద్యం సంస్కృతి అణచివేత, గిరిజనులు - గిరిజనుల సంస్కృతి, కె. బాలగోపాల్, పుట.15.
3. భారతీయ గిరిజనులు : ఆంధ్రప్రదేశ్ గిరిజనులు; నదీం హసన్, పుట.208.


★★★

Vol. 22 | Issue 11 | November 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# "పి.వి.ఆర్. శివకుమార్ కథలు – మధ్యతరగతి మనస్తత్వ చిత్రణ"



– కట్టా సత్య తారిక్
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్,
విశాఖపట్టణం.

– ఆచార్య జర్రా అప్పారావు
తెలుగు శాఖ,
ఆంధ్రవిశ్వకళాపరిషత్,
విశాఖపట్టణం.



స్థానం, స్థాయిలోని డోలాయమానం జీవితంపై ప్రభావాన్ని చూపితే, అది మనస్తత్వాలకు సోకుతుంది. అన్నీ వున్న ఏమీలేదు అనే తరగతుల మధ్య ప్రతీదీ ఒక హద్దుని, పరిధిని కలిగి ఉంటుంది. ఈ దృక్పథం అన్ని విధాలా మనసుపై, మనిషిపై అవకాశాలనే కలిగిస్తుంటాయి. అలాంటప్పుడు ముందుకు ఒక అడుగు, వెనక్కి మరో అడుగుతో ఒక ఆత్మసంఘర్షణ జరగటం సహజం. దానికి తగ్గట్లు అలవాట్లు, ఆచారాలు, ఆదాయాలు, అనుభవాలు కలగలిపి మనస్తత్వంలో రకరకాల సంకుచితాలను, విశాలతల్ని మిశ్రమం చేస్తాయి. అలాగే ఆశలు, నిరాశలు, పరిమితులు, భావోద్వేగాలు, అవకాశవాదాలు అతలాకుతలం చేసే జీవనగమనం వీరిది. తప్పొప్పులు తెలుసు, నీతి నియమాలు తెలుసు, గతులు, గమనాలు తెలుసు. అయినా కాంక్షలు, కష్టాలు, మనో చాపల్యాలు ఒక్కోసారి సమర్థింపులతో మనిషిని నడుపుతాయి. సముద్రంలో తరంగాలు వచ్చిపోతున్న అలజడుల వంటి పీడనాలు మనిషిపై పడినపుడు హెచ్చుతగ్గులన్నవి మాటలు, చేతలపై ప్రభావాలు చూపుతాయి. ఇలాంటివన్నీ రకరకాల రంగులద్దినట్లుగా మధ్యతరగతిలో కనిపిస్తుంటాయి. సాధారణంగా వారి మనస్తత్వాల్లోని లోపాలైనా, విశిష్టతలైనా ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. అటువంటివి అద్దంపట్టిన కథల్ని పరిశీలిద్దాం.

**ఆల్బమ్‌లో ఆఖరి చిత్రం – కథ :**

దశరథరామయ్య, మైథిలి దంపతులకు కుశమూర్తి, శారద, నీరద సంతానం. తండ్రి గాంభీర్యం వల్ల తల్లి వద్దే పిల్లలకు చేరిక. అందరికీ పెళ్ళిళ్ళైనా అదే ఆనవాయితీతో నడుచుకుంటూ ఎవరి కాపురాలతోవారు దూరాభారాలో ఉంటుంటారు. ఓ రోజు దశరథ రామయ్య డిసెంబరు నెలకు పిల్లలు ముగ్గుర్నీ కుటుంబాలతో సహా ఇంటికి తప్పక రావాలన్న కబురుని అందించమని భార్యకు చెప్తాడు. మూడు నెలల తర్వాత అనుకున్న ప్రకారం అందరూ ఆ రోజుకు పుట్టింటికి చేరుతారు. విషయం ఏంటోనన్న తర్జన భర్జనలు పడి తప్పదన్నట్లు వచ్చిన సంతానాలు ఇంటి అలంకరణల్లో తండ్రి నిమగ్నమైపనులు చేయించడం చూస్తారు. దశరథరామయ్య వారందర్నీ రమ్మన్న కారణాన్ని మాత్రం చెప్పడు. ఆ సాయంత్రం అందర్నీ కూర్చోబెట్టి ఇరవై సంవత్సరాల క్రితం తనకు జరిపించిన షష్టిపూర్తి కార్యక్రమాన్ని గుర్తుచేస్తాడు. ఆ కార్యాన్ని పునర్జన్మగా తెలుపుతూ ఓ తండ్రికి తన చేతులు మీదుగా కొడుక్కి షష్టిపూర్తి చేసే అవకాశం ఒక భాగ్యమని తాను కుశమూర్తి షష్టిపూర్తి జరిపింపదలచి

అందర్నీ పిలిచానంటాడు. బంధు మిత్రుల సమక్షంలో ఆ శుభకార్యం జరిగిన అనంతరం తండ్రి ఒడిలో కుశమూర్తి తలపెట్టి పితృవాత్సల్య స్పర్శతో ఆనందిస్తాడు.

**విశ్లేషణ :**

మధ్యతరగతి తండ్రి మనస్తత్వాన్ని ఈ కథ వెలికి తీసింది. తెచ్చిపెట్టుకున్న గాంభీర్యం, పెద్దరికాల వెనుక బరువు బాధ్యతల నిర్వర్తింపు ఉంటుందేగానీ తన వారిపట్ల దూరమో, అసహనమో ఉండదు. కాకుంటే ఇంటి పెద్ద తన ఉద్యోగ, కుటుంబ బాధ్యతల నిర్వర్తింపులో కొంత ఆందోళనలకు, ఒత్తిడులకు గురవుతుండటంచే సంతానాల విషయాలను, ఇంటి సంబంధితాలను ఇల్లాలిపై వదిలిపెడతాడు. అది తన బరువుని తగ్గించు కున్నట్లుగా తలుస్తాడే గానీ పిల్లలపట్ల ప్రేమ లేదని కాదు. అంతే కాకుండా అతి చనువునిస్తే సంతానాలను హద్దుల్లో ఉంచలేమన్న భయం ప్రతీ తండ్రికీ ఉంటుంది. అందుకే కొంత కోరి తెచ్చుకున్న విరామాలను తనకు, భార్యకు, పిల్లలకు మధ్య ఉంచుతాడు. అది నిర్లక్ష్యం కాదని ప్రతీ తండ్రీ ఉత్తర జీవిత దశల్లో ఇంటిల్లపాదికి తప్పక తెలుస్తుంది. అలాగే తాము తండ్రి పాత్ర పోషిస్తూ తన కుటుంబ పెద్దగా మారినపుడు తండ్రి హృదయం, తపన, ఆత్మీయత అన్నీ తప్పక అర్థం కాగలవు. పిల్లలు తనకు దగ్గరా? తన భార్యకు దగ్గరా? అనే ప్రశ్నలు ఆ హృదిలో ఉండవు. ఎవరెవరికి చేరువగా ఉన్నా మనదంతా ఒకే కుటుంబం అనే భావన మధ్యతరగతి తండ్రిది. సంతానాల విషయంలో చిన్ననాటి పాదాల ముద్ర తన గుండెలపై దోబూచులాడిన ఆ స్పర్శే అతని చివరి క్షణం దాకా జ్ఞాపకాల్లోనూ, వాస్తవంగానూ ఆ హృదయ స్పందనలో భాగమై ఉంటుంది. సందర్భం వచ్చినపుడు ఆ పారదర్శకతని ఆత్మీయతని తనవారు దర్శించే విధంగా అతని మనసు ఉంటుందన్న యదార్థాలను ఈ కథ ఉదాహరణరూపంలో ముందుంచింది.

సాధారణంగా ఏ కుటుంబానికైనా తండ్రి మొదటి వాడు, తల్లి అతన్ని అనుసరించే విధితో ఉంటుంది. నాన్న నడిస్తే ఆవెనుక అమ్మ, పిల్లలు నడకలుంటాయి. నాన్నతో పిల్లల దగ్గరితనం గురించి చెప్పాల్సివస్తే మధ్యతరగతి తండ్రులు కొంత భిన్నులు. వీరి మనస్తత్వం కొంత వేరుగా పైకి కనిపిస్తున్నా లోన అతని మాట, చూపు, పని, బాధ్యత, ఆనందం, ఆత్మతృప్తి వంటివన్నీ అతని కుటుంబంకోసమే పరితపిస్తాయి. వాటిని పైకి వ్యక్తీకరించలేని బలహీనత, అమాయకత అతనిది. దానికి అతడి వైపు వాదన అనేది ఒకటుంటుంది. కానీ ఆ వాదన తెలియని అతనివారు అతడో కొరుకుడు పడని వాడని భావిస్తారు. కరుకుదనం వెనకున్న సున్నితత్వాన్ని చూపలేని ఆ తండ్రి తల్లి తర్వాతేనన్నట్లు తనకుతానే నిర్దేశించుకుంటాడు. దశరథరామయ్య సంతానాలతో నడుచుకున్న తీరుని, వారతనితో ఉన్న తీరునీ చూస్తే సగటు మధ్యతరగతి తండ్రి మనస్తత్వం అంచనాకి దొరుకుతుంది.

“చిన్నప్పుడు తండ్రి క్రమశిక్షణ కోసం దూరం పెట్టాడు. అదే పిల్లలకి అలవాటుగా మారిపోయింది. పెద్ద వాళ్ళ య్యాక భయం పోయినా, చనువు ఏర్పడలేదు. తండ్రీ, పిల్లల మధ్య వైముఖ్యం అంటూ ఏమీ లేకపోయినా, తండ్రి ఎదుట నిలబడి మాట్లాడటానికి ఉండే జంకు అలాగే ఉండిపోయింది. ఇప్పటికీ తమ కబుర్లూ, సమస్యలూ తల్లితోనే చెబుతారు వాళ్ళు. ఆ మాటలన్నీ ఆమె ద్వారానే దశరథరామయ్యకు చేరతాయి...”[1]

దశరథరామయ్య చిన్న ఉద్యోగం చేస్తూ తనకంటూ ఓ కుటుంబాన్ని ఏర్పరచుకుని, తండ్రి అయిన క్షణం నుండే గాంభీర్యాన్ని ముఖం మీద, తన బిడ్డలకు తనకన్నా ఉత్తమమైన జీవితాన్నివ్వాలన్న నిశ్చయాన్ని మనసులోనూ పులుముకుంటాడు.సంతానాలను తీర్చిదిద్దటం ఇదెంత పెద్ద అంటే అది అతడి సంపాదనకు బాధ్యతకు జీవనానికి ముడిపెట్టుబడి ఉంటుంది. అది క్రమశిక్షణతోను, విలువల నూరిపోతతోనూ మొదలవ్వాలన్న తండ్రి తాపత్రయం పసి మనసులకు అర్థం కాదు. వారికి ఆయన మాట ఓ శాసనంగా కనిపించి దాన్ని పాటించకుంటే నాన్న కంటి ఉరుముతో వీపుని విమానం మోత మోగించ గలడని ఎంచేలా చేస్తుంది. దీంతో అమ్మ చాటు బిడ్డలు గానే పెరుగుతారు. విధులను పంచుకుంటూ తనలో సగభాగమైన భార్య ఇంటిని చూసుకుంటే, మిగిలిన సగంగా జీతాన్ని జీవితాన్ని ఇచ్చే ఉద్యోగం (వృత్తి)లో

నిమగ్నం కాగలడు. నాన్న కలంతా తమ పిల్లలు ప్రయోజకులై తన వంశానికి, పెంపకానికి, సమాజానికి మంచిపేరు తేవాలన్న తపనతోనే నిండి ఉంటుంది. అతని అహర్నిశల శ్రమంతా ఆ స్వప్నాన్ని నిజంచేసుకునే యత్నంలో తలమునకలేయిస్తుంది. ఇదంతా ఆకళింపు చేసుకోలేని బాల్యంలో ఏ అమావాస్యకో, పౌర్ణమికో తమని చేరదీస్తూ నాన్న మాట్లాడే ఒక ముక్కమాట, ఓ చిరు స్పర్శ, ఓ చిన్న స్పందన ఇవే సంతానాలకు అనుభవపూర్వకాలవుతాయి. దశరథరామయ్య ఇటువంటివాడు. తననెలా భావించినా, తన పెంపకంలో వారు ధ్యేయాలవెంట పరిగెత్తి సఫలం కావాలని అనుకుంటాడు. తన త్యాగం, శ్రమ, ఆలోచన, ఆనందం వంటివన్నీ తన బిడ్డలు సాధించే విజయాలకు కారణమైనపుడే ఆ తండ్రికి ఓ సంతృప్తి. అతని ఇంటి వెలుగులు అతని సంతానాలే. వారినే తన కంటి వెలుగులుగా భావిస్తూ తాను కొవ్వొత్తిలా కరుగుతాడు. అన్ని బాధ్యతలూ తీరాక, అంతవరకూ ఉన్న గాంభీర్య ముసుగుని తీసి తన జీవితార్థ పరమార్థాలుగా తనవారి అభివృద్ధిని తృప్తిగా చూస్తాడు. అపుడా నాన్న గుండెలపై నర్తించిన పసి పాదాలు తమదైన ముద్రలు, అడుగులతో ఎదిగి శిఖరాలు చేరినందుకు గర్విస్తాడు.

మధ్య తరగతి వ్యక్తి ఔన్నత్యం అతడి పిల్లలు అందుకున్న విజయాలలో గోచరిస్తుంది. అతడి శ్రమతో చిందిన చెమట వారు చేబూనిన విజయాలపై మెరుపులను చిందిస్తాయి. ఈ కథను చదివిన వారికి నాన్నెందుకో వెనుకబడ్డాడు అనే కవిత గుర్తురాకమానదు. మధ్యతరగతి నాన్నని ఉద్దేశించిన కవిత వాస్తవాక్షరాలను తెలిపింది.

"అమ్మ తొమ్మిది నెలలు మోస్తే
నాన్న పాతికేళ్ళు
రెండూ సమానమే అయినా
నాన్నెందుకో వెనకబడ్డాడు.
ఇంట్లో జీతం తీసుకోకుండా అమ్మ!
తన జీతమంతా ఇంటికే ఖర్చుపెడుతూ నాన్న!!
ఇద్దరి శ్రమ సమానమే అయినా నాన్న ఎందుకో వెనకబడ్డాడు!!
.......
నాన్న ఇలా వెనకబడిపోవడానికి కారణం...!!!
ఆయన ఇలా అందరికి వెన్నెముక కావడమే...!!!!
వెన్నెముక ఉండబట్టే కదా దన్నుగా నిలబడగలుగుతున్నాం..
ఇదేనెమో బహుశా నాన్న వెనుక బడి పోవడానికి గల కారణం..!!

ఆ కవితని రాసింది శ్రీ పసనకర్ల ప్రకాశ్ నాయుడు గారు. ఇది వరకు ఆయన ఎన్నో కవితలని రాసారు. అందులో ఎప్పుడో తను రాసుకున్న ఈ కవిత వాట్సాప్‌లో విస్తృతమై తనికెళ్ల భరణిగారి ద్వారా చినజీయర్ స్వామి వారి వరకు చేరింది. ఆయన ప్రశంస కూడా పొందింది.[2] ఇలా మధ్యతరగతి నాన్న వెనుకబడినట్లే కనిపించినా తన అరచేతిలో సంతానాల నుంచుకుని వారి నడకని వారి గమ్యాలకు చేర్చే ఒక సమున్నత వారథి. అటువంటి నాన్న మనస్తత్వం ఎంత చల్లనైనదో కుశమూర్తి షష్టిపూర్తి నాడు నాన్న ఒడిలో చవిచూసాడు. తన చేతులతో వేలుపట్టి నడిపించిన నాన్న తన త్యాగంతో వారి భవిష్యత్ బాటని చిత్రించిన వాడు. అటువంటి మధ్యతరగతి నాన్నని అర్థం చేసుకోకున్నా, అపార్థం చేసుకోకూడదని, నాన్న మనసు ఎటువంటిదో తెలపటం ఉత్తమ రీతిలో ఉంది.

**కిందకు పారే ఏరు – కథ :**

ధర్మారావు, సుందరి దంపతులకు మధు అనే కొడుకుంటాడు. తండ్రిపై పూర్తి శ్రద్ధ, ఆత్మీయతతో ఉండే మధు, తనకి కొడుకు పుట్టాక కొడుకుపై ఎంతో ప్రేమతో ఉంటాడు. ఇది తనని నిర్లక్ష్యం చేయటమేనని తలచిన ధర్మారావు, తన మనవడు బంటిపై మనసులోనే కొంత ఈర్ష్యని పెంచుకుంటాడు. ఇదంతా గమనించిన సుందరి భర్తని మందలించేది. ఓనాడు తనని వైద్యుని వద్దకు తీసుకెళ్ళమని ధర్మారావు, మధుని కోరుతాడు. కానీ మధు తనకు కార్యాలయంలో అత్యవసర సమావేశం ఉందని కోడలైన రాణిని తోడు తీసుకెళ్లమంటాడు. నాలుగు రోజుల తర్వాత బంటీ ఆడుతూ పడిపోగా తలకు దెబ్బతగులుతుంది. ఇది తెలియగానే సమావేశం నుండి ఉన్న ఫళంగా అర్థాంతరంగా ముగించి ఆసుపత్రికి హడావిడిగా వస్తాడు. ఇది చూసిన ధర్మారావు కొడుకులోని ఈ మార్పు పట్ల

అక్కసుని భార్య వద్ద కక్కుతాడు. ఆమె గతాన్ని గుర్తు చేస్తూ ధర్మారావు తన తండ్రి పట్ల ఇప్పుడు మధు ఎలా ప్రవర్తిస్తున్నాడో అలాగే ఉండేవారంటుంది. కిందకు పారే ఏరులా ఆ పుత్రప్రేమ తరాలకు ప్రవహిస్తుందిగానీ పైకి పారదని సుందరి అంటుంది. భార్య మాటలకు ధర్మారావు మనసు విప్పారుతుంది.

**విశ్లేషణ :**

మధ్యతరగతి తండ్రి మనస్తత్వాన్ని కథ పట్టి చూపించింది. తన సంతానం పట్ల ఆశలు, అంకిత భావాలతో పూర్తి శ్రద్ధని చూపటం మంచిదే. కాకుంటే అది ఇతర కుటుంబసభ్యులకు కూడా తమపై శ్రద్ధ తగ్గినట్లు, నిర్లక్ష్యం అని అనిపించినా అదేం వాస్తవం కాదు. కిందకు పారే నీరు పై నుండి దిగువకు జాలువారే తత్వం వల్ల పైతరానికి కాక భార్యాబిడ్డలకు ముఖ్యతనిస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ వాస్తవాన్ని చెప్తూ ఓ మధ్యతరగతి తండ్రి తన సంతానంపై ఎటువంటి మనస్తత్వంతో ఉంటాడోనన్న పరిశీలనని ఈ కథ చేయించింది. అపార్థాలు, మనసు కష్టాలు అలాంటప్పుడు కలగటం సహజం. వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ యదార్థవాదనని చేసే దిశలో వ్యక్తుల్ని, హృదయాలను పూర్తిగా శోధించిన తీరుకి నిదర్శనమైంది. లోన ఉన్నది, పైకి కనిపించేవి, వ్యక్తం చేయలేనివి వంటివన్నీ సమీక్షిస్తూ ఓ మానసిక విశ్లేషణగా కూడా వ్యక్తమై కూలంకషంగా చర్చించింది. పారదర్శకాలను చూపటమే అంతరార్థంగా ప్రయోజనంగా కలిగి వుంది.

ఒక వ్యక్తి జీవితంలో చదువు, ఉద్యోగం, పెళ్ళి, పిల్లలు, వారి భవిష్యత్తుకి పాటుపడటం, కన్నవారిని కూడా చూసుకోవటం, అందరికోసం శ్రమించడం వంటివి ఉంటాయి. అందరిదీ ఇదే తీరు అన్నది ఉన్న మధ్య తరగతి తండ్రి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిందే. సాంప్రదాయాలు, విలువలు, కుటుంబ బాధ్యతలు, కొద్దిపాటి సంపాదనలు అనేవి వీరికి నిర్దేశిస్తుంటాయి. భార్యా పిల్లలతో పాటు తల్లిదండ్రులనూ పోషించుకునే ధర్మాలు వీరివి. ఇందరికి ఉన్నదాంట్లో సంతృప్తికరంగా అందరూ కలిసి బతకాల్సి ఉంటుంది. ఈ ఇరుకు బతుకుని ఈడ్చుకొస్తున్నవాడిగా తన కన్నా మంచి బతుకుని తన బిడ్డకివ్వాలని తపిస్తాడు. పెళ్ళయిన వెంటనే భార్యతో కలిసి పిల్లల భవిష్యత్తు ఎలా ఉండాలో, దానికై తమవంతు ఏం చేయాలోనన్న ప్రణాళికల్ని వేసు కుంటాడు. ఇక పుట్టింది కొడుకే అయితే ఆ తండ్రి తన సర్వం తన కుమారుడేనన్నట్లుంటాడు. అటువంటి తండ్రీ మధు. కొడుకు వచ్చిన తర్వాత తన కుమారుడు తనని నిర్లక్ష్యం చేస్తున్నాడని ఓ చిన్న పిల్లాడిలా ఆరోపిస్తూ మనవడిపైనే ఈర్ష్య పడుతోన్న మధు తండ్రితో అతడి భార్య పలికిన మాటలున్నాయి. అవి ఓ మధ్య తరగతి తండ్రి మనస్తత్వం పిల్లల విషయంలో అన్నది ఎలా ఉంటుందో తెలుపుతున్నాయి.

"మీ వారసత్వంగానే, కొడుకును ప్రేమించే గుణం అలవడింది వాడికి అందుకు మీరు సంతోషించాలి. ఏరు కిందకు పారుతుంది గానీ, ఎదురు ఎక్కదు కదా! ఇదీ అంతే. మీ పుత్ర ప్రేమ మీ వైపు తిరిగిరాదు. మీ గుణాన్ని పుణికిపుచ్చుకుని, తరువాత తరానికి పాకుతుంది."[3]

కొడుకంటే వారసుడు. వారసుడు ఇంట అడుగు మోపగానే పితృ వాత్సల్యం పొంగిపొరలుతుంది. పుత్రుడే లోకంగా భావించే తండ్రి చిటికెన వేలుతో తన ప్రతి రూపాన్ని నడిపిస్తూ ప్రపంచాన్ని చూపించాలని భావిస్తాడు. తాను కలలుకని సాధించలేనివి తన వారసుడు తీర్చాలని భావిస్తాడు. తన పరువు ప్రతిష్టల్ని నిలిపేది కొడుకేనని అధికంగా తలిచే మధ్యతరగతి మనస్తత్వం తన దృష్టి నంతా కొడుకుపై ప్రేమగా మరల్చుకోవటం ఒక్కోసారి అతిగా ఇంట్లోని వారికీ, బయటివారికీ అనిపించినా మధు వంటివారు దాన్ని గమనించరు. చివరకు మధు తనపై ఇదివరకటి ఆత్మీయత కన్నా పెళ్ళైన తర్వాత తగ్గిందని అతని తండ్రి ధర్మారావే అనుకున్నాడు. తనని ఆసుపత్రికి తీసుకెళ్ళటానికి మధుకి వచ్చిన అడ్డంకి బంటీ విషయంలో లేకపోయిందని కినుక పూనాడు. అతడి భార్య సుందరి గతాన్ని గుర్తు చేస్తూ మీరూ 'కొడుకుకోసం తండ్రి మీది మమతని చంపుకున్న వారే' అని తెలివిగా సమాధాన పరిచింది. మధ్య తరగతి తండ్రి తీరు తనకైనా, తన

కొడుక్కైనా తన మనవడికైనా అలాగే తరాలకు పాకగలదని అతనికి అర్థం అయింది. వారికే తెలియని వారి మనస్తత్వంలో అంతర్లీనంగా భాగమైన తండ్రీ, కొడుకుల అనుబంధమది. నాన్నంటే అంతే ఏ నాన్నకైనా సంతానమే లోకం. వారి భద్రత, భవిత ఇవే నాన్న కలలు. అది తల్లి దండ్రులు బరువు - బాధ్యతలు. భార్యాబిడ్డలు ప్రేమాను రాగాలు అనేలా వ్యక్తం అవుతుంది. అలా బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తిస్తూనే, ప్రేమానురాగాలను అనుభవించే సహజ ప్రకృతి ధర్మాన్ని నిర్వర్తించటం గమనార్హం అంటూ కథాకర్త తెలిపిన విధానం వాస్తవ వాదనగా వ్యక్తమైంది.

పిల్లలమీద పంచప్రాణాలను నిలుపుకునే నాన్నలు ఆ పిల్లలు పెరిగి పెద్దైన తర్వాత తమని అంతే ప్రాణంగా వారు చూసుకోవాలని ఆశిస్తారు. కానీ ఆ పిల్లలు తండ్రులైన తర్వాత వారి పిల్లలే తమ జీవంగా ఎంచుతారు. అది పై వారిని (తన తల్లిదండ్రుల్ని) తక్కువ చేయటం కాదు. భార్యాబిడ్డల్ని బాగా చూసుకుంటూ తమని విస్మరిస్తున్నారనే శంక ధర్మారావుని వేధించినట్లే ఇతరులకూ అనిపిస్తుంది. అందుకే 'ముందొచ్చిన చెవులకన్నా వెనకొచ్చిన కొమ్ములు ముద్దు' అంటూ నానుడి ఉంది. కానీ మధ్యతరగతి నాన్నలు తమ విధిని తాము చేసుకుంటూ వెళ్ళిపోగలరుగానీ అదెలా వ్యక్తమవుతుందో లెక్కించరు. అంతటి తీరిక లేకుండా కుటుంబం అంతటినీ భుజాలపై మోసే వారికి, ఇవన్నీ పట్టవు. నిజానికి వీరికి వీరిని కన్నవారు, వీరి కడుపునందు పుట్టినవారు అనే తేడాలు ఉండవు. కానీ సంతానాన్ని సంపూర్ణంగా తమ చేతుల్లో పెట్టుకుని నడిపించే దృక్పథాలు స్పష్టం. వీటిని కథ వెలుపలికి తీసి చూపించటంలో చాలా సూక్ష్మంగా గమనించిన విధానం దాగింది.

**పాదసూచికలు :**

1) అవ్యక్తరాగం (కథల సంపుటి), పి.వి.ఆర్. శివకుమార్ - పుట 13
2) WWW.64kalalu.com శీర్షిక - నాన్నెందుకో వెనకబడ్డాడు, డిసెంబరు 17, 2024
3) అతిథి(కి)దేవుడు (కథల సంపుటి): పి.వి.ఆర్.శివకుమార్, పుట -63

**ఆధార గ్రంథాలు :**

1) శివకుమార్, పి.వి.ఆర్, -అవ్యక్తరాగం(కథల సంపుటి), కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, విద్యానగర్, హైద్రాబాద్, 2024.
2) శివకుమార్, పి.వి.ఆర్, -అతిథి(కి) దేవుడు(కథా సంపుటి), కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, విద్యానగర్, విజయవాడ, 2021
3) వెంకట సుబ్బయ్య వల్లంపాటి, కథాశిల్పం, విశాలాంధ్ర బుక్ హౌస్, విజయవాడ, 2016.
4) దక్షిణామూర్తి పోరంకి, కథానిక స్వరూప స్వభావాలు, నవోదయ పబ్లికేషన్స్, హైదరాబాద్, 2009

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# కర్నూలు జిల్లా కథలు (2000 – 2020) – ప్రాంతీయ సామాజిక జనజీవన విశ్లేషణ



– కె. వెంకటస్వామి
పరిశోధక విద్యార్థి, తెలుగు
అధ్యయన శాఖ, శ్రీ వేంకటేశ్వర
విశ్వవిద్యాలయం, తిరుపతి.

– డా॥. పి. కుమారి నీరజ
సహాయక ఆచార్యులు
బాలికల డిగ్రీ కళాశాల,
శ్రీకాళహస్తి.



**వ్యాస సంగ్రహం**

కర్నూలు జిల్లా కథా రచయిత (2000-2020) మధ్య కాలంలో రాసిన కథలలో కర్నూలు జిల్లా ప్రాంతీయ జీవన చిత్రణకు విశిష్ట ప్రభావాన్ని ప్రతిబింబింపజేయడం.ఈ కాలంలో వెలువడిన కథలు ఆ ప్రాంత గ్రామీణ, పట్టణ జీవితాన్ని, వర్గ స్వభావాలను, సామాజిక సంక్షోభాలను, రైతు సమస్యలను, ఉత్కంఠతలను, ఆశయాలను అత్యంత సహజంగా, స్థానిక జీవనాన్ని కథలలో ప్రతిష్టింప జేయడం. ఈ కథల్లో కర్నూలు జిల్లాలో ప్రాచుర్యమైన గ్రామీణ వాస్తవి కత స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. వృత్తుల ఆధారిత జీవితం, వ్యవసాయ ఆధారిత కుటుంబాలు, వలసలు, ఆకలి, నీటి సమస్యలు, మారుమూల గ్రామీణ సంక్షోభాలు, గ్రామీణ ప్రజల మధ్య అనుబంధాలు, విభేదాలు వంటి వాటిని శ్లేషణా త్మకంగా చెప్పడం,కులం, వర్గం, ఆర్థిక అసమానతలు, పెద్దాయన పాలనా వ్యవస్థలు, రైతు పోరాటాలు, రాజకీయ హింస వంటివన్నీ కథల్లో స్థానిక బొమ్మలా ప్రతిపత్తి కలిగిస్తుంటాయి. వీటిలో ఇంకా ప్రత్యేక ప్రాధాన్యత కలిగినవి పల్లెలో పండు గలు, కథానాయకుల ధైర్య సాహసాలు, మహిళల స్థానం వంటి అంశాలు ప్రాంతీయ సాహిత్యానికి అద్దం పడతాయి.ఈ రెండు దశాబ్దాల్లో రచయితలు ప్రాంతీయ భాష, మాండలికం, సంస్కృతి, సంక్షేమ కార్యక్రమాల ప్రతి ఫలనతో కథలను సజీవంగా తీర్చిదిద్దారు. కథల్లోని సంభాషణలు, పురాణ, ఆదికావ్య మాదిరిలో కాకుండా, నేటి గ్రామీణ అనుభవాలతో పచ్చచెత్తుగా ఉండే మనిషి గుండె చప్పుడు వినిపించేలా ఉంటాయి. రాయలసీమ లోని భాషా సౌందర్యానికి, సమస్యల పరిశీలనకు, స్థితిగతులకు ఈ కథలు ప్రతిరూపం.

**కీలక పదాలు**

ప్రాంతీయ జీవన చిత్రం, కర్నూలు కథలు, నీటి కొరత, వలసలు, ఆకలి, మహిళా వాస్తవికత, రైతు సమస్యలు, భాషా వివక్ష, సాహిత్య చైతన్యం, పల్లె వాస్తవికత.

**పరిచయం**

కర్నూలు జిల్లా రాయలసీమ హృదయభాగంలో ఉన్న ప్రాంతం. ప్రజల వ్యవసాయ భూములన్నీ వర్షాదారంపై ఆధారపడి, శ్రమాధారంగా జీవించే స్వభావం కల్గిఉండడం, ముఖ్యంగా ఈ ప్రాంతం భౌగోళికంగా

కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య విస్తరించి ఉన్నప్పటికీ, నీటి దోపిడీ, రాజకీయ వివక్షతలు, కరువులు, వలసలు వంటివి ప్రజల దైనందిన అనుభవాలు ప్రతిబింబిస్తాయి. 2000-2020 మధ్య కాలంలో కర్నూలు జిల్లా కథా రచయితల కలం నుండి పుట్టిన కథలు ఈ వాస్తవాలకు సాహిత్య సాక్ష్యాలుగా నిలిపాయి. రచయితలు సామాజిక బాధ్యతతో పల్లె జీవనాన్ని, పరిస్థితులను ప్రజల చైతన్యాన్ని నిర్మించారు. వేదవతినది ప్రాజెక్టు కల నుండి, తుంగభద్ర వరద అనుభవం దాకా, పేదరికం, ఆకలి, నీటి కోసం పోరాటం, సమాజపు రాజకీయ నిర్లిప్తత వంటి అంశాలు ఒక్క సాహిత్య గమ్యంగా మారాయి. కర్నూలు కథలు ప్రాంతీయతను కేవలం వాతావరణ చిత్రణలో కాక, జీవిత నాడిచప్పుడులో కలిపి చూపించాయి. అవి సాహిత్యానికీ సామాజిక బాధ్యతకీ మధ్య కొత్త వంతెనగా నిలిచాయి. మొత్తానికి, కర్నూలు జిల్లా కథలు (2000-2020) ప్రాంతీయ జీవన చిత్రణలో సామాజిక, సాంస్కృతిక, భాషా వైవిధ్యాన్ని, ప్రజల యథార్థాన్ని విశదంగా చూపిస్తూ, తెలుగు చిన్న కథలో ప్రాంతీయ భావోద్వేగాలకు అమూల్య ఆధారంగా నిలిచాయి.

కర్నూలు జిల్లా కథలు(2000-2020) కాలం ప్రాంతీయ జీవన చిత్రణకు మూలవేత్తలుగా నిలిచిన వారిలో కొందరు జి.వెంకటకృష్ణ, కె.ఎన్.ఎస్.రాజు, చెరుకూరి కమలామణి, జి.ఉమామహేశ్వర్, మమత కొడిదెల, హరి కిషన్, మారుతీ పౌరోహితం, సురేశ్ బాబు, కాశీభట్ల వేణుగోపాల్, కె.సుభాషిణి, గౌరెడ్డి హరిచంద్రారెడ్డి, ఇనాయతుల్లా, కోపల్లె విజయప్రసాద్(వియోగి), కె.చంద్రమౌళి వంటి రచయితలు కర్నూలు జిల్లా భౌగోళికతను, నీటి కొరత, వలసలు, ఆకలిని, భాషా వివక్షను సాహిత్య రూపంగా ప్రతిబింబించారు. ఈ కథల్లో కర్నూలు పట్టణం, తుంగభద్ర, వేదవతి, హంద్రీ, శ్రీశైలం, నంద్యాల, ఆదోని, పత్తికొండ, ఆలూరు, దేవనకొండ, ఆత్మకూరు డోన్ ప్రాంతాలు కేవలం స్థలాలు కాకుండా జీవన చిహ్నాలుగా కనిపిస్తా యి.హానీటి సంస్కృతి, వ్యవసాయ పతనం, రాజకీయ నిర్లక్ష్యం, వంటి అంశాలను వీరి కథలలో తరతరాల వేదనలుగా మలచబడ్డాయి.

### 1. ప్రాంతీయ ప్రాజెక్టులపై వివక్షత

వేదవతి, సిద్దేశ్వరం, గుండ్రేవుల వంటి ప్రాజెక్టుల నిర్మాణంలో పాలకులు, ప్రభుత్వం చూపిన వివక్షతకు కథలో వేదవతి ప్రాజెక్టు ఆశయంగా, కర్నూలు జిల్లా పశ్చిమ భాగం ఆలూరు మండల ప్రాంతంలో నీరు ఈ కథలో జీవన పునరు జ్జీవన సూచకంగా కనిపిస్తే, తీరని దుఃఖం మరియు నీళ్లు కథల్లో నంద్యాల ప్రాంతంలో నీటితో మానవ జీవితాలతో ముడిపడి ఉండడంతో రాయలసీమలో కర్నూలు జిల్లాలో ప్రాంతీయంగా ఉండే నీటి సమస్యలు తీర్చడంలో వివక్షత చూపిన ప్రభుత్వం, పాలకుల వలన ఆకలి ఆవేదనలు, ఎండిన చెరువులు, వలసల వేదనలను ఈ కథల్లో ప్రాంతీయ విమర్శతో ప్రతిబింబించాయి. అందుకే ప్రతి కథలో నీరే ప్రాతినిధ్యం వహించి కర్నూలు భవిష్యత్తు రూపకంలా నిలిచింది. వేదవతి, నీళ్లు, తీరని దుఃఖం కథల్లో జి.వెంకటకృష్ణ రాసిన "వేదవతి" కథలో వర్షాధార వ్యవసాయం, ప్రాజెక్టు ఆశలు, నేతల నిర్లక్ష్యం, ప్రజా చైతన్యం అన్నీ సమాంతరంగా నడుస్తాయి. రచయితతో కలిసి సిద్ధలింగప్ప తన బుల్లెట్ పై తీసుకెళ్తూ, వేదవతి ప్రాజెక్టుపై తన సందేహాలను వ్యక్తం చేస్తాడు. "నిజంగా వస్తుందా సార్ ఆ ప్రాజెక్టు. రానిస్తారా దీన్ని పెద్ద పెద్దోళ్లు గమనిస్తుంటారు, మా మారు మూలకు యిస్తే యెంతా యీకుంటే యెంత అని అనుకోరా?"-1 అని ప్రశ్నించ డంతో ఆలూరు ప్రాంత అభివృద్ధిపై జరుగుతున్న వివక్షతను స్పష్టంగా కనబడటం పాటు,నీటి కోసం జరిగే పోరాటంగా ఈ కథకు దార్శనికతను ఇస్తుంది. మమత కొడిదెల రాసిన "నీళ్లు" కథలో పల్లెటూరి మారుతున్న పర్యావరణ వాస్తవికత, ఎండిన చెరువులు, వలసల ప్రభావం ప్రతిబింబితమవుతాయి. మహిళా దృష్టికోణం నుంచి నీటి గాథను అధ్యయనంగా చూపించడం విశిష్టం.డా.కె.చంద్రమౌళి రాసిన "తీరని దుఃఖం"లో కేశవ అనే విద్యార్థి ఆకలి దృశ్యం పేద పిల్లల ఆకలికి నీరు సహజమైన చిహ్నంగా మారుతుంది. రైతు చిన్నాన్న మృతి, ఆకలి-వలస-మరణాల మేళవింపులతో ఈ కథ నీటి సంస్కృతిగా మారింది.ఈ మూడు కథలు నీటికి జీవన మూలమే కాక, సామాజిక అసమానత పంచే సంకేతంగా ప్రతిష్ఠించబడ్డాయి.

**2. ప్రాంతీయ వలస జీవితం**

కర్నూలు జిల్లా దేవనకొండ, ఆలూరు, మద్దికెర, తుగ్గలి మండల పరిధులలో ఉండే గ్రామాల నేపథ్యంగా తీసుకుని, ఈ ప్రాంతాలు వర్షాలు కురవక కరువు రావడంతో ప్రజలలో వలసలు ఆరంభమవుతాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా వాన లేక, భూమి లేక, జీవనం లేక పల్లె ఆకలిని రచయితలు ఇనాయతుల్లా, సురేశ్ బాబులు వలస, సుగ్గి కథలో కర్నూలు జిల్లా రైతు కన్నీరు రూపంలో వ్యక్తమయ్యింది. ఇనాయతుల్లా రచించిన "వలస" కథలో కరిడికొండ గ్రామీణ జీవన వాస్తవాలను ప్రతిబింబిస్తాయి. కథలో ఒక జర్నలిస్టు జన్మభూమి పథకం మీద రిపోర్ట్ చేయడానికి కరిడికొండ గ్రామానికి వెళ్ళితే అక్కడ అతనికి ఎదురయ్యే దృశ్యాలలో వలస కూలీల దృశ్యం కథకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రెడ్డి ఆధిపత్యం, పేదల నిరుపేద జీవితం ఇవన్నీ కలిసి ఒక పెద్ద సామాజిక వాస్తవానికి ప్రతీకలుగా కనిపిస్తే మరోపక్క పెద్ద పెద్ద మూటలతో, పిల్లలతో, బకెట్లతో గుంటూరు వైపు బయలు దేరే వలస కూలీల దృశ్యం, వారి నిరుపేద జీవితం ఎంత నిరాశతో నిండిపోయిందో కనబతుంది. బస్సు టిక్కెట్టుకి డబ్బులు తక్కువ రావడంతో కండెక్టర్కి ఒక మహిళ చెప్పిన "ఇక్కడ పని లేదు, బతకలేం.... గుంటూరుకు వెళ్ళి పని చేస్తాం. యాదోలే సామీ. బతకనీక పోయేతోల్లం. కొంచెం సూసి తీస్కో అంతగా అయితే గుంటూరు పనికి పోయొచ్చి నంక యిస్తాములే"-2 అన్న మాటల వెనుక రాయల సీమలో కర్నూలు జిల్లా పల్లె ప్రజల శతాబ్దాల కాలంగా దాగిఉన్న వేదన కనిపిస్తుంది. మరో రచయిత సురేశ్ బాబు రచించిన "సుగ్గి" కథలో పల్లె సమాజపు ఆర్థిక క్షీణతకు స్పష్టమైన సాక్ష్యం. వానలపైనే ఆధారపడి ఉపాధి లేక గ్రామాలు ఖాళీ అవుతుంటాయి. వరలక్ష్మి అనే విద్యార్థిని చదువుపై ఆసక్తి ఉన్నా, కుటుంబ పరిస్థితుల వల్ల చదువును పక్కన పెట్టి తండ్రితో పాటు సుగ్గికి వెళ్లాల్సివస్తుంది. సుగ్గికి వెళ్లిన దగ్గర వాళ్ళ తల్లి దండ్రులు కలసి రేకుల షెడ్డులో భోజనం చేస్తూ గ్రామా లకి దూరమై అందరికీ అన్నం పెట్టే రైతన్న తాను పట్టెడన్నం కోసం యీ విధంగా కూలీగా మారి సుగ్గికి రావడాన్నీ గుర్తుకు తెచ్చుకుంటూ"రైతు భూమికి యజమాని అన్నమాటే గాని జీవితానికి భరోసా ఏదీ? పిల్లలకు కార్పొరేట్ చదువులు కలలోనైనా సాధ్యమా? వరకట్నాల విజృంభణలో పెళ్ళిళ్ళు...సాధ్యమా? రైతులతో పోల్చుకుంటే కూలీల బ్రతుకులే మేలని"-3 మాటల్లో స్వయంగా రైతుల పొలాల్లో కూలీలుగా వెళ్ళలేరు. అలాగని పస్తులు వుండలేరు. ఉన్న ఊళ్ళో పరువు పరువు అంటూ ఆకలి కేకలతో జీవించలేరు. అదీ గాక వానలు లేని, రాని ఈ కాలంలో వర్షాధారమయిన తమ వూళ్ళల్లో రోజు పని దొరకడం సాధ్యమయ్యే పనికాదని సుగ్గి కథలో ప్రాంతీయ పరిస్థితులను బయటి ప్రపంచానికి తెలియ జేశారు.

**3. ప్రాంతీయ రాజకీయ ధోరణిలు**

సమైక్యాంధ్ర ఉద్యమాన్ని కర్నూలు దృష్టితో విశ్లేషించి, మనది ఆకలి గొడవ, వాళ్ళది ఆస్తుల గొడవ అన్న వాక్యంతో రాయలసీమ సమస్యకు తాత్పర్యాన్నిచూపేలా ఒక రచయిత రచిస్తే, సమ్మె ముసుగులో రాజకీయ లబ్దులు వ్యక్తమయ్యేలా గ్రామ రాజకీయాలతో ముడిపెట్టి వృత్తి విలువలు రాజకీయాలకు బలి కావడాన్ని మరొక రచయిత ప్రాంతీయ ధోరణిలో చిత్రించారు.కర్నూలు జిల్లా ప్రధానంగా వలసలు, కరువుల జిల్లా, వర్షాధార వ్యవ సాయంపై ఆధార పడిన ఆవేదనల జిల్లాకు సమైక్యాంధ్ర ఉద్యమం లక్ష్యం నిజంగా రైతుకు, పల్లెకు లాభం చేకూరుస్తుందా? లేదా హైదరాబా దును కాపాడటమేనా? అని ఆలోచిస్తే, కేవలం కలలో కాకుండా, నిజ జీవితంలో కర్నూలు జిల్లా కోసం, రైతు కోసం, వలస కూలీల కోసం, ఉపాధి, నీటి హక్కు కోసం ఎదిగిన కొత్త ఆలోచనకు సంకేతంగా చైతన్యప్రకాష్ అనే యువకుడు "సమైక్యాంధ్ర ఉద్యమం లో మన రాయలసీమవాళ్ళ భయాలు వేరు. కోస్తావాళ్ళ భయాలు వేరు. వాళ్ళది ఆస్తుల గొడవ. మనది ఆకలి గొడవ. అసలు మన రాయలసీమకు అన్యాయం చేస్తున్నదెవరు? మనం చేయాల్సిన పోరాటం ఎవరి మీద అనేదే నా ప్రశ్నలో"-4 అంటూ సమైక్యాంధ్ర ఉద్యమం ముసుగులో మన ప్రాంతాన్ని మన రాజకీయనాయకులు ఎలా మోసంచేస్తున్నారో అని చెప్పడంతో ఇది కర్నూలు

జిల్లా రైతులకు జీవం ఇచ్చే సత్యంగా మన ప్రాంత సమస్యలే అసలు సమస్య అని రచయిత హరికిషన్ "కొత్తకల" కథలో కర్నూలు జిల్లా కోసం, రైతు కోసం, వలస కూలీల కోసం, ఉపాధి, నీటి హక్కు కోసం ఎదిగిన కొత్తకల ఆలోచనకు సంకేతంగా రచయిత చిత్రించాడు. మరో రచయిత్రి చెరుకూరి కమలా మణి రాసిన "సమ్మె" కథ గ్రామ రాజకీయాల ప్రతీక. సమ్మె ముసుగులో సమాజం వృత్తి విలువలు రాజకీయాలకు బలి కావడాన్ని వ్యక్తం చేసింది. పల్లె రాజకీయ ప్రత్యర్థులు మానవ ప్రాణాలకంటే అధికారాన్ని పెద్దదిగా తీసుకోవడం ద్వారా రచయిత్రి రాజకీయ అవినీతిని మండింప చేశారు. గోపాల్రెడ్డి అనే రాజకీయ నాయకుడు సమ్మె పేరుతో రాజకీయ పలుకు బడిని అడ్డుపెట్టుకొని ఒక నిండు ప్రాణాన్ని బలిగొనుటను రచయిత్రి గ్రామీణ రాజకీయ నాయకుడి స్వభావాన్ని వర్ణిస్తూ "గోపాలరెడ్డికి ఉద్యోగం లేదు. భూస్వామి, సమ్మె చెయ్యడానికి అసలు కారణమే లేదు! సమ్మెవల్ల అతనికి లాభం లేదు, నష్టమూ లేదు! అయినా ఉద్యమానికి తిరుగులేని నాయకుడయ్యాడు".-5 దీనితో అధికారమనే నెపంతో, తమ ఆదిపత్యం చెలాయించాలనే సంకల్పంతో పేదవారి జీవితాలతో ఆడుకోవడం, వారి జీవితాలను అణిచివేయడమే వీరి రాజకీయ ఎజెండాగా మార్చుకొని పేద, మద్య తరగతి ప్రజానికంపై వివక్షత చూపిస్తూ రాజకీయ పంతాలకు పునాదులు వేశారనే వాస్తవాన్ని రచయిత్రి చెరుకూరి కమలామణి "సమ్మె" కథలో పేదదనిక వర్గాల మనుషులలో వ్యత్యాసాన్ని ప్రాంతీయ స్పృహతో వ్యక్తపరిచారు.

**4. ప్రాంతీయ ప్రకృతి విపత్తులు**

తుంగభద్ర నదికి 2009లో వచ్చిన వరద సృష్టించిన బీభత్సానికి కర్నూలు జిల్లా ప్రాంతంలో నాశనమైన కుటుంబాల బాధ కనబడుతుంది. వరదల రూపంలోఈ ప్రాంతానికి ప్రకృతి విలయతాండవం, పాలకుల నిర్లక్ష్యం, ఆస్తుల విలువల క్షీణతలు ఉగ్రతుంగభద్ర, పుస్తకాల మనిషి కథల్లో ప్రతిబింబితమయ్యాయి. ఈ రెండు కథలు ప్రకృతి వనరులతో మానవ బంధాన్ని ప్రతిబింబిస్తాయి. ఉగ్ర తుంగభద్ర కథలో వరద మానవ విలువలపై దాడి చేస్తే, పుస్తకాల మనిషి కథలో వరద పతన సంస్కృతిని మింగేస్తుంది. రెండు కథలు ప్రకృతి శక్తి ఎదుట మానవ బలహీనతను చిత్రిస్తాయి. కె.ఎన్.ఎస్.రాజు రాసిన "ఉగ్రతుంగభద్ర" కథ 2009 వరద కర్నూలు పట్టణం మరియు పరిసర గ్రామాలను పూర్తిగా ముంచేసింది. ప్రజలు తీవ్రంగా నష్టపోయి,అసహాయ స్థితిలో కర్నూలు ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులను కళ్ళెదుట ప్రతిబింబింపజేసాడు. కథలో కథానాయకుడు రామయ్య పొలానికి తెచ్చిన ఎరువుల బస్తాలు, పంట పండగా దాచుకున్న ధాన్యం, కూతురి పెళ్లికోసం దాచిన నగదు, ఆభరణాలను కాపాడాలని ప్రయత్నిస్తూ ప్రమాదంలో చిక్కుకుంటారు. చివరకు పెళ్లికోసం దాచిన నగదు, ఆభరణాలతో, ప్రాణాలను రక్షించుకునేందుకు ప్రయత్నించినా చివరికి జాలర్లకు ఆభరణాలు,డబ్బు చెల్లించి, వట్టి చేతులతో కుటుంబంతో కలిసి కట్టుబట్టలతో బయటపడటంతో కూతురి పెళ్ళి ఆగి పోవడంతో దీనిని ఒక ప్రాంత ప్రజల సమస్యగా రచయితా వ్యక్తపరిచారు.వరదలే తెలియని కర్నూలు పరిసర ప్రాంత ప్రజలకు ఉగ్రతుంగభద్ర వరద వంటిది మళ్ళీ భవిష్యత్ కాలాలల్లో ప్రజలకు ఎదురైతే ఒక గుణపాఠం గాను తీసుకొని ప్రభుత్వాలు, అధికారులు, రాజకీయ పాలకుల ధోరణులను తీరును ప్రాంతీయస్పృహతో చిత్రించాడు. మరొక రచయిత వియోగి రాసిన"పుస్తకాల మనిషి" కథలో తుంగభద్ర వరదలో పుస్తకాలు అనే సంపద నాశనమైన తీరును చిత్రించారు. వరదలో ఆదిరాజు అనే పుస్తకపాఠకుడు తన నేస్తాలైన పుస్తకాలు నాశనమైపోయి బాధపడుతుంటే కుమార్తె వచ్చి ప్రభుత్వ సాయంగా కొద్దిపాటి డబ్బు వస్తుందంటే ఆ మాటకు"ఆ! కోట్లు,లక్షలు విలువైనవి పోగొట్టుకుని, మూడు వేలు నాలుగువేలు తీసుకుని ఏం చేసుకోవాలి తల్లీ! వాళ్లు ఎంతిస్తే నా నేస్తాలు నాకు తిరిగి వస్తాయి! ఎన్ని లక్షలిచ్చినా ఈ పుస్తకాలు యింకెక్కడైనా దొరుకుతాయా?"-6 అని కన్నీళ్ళు పెట్టుకుంటూ ఆదిరాజు చెప్పడం కూడా వరదల రూపంలో జ్ఞాన సంపదకు వచ్చిన ప్రాంతీయ సమస్యగా రచయిత వ్యక్తపరిచారు.

**5. ప్రాంతీయ సంస్కృతిక జీవనంపై వివక్షత**

కర్నూలు ప్రాంతపు సాంస్కృతిక శైలిపై చూపిన

వివక్షతను తెలియజేస్తూ, ఒక ప్రాంతపు ప్రజల మనసులకు కలిగిన గాయాలను, వారు అనుభవించే అవమానాలను గొంతెత్తి ప్రశ్నించే కథ. ప్రాంతీయ భాషా, ఆహార సంప్రదాయం, సామాజిక అసమానతలపై ఇతర ప్రాంతాల వారు చిన్నచూపు చూపినందుకు రచయిత మనస్సులో బలంగా దిగిబడ్డ గాయాలుగా పాఠకులకు తెలియపరిచారు. రచయిత్రి కె. సుభాషిణి రచించిన 'గాయాలు' కథలో సంస్కృతిగాయాలుగా చూపబడ్డాయి. కోస్తా ఆధిపత్యం ముందు కర్నూలు యాస, ఆహారంను తక్కువని భావించి యెగతాళి చేయడంను కోస్తా ప్రాంతానికి చెందిన నరేష్ అనే ప్రభుత్వ ఉద్యోగి కర్నూలు జిల్లాలోని ఉద్యోగం చేస్తూ ఇక్కడి జీవనాన్ని వెక్కిరించటం మొదలుపెడతాడు. కథానాయిక నరేష్ ను సూటిగా ప్రశ్నిస్తూ మీకు జొన్నరొట్టెలు చేసుకోవటం రాదా..? అన్నదానికి బదులుగా"జొన్న రొట్టెలు చేసుకోవటం రావాలంటారా మేడమ్ గారు...! వాటిని ఎవరు చేసుకుంటారండి బాబు. మా వైపు వాటి ముఖం కూడా చూడరు...మహా అయితే జొన్నల్ని గేదెలకు పెడతారు అంతే..." అంటూ అనటం, "ఇక్కడ తిండి ఏం తిండి అండి బాబూ? ఏ వూరెళ్లినా అదేంటి..ఉగ్గాని, బజ్జి తప్ప వేరే టిఫిన్ మాటే వుండదండి. నోట్లో పెట్టుకుంటే చాలు నాలుక భగ్గుమంటుంది. ఇక పప్పు సంగతి ఏం చెప్పమంటారండి? అందులో పచ్చిమిర్చి తప్ప యింకేమీ కనిపించ దండి. దాన్నే లొట్టలు వేసుకుంటూ తింటారండి ఇక్కడ జనాలు. ఏం మనుషులో ఏమో! ఎలా తినగలుగుతున్నారో ఏమో? ఇక్కడ మనుషులకు యివి తప్ప వేరే టిఫిన్స్, పులుసు, కూరలు వండుకోవడం రావాండి మేడంగారు"-7 అని చెప్తూ తన ప్రాంతం పై గర్వాన్ని చాటటం, ఇక్కడ రైళ్లు లేవని నిందించడం ఇవన్నీ ప్రాంతీయ అసమానతలపై ఆధిపత్య దృక్పథాన్ని చూపిస్తాయి. మరొక రచయిత కర్నూలు జిల్లాలో కోస్తా రైతుల ఆధిపత్యం, నీటి కోసం జరుగుతున్న పోరాటం వంటి అంశాలను రచయిత డా.ఎం.హరికిషన్ రచించిన 'జై తెలంగాణా' కథలో అల్లివేస్తూ, పల్లె జీవన మార్పులను లోతుగా తర్కించాడు. వీరేశం అనే పాత్రతో తన మిత్రుడు ఉరుకుందప్పను కలిసి బైరాపురం వెళ్తాడు. మార్గంలో వీరిద్దరి మధ్య సంభాషణలలో పంటల పైర్లు, మారిన గ్రామ దృశ్యం వీరేశాన్ని ఆశ్చర్యానికి గురి చేస్తాయి. "ఇవన్నీ భూములు ఎవరివి?" అన్న ప్రశ్నకు ఉరుకుందప్ప "మా ఊరోళ్ళవే కాని...గుంటూరోళ్ళు గుత్తకు చేస్తున్నారు" అని చెప్పడంతో ఇతర ప్రాంతాల వారి ఆధిపత్యం స్థానికంగా ఎంతలా జొచ్చుకొని పోయిందనే విషయాన్ని రచయిత ఉరుకుందప్ప పాత్రతో చెప్పించాడు. అంతే కాకుండా ఇక్కడి స్థానికులను దొంగలుగా మార్చి కె.సి.కెనాలు కింది ప్రాంతంలో ఉండే రైతులకు నీళ్లు లేకుండా దోచుకునెలా చేశారని, అందుకే కింద ప్రాంతాల ప్రజలకు "లాభం లేదు. ఇలాగే మన్నుతిన్న పాముల్లెక్క చూస్తా వుంటే మన నోటి నిండా మన్నే. రోజురోజుకీ కాలువెంబడి కాలనీల మీద కాలనీలు పెరిగిపోతున్నాయి. ఏదో వూరుగాని వూరు. తిండి లేక వచ్చినారనుకున్నాం గానీ, మన నోటికాడి గింజలు గూడా లాగేస్తా రనుకోలేదు. మనమం తా కలసి కట్టుగా తిరగబడకపోతే..."-8 అనే వాదం వచ్చిందనే విషయాన్ని రచయిత అంతరంగికంగా విశ్లేషించి భవిష్యత్లో జై తెలంగాణాలా జై రాయలసీమ అనే పరిస్థితులకు అద్దంపడుతుందనే వాస్తవికతకు నిదర్శనగా రచయిత ప్రాంతీయ స్పృహతో సమస్యను తెలియజేశాడు.

### 6. గ్రామీణ సామాజిక చైతన్యం

కర్నూలుకు 2009 వచ్చిన వరదల సమయంలో పౌర చైతన్యంను సూర్యప్రకాశ్ పాత్ర ద్వారా ప్రజాస్వామ్య నాయకత్వానికి నూతన ప్రతీకగా కనబడుతుంది. ప్రభుత్వం సహాయక చర్యల లోపాలు, ప్రాంతీయంగా ఉండే రాజకీయ నాయకత్వం వంటివి చూపే వివక్షతలను, సమకాలీన సామాజిక సమస్యలను ప్రతిబింబించేలా జి. ఉమామహేశ్వర్ "మన అవసరం" కథలో ఒక సాధారణ ఉపాధ్యాయుడు,విపత్తు సమయంలో ప్రజలకు వెలుగునిచ్చే దీపంలా మారడం తో అతని వ్యక్తిత్వంలో సమాజం కోరుకున్న నిజమైన నాయకత్వ లక్షణాలు ప్రతిఫలించేలా రచయిత చిత్రించాడు.శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో పీహెచ్.డి. చేసి తన ప్రాంతం అభివృద్ధి కోసం కృషి చేసిన సూర్యప్రకాశ్ కర్నూలుకు వచ్చిన

వరదలపై సమగ్ర అధ్యయనం చేశాడు. నదులు, వాగులు, చెరువులు, ఆనకట్టల వివరాలను సేకరించి,ఎస్టీ బిసీ కళాశాల గ్రౌండ్లో ఒక బహిరంగ సభ ఏర్పాటుచేసి ఆ సభకు వచ్చిన జనాన్ని తమకు జరిగిన అన్యాయాన్ని మరిచిపోవద్దని కోరాడు. ఇప్పటికయినా ప్రభుత్వం మేల్కొని ఈ ఘోరం ఎందుకు జరిగిందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశాడు. ''కర్నూల్లో మళ్లీ ఇలాంటి ప్రకృతి ఉపద్రవం సంభవించకుండా ఉండాలంటే ఏమి నివారణ చర్యలు తీసుకోవాలో ప్రజలం దరు తమ తమ అభిప్రాయాలను సూచనలను తెలియపరచాలని కోరాడు. ఉన్న పళంగా నది ఒడ్డున ఉన్న జనమంతా వేరే ప్రాంతాలకు తరలి వెళ్లడం కుదరదు కనుక, భవనాలలో ఎమర్జెన్సీ ఎగ్జిట్లు ఉన్నట్లే... ఓల్డ్ టౌన్ నుండి హైవేకు తుంగభద్ర మీదుగా ఫ్లయ్యోవర్ బ్రిడ్జి కట్టాలని''-9 సూచిస్తూ, జలాశయాల నీరు విడుదలపై పారదర్శక సమాచారం ఇవ్వడం, చెరువులపై కబేళాలను అరికట్టడం, ఆనకట్టల నిర్వహణ పటిష్టంగా చూడటం లాంటి ప్రతిపాదనలు చేశాడు. ఇవన్నీ అతని దూరదృష్టికి నిదర్శనం. సభలు, ప్రదర్శనలు, ధర్నాల ద్వారా అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి కర్నూలును మరోసారి ఆపదలోకి నెట్టకుండా నిరోధించడానికి చైతన్య పరచి వ్యక్తి. ఇక్కడి ప్రాంతీయ జన జీవనానికి ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓట్లు వేయడం కాదని, సమస్యలపై నిరంతరం కదిలే చైతన్యం కావాలని సూర్య ప్రకాశ్ పాత్ర ద్వారా రచయిత ప్రాంతీయ సమస్యలను చూపించాడు.

### 7. ప్రాంతీయ సంస్కృతి– ఆచారాలు

దసరా అంటేనే తెలుగువారి సంస్కృతి, సంపుదాయాలకు నిదర్శనం. కానీ కర్నూలు జిల్లా హొళగుంద మండలం దేవరగట్టు ప్రాంతంలో జరిగే 'బన్ని ఉత్సవం' సాధారణ సంస్కృతి దృశ్యానికి భిన్నమైనది. ఈ ప్రాంతీయ సంస్కృతి ఉత్సాహంతో పాటు భిన్నమైన సంప్రదాయాన్ని కలిగి ఉన్న అంత్యంత వైవిధ్యమైన పండుగాను, కర్రల సమరంగా ప్రఖ్యాతిగాంచిన ఈ ఉత్సవాన్ని రచయిత జి.వెంకటకృష్ణ 'దేవరగట్టు' కథలో ప్రాంతీయ సంస్కృతికి, సంప్రదాయానికి చిహ్నాంగా చిత్రించాడు. దేవరగట్టు సంస్కృతికి పురాణ ఇతిహాసంతో సంబంధం ఉండటం వలన మణిమల్లాసురులు అనే రాక్షసులు ప్రజలను హింసించడంతో స్వయాన ఆ పరమేశ్వరుడే మాళ మల్లేశ్వరుని అవతారం ధరించి, రాక్షసులను సంహరించారని, యుద్ధానికి గుర్తుగా ప్రతి ఏటా రక్త తర్పణం చేస్తూ, శివుడిని ఆరాధిస్తూ ఈ బన్ని ఉత్సవాన్ని జరుపు కోవడం ఆనవా యితీగా వస్తుంది. బన్ని ఉత్సవం రాత్రి పన్నెండు గంటలకు ప్రారంభమవుతుంది.మాళమల్లేశ్వరుల విగ్రహ మూర్తులను తీసు కొస్తూ అక్కడికి చేరుకున్న కొన్నివేల మంది భక్తులకు తాము వస్తున్నాము దారి వదలండి అనే సంకేతానికి 'డుర్ర్... డుర్ర్... డుర్ర్ గోపరాక్, డుర్ర్...డుర్ర్ గోపరాక్ అంటూ వేలాది భక్తులు ఇనుప రింగులు తొడిగిన కర్రతో, నెగడలతో, హరహర మహాదేవ్ అంటూ మారు మోగేలా రావడం"తో ఆ శబ్దాలే భక్తులను రక్తసిక్త సమరానికి ప్రేరేపిస్తాయి. ఈ ప్రధాన ఘట్టంలో విగ్రహాలను దక్కించుకోవాలని, మాళ మల్లేశ్వరస్వామి తమకు దక్కితే మంచి జరుగుతుందని, అరికెర, సుళవాయి, కురుకుంద, హొళగుంద, చిన్నహ్యాట, పెద్దహ్యాట, ఎలార్తి, గ్రామాలు పోటీ పడతాయి. విగ్రహ మూర్తులను ఎవరికీ దక్కకుండా కొత్తకోట, నెరణికి, తాండ గ్రామాలు భాధ్యత వహిస్తారు. ఈ ఉత్సవంలో మాళ మల్లేశ్వరుని అంశగా పిలువబడే గొరవయ్యల నృత్యం భక్తి పారవశ్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది. దేవరగట్టు ఆలయ ప్రధాన పూజారి హరహర మహాదేవ మాళ మల్లేశ్వరా అని దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తూ "రక్తాన్ని రాక్షసగుండ్లకు అర్పిస్తాడు, సింహాసన కట్టకున్న యినుప గొలుసును ఫట్ మని తెంచి నాట్యం చేస్తాడు."-10ఈ సంప్రదాయాన్ని చూస్తున్న భక్తులందరూ 'ఓం' అంటూ హొరెత్తి అరవటంతో పూజారి భవిష్య వాణి చెప్పి భక్తులను ఆశీర్వాదిస్తాడు. ఆధునిక యుగంలోనూ, శాస్త్రీయ విజ్ఞానం ఎంత పెరిగినా ప్రజలు తమ సంప్రదాయాన్ని విడవకుండా ఈ బన్ని ఉత్సవం జరుపుకుంటారని, రచయిత జి. వెంకటకృష్ణ 'దేవరగట్టు' కథను ప్రాంతీయ సంస్కృతికి గొప్ప గుర్తింపుగా చిత్రించాడు. మరొక రచయిత గొరెడ్డి హరిశ్చంద్రారెడ్డి "వృద్ధ జంబూకం" కథ కర్నూలు ప్రాంతపు పాత సంప్రదాయా

లను, దినవారాలు, వడి బియ్యం, బంగారు గాజుల వంటి ఆచారాలను ప్రతిబింబించింది. రాయలసీమ కుటుంబాల్లో ఆచారాలు, ఆర్థిక స్వార్థం మానవ సంబంధా లపై ఆధిపత్యం చూపడాన్ని ఈ కథ జనజీవన దృక్పథంతో అర్థం చేస్తుంది. నాగేశ్వర్ రెడ్డి అక్క భర్త మరణించిన తరువాత ఆమెకు పుట్టింటి నుండి సాంప్రదాయ బద్ధంగా పాటించాల్సిన కొన్ని నియమాలు పాటించకపోవడం అనేది కథలో కనిపిస్తుంది. అందులో ముఖ్యంగా ఇక్కడి సంస్కృతిలో పుట్టినింటి నుండి వడి బియ్యం తేవాల్సిన ఆచారం ఆడబిడ్డకు అవలంబించే ఒక విశిష్టమైన సమాజ పరమైన బాధ్యత, కానీ ఇలాంటి పద్ధతుల నుండి తప్పించుకొవడానికి ప్రయత్నం చేసే పాత్రగా నాగేశ్వర్ రెడ్డిది.''పుట్టి నింటి నుండి ఒడిబియ్యం తేవాల. ఇతని కోసం ఎదురు చూసి చూసి వీళ్లే బట్టలు తెప్పించి వడి బియ్యం ఆచారాన్ని పూర్తిచేసి శవాన్ని దానం చేశారు.''-11 అలాగే దినవారాలు అనే పద్ధతి ప్రకారం బావ మరణించిన తరువాత జరిగే ఆచారంలో బంగారు గాజులు పుట్టింటి వారు పెట్టడం సంప్రదాయం. సాంస్కృతికంగా ఆడ బిడ్డకు ఇచ్చే పుట్టింటి ప్రేమ, గౌరవానికి ప్రతీక. వియ్యపు ఇంట్లో వడి బియ్యం తేవడం, వియ్యపు ఇంట్లో పడుకో కుండా దేవాలయంలో పడుకోవడం కూడా ఒక సంప్ర దాయం. దినవారాలు, గాజులు పెట్టడం ఇలాంటి వన్ని ఇవన్నీ రాయలసీమ కర్నూలు జిల్లా గ్రామ జీవితంలోని సాంస్కృతిక పద్ధతులు.పుట్టినింటి నుండి వడి బియ్యం తేవడం, వియ్యపు ఇంట్లో నిద్రపోకూడదు, దినవారాలు జరపడం, అక్కకు గాజులు ఇవ్వడం ఇవన్నీ ఈ ప్రాంతంలో ఎంత ముఖ్యమో ప్రాంతీయతకు అద్దం పడుతుంది. కాని నాగేశ్వర్ రెడ్డి ఆ సంప్రదాయాలనే తన మోసానికి మార్గంగా మార్చు కుంటాడు. అతను అక్క కోసం బంగారు గాజులు తెచ్చానని చెప్పి, నిజానికి రోల్డ్ గోల్డ్ గాజులు ఇచ్చి తన స్వార్థాన్ని కాపాడుకుంటాడు.

**8. వ్యవసాయం-రైతు సమస్యలు**

గ్రామానికి జీవనాధారమైన కాల్వ కాలక్రమంలో ఎండి పోయి పల్లెజీవితం ఎలాంటి నాశనానికి గురైందో తెలప డమే కాకుండా పల్లె జీవితంలో, రైతుల ఆవేదన, వలసలు, ప్రకృతి సమస్యలు ఆవిష్కృతం కావడం వల్ల చిన్ననాటి స్మృతులలో రచయిత మారుతీ పౌరోహితం "కాల్వ" కథను ప్రాంతీయ స్పృహగా చిత్రించాడు. గువ్వల దొడ్డి గ్రామానికి చేరుకున్న అనుమేసప్ప తన చిన్ననాటి స్నేహితుడు అంజినయ్యను కలిసి ''ఏమే కాల్వ యాడాదికి యాడాదికి ఇట్లా అయితాండాది. ఏమి ఇట్లా సేసిడిసేర్య'' అని అడిగేసరికి అంజినయ్య మాటల్లో "ఎవురు సేసేర్య? మాము సేసేమ్నా? ఎవుడన్నా నోటికాడి కూడిని సెడుపుకుంటారా? పైన్నుండి నీళ్ళే రాకపోతే మామేం సేయాల? కర్నాటకం లోన పైన వున్న నా కొడుకులు గుత్తకి సేన్లు తీసుకోని పైకాల్వకి గాలి పైపులు ఎసికాసి నీళ్ళు దొంగులు కుంటుంటే యాడ వస్తాయి నీళ్ళు కిందికి?''అనుకొంటా తలకి సుట్టుకున్న టవాలు తీసి ఇదిరిచ్చుకుంటా''ఇంగ కాల్వకి రిపేర్లుల్యా గిపేర్లు ల్యా.యానా కొడుకన్నా పట్టిచ్చుకునేడనా? కాల్వ ఎండి పోయినంక బోర్లు కుడా ఎండిపాయ. ఊరంతా నాశనం అయ్యి డిస్య. ఏమో ల్యాప్పా మా దరిద్రం ఇట్లుండాది''- 12 అని చెప్పడంతో రచయిత ప్రాంతీయంగా జరిగిన అన్యాయాన్ని స్పష్టంగా చూపించా రు. కాల్వకు నీరు రాకుండా వట్టి పోవడానికి కారణం కోస్తా ప్రాంతం వారు ఇక్కడికి వచ్చి కాల్వకు ఎగువ ప్రాంతం నుండి వచ్చే నీటిని దొంగిలించడంతో ఇక్కడ కూడా నీటి విషయంలో ప్రాంతీయ వివక్షతను ఎదురు కోవాల్సి వచ్చిందని రచయిత కృష్ణ, తుంగభద్ర నీటి పంపిణీలో జరిగిన అన్యాయమే కాల్వల నీటి ప్రవాహంలో కూడా ఎదురైందని రచయిత స్థానిక సమస్యలను పాఠకుల ముందుంచాడు. మరొక రచయిత డా.ఎం.హరికృష్ణ రచించిన "పచ్చికరువు" కథలో కర్నూలు జిల్లా ప్రాంతీయ నేపథ్యంగా కనిపించే, నందికొట్కూరు, శ్రీశైలం, ఆదోని, నంద్యాల వంటి ప్రదేశాలను రచయిత ప్రత్యక్షంగా ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతీయ వ్యవసాయ ఆధారిత జీవన విధానాన్ని అను సరించి కథను తీర్చిదిద్దాడు. పొగాకు పంటలపై ఆధార పడిన రైతుల ఆశలు తొలకరి వాన వచ్చినప్పుడు ఆ రైతు గుండెల్లో కలలూ, ఆశలు పూస్తాయి, తొలకరి వానలతో రైతులు ఆనందపడినప్పటికీ, తదుపరి వాన

లేక కరువు తలెత్తడం, మళ్లీ దట్టమైన వర్షాలు కురవడం వల్ల పంటలు నాశనమవడంతో ఇది స్థానిక రైతుల అస్తవ్యస్తమైన జీవన పరిస్థితులకు అద్దం పడుతుంది. చంద్రయ్య తన పదెకరాల భూమితో పాటు మరో పదెకరాలు గుత్తకుగా తీసుకొని పొగాకు నారను పెంచడం, ఇంతలో వర్షం రాక పోవడంతో అప్పు తెచ్చి డ్రమ్ములతో నీటిని పోయించడం, పొగాకు పంటను బతికించు కున్నాడు. ఇది ఇక్కడి రైతుల భూమిపై నమ్మకాన్ని ప్రతి బింబించేలా చేసినా...కాని రైతులు అప్పుల పాలవడం, వడ్డీ భారంతో అల్లాడడం, వర్షపు తలంపుల్లోనే వ్యవ సాయం చేయడం అనేది సంక్లిష్ట పరిస్థితులు స్పష్టంగా వ్యక్తమవుతున్నాయి.చంద్రయ్య ఆత్మవిశ్వాసం మొదట విజయం అందిస్తుంది. పంటలకు ఆకులు, మొక్కలు పచ్చగా పూస్తాయి. అప్పుడు చంద్రయ్యకు పిల్ల పెళ్లి చేసే ఆశలూ, కుటుంబ భవిష్యత్తుపై కలలు మొదలవుతాయి. గ్రామంలో అందరి కన్నా ముందే పంట చేతికి వచ్చే స్థితిలో ఉండటంతో తోటి రైతులు మెచ్చుకున్నారు, కానీ చంద్రయ్య మాత్రం ఒకింత మనసులో భయంతో "ఏం చెప్పమంటావ్ నాయుడూ...కరువులో కవలపిల్లలు పుట్నట్లు పంటేమో పోతా ఉంది వడ్డేమో పెరిగిపోతా ఉంది. ధైర్నం చేయడమేమో చేస్తి గానీ ఇప్పుడు ఎందుకు చేస్తినా అని విచారిస్తున్నా. ఐనా ఈ బైలు పొలాన్ని నమ్ముకోవడమూ... గుడ్డోన్ని దారి చూపి య్యమనడమూ రెండూ ఒకటే. అటు పోయినేడు తెగించి సొసైటీ లోను తెచ్చి బోరింగేపిస్తే ఏమైందో తెల్సుగదా. పిల్లోడుచ్చ పోసినట్లు నీళ్ళు పన్నాయి. అది గూడా నాలుగు నెల్లే"-13 గతాన్ని గుర్తుకి తెచ్చుకొని జీరబోయిన గొంతుతో దిగాలుగా జవాబిచ్చాడు. అయితే అనుకోకుండా ప్రకృతి మరోసారి తన శక్తిని చూపిస్తుంది. వరుసగా అధిక వర్షాలు కురుస్తాయి. చెరువులు పొంగి పొలాలను ముంచెత్తు తాయి. తన పొలమంతా నీటిలో మునిగి మొత్తం నష్టపోతాడు. వర్షం కోసం దేవుళ్లకు మొక్కులు పెట్టిన రైతులు, చివరికి వర్షం ఆగాలని కూడా పూజలు చేయడం వంటి అంశాలు కేవలం ఈ ప్రాంతంలో మాత్రమే కని పిస్తుందని చంద్రయ్య జీవితంలోని ఒక విపత్కర పరిస్థితిని రచయిత చిత్రించాడు.

## 9. సామాజిక వివక్షత–మహిళ

కర్నూలు జిల్లా గ్రామీణ రాజకీయాలలో మహిళా స్థానాన్ని, మరియు మహిళా ప్రాతినిధ్యం వెనక దాగిన కఠిన నిజాలను స్పష్టంగా ఆవిష్కరిస్తుంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం వహిస్తున్నా అది కాగితంపై మాత్రమే ఉండి పోతుంది తప్పా ఆ అధికారానికి వాస్తవిక ఆధిపత్యం మాత్రం పురుషుడిదేనని రచయిత డా.ఎం.హరికిషన్ రాసిన "పొద్దు పోని పంచాయితీ" కథలో గ్రామీణ రాజకీయ నిర్మాణంలో ఆడదానికి దక్కే గౌరవం, నిజమైన అధికారం మధ్య ఉన్న విరుద్ధతను సాక్ష్యంగా చూపే కోణంలో చిత్రించాడు.కథలో ప్రధాన పాత్ర రాజమ్మ, ఒక పల్లె ఆడపిల్ల. రాజకీయ రిజర్వేషన్ల కారణంగా ఆమె సర్పంచ్ పదవిని గెలుపొందుతుంది, కానీ నిజమైన అధికారం, రాజమ్మ భర్త చంద్రయ్యదే అసలు అధికారం. ఆమెను బయటకు తిప్పి, సమావేశా లలో మాట్లాడకుండా, తన సొంత లెక్కలకే ఉప యోగిస్తాడు. భర్తకు తెలియకుండా ఒకానొక సందర్భంలో మరుగుదొడ్ల మంజూరుకు రాజమ్మ సంతకం పెట్టి నప్పుడు ఇంటి నుండి బయటికి గుంజి వీధిలో జనాలు చూస్తుండగానే నానా రకాలుగా దుర్భాషలాడు తాడు. రాజమ్మ పదవీకాలం అయిపో యేంత వరకు ఒక్క రోజు కూడా గడిపిన ఐదు సంవత్సరాల్లో ఒక రోజు కూడా తన చేతిలో నిజమైన సర్పంచ్ అధికారం లేదని అర్థమవు తుంది. భర్తను ఎమ్మెల్యే అందరి ముందు తిడితే వచ్చిన చిన్న సంతృప్తి మాత్రమే ఆమెకు నిజమైన గెలుపు లాంటి ఫీలింగ్ ఇస్తుంది. కానీ ఏ మాటకామాట సెప్పుకోవాల గానీ... "ఈ దేశంలో ఆడోళ్ళకు అధికారం రావాలంటే మొగుళ్ళు జైలుకన్నా పోవాల, పైకన్నా పోవాల. దేముడు నాకంత అదృష్టం రాయలా...ఓన్నేవ్...ఏదో మాటవరసకు తమాషాగా అట్లా అన్నా...మళ్ళా నువ్వు పోయి నా మొగునికి ఎక్కించేవు. వాడసలే మంచోడు గాదు. బతికుండగానే బూంచి పెట్టే రకం...అయినా నువ్వా మొగోనివే గదా... నీకు సెప్పినా ఆ గోడకు సెప్పినా ఒగటే... ఐనా తెలిసి తెలిసీ వుండబట్టలేక మళ్ళామళ్ళా సెబుతానే వుంటాం... పొరపాట్న ఒక్కని కన్నా మా బాధ ఎక్కుతా దేమోనని"-14 అని రాజమ్మలో ఉండే

మనోవేదనను రచయిత తన కలం నుండి జాలువార్చాడు. ఇది ఒక ప్రాంతం ఆడపిల్ల నిజ జీవితంలో రాజకీయ మైనా, కుటుంబమైనా చివరికి ఆత్మగౌరవం ఎంత లోతుగా కోల్పోతుందో అనే వాస్తవాన్ని రచయిత మహిళపై చూపే వివక్షతను ప్రాంతీయ రాజకీయ పరిణామాలను అనుభవపూర్వకంగా చిత్రించాడు.

**ముగింపు**

కర్నూలు జిల్లా కథలలో (2000-2020) ప్రతిఫలించిన ప్రాంతీయత కేవలం భౌగోళిక సరిహద్దుల్లోనే కాదు, ప్రజల ఆత్మలో ముడిపడిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వాస్తవాలుగా ఆవిష్కృతమైందని స్పష్టమవుతుంది. ఈ కథల ద్వారా రచయితలు కర్నూలు జిల్లా ప్రజల జీవన రేఖ అయిన నీటి సమస్య, వలసజీవితం, రాజకీయ నిర్లక్ష్యం, ప్రకృతి వైపరీత్యాలు, భాషా-సంస్కృతిక వివక్షతలను ప్రాంతీయ సమస్యలుగా ప్రతిబింబించ బడ్డాయి. నీటిపై ఆధారపడి ఉన్న జీవన విధానం "వేదవతి", "నీళ్లు", "తీరని దుఃఖం" కథల్లో జీవరూపం పొందితే, "వలస", "సుగ్గి"ల్లో ఆకలి, వలసల వేదన మానవ అసమానతలకు ప్రతిరూప మయ్యాయి. "కొత్తకల", "సమ్మె"కథలలో రాజకీయ మోసాలు, ప్రజా పోరాటా ల అవశేషాలుగా ప్రాంతీయ చైతన్యం తలెత్తింది. 2009 తుంగభద్ర వరద నేపథ్యంగా "ఉగ్రతుంగభద్ర" కథలో ప్రజల నష్టభాధ, "పుస్తకాలమనిషి"లో జ్ఞాన విలువల నాశనం ప్రాంతీయ దుఃఖగాధలకు నిదర్శనంగా మారాయి. "గాయాలు", "జైతెలంగాణా"కథలలో భాషా-సంస్కృతిక వివక్షత మరియు కోస్తా ఆధిపత్యంపై రచయితలు గళమెత్తగా ప్రశ్నించారు. "కాల్వ", "పచ్చి కరువు" కథల్లో వ్యవసాయ పతనం, రైతు జీవన అత్యాసలు ప్రతిబింబించగా, "పొద్దుపోని పంచాయితీ" కథలో మహిళా రాజకీయ ప్రాతినిధ్యం వెనుక దాగిన మగఆధిపత్యం వెలుగుచూసింది. అలాగే "దేవర గట్టు", "వృద్ధ జంబూకం" కథలు రాయలసీమ ఆచారాలకు, సంప్రదాయాలకు సాహిత్య చిహ్నాలుగా నిలిచాయి. ఈ కథలు కేవలం కల్పితాలు కాదు, ప్రాంతీయ హృదయ స్పందనలే. ప్రజల ఆకలి, నీరు, ఆచారం, భాష, చైతన్యం అనే అన్ని మానవ అను భవాలనూ ఈ కథలు సజీవంగా మలచి, సాహిత్యానికి సామాజిక బాధ్యతను పునరుద్ఘా టించాయి. మొత్తం మీద కర్నూలు కథలు సాహిత్యంలో ప్రాంతీయ ధ్వనిగా, ప్రజాస్వరంలా, యథార్థ చరిత్ర పుటలుగా నిలిచి రాయలసీమ ఆత్మను ఆవరించాయి.

**పాద సూచికలు :**

1. వేదవతి- జి.వెంకటకృష్ణ - పుట:166
2. వలస- ఇనాయతుల్లా - పుట: 22
3. సుగ్గి - సురేశ్ బాబు- పుట: 17
4. కొత్తకల- హరికిషన్ - పుట: 128
5. సమ్మె- చెరుకూరి కమలామణి - పుట: 81
6. పుస్తకాల మనిషి-వియోగి - పుట: 99
7. గాయాలు - కె..సుభాషిణి - పుట: 119
8. జై తెలంగాణా- డా.ఎం.హరికిషన్ - పుట: 120
9. మన అవసరం - జి.ఉమామహేశ్వర్- పుట: 124
10. దేవరగట్టు- జి.వెంకటకృష్ణ - పుట: 35
11. వృద్ధ జంబూకం - గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి- పుట: 92

12. కాల్వ - మారుతీ పౌరోహితం - పుట:75
13. పచ్చికరువు- డా.ఎం.హరికృష్ణ - పుట:100
14. పొద్దు పోని పంచాయితీ - డా.ఎం.హరికిషన్ - పుట:153

**ఆధార గ్రంథాలు**


1. వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్, కథ 2019 (2020), కథాసాహితి, హైద్రాబాద్
2. ఉమామహేశ్వర్.జి, పరాయోళ్ళు కథలు (2017), పాలపిట్ట బుక్స్ ,హైదరాబాద్.
3. పాణి, నేరేడు రంగు పిల్లవాడు  కథలు (2020), విప్లవ రచయితల సంఘం ,కర్నూలు.
4. మారుతి పౌరోహితం,ఊరిమర్లు  కథలు (2022), రాయలసీమ ప్రచురణలు, కర్నూలు.
5. వెంకటక్రిష్ణ.జి, దేవరగట్టు  కథలు (2020), లిఖిత ప్రెస్ ,హైదరాబాద్.
6. గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, రేగడిసీమకథలు (2023), కావ్య ప్రింటర్స్, విజయవాడ.
7. హరికిషన్.ఎం, కర్నూలు కథ (2020), దీప్తి ప్రచురణలు. విజయవాడ.
8. హరికిషన్.ఎం. రాయలసీమ రచయిత్రుల కథలు (2020), దీప్తి ప్రచురణలు. విజయవాడ.
9. వియోగి, ఆగామి వసంతం (2013), కృష్ణా పబ్లికేషన్స్, కర్నూలు.
10. ఇనాయతుల్లా, నిచ్చెన కథాసంపుటి (2012), అఖిల ప్రింటర్స్,హైదరాబాద్.
11. గోపాల్ రెడ్డి కొప్పులు, మన కర్నూలు జిల్లా (2014), మహాత్మ ప్రెస్, కర్నూలు.
12. నారాయణ స్వామి బండి, రాయలసీమ సమాజం సాహిత్యం (2019), పర్ స్పెక్టివ్స్, హైదరాబాద్.
13. శ్రీదేవి.కె., సీమకథ అస్థిత్వం(2016), విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.
14. చంద్రశేఖర్ రెడ్డి, రాచపాళెం, మన నవలలు మన కథానికలు (2013), విశాలాంధ్ర పబ్లిషింగ్హౌస్, విజయవాడ.
15. శ్రీధర్. వెల్దండి., తెలుగు కథ  ప్రాంతీయ అస్తిత్వం (2015), తెలుగు అధ్యయనశాఖ, సిల్వర్ జూబ్లీ కళాశాల (స్వ) కర్నూలు.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# బీ.సీ.వాద కవిత్వం - ఒక పరిచయం



- చీరబోయిన తిరుపతి
తెలుగు విభాగం
కాకతీయ విశ్వవిద్యాలయం

- డా॥. చిర్ర రాజగౌడ్
అసిస్టెంట్ ప్రొఫెసర్, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం



'ప్రపంచీకరణకు ప్రత్యామ్నాయం స్థానికీకరణే. తమ ప్రాంత ప్రయోజనాలు సాంస్కృతిక భిన్నత్వాల కోసం పోరాడే వారందరికీ ఇదీ తారకమంత్రం కావాలి. ఇందు కోసం ఐక్యకార్యాచరణకు నడుం బిగించాలి."

- గుస్తావో ఎస్తెవ.

జూలూరు గౌరీశంకర్, వెలువరించిన 'వెంటాడే కలాలు' కవితా సంకలనం చాలా విశిష్టమైంది. ఇందులో వెనుకబడిన తరగతుల నుంచి కవుల ఆత్మకథానాత్మక కవితలు ఉన్నాయి. భారత సమాజ నిర్మాణం, దాని కదలిక, మానవ మనుగడ మూలాధారాలు అర్థం కావడమే కాకుండా ఆయా కులాల ఆస్తిత్వ వేదనలు, బయటి ప్రపంచానికి తెలియని నూతన విశేషాలు తెలిసివస్తాయి. అస్తిత్వ ఉద్యమాల్లో భాగంగా బి.సిల అస్తిత్వాన్ని పోత పోసిన కవితా సంకలనం ఇది.

ఆ కవితా సంకలనంలో బాణాల శ్రీనివాసరావు రాసిన కవిత "కుంపటి". శ్రీనివాసరావు కుల రీత్యా కంసాలి. బంగారం నగలు చేసే కూలానికి చెందిన కవి. ఆయన బాల్యమంతా ఆవృత్తి చుట్టే తిరిగింది. ఆయన తండ్రి ఆ వృత్తిలోనే మునిగి తేలారు. బాణాల శ్రీనివాసరావు తెలంగాణలోని చాలా మందిలాగే కులవృత్తికి దూరమైన విద్యావంతుడు. తన బాల్యం చుట్టూ అల్లుకున్న కుల మూలాలను నెమరేసుకుంటూ రాసిన దీర్ఘ కవిత "కుంపటి" అణచివేత దృష్ట్యా చూస్తే కులం చాలా అమానుషమైనది. ఆ అణచివేత, కుల తారతమ్యాల గౌరవా గౌరవాలు లేకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరి పుష్టికి ఈ వృత్తులు దోహదపడి ఉండేవి. రెండు కులాలను మినహాయిస్తే, గ్రామంలోని అన్ని కులాలకు ఉత్పత్తిలో భాగం పంచుకునే బాధ్యత వున్న వ్యవస్థ అది.

ఆ అవుసోళ్ళ కుటుంబం ఆ గ్రామంలో తన ఉనికిని చాటుకున్న వైనాన్ని తన బాల్య జ్ఞాపకాల నుంచి కవిత్వకరించాడు, బాణాల శ్రీనివాస రావు

"కుంపటి
మా ఇళ్ళకు వెలుగు
మా చీకటి బతుకుల నావకు దిక్సూచి
అది మా నాయనకు నిశాని
మా తాతకు ప్రతీక
మా తరతరాల వారసత్వాల
కులవృత్తికి చిత్రిక

మా కులం మొత్తానికే సజీవ సంకేతం " అని అంటూ పోత పోయడానికి ఉపయోగించే కుంపటితో ఆయన తన అస్తిత్వాన్ని ప్రకటించుకున్నాడు.

ఈ కవితను బాణాల శ్రీనివాసరావు 15 భాగాలుగా విభజించాడు. ఊరు ఉనికిని చాటుకుంటూ ఊరిలో తమ కుటుంబ అస్తిత్వాన్ని, దాని ఆసరాగా తన అస్తిత్వాన్ని ఆయన వ్యక్తం చేశాడు. "కంటికి దూరం కాలికి దగ్గర మావూరు" అంటూ తాను పుట్టి పెరిగిన 'తురకగూడెం' గ్రామాన్ని పరిచయం చేయడం ద్వారా మొదలయ్యే కవిత రెక్కలు ముక్కలు చేసుకొని తన తండ్రి తన బతుకును తీర్చిదిద్దిన తీరుపై-

"నా బతుకు బంగారాన్ని
మెరిగిసుక తో రుద్ది
వెలిగించాడు ఎల్లగారంతో" అంటూ ముగుస్తుంది.

తండ్రి వరకు కొనసాగిన కులవృత్తి, బాణాల శ్రీనివాస రావు ఎదిగే సరికి ఆ కుటుంబం నుంచి వేరైపోయింది. నిజానికి, అప్పటికే కులవృత్తి నుంచి ఆ కుటుంబం దూరం కావల్సిన పరిస్థితులు చోటు చేసుకున్న వైనాన్ని బాణాల శ్రీనివాస్‌రావు ఈ కవితలో వ్యక్తీకరించినాడు. అయితే ఆ కులవృత్తి జ్ఞాపకాలు, దాని చుట్టూ అల్లుకున్న బాల్య జీవితం జ్ఞాపకాలు కవిలో ఇంకా సజీవంగానే ఉన్నాయి. కులవృత్తుల విధ్వంసంతో పాటే పల్లెలు విధ్వంసం కావడాన్ని మనం చూస్తున్నాం. ఇదే క్రమాన్ని బాణాల శ్రీనివాస రావు ఒక నిర్దిష్టత నుంచి పలికాడు.

అంతకు ముందు కుటుంబ ఆదాయ వ్యయాన్ని పక్కన పెడితే ఒక గుర్తింపు బాణాల శ్రీనివాస రావు తండ్రికి, తండ్రి నుంచి బాణాల శ్రీనివాస రావుకు, ఆయన కుటుంబానికి ఉండేది. ఆ గుర్తింపు ఎలా వుండేదో బాణాల శ్రీనివాస రావు తన కవిత్వంలో వ్యక్తీకరించాడు.

"మా వూరు పెట్టుకున్న నగల్ని
ఎప్పుడెక్కడ చూసినా
నాయన తో మాట్లాడిన అనుభూతి
నాయన చేసే పుస్తె మెట్టల్తో
అమ్మకట్టే భాష్కాలతో
ఊళ్ళో డోలు వాయిద్యాలు మోగేవి
పెళ్ళిళ్ళు జరిగేవి" అని బాణాల శ్రీనివాసరావు తన తల్లిదండ్రులకు, సామాజిక బాధ్యతల్లో ఉన్న ప్రాధాన్యాన్ని చాటుకుంటాడు. అంతే కాదు

"పెళ్ళి చేసే అయ్యగారు రాకపోతే,
నాయనే అయ్యగారు" అని బ్రాహ్మణ తంతును నిర్వహించే పాత్రను కూడా తెలిపాడు.

గ్రామాల్లో కులవృత్తులు నశిస్తూ పోవడంతో బహుజనుల అస్తిత్వం గందరగోళానికి గురయింది. వారి ప్రతిభ గుర్తింపుకు నోచుకోలేదు. ఆర్థికంగా, సామాజికంగా చితికి పోయారు. దాన్నే శ్రీనివాసరావు

"మా వూళ్ళో కరువొచ్చినప్పుడు
నందికొండ కాలవ పనికిపోయి
నగల్ని చేసిన నాయన చేతులు
నాపరాళ్లెత్తినప్పటి విషాద స్మృతులు
చరిత్ర చెరపలేని చేదు సాక్ష్యాలు" అంటాడు. కుల అసమానతలు అణచివేతల దృష్ట్యా చూస్తే కులం నశించడం అత్యంత ఆవశ్యకమైన ప్రక్రియగానే పరిగణించాలి.

అన్నవరం దేవేందర్ 'పొద్దు పొడుపు'లో తెలంగాణ అస్తిత్వగుణ స్వభావాలు బలంగా ఉన్నాయి. తెలంగాణ భాషకు గౌరవం కలిగే విధంగా పొద్దుపొడుపు కవిత్వంలో ఎంతో శ్రద్ధ చూపాడు. తెలంగాణ భాషా మాధుర్యాల్లోని పదాల సొగసులు వాటి పొందిక వాటి ద్వారా నిరసించే తీరు ధిక్కరించే గుణాన్ని చాటి చెప్పాడు.

అన్నవరం దేవేందర్ కవిత్వంలో వైయక్తిక అస్తిత్వముంది. చారిత్రక, సాంస్కృతిక అస్తిత్వముంది. భాషా పరమైన అస్తిత్వముంది. జాతి పరమైన అస్తిత్వముంది. భౌగోళిక అస్తిత్వముంది. మనోభావాల అస్తిత్వముంది. రాజకీయ, ఆర్థిక అస్తిత్వముంది. భాగసామ్య, పెట్టుబడి దారీ పెత్తనాలను ధిక్కరించే గుణం గల కవిత్వం పొద్దు పొడుపులో ఉంది.

ప్రపంచీకరణ వల్ల ఉత్పన్నమైన పరాయీకరణ వల్ల నెలకొంటున్న అస్తిత్వ విచ్ఛిన్నతను ఎత్తిచూపే కవిత్వం పొద్దుపొడుపులో నివురు గప్పిన నిప్పులా ఉంది. అన్నవరం రాజ్య స్వభావాన్ని ఎత్తి చూపాడు."దొడ్డు బియ్యం"

కవితలో సన్న బియ్యానికి ఎగబడే కన్నా దొడ్డు బియ్యం తినమని రాజ్యం ఉపదేశించే తీరుని దుయ్యబట్టాడు. ఆకాశాన్ని అంటే ధరలు, ఆకలి తీరని బతుకులతో ఎకసక్కాలాడే తీరును నిరసించాడు. సన్న బియ్యం వద్దు దొడ్డు బియ్యం తినాలే" అన్న మంత్రి గారి మాటాలకు జవాబుగా తాతముత్తాతల నుంచి సన్న బియ్యం తింటున్నది మీరు మీ పరివారము. మీరు ముందు దోడ్డు బియ్యం తింటూ మాట్లాడండి. మాకు నూకలు తిందా మంటేనే రూకలు లేవు. దొడ్డు సన్నపు లెక్క మాకెక్కడిదని నిలదీస్తాడు.

ప్రాంతం, భావ జాలం, రాజ్యం మూకుమ్మడిగా జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్న వేళ అట్టడుగు వర్గాల భాషా సంస్కృతులను తరతరాలుగా దొంగ దెబ్బ తీస్తున్న సమయం ముందెప్పుడు లేనంత వెనుకబడ్డ కులాల మూలాల కదలికలను వేనోళ్ళుగా కవిత్వంలో కథల్లో నమోదు చేస్తుంటే, E.C.G తీస్తూంటే తతిమ్మ కులాల వారి కళ్ళల్లో కనిపించని చింత నిప్పులు పోసుకుంటున్న యాల్ల. ఎత్తుల్ని, తోత్తుల్ని, జిత్తుల్ని, పోతుల్ని అదే రణ నీతితో వివిధ సాహిత్య నిర్మాణ ప్రక్రియాల్తో చిత్తు చేసి నిటారుగా తలెత్తుకుంటున్న పొద్దు-ఇదిగో అన్నవరం దేవేందర్ తన ఊరు పోతారం నుంచి 'తోవ్వ"ను దొరుక పట్టుకొని, తన నీడ హుస్నాబాద్ నుంచి 'నడక'ను సాగించి ఇప్పుడు కరీంనగర్ లోని 'మంకమ్మ తోట లేబర్ అడ్డా'తో తెలుగు కవిత్వంలో అడ్డా బిఠాయించడం బీ.సీ. వాద కవిత్వానికి మరింత బలాన్ని చేకూర్చింది.

అగ్రవర్ణాల సాహిత్య పెట్టని కోటగోడల్ని అట్టడుగు వర్గాల కులం యోధుల తమ సృజనాత్మక ప్రక్రియ ఆయుధా లతో కులగొట్టే పని షురూ చేసారు.

" అవ్వా
అలగ్ అలగ్ అంటే
ఇల్లు ఒక్కటేనే!
కుండనే వేరు
దేశం ఒక్కటే
రాష్ట్రాలు వేరువేరు"

దేశంలో ముఖ్యంగా తెలుగులో రానున్న కాలమంతా బహుజనసాహితీ కారులదేనని 'దస్తావేజు' 'రాసిన జూకంటి జగన్నాథం ఆకాంక్షను నిజం చేయటానికి బీ.సీ.కవులు మరింతగా ఉద్యమించాలి.

చేనేతల బతుకు బట్ట "అతుకని పోగు" అయిందం టాడు అన్నవరం దేవేందర్.

"ఇక్కడ ప్రాణం వొక నాడె
కొట్టుకోని కొట్టుకొని
ఎప్పుడు నిలిచేది తెలువది
వేయి తలల యంత్ర కోరలకు
చేనేత మగ్గాల చేతులిరిగె
పాక చెక్కల కింద అణగారిన
శాలల జీవితాలన్నీ
నెత్తురు స్రవిస్తున్న గాయాలు.
బతుకంతా మొగ్గం గుంటలో
పాతరేసుకున్నా / జీవిత వృక్షం చిగురించ లేదు.
("అతుకని పోగు' కవిత : పుటలు:-88,89, 90)

వ్యాఖ్యానించనవసరం లేదు కవితా వాక్యాలను ఒకదాని ప్రక్కన మరొకటి పేర్చుకుంటూ పోతే ఎంత అతికినా గతికి రాని తెగిన పోగైన సంసారాన్ని, వెయ్యిల మీటర్ల బట్టనేసినా నాలుగు వేళ్ళు నోట్లోకు రాలేని వైనాన్ని, చిగురించని చేనేతన్న జీవిత వృక్షాన్ని అన్నవరం దేవేందర్ అద్భుతంగా చిత్రించినాడు.

ఇక యువకవి గడ్డం మనోన్ కుమార్ గౌడ కులస్తుల గీతవృత్తిని ప్రతిబింబించే విధంగా రాసిన కవిత "నేను తాళ్ళెక్కు తుంటాను' అద్భుతంగా ఉంటుంది. ఈ కవితలో తన వృత్తి అస్తిత్వాన్ని చాటుకోవటమే గాక గొప్పదిగా పేర్కొన్నాడు. (అలుగు-జరసం)

నేను తాళ్ళెక్కుతుంటాను
తాటివనం 'నా పాఠశాల'
తాత, తండ్రులు, 'నా గురువుల'
వొర్రె వాగు నా తరగతి గది'
తాటికమ్మ నా 'రాతి పలక'

గీసకత్తి నా 'సుద్దముక్క' అంటూ ప్రారంభమయ్యే ఈ కవిత తాటి మొగిలి 'నా హృదయం/ తాటి చెట్టు నా

'జీవితం'/ కల్లుకుండ నా 'నిండుతనం' / కల్లు నురుగు నా 'మంచితనం' / కల్లు బుచ్చునా 'నేర్పరితనం' అంటూ ముగియడం ప్రశంసనీయం.

తన ఆటస్థలం కల్లు మండువ కాగా తాటి చెట్టు ఆట బొమ్మయినప్పుడు వాటి పేర్లే ఓనమాలయి నాయట. గొలకు లోట్టి తొడగడం తన బాలశిక్ష కాగా గణిత శాస్త్రాన్ని కలమ్మి లెక్కేసుకోవడం ద్వారా నేర్చుకున్నానంటాడు కవి. మూడు పూటలా గీసే మూడు గీతలే తన త్రికాల విధులు. మరి తన అల్పాహారమో! తాటిముంజ తాటి పండు, తాటి గేగును, బేకరి కేకుగా, తాటి గుజ్జును మయూరి బ్రెడ్‌గా భావన చేశాడు.

"మోకు, ముస్తాదు, గుజీనా 'చిరకాల మిత్రుల
కావడి బద్దనా కొలబద్ద/ నెరసురాయి 'నాసురాలు'
తాటి బుట్ట నా 'చేతిసంచి'
ఉడత పిల్ల ఆ నా 'ఆడబిడ్డ' / నా మొదలు తాడు
నా 'మొదటి బిడ్డ'

తన వృత్తి పట్ల, మనోజ్ కుమార్ కున్న ఆత్మీయత ఈ పంక్తుల ద్వారా వ్యక్తమవుతున్నది.

కాటమరాజు తమ కుల ఇల్పన్నకవి. పట్టెదారులను, పెత్తందారులని, అబ్కారోళ్ళను తను ఆఫీసర్లనీ అంటూ సర్వాయి పాపన్న, గౌతు లచ్చన్న కుల ఆదర్శప్రాయలుగా పేర్కొనటం ఎంతైనా సముచితం.

జూలూరు గౌరీ శంకర్ కవిత్వమంతా అంతర్ బాహిర్ బహుజన యుద్ధారావం. తన స్వరంలోంచి దూకే ప్రతి పదం ఆదిపత్య వర్ణాలను భస్మీపటలం చేసే భాస్వరం. సాహిత్య, సామాజిక చరిత్రలోని ప్రతి కీలక పరిణామంలో ధిక్కార పత్రం లాంటి దీర్ఘ కవితలతో కవుల చైతాన్యానికి సామూహిక ప్రతినిధిగా నిలబడ్డాడు. రాబోతున్న బహుజన ఉద్యమ ఉదృతిని 'బహుజన గణమన' గా వర్ణిస్తున్న దార్శనిక బహుజన కవి జూలూరు గౌరీ శంకర్, రాజకీయ, ఆర్థిక, సామాజిక, న్యాయ రంగాలలో బీసీలకు జరిగిన, జరుగుతున్న అన్యాయాలను చూసిన తర్వాత తన వ్యక్తి గత అనుభవంలో ఎదురైన అధిపత్య కుల సందర్భా లను చూశాకనే "బహుజన గణమన' అన్న కావ్యం రాశాడు.

"పూలే...!
నిన్ను చదువుతుంటే
ఆదిపత్య రాజకీయాల
గుట్టు తెలిసిపోయె
జాతుల విముక్తి దారి దొరికింది"
(బహుజనగణమనః పుట: 28)

అనాదిగా ఆధిపత్యవాదులు అట్టడుగు వర్గాల వారిని ఎలా అణిచి వేశారో, అసమానతలు ఎలా వున్నాయో, అట్టడుగు కులాలవారు ఊరిలో వెలివేతలకు ఏలా గురైనారో, పూలే యొక్క ఆలోచనల ద్వారా ఆధిపత్య వాదుల రాజకీయాలను గుట్టు విప్పి అట్టడుగు వర్గాలకు ఒక మార్గాన్ని చూపాడు.

"నేను కులపక్షిని కాదు
బహుజన జాతుల కలాన్ని
ఇంకా స్వాతంత్ర్యం రాని బీసీలకై
అక్షర పోరును చేస్తున్నా
ఆధిపత్య వర్గాలు బంధించిన చరిత్ర
తలుపులు బద్దలు కొడుతున్నా"

సమాజానికి పట్టిన అగ్రకుల అధిపత్యాన్ని, దను మాడటానికి, బీసీలకు పాలించే లక్షణాలు లేవన్న దురహం కారం నోరు మూయించడానికి కోట్ల గొంతుకలై బీసీ చైతన్యం ప్రజ్వరిల్లటానికి" 'బహుజనగణమన' గొంతుకనై బీసీ సింహాకంఠనాదాన్ని చేస్తున్నారు జూలూరు గౌరీ శంకర్. ఇప్పటి వరకు అణిచివేసి, అణగదొక్కిన చరిత్రపై నడుచు కుంటూ పోతూ ఈ శతాబ్దం మీదికాదు మాదని శిలాక్ష రాలు రాస్తున్నాడు. ఆధిపత్య వర్గాలు అణగదొక్కిన బీసీల చరిత్రను వెలుగులోకి తెవడానికి కృషి చేస్తున్నారు గౌరీ శంకర్.

బి.ఎస్. రాములు, సంగిశెట్టి శ్రీనివాస్, ప్రొ॥ పులికొండ సుబ్బాచారి, పొ॥ త్రివేణి, సీతారాం, ప్రసేన్, డా॥ ఎస్. రఘు, దత్తయ్య, చింతం ప్రవీణ్ కుమార్, అనిశెట్టి రజిత, జ్వలిత లాంటి సాహిత్య విమర్శకులు మాత్రమే బీసీ సాహిత్యవిమర్శ రాసుకుంటూ వస్తున్నారు.

ఈ వ్యాస పరిమితి (ప్రచురణలో) దృష్ట్యా నేను బీ.సీ.

కులాల కవిత్వాన్ని మాత్రమే రేఖామాత్ర విశ్లేషణ చేశాను. బి.సి.వాద కవిత్వంపై వివిధ సంస్థలు, విశ్వవిద్యాలయాలు పరిశోధనలు చేస్తే తెలుగు కవితా పరిశోధనకు మంచి చేర్పు అవుతుంది.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. బహు జన గణ మన - జూలూరు గౌరీ శంకర్ .
2. కుంపటి - బాణాల శ్రీనివాసరావు
3. పొద్దు పొడుపు - అన్నవరం దేవేందర్.
4. మంకమ్మ తోట లేబర్ అడ్డా - అన్నవరం దేవేందర్.
5. అలుగు (కవితా సంకలనం) - జనగామ రచయితల సంఘం (జరసం)


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# “నాకు నచ్చిన నా కథ (కథా సంకలనాలు 1, 2) మానవ సంబంధాల ప్రాముఖ్యత”



- బళ్ళ లక్ష్మణ కుమార్
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్,
విశాఖపట్టణం.

- ఆచార్య జర్రా అప్పారావు
తెలుగు శాఖ,
ఆంధ్రవిశ్వకళాపరిషత్,
విశాఖపట్టణం.



**ఉపోద్ఘాతం :**

సమాజ జీవులందరికీ మానవ సంబంధాల ప్రాతిపదిక అవసరం. అది మనిషిని మనిషితో కలిపి ఉంచుతుంది. ముఖ్యంగా ఒకరికొకరు ఎంతటి బాధ్యతతో వ్యవహరించాలో తెలుపుతుంది. సాటివాడి బాధకు, ఆనందానికి స్పందిస్తూ అందరం ఒకటేనన్న భావనని స్వీకరిస్తూ వెళ్లడం సమాజ జీవనానికి అవసరం. దానికై విలువలు, బాధ్యతాయుతత్వం, మానవీయతలు కావాలి. వాటిని మాటల్లో, చేతలతో ఎక్కడున్నా మనదైన ప్రత్యేకతని మనుషుల్లో, మనసుల్లో నిలుపుకోవాలి. అటువంటి కథలు నేటి సమాజానికి ఎంతో అవసరం. ఆ ప్రాముఖ్యతను గుర్తించిన రచయితలు ఈ తరహా కథలకు శ్రీకారం చుట్టడం అభినందనీయం. ఇటువంటి కథలు నాకు నచ్చిన నా కథ 1,2 సంకలనాలలో కలవు వాటిలో కొన్ని పరిశీలిద్దాం.

**స్టాలిన్ కథ :**

కథానాయకుడు ఓ బ్యాంకు అధికారి. అతని కార్యాలయానికి స్టాలిన్ అనే వ్యక్తి బదిలీ మీద వస్తాడు. రాగానే అందరికీ టీ ఇప్పించి నవ్వుతూ పరిచయం చేసుకొని అందరితో కలిసిపోతాడు. అతడి తీరు కథానాయకుడికి నచ్చదు. ఈ దిగువ స్థాయి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉండడం, ఎవరికి ఏ అవసరం వచ్చినా సర్దుకుపోవడం, సాయం చేయడానికి ముందుండటం, ఎవరినీ నొప్పించక విలువనిచ్చే తత్వం, వేగవంతంగా పనిచేయడం వంటివన్నీ చేసేవాడు. కథానాయకుడి భార్య ఊరెళ్ళినప్పుడు అతడికి భోజనం తెచ్చివ్వడం, క్లర్క్ కుటుంబం పది రోజులు యాత్రకు వెళ్తే అతని ఇంటికి కాపలాగా తానెల్లడంవంటి సాయాలు కోకొల్లలు. అతడి దృక్పథం నిదానంగా కథానాయకుని తట్టి లేపుతుండేది. స్టాలిన్ తన భార్య కోరిక మేరకు కేరళకు బదిలీ చేయించుకుంటాడు. స్టాలిన్ వెళ్ళిపోయినా అతడు వదిలి వెళ్ళిన మంచితనం కథానాయకుడితో పాటు అందరిలోనూ మంచి మార్పు తెస్తుంది.

**విశ్లేషణ :**

మానవ సంబంధాలను విజయవంతంగా ఎలా బాధ్యతగా స్వీకరించి నిర్వర్తించాలోననే మార్గదర్శకాన్నందించిన ఈ కథ విలువైనది. ఈనాటి సమాజంలో అంతటా స్వార్థత్వాలు, సంకుచితాలు పెరిగి మనిషిని మనిషిని దూరం చేసే వ్యక్తిత్వాలు, ప్రవర్తనలే ఉన్నాయి. అలాంటప్పుడు వాటి స్థానంలో మనిషికి ఏయే విలువలు, గుణగణాలు, మానవతలు ,బాధ్యతలు, స్పందనలు,

స్వీకరణలు, సహనాలు, ఇచ్చిపుచ్చుకునే తీరులు అవసరమో వాటిని రచయిత పాత్రముఖంగా తెలపడం నేటి కాలానికి చాలా అవసరమైన విధి. ఈ విధిలోని నిధి అయిన మానవ సంబంధాల ప్రాముఖ్యతలు పెంపొందించుకునే విధానాలు ఉత్తమ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాయి. వాటిని అందరూ అందిపుచ్చుకోవాలన్న అభిలాష కథలో కనిపించింది. ఈ సమాజం అంతా మనుషుల మయం. అందరూ ప్రత్యక్ష, పరోక్షంగా వేరొకరిపై ఆధార పడి జీవిస్తున్న వారే. ఒకరు మరొకరికి తెలిసినా తెలియకున్నా మానవీయ కోణంలో అందరూ అల్లుకోబడే ఉంటారు. అలా మనుషుల్ని ఒక దగ్గరకు చేర్చే వ్యవస్థలు కొన్ని ఉంటాయి. అవి కుటుంబ, విద్యా, ఉద్యోగంవంటి పలు వ్యవస్థాగతాలుగా ఉంటాయి. ప్రతీ వ్యక్తి కుటుంబాన్ని దాటి ఉద్యోగంలోనికి అడుగు పెట్టాల్సి ఉంటుంది. ఈ కాలంలో ఆడ, మగ అనే బేధం లేకుండా అందరూ బయట లోకంలోనికి, విధుల్లోనికి అడుగుల్ని వేస్తున్నారు. అలాంటప్పుడు మనిషికి మనిషికి ఎలాంటి బంధం, బాధ్యత ఉండాలో తెలుసుకోవడం ముఖ్యం. అలాగే ఉత్తమ ఆచరణలు ఎక్కడున్నా వాటిని హుందాగా స్వీకరించాలి. అందులో భాగమే మానవ సంబంధాల నిర్వహణగా వ్యక్తం అవుతుంది.

మనిషికి ఇతరులతో ఉండే అవసరాలనుబట్టి దగ్గర దూరాలను నిర్ణయించి లాభనష్టాల బేరీజులు వేసుకునే తీర్లు అలవడిపోయాయి. ఇవే మనిషిని మనిషికి దూరం చేస్తున్నాయి. స్వార్థాల తత్వాలను ప్రతీ చోటా ప్రతిబింబించేలా చేస్తూ వ్యక్తిత్వాలను కుంచించుకునేలా చేస్తున్నాయి. కానీ స్టాలిన్‌వంటి వారు ఒక్కరు ఉన్నా తన చుట్టూ ఉన్న వారిపై తన స్వచ్ఛమైన కల్మషంలేని మానవ స్పర్శ ప్రభావాన్ని తప్పక చూపుతారు. అతడు కథానాయకుడితో పలికిన మాటల్లో ఏవి మనిషిని మనిషికి దగ్గర చేస్తాయో వ్యక్తం చేశాడు. వాటిని గమనిస్తే మానవ సంబంధాలకు పునాదులు ఏంటో తెలిసినట్లే.

“జీవితంలో ఈ మూడింటిని ఎన్నడూ దెబ్బతీయకూడదని మా నాన్నగారు ఎప్పుడు చెబుతుండే వారు సర్. నమ్మకం, వాగ్దానం, హృదయం. వీటికి దెబ్బ తగిలితే శబ్దం రాదు. నొప్పి తీవ్రంగా ఉంటుంది.”[1]

ఈ విధమైన అభిప్రాయంలోనే మనిషి ఇతరులతో ఎలా ఉండాలో, తోటివారితో ఎలా ఉండాలో, ప్రవర్తించాలో అర్థమవుతుంది. మానవ సంబంధాలను నిలబెట్టే నమ్మకం, వాగ్దానం, హృదయం అనేవి మూడు స్తంభాలు అయితే నాలుగోవైపు మనిషి నిలబడాలి. మనిషి వీటిని నిలుపుకుంటూ ఉన్నంతకాలం తాను వ్యక్తిగా, సమాజ జీవిగా నిలబడగలడు. తాను తన భుజాలపై వేరొకరి బంధాన్ని అయినా, భారాన్నైనా సంతోషంగా మోయగలడు. అలా కాకుండా మూడింటికి తూట్లు పడేలా చేస్తే అతడు వ్యక్తిగా కూలిపోక తప్పదు. స్టాలిన్ అంత మంచివాడిగా అందరికీ కావాల్సిన అందరి బంధువులా తయారయ్యాడంటే అది అతడి తండ్రి పెంపకం. తండ్రి ఈ మాటను అనుసరించి అతడు చూపిన బాటలో నడిచాడు. దేవున్ని కాక మనిషిని నమ్మాడు. మనిషిలో దేవుని చూపుతూ ఎదుటి మనిషిలో అదే తీరును స్వీకరించాడు. మనిషిని మనిషిగా చూసి నమ్మకాన్ని నిలుపుకుంటే అతడే మహనీయుడు, పూజ్యనీయుడు. అప్పుడే మరే ఇతర కారణాలు కులమత ద్వేషాలుగా ప్రవేశించక విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని చూడగలడు.

స్టాలిన్ ఆఫీసులోనే కాదు కుటుంబంలోనూ, సమాజంలోనూ మానవ సంబంధ వికాసాలనే చూపాడు. భార్యకు విలువిచ్చి ఆమె ఆనందంలో తన ఆనందాన్ని చూశాడు. ఓ మంచి భర్త అయ్యాడు. బంధువులున్న చోటకు బదిలీ చేయించుకుని కలిసి బతకడంలో బంధుత్వాలు కాపాడుకోవడం ముఖ్యం. అలాగే పని చేసే చోట ఒక ఉల్లాసవంతమైన వాతావరణాన్ని సృష్టించాలి. అది చిరునవ్వు, చిరు స్పర్శతోనే సాధ్యం. పెద్ద, చిన్న అనే భేద భావాలు లేక అందరం పనివారమే, అందరం ఒకటేనన్న తీరు ముఖ్యం. అలాగే చిరు అవసరాలు గుర్తించి తీర్చడంలో ఎదుటివారిపై ఉన్న శ్రద్ధ కనిపిస్తుంది. ఒకరి కడుపు నింపినా, మరొకరికి తన చేతనైన సాయాన్ని చేసినా, వేరొకరికి సహకరించినా అంతా గొప్పే. రికార్డు కీపరు పుట్టిన రోజుకి తన బాక్స్‌లోని చికెన్ కర్రీని ఇచ్చి తను ఉత్త

చపాతీలు తిని, ఆఫీసు పత్రికల్ని క్రమంలో అమర్చినా, ఆలస్యం లేకుండా చకచకా ఉద్యోగ విధుల్ని అవి శ్రాంతంగా నిర్వహించినా, బ్యాంకుకు వచ్చేవారికి తెలియ నప్పుడు సహనంతో వారికి కావలసినవి రాసిచ్చి సాయ పడినా అన్నింటి మానవ సంబంధాల నిబద్ధత ఒక క్రమ పద్ధతిలో స్టాలిన్ సంతోషంగా నిర్వర్తించాడు. మొదట్లో కథానాయకుడు ద్వేషాన్ని చూపినా, క్లర్కు అనవసర ఆవేశాన్ని ప్రకటించినా స్టాలిన్ చిరునవ్వుతోనే స్వీకరిం చాడు. అతడి దారిలోనికి క్రమంగా అందర్నీ మనసుతో లాక్కున్నాడు. మానవ సంబంధాల రుచి ఎంత బాగుం టుందో చవిచూపాడు.

వ్యక్తిత్వాలు ఎప్పుడూ అత్యున్నతంగా తీర్చిదిద్దబడాలి. ఈ సమాజంలోని ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరితోనూ కని పించని బంధం ఉంటుంది. అది మానవీయ కోణంలో స్పందించేలా చేస్తుంది. వాటికి మొదటి బీజం కుటుంబం నేర్పుతుంది. విద్య విజ్ఞానాన్ని, వినయాన్ని నేర్పుతుంది. గురువులు ఎంత ఎదిగినా ఒదిగి ఉండు అని నేర్పుతారు. ప్రతి ఒక్కరి నుండి ఏదో ఒకటి నేర్చుకుంటూ ఎవరినీ నొప్పించని తీరు అందరి అవసరాలను గమనిస్తూ బతికే బతుకు, ధన్యత చేకూరుస్తుంది. అలాంటివారు అందరి హృదయాలలోనూ కొలువుంటారు. అతనిలా మనం లేమే అనే ఈర్ష్య, అసూయ కథానాయకుడిలో కలిగినా అది అతడిలోని మరుగునపడిన మానవ సంబంధాలను తట్టి లేపుకునే క్రమంలో అంతర్భాగం. అందుకే స్టాలిన్‌వంటి వారు వెళ్ళిపోయినా అతడు వదిలి వెళ్ళిన మానవీయ కోణాలు, మానవ సంబంధాలు మిగిలిన వారందరిలోనూ చిగురించాయి. ఈనాటి సమాజానికి అలాంటి ప్రక్షాళన అవసరం. అందుకే మరెందరో స్టాలిన్లు తయారవ్వాలన్న ఉద్దేశ్యం ప్రతి వాక్యంలోనూ రచయిత వెల్లివిరిపించారు. ఈ విశ్వమంతా మానవ సంబంధాల సౌభాగ్యం, సుగంధం వెదజల్లాలని ఆకాంక్షించారు.

**అదీ...అమ్మంటే... కథ :**

లింగమూర్తి తండ్రి మరణానంతరం తల్లి, భార్యా, కొడుకులతో ఉంటూ వ్యవసాయం చేసుకునే వాడు. అతడి భార్య, కొడుకు ఇసక పనులకు వెళ్ళినపుడు, ట్రాక్టరు కిందపడి చనిపోతారు అమ్మాకొడుకులు మాత్రం కాలాన్ని వెళ్లబుచ్చేవారు. ఎనభై ఏళ్ళు దాటిన తల్లి శాంతమ్మ తనకు కాశీ విశ్వేశ్వరుని చూపించమని లింగమూర్తిని కోరుతుంది. ఆమె కోరిక విని ఊరిలోవారు అది సాధ్యం అయ్యేపని కాదనుకుంటారు. కానీ లింగమూర్తి ఉన్న ఎకరాని, ఎడ్లను తాకట్టుపెట్టి తల్లిని తీసుకుని బయల్దేరుతాడు. రైళ్ళు మారుకుంటూ భాషరాని చోట ఆ కొడుకు ఎలాగోలా కాశీకి దగ్గరి ప్రాంతానికి తల్లిని తీసుకెళ్తాడు. ఆమె నడవలేకపోవడంతో కావడిలో కూర్చోబెట్టుకుని మోసి దైవ దర్శనం చేయిస్తాడు. దేవుని చూసి ఆమె అక్కడే ఆనందంగా కళ్లు మూస్తుంది. క్రతువులను ముగించి లింగమూర్తి ఊరికి చేరుకుంటాడు. కొంత కాలం తర్వాత అతడు మరణించి దేవలోకం చేరి ఒక వరసలో నిలబడతాడు. ఇంతలో దేవేంద్రుడు వచ్చి మీరు నేరుగా నా వద్దకు రావలసినవారు అని చెప్పడంలో లింగమూర్తిని తీసుకెళ్తాడు. అక్కడకు ముందే చేరివున్న తల్లి కొడుకుని చూసి సంతోషంగా దగ్గరకు తీసు కుంటుంది.

**విశ్లేషణ :**

మానవ సంబంధాల్లోని తల్లీ, బిడ్డల అనుబంధాలు, బాధ్యతల గొప్పతనాన్ని ఈ కథ చాటింది. తల్లి సంతానాన్ని ప్రేమించి తీర్చిదిద్దడాన్ని సంపూర్ణ హృదయ వాత్సల్యంతో చేస్తుంది. ఆమె రక్తాన్ని పంచి ఆ బిడ్డ ఎదుగుదలకు అనుక్షణం తపించి అరచేతుల్లో బిడ్డల్ని నడిపిస్తుంది. ఇక అమ్మ జన్మనిస్తే నేలమీదకు వచ్చిన బిడ్డ తానెదిగి కన్నవారి కంటి దీపమై వారి వృద్ధాప్యంలో ఊతకర్రగా నిలుస్తాడు. అదే ధర్మం. ఋణానుబంధాల నెలవులై, విలువల ప్రోదిగా ఉండే కుటుంబాలు మానవ సంబంధాలను తరాలకు నిలిపేవి. అటువంటి ఓ తల్లీ కొడుకుల కథగా బంధంతో ముడివేసుకున్న బాధ్యత ఎలా ఉండాలో తెలిపింది. ఏరు దాటాక తెప్పని తగ లేస్తున్న సంతానాలు నేడున్నాయి. వీరికి బుద్ధి వచ్చేలా అమ్మకోసం దేన్నైనా సమకూర్చి ఆమె సంతోషానికి కారణమై ఆమెని సంతృప్తిగా కన్నుమూసేలా చూడాలని ఈ కథ ప్రబోధించింది. విలువ కట్టలేని అనుబంధాల

ముందు మిగిలినవన్నీ దిగదుడుపు. దీన్ని గ్రహించక డబ్బు, ఆస్తుల్ని పంచుకుని వృద్ధులైన అమ్మానాన్నల్ని పట్టించుకోని సంతానాలకు ఈ కథ కళ్ళు తెరిపించగలదు. అటువంటి ఉద్దేశ్యాన్ని ప్రతీ అక్షరంలోనూ కనబరిచిన ఇటువంటి కథలు నేడెంతో అవసరం అని నిరూపించు కుంది.

సమిష్టి కుటుంబాలు దాదాపుగా పోయి చిన్న కుటుంబాలుంటున్న రోజుల్లో అమ్మ, నాన్న, బిడ్డ ఉండే ఇళ్ళు తయారవుతున్నాయి. బిడ్డ పెరిగి పెద్దై పెళ్ళాడిన అనంతరం అతడికో సంసారం ఏర్పడగానే తల్లి, తండ్రి చేదుగా తోస్తున్నారు. కానీ అమ్మే దైవంగా, అమ్మమాటే శాసనంగా తలిచే లింగమూర్తి వంటి వారూ ఉన్నారని రచయిత చెప్పడంతో పాటు ఆ ఆదర్శవంత పాత్రని మార్గదర్శనం చేసారు. మానవ సంబంధాల ముందు కష్టాలు, ఆస్తులు, డబ్బు అన్నవి అతి సాధారణాలు. అవి లేకున్నా బాధ్యతలు చూపి, విలువలతో ఉంటే, బంధాలను నిలుపుకుంటే అది గొప్ప. అటువంటి వారి ముందు ఆ దేవతలు కూడా తలనివంచగలరు. దేవేంద్రుడు లింగమూర్తిని ఉద్దేశిస్తూ పలికిన మాటలు మానవసంబంధాలను నిలుపుకున్నవాడి బతుకే ధన్యమని తెలుపుతున్నాయి.

"తమరిలాంటి తల్లి సేవలో సేదతీరిన పుత్రులు మాలాంటి దేవేంద్రులకన్నా గొప్పవారు. మేము నీ సేవకులము. జన్మనిచ్చిన తల్లి ఋణం తీర్చుకోవటం అందరికీ అంత సులభము కాదు. స్వార్థముతో, కపటముతో, అసత్యముతో తాండవమాడుతున్న యీ సృష్టిలో కన్నతల్లి కోసం సర్వం తృణీకరించి, విసర్జన క్రియలను కూడా విస్మరించి, ఎంతో ఓపికతో, ఎంతో ప్రేమతో, ఎంతో బాధ్యతతో కాశీ విశ్వేశ్వరుని దర్శన భాగ్యము కల్పించిన తమరిలాంటి పుత్రులకు మేము దాసోహము కావలె. రండి మహానుభావా"[2]

ఇలా సాదర ఆహ్వానాన్ని అందిస్తూ, స్వర్గలోకానికి స్వాగతం పలికిన దేవేంద్రుని మాటల్లో మానవ సంబంధాలను నిలుపుకునేవారి ప్రాముఖ్యత గుర్తింపబడింది. లింగమూర్తి ఆదర్శం. ఆత్మీయత, బాధ్యత ముందు తామెంతో చిన్నవారిమని అనడం గొప్ప, కన్నవారి ఋణాన్ని తీర్చుకునేందుకు శ్రద్ధని చూపి కష్టాలకు ఓర్చిన ఉత్తములకు ప్రశంస అనేది ఇహపరాల్లో లభిస్తుంది. మానవ సంబంధాల ఔన్నత్యానికి ఇంతకన్నా నిదర్శనం మరొకటి ఉండదు. లింగమూర్తిని తల్లి కాశీకి తీసుకెళ్ళ మనగా అది తలకు మించిన భారం అనుకోలేదు. ఆస్తిని అమ్ముకుని వెళ్ళడానికి సిద్ధపడ్డాడు. 'ఆ మాత్రం అమ్మ అడిగితే కొడుకుగా నేను తీర్చకపోతే నేను కొడుకునా...' అనుకున్నాడు. నడవలేని తల్లిని డోలీలో మోసుకెళ్ళిన తనయుడు. ఒక పల్లెటూరివాడు, లోకం తెలియనివాడు వ్యయప్రయాసలకు ఓర్చి అమ్మని సంతృప్తిపరచడం సామాన్య విషయంకాదు. తల్లి అనారోగ్యంతో బాధ పడుతున్నా పట్టించుకోక కనీసం పక్కవీధి వైద్యునివద్దకు తీసుకెళ్ళని సంతానాలున్నాయి. రూపాయిని వెచ్చించడం దండగ అనుకుంటూ ఓ పండో, కాయో కోరిన తల్లి జిహ్వాచాపల్యాన్ని తీర్చనివారున్నారు. అటువంటివారు అమ్మ విలువనే కాక మానవ సంబంధాల విలువనూ ఎరగనివారు. అటువంటి వారికి ఇహపరాల్లో చోటులేదు. వారెలా జీవించినా వారి బతుకు వ్యర్థం. మానవ సంబంధాల పట్ల విశ్వాసం, బాధ్యత తెలియజేయడంలో భాగంగా రచయిత లింగమూర్తి పాత్రని ఆదర్శనీయంగా వ్యక్తపరిచారు. మానవ సంబంధాలకు తావు లేకుండా పోతున్న తరుణాల్లో అమ్మా నాన్నలను పట్టించుకోని వారుంటున్నారు. వారికి రక్తం పంచి ఇంత వారిని చేసిన కన్నవారినికూడా వాడుకోవటమే తెలుసు. ఇక వృద్ధాప్యపు కష్టాలు ఒకవైపు, పిల్లల నిరాదరణలు మరోవైపు పెద్ద తరాన్ని కృంగదీస్తాయి. నోరు విప్పి నాకు ఇది కావాలని అడిగినా ఛీత్కరించి, రూపాయి లెక్కలు వేసేవారిని చూస్తున్నాం. రేపో, మాపో పోయే తల్లినో, తండ్రినో ఇతరత్రా ప్రాంతాల్లో విడిచిపెట్టి చేయి దులపుకునే దుర్మార్గపు ఉదంతాలకు లెక్కలేదు. అలాంటప్పుడు లింగమూర్తి వంటి వారి గురించి తెలియజేయటంలో ఒక మార్పుని తేవాలని అనుకోవచ్చు. అమ్మని అంతగా ప్రేమించే తనయులను చూసి కొంతైనా ఆత్మపరిశీలన జరిగితే మానవ సంబంధాల ప్రాధాన్యతని గుర్తించగలరు.

అటువంటి ప్రయోజనాన్ని ఈ కథ కోరింది. నేను బాగుండాలి అనుకోకుండా, అమ్మ తృప్తి చెందితేనే నేను ఆనందించగలనని సుదూరాలకు పయనమవ్వడంలో పలు కష్టనష్టాలకు ఓర్చిన లింగమూర్తి వంటి వారి స్మరణ ఎంతైనా అవసరం. మనిషి జన్మ అనుబంధాలను నిలుపుకోవటంలో మానవ సంబంధాల సాఫల్యత సిద్ధిస్తుందనే మార్గదర్శకత కథ ద్వారా లభించింది.

**గచ్చు కథ :**

కథానాయకుడు, అతడి చెల్లెలు బాల్యానందాలను పొందుతారు. రావూజీ అనే బంధువు చదరంగాన్ని నేర్పగా, తండ్రి ఇంటి గచ్చుపై చదరంగపు గడులను గీయించగా, వారి ఆట, పాట, నిద్ర అంతా ఆ గచ్చు మీదే కొనసాగేది. కూతురు పెరిగి పెద్దయ్యాక అదే ఊరి వ్యక్తితో కథానాయకుని తండ్రి ఆమె పెళ్లి చేసి, ఆ ఇంటిని వారికి ఇస్తాడు. కథానాయకుడు పట్నంలో కన్నవారిని తన భార్యా, బిడ్డలవద్దుంచి మిలటరీలో చేరుతాడు. తండ్రి చనిపోయినపుడు, మరో నాలుగుసార్లు వచ్చినా చెల్లి వద్దకు వెళ్ళి ఉండే అవకాశం ఆ అన్నకు లభించలేదు. ఇక ఓ సారి మాత్రం చెల్లెలి వద్దకు బయల్దేరి జ్ఞాపకాల నెమరుతో ఊరెళ్తాడు. అన్నని చూసిన చెల్లి ఆనందిస్తుంది. ఇంటిని పూర్తిగా మార్చి కట్టినా భర్త, పిల్లలు గచ్చుని మార్చాలన్నా ఆ చెల్లి మాత్రం అందుకు ఒప్పుకోదు. తన గుర్తుగా గచ్చుని చెల్లి అలా ఉంచేయడాన్ని చూసిన అన్న ఉప్పొంగిపోతాడు.

**విశ్లేషణ :**

మానవ సంబంధాల్లో తోబుట్టువుల అనుబంధాల ప్రాముఖ్యాన్ని కళ్ళముందుంచిన ఈ కథ ఆత్మీయ విలువలకు నెలవైంది. రక్తసంబంధాలను మరచి ఎవరికి వారవుతున్న తరుణాల్లో ఆ బంధం అనేది ఎంత గట్టిదో, అందులోని అనురాగ స్పర్శలెలాంటివో కళ్లముందుంచింది. సాధారణంగా ప్రతీ ఇంటా తల్లిదండ్రుల పెంపకంలో అన్నా, అక్క, తమ్ముడు, చెల్లి వంటి వరసలతో పిల్లలంతా కలిసి పెరుగుతారు. ముందు వెనుకలుగా పుట్టినా ఒకే రక్తం పంచుకున్న వారి మధ్య అనుబంధాలెంతో బలమైనవి. అవి ఆటలు, మాటలు, చిరు గొడవలు, అల్లర్లు, అభిమానాలు వంటి వాటన్నింటిలోనూ తొంగి చూస్తూనే ఉంటాయి. ఒకరంటే ఒకరికి ఉండే దగ్గరితనం ప్రతీ క్షణం కనిపిస్తూనే ఉంటుంది. అది బాల్యంలో, విద్యాభ్యాసంలో, పెళ్లిళ్ళు, వాటి అనంతరపు కాలంలోనూ ప్రత్యేకమైనది. ఎప్పటికీ మరపురాని, మరచిపోలేని రక్త బంధం పటిష్టమైనదై అల్లుకుని ఎప్పటికీ నిలిచిపోతుంది. అది జ్ఞాపకాలు, రాకపోకలు, అండగా నిలవడాల్లో బయటపడుతూనే ఉంటుంది. కానీ ఆధునిక కాలాన్ని గమనించి చూస్తే పిల్లలు కన్నవారి సంరక్షణ దశను దాటి ఎవరికి వారు స్వతంత్ర్య జీవనాన్ని పొందుతున్నారు. అలా పెళ్ళిళ్ళైన తర్వాత క్రమంగా ఎవరి సంసారాలు, కుటుంబాలు వారివైపోతున్నాయి. ఇలా క్రమంగా ముందున్న అనుబంధాలు తర్వాత కానరాక దూరమైపోతున్న నేపథ్యంలో ఈ కథ అనుబంధాల ప్రాముఖ్యతని తెలియపరిచింది.

రక్త బంధాల్లో ఓ తల్లికి పుట్టిన బిడ్డల మధ్య సంబంధం ఉన్నతమైనది. ముఖ్యంగా అన్నా, చెల్లెళ్ళయితే బాల్యం నుండీ వారి అనుబంధం అన్న రక్షణ, శిక్షణలో చెల్లి బతుకు చల్లదనపు ఛాయల్లో నిత్య సజీవంగా ఒక ధైర్యం, ఆత్మ సంతృప్తిని అందుకుంటూ సాగిపోతుంది. అది ఎన్ని సంవత్సరాలు గడిచినా, ఎంతగా ఎదిగి ఎవరికి వారు వారివారి కుటుంబ జీవనాల్లో ఉన్నా గుండెల్లో నిలిచిపోతుంది. అందుకే రచయిత ఒక చెల్లి అన్నతో అంటోన్న మాటల్లో ఆ నిత్యజీవహరితాన్ని చూపించారు.

“నీవు దగ్గరగా లేకపోయినా నిన్ను ఎలా మరుస్తాననుకున్నావు? ఇదిగో ఈ గచ్చు చూడరా. నీ గుర్తుగా దీన్నలాగే ఉంచేసుకున్నాను. మనం ఈ గచ్చు మీద ఆడిన ఆటలు ఎలా మరువగలను? మీ బావగారు, పిల్లలూ పాత ఇంటిని కూల్చేసి కొత్త ఇంటిని కట్టిస్తుంటే ఈ పాత గచ్చు ఇంకెందుకంటూ గొడవ చేశారు. అయినా మన ప్రేమలు వీళ్ళకెలా తెలుస్తాయిరా...”[3]

మనసుకి హత్తుకుంటూ మన తోబుట్టువులను కూడా గుర్తు చేస్తూ, ఆ రక్త స్పర్శని జ్ఞప్తికి తెచ్చేలా ఈ చెల్లి మాటలున్నాయి. బాల్యం, విద్యాభ్యాసం, యవ్వనం కలిసి సాగినా పెళ్లి అన్నది అన్నా చెల్లెళ్ళ, ఆవాసాన్ని వేరు

చేస్తుంది. చెల్లి అత్తారింట భర్తని చేరగా, అన్న తన జీవనాధారమున్న చోట స్థిరపడతాడు. ఇప్పుడైతే అప్పుడప్పుడూ ఫోన్ పలకరింతలున్నా, పూర్వమైతే ఉత్తరాలే ఆ మాటల్ని మోసుకొచ్చేవి.ఇక కథానాయకునిలా ఏ సైన్యంలో ఎక్కడో దేశ సరిహద్దుల్లో ఉండగా ఎప్పుడో తప్ప కలిసే అవకాశం లేదు. అలాంటప్పుడు మనసు పొరల్లో నిక్షిప్తమైవున్న అనుభూతుల్ని ప్రతీ క్షణం ముందుంచే 'ఇంటి గచ్చు' అయినా ఒక అపురూపమే. అదే వారి బాల్యాన్ని, ఆడుకున్నా, పోట్లాడుకున్నా ఆ తమాషాల వేదికై మోస్తూ ఉంటుంది. కళ్ళముందు 'గచ్చు' ఉన్నప్పుడు అన్న తనతోనే ఉన్నట్టుగా భావింపజేసే ఆనందం ఒకరితో ఒకరు దూరమయ్యారని అనిపించదు. అన్న రక్షాబంధనం 'నీకు రక్ష' అన్నట్లుగానే నేనున్నాగా' అనే భరోసాని అత్తింటి పుట్టింటి బలాన్నిచ్చిన గచ్చు ఓ నిర్జీవం కాదు. అదో సజీవం అది మానవ సంబంధాల స్పర్శని అందించే ఓ విశిష్టతని నింపుకుంది. చిరుపాదాలు కదలాడిన నేల, కాలం దొర్లినా తిరుగాడే పాదాలకు అనుబంధాలకు గుర్తుగా తాకుతుంది. అలా ఎప్పటికీ వీడని సజీవ రక్త బంధాన్ని చవిచూడటం ముఖ్యం. అందుకే తప్పక మనుషులు వేరువేరు చోట్ల ఉన్నా మనసులు అతి సామీప్యంగా ఉన్నట్లు జ్ఞాపకాలే ఉంచుతాయి. వివరిస్తున్న తీరుతో ప్రతీ ఒక్కరి తోబుట్టువులను గుర్తుకు వచ్చేలా చేస్తూ ఆత్మీయతల్ని తట్టి లేపారు. దూరాలలో నిలిచినందుకు బంధాలూ మరుగుపడి మాయమైతే రక్త బంధాల విలువని కూడా నిలుపుకోలేం. అలా జరగనివ్వకుండా మనసుల్ని గమనించి వెలువరించిన కథ ద్వారా మనుషుల్ని తట్టిలేపారు.

ఆధునిక కాలంలో 'నేనున్నా' అనే భరోసా రక్త బంధాలున్న తోబుట్టువుల్లో కానరావటం లేదు. ఏదో ఓ తండ్రి బిడ్డలుగా అమ్మ చెంత పెరిగి ఎవరిళ్లకు వారెళ్ళిపోయాం అనే అపరిచితత్వాన్ని పొందుతున్నారు. మాటలు, రాకపోకలు కూడా లేని ఏదో దూరపు చుట్టరికాల్లా మిగిలిపోతుండటం చూస్తూనే ఉన్నాం. పైగా ఆస్తుల పంపకాలు, అమ్మ నగల సొంతాల విషయంలో నీకా, నాకా అంటూ వేసుకునే వాటాలు కోర్టు మెట్లెక్కడం జరుగుతోంది. చివరకు డబ్బు ఆస్తులకై చంపుకోడానికీ వెనకాడని ఘటనలు వింటూ, కంట ఉండే డబ్బు మాయ, మత్తు రక్త బంధాలను తగలెట్టేస్తోందని గుండె బరువెక్కక మానదు. అలాగే అన్నా, చెల్లెళ్లకు పెళ్లిళ్ళతో ఏర్పడిన కొత్త బంధాల్లో వదినా, ఆడపడుచుల పంతాలు, సాధింపులు ఉంటున్నాయి. అదే విధంగా బావా బావమరుదుల పోటీలు రెండిళ్ళనూ దూరం చేయడం శోచనీయం. ఇక వారి పిల్లలు, వీరి పిల్లలు చదువులు, ఉద్యోగాల సాధన, స్థాయిలను పోల్చుకుంటూ కొంత ఈర్ష్య, అసూయలతో గీతల్ని గీసుకోవడం తెలియనివి కావు. అలాంటివి తగదనీ, మానవ సంబంధాలను కలిపి ఉంచుకునే రీతిలో తోడపుట్టినవారు పుట్టింది మొదలు, పోయేదాకా కలిసి ఉండాలని కోరుకోవటమే కథ యొక్క ఉద్దేశ్యం. ఇక జ్ఞాపకాలను, అనుబంధాలను సజీవంగా ఉంచేవి ఏదైనాగానీ వాటిని నిలుపుకోవటంలో ఒక దగ్గరి భావన ఉంటుంది. కథానాయకుని తండ్రి ఉన్న ఇంటిని కూతురికి ఇస్తే అందులో తనకీ భాగం ఉందని అనని ఓ అన్నగా కథానాయకుడు విలువలున్నవాడు. చెల్లి బాగుకోరే అన్న తీరు ఇలా ఉంటుందని గ్రహించవచ్చు. రూపాయి వద్ద శత్రువుల్లా కొట్టుకునే వారికి హితవు పలుకుతోన్న పాత్రగా ఎంచవచ్చు. డబ్బుకన్నా ఆత్మీయతే గొప్పదని గ్రహిస్తే అక్కడ మానవ సంబంధాలు వర్థిల్లగలవు.

**మామ్మ :**

కథానాయకుడు ఉద్యోగబదిలీపై ఓ ఊరికి వెళ్తాడు. నెలరోజుల అనంతరం ఒక పనిమనిషి పనికై దొరికిందని అతడి భార్య ఆనందంగా చెప్తుంది. సరిగారాక మానేసే పనివారి వల్ల అతడికి వారంటే చిన్న చూపు కానీ పనికై కుదిరిన మామ్మ పనిచేసే విధానం, సెలవు పెట్టనితీరు, ఆత్మాభిమానం, నమ్మదగినతనాలు అతడికి త్వరలోనే తెలిసొస్తాయి. ఓ రోజు అదే ఊరిలో ఉన్న తన అన్నకి ప్రమాదం జరిగి ఆసుపత్రిలో ఉన్నాడని తల్లి ఫోను చేస్తుంది. అతడికి అవసరమైన రక్త శ్రేణి తన కొడుక్కి ఉన్నా మర్నాడు అతడికి పరీక్ష ఉండటంతో రక్తాన్ని అందివ్వలేక కథానాయకుడు ఆవేదన చెందుతాడు. కానీ

మామ్మ తన నలుగురు కొడుకులను ఆసుపత్రికి పంపిందని ఆమె చిన్నకొడుకు రక్తం సరిపడిందని తల్లి తిరిగి ఫోన్ చేసి చెప్తుంది. మామ్మకు వెంటనే ధన్యవాదాలు చెప్పాలని ఆమె ఇంటికెళ్తాడు. అక్కడ ఆమె మరణించిందని దహన సంస్కారాల ఏర్పాట్లు చేస్తుండటం చూస్తాడు. తానే తలకొరివి పెడతానని కథానాయకుడు ఆమె కొడుకులకు చెప్తాడు.

**విశ్లేషణ :**

మానవ సంబంధాల ప్రాముఖ్యతని తెలిపిన కథ ఇది. మానవత్వం అన్నది ఉన్నప్పుడు మనిషికి, మనిషి ఏమీ కాకున్నా తోటివాడి కష్టానికి స్పందించగలడు. ఆ స్పందనే వ్యక్తులను కలిపి ఉంచే సూత్రం. అది సమాజంలోని ప్రతివ్యక్తికీ సంధానించబడి ఉన్నప్పుడు ఒకరినుండి మరొకరికి ఆసరాగా, భరోసాగా లభిస్తుంది. సాటివాడి అవసరాన్ని గమనించి తాను చేయగలిగినది చేయటానికి కోట్లు అవసరం లేదు, అలాగే కోట్లు కరిగిపోతాయన్న బాధలేదు. కేవలం పరోపకార బుద్ధి నాలాంటి మనిషేనన్న భావన ఉంటే చాలు. అటువంటి ఒక ఔన్నత్యపు వ్యక్తిత్వాన్ని పరిచయం చేసిన కథగా నిలిచి, సమాజంలో మనుషుల మధ్య సంబంధాలు ఏ రూపంలో ఉండాలో వివరించింది. మానవ సంబంధాల ప్రాధాన్యతతో జీవించే వారి బతుకులు ధన్యమైనవి. వారి జీవన విధానం కొందరికి స్మరణగామారి మార్గదర్శకతని అందించగలదు. నా గురించి తప్ప ఇతరుల గురించి నాకెందుకనే స్వార్థతత్వాలు నెలకొన్న నేటి సమాజానికి ఇటువంటి కథలు ఎంతో అవసరం. ఈ నేల మీద మానవత ఉన్న వ్యక్తులున్నందువల్లే కరుణ, మానవత్వం వంటి వాటి ఉనికి నిలిచి మానవ సంబంధాల మనుగడ కొనసాగుతోంది. గమనించి చూస్తే సమాజాన్ని మొత్తం ఉద్ధరించడం నా చేత కాదు, అనుకునే బాధ్యతని విస్మరించేవారే అధికం. కానీ నావంతుగా నా చుట్టూ ఉన్నవారికి నేను ఎంతో కొంత విధిగా చేయగలను అనేది ప్రధానం. ప్రతీదీ లాభనష్టాల లెక్కలు వేయక చేయందివ్వటం అవసరమని ఈ కథ తెలిపింది.

సమాజమంతా వ్యక్తులమయమే అయినా ఒకరి అవసరాన్ని గుర్తించే వారు తక్కువ. అటువంటివారు తమని ఎదుటివాడు అడగాలి అనుకోరు. ఎదుటి వాడు అడిగితే అప్పుడు చేద్దాంలే అంటూ మిన్నకుండిపోరు. అందులోనూ కష్టాన్ని చూసి తీర్చాలనుకునే గుణం గొప్పది. మామ్మ చేసిన సాయం గురించి కథానాయకుని తల్లి చెప్పిన మాటలే ఇందుకు సాక్ష్యంగా ఉన్నాయి.

“చాలా సంతోషంరా బాబూ! నీవు చెప్పావంట కదా! మీ పనిమనిషి వాళ్ళ నలుగురిఅబ్బాయిలను హాస్పిటల్‌కి పంపించింది. వాళ్ళలో చిన్నబ్బాయి బ్లడ్ గ్రూప్ సరిపోయింది. ఆ అబ్బాయి రక్తం ఇస్తున్నాడు. ఆ అబ్బాయి రక్తం ఇవ్వకపోతే మన అన్నయ్య మనకు లేనట్లేరా”[4]

కథానాయకునితో ఆమె అంటోన్న మాటలు పని మనిషి అయిన మామ్మ గురించి సాగాయి. నిజానికి ఆమెని కథానాయకుడు సాయాన్ని కోరలేదు. తన అన్న చావుబతుకుల మధ్య ఉన్నాడనీ, రక్తం అవసరమనీ భార్యకు చెప్తుండగా పనిమనిషి అయిన మామ్మ వింది. ఇంటికి వెళ్ళి కొడుకులను వైద్యశాలకు పంపింది. పేదరాలైనాగానీ మనసుకి పెద్దరాలు అయ్యింది. ఏ సంబంధం లేకున్నా ప్రాణాలకు విలువిచ్చి జీవాన్ని నిలపటం అన్నది చిన్న విషయం కాదు. అందులోనూ తనంతట తానుగా తనకు అపరిచితమైన వ్యక్తికి జీవం పోయాలని తపించడంలో మానవ సంబంధాల ఔన్నత్యం ఎలాంటిదో తెలుస్తోంది. ఆమె, ఆమె మాటని విని వైద్యశాలకు వెళ్ళిన కొడుకులు ఒక వ్యక్తి ప్రాణాన్నే కాక కుటుంబాన్ని యావత్తూ నిలిపినవారు. ఓ కుటుంబ పెద్ద జీవితంతో ఇంటి సభ్యుల భవిష్యత్ యావత్తూ ముడిపడి ఉంటుంది. అలాంటప్పుడు వారు చేసిన సాయం చిన్నది కాదు. అందులోనూ ప్రత్యుపకారాన్నో, ఋణాన్నో దృష్టిలో పెట్టుకున్న స్పందనగా కాక సాటి మనిషికి అండగా నిలవడం మెచ్చుకోదగినది. అలాగే ఎన్నికల సమయంలో అభ్యర్థులు పంచిన డబ్బుని అందుకున్న మామ్మ, ఆ డబ్బుతో రోడ్డు పక్కన బస్ షెల్టర్‌లో కొద్ది రోజులుగా లేవలేకున్న ఓ వృద్ధ అనాథకు ఒక దుప్పటి, పళ్ళు, రొట్టె కొనిచ్చింది. అలా ఆ డబ్బుకి ఒక సార్థకతనిచ్చి తనకు న్యాయం అనిపించిన పనిని చేసింది. మానవతని

చూపడం, కష్టాల్లో ఉన్నవారి పట్ల కనికరాన్ని బాధ్యతని చూపడం మానవ సంబంధాల విలువ తెలిసిన మనుషులకే సాధ్యం. కళ్ళముందు ప్రాణం పోతున్నా పట్టించుకోని వారున్న చోట మామ్మ వంటి వారు ఉండటం గొప్ప విషయం. ఆమెని చూసైనా ఆమె గురించి విని అయినా మనిషికి ఆసరాను ఇవ్వాలని ప్రేరేపించడంలో ఆమెని ఓ మార్గదర్శక పాత్రని చేసారు.

మనిషికి మనిషి ఏమీ కాకున్నా కళ్ళ ముందు కనిపించే దీనత్వం, చెవికి వినిపించే ఆక్రందనలపట్ల స్పందించాలి. కానీ నేటి వ్యక్తి స్వార్థాలు అయినవారినే కాకుండా, మరెవరి వైపూ చూడనివ్వటం లేదు. నాలుగిళ్ళలో పని చేసే పేదరాలి వద్ద ధనం లేకున్నా హృదయం నిండా 'పరోప కారార్థం ఇదం శరీరం' అన్నదే నిండి ఉంది. చెయ్యాలన్న గుణం ఉండాలేగానీ, దాన్ని ఆచరించి చూపడం అనేది సులువవుతుంది. కానీ నేటి మనిషి 'నాకు అవసరం', 'నాకేం సంబంధం', 'నాకేంటి లాభం' అనే ధోరణుల్లో పడ్డాడు. ఫలితంగా సంకుచితత్వం అన్నది మనసుకీ సోకింది. ఎదుటి వాడిని చిన్న చూపు చూడటం, ఇతరుల గురించి ఏ మాత్రం పట్టించుకోకపోవటం వల్ల ఎవరికి వారవుతున్నారు. దీంతో ఎందరో ఆపన్న హస్తాలకోసం ఎదురు చూస్తున్నవారున్నారు. కష్టపడితే తప్ప కడుపు నిండని మామ్మ ఆ కష్టం విలువెరిగినది. అందుకే దాన్ని తీర్చి అవతలి వారి వెన్నుతట్టగలదు. ఇతరులు చేయలేనివి ఆ సామాన్యురాలు చేసింది. విశాల హృదయులు ఎలా ఉంటారో చెప్పూ, మానవ సంబంధాల ప్రాముఖ్యాన్నెరిగి ప్రవర్తించాలన్న సందేశాన్ని రచయిత అందించారు. అందరూ మనుషులు అనిపించుకోరు. అందరివారిగా బతికేవారే అసలైన మనుషులని నిరూపించిన ఈ కథ చుట్టూ ఉన్నవారి కన్నీరు తుడవాలంది. సొంత అన్న విషయంలో కొడుకు పరీక్ష ఉన్నందున రక్తాన్నివ్వలేక కూలబడిన కథానాయకునికన్నా పరుల గురించి యోచించిన మామ్మ గొప్పది. ఇతరుల కష్టం గురించి ఆలోచించగలిగేలా చేస్తూ, స్పందించే శక్తితో ఉండాలన్న ప్రబోధాన్ని జతచేయటం ప్రశంసనీయం.

**పాదసూచికలు :**

1) నాకు నచ్చిన నా కథ-2 (కథాసంకలనం), సంపాదకుడు: ఎన్.కె.బాబు, పుట-235
2) నాకు నచ్చిన నా కథ-1 (కథాసంకలనం), సంపాదకుడు: ఎన్.కె.బాబు, పుట-284
3) నాకు నచ్చిన నా కథ-1 (కథాసంకలనం), సంపాదకుడు: ఎన్.కె.బాబు, పుట-201
4) నాకు నచ్చిన నా కథ-1 (కథాసంకలనం), సంపాదకుడు: ఎన్.కె.బాబు, పుట-116

**ఆధార గ్రంథాలు :**

1) బాబు ఎన్.కె. (2019) నాకు నచ్చిన నా కథ - 1. విజయవాడ : సాహితి ప్రచురణలు
2) బాబు ఎన్.కె. (2019) నాకు నచ్చిన నా కథ - 2. విజయనగరం : ఎన్.కె.పబ్లికేషన్స్
3) వెంకట సుబ్బయ్య వల్లంపాటి (2016) కథాశిల్పం. విజయవాడ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4) శ్రీరామమూర్తి కోడూరి, సంజీవమ్మ పి., వెంకట్రామయ్య డి., నవీన్ అంపశయ్య : మాడభూషి రంగాచార్య స్మారక సంఘం.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# రావి నూతల ప్రేమ కిషోర్ హైకూలు - సామాజిక స్పృహ



- చెరుకూరి వేణు
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,
ద్రవిడ విశ్వవిద్యాలయం

- ఆచార్య ఎస్. చిన్న రెడ్డయ్య
తెలుగు శాఖ,
ద్రవిడ విశ్వవిద్యాలయం

**1. ప్రవేశిక :-**

రావినూతల ప్రేమ కిషోర్ బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రాచీన ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ఔపోశన పట్టాడు. సమకాలీన సమాజాన్ని సమగ్రంగా పరిశీలించాడు. వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలను చూసి చలించి పోయాడు. వాటిని సామాజిక దృక్కోణంతో పరిశోధించి విశ్లేషించాడు. దానికి సాహిత్యాన్ని ఆయుధంగా ఎన్నుకున్నాడు. అలా వ్యక్తీకరణకు 'హైకు' ప్రక్రియను ఎన్నుకున్నాడు. ఇది జపాన్ సాహితీ ప్రక్రియ.

హైకూ, ప్రాస లేని కవితా రూపం. వరుసగా 5, 7 మరియు 5 అక్షరాల మూడు పంక్తులలో అమర్చబడిన 17 అక్షరాలను కలిగి ఉంటుంది. ఈ హైకు మొదట 17వ శతాబ్దంలో కవితా సంప్రదాయాలకు ఒక సంక్షిప్త ప్రతి చర్యగా ఉద్భవించింది. నేడది తెలుగులో విస్తృతంగా ప్రయోగించబడుతున్నది. ఈ హైకూలలో సమకాలీన సామాజిక ఉద్యమాలను, సమస్యలను చిత్రించాడు. అలాంటి వాటిలోని కొన్నింటిని ఇక్కడ పేర్కొని చర్చించడం జరిగింది.

**2. తెలంగాణ ఉద్యమం**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ 1968 లోనే పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. అప్పటి పరిస్థితులకనుగుణంగా ఆనాటి పాలకులు ఆ ఉద్యమాన్ని అణచివేశారని చరిత్ర చెబుతున్నది. ఆ ఘటనలో దాదాపు 360 మంది ప్రాణాలర్పించారని తెలుస్తున్నది. అప్పటికి ఉద్యమం చల్లారినట్లు కనిపించినా మళ్ళీ అపుడపుడు దాని ఉనికి కనిపించ సాగింది. నక్సలైట్ల ద్వారా, ప్రజా సంఘాల ద్వారా వేర్పాటు వాద ధోరణి కనిపిస్తుండేది. 1998లో బెల్లి లలిత ఊరూరూ తిరిగి పాటలు పాడి ప్రజల్లో చైతన్యం తెస్తుండేది. మరో పక్క గద్దరు, అరసం, విరసం వంటి సంస్థలు కూడా చురుగ్గా పనిచేస్తూ తన సహకారాన్ని అందించాయి. దానికి కవులు, కళాకారులు తమ సహకారాన్ని అందిస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు 2000 ప్రాంతంలో ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అనతి కాలంలోనే తెలంగాణ ప్రజలను ఏకం చేయగలిగాడు. అతని ఆధ్వర్యంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడింది. ఆ నేపథ్యాన్ని పురస్కరించుకొని ఎందరో కవులు, కళాకారులు తమ వంతు సహకారాలందిస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రాంతమంతా ఆట పాటలతో సభలు సమావేశాలతో హోరెత్తసాగింది. ఈ స్థితిని కవి రావినూతల ప్రేమ కిషోర్ అల్పాక్షరాలలో అనల్పార్థ రచన అన్నట్లు ఇలా తెలిపాడు.

"రగులుతున్న
నెత్తుటి ముద్ద...
త్యాగాల తెలంగాణ"

(పోరు తెలంగాణ - హైకు 37) అంటాడు కవి.

తెలంగాణ ఉద్యమాన్ని రగులుతున్న నెత్తుటి ముద్దతో పోల్చాడు కవి. ఇదొక అద్భుతమైన పోలిక.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు చాలా ఉత్సాహంగా చురుకుగా పాల్గొన్నారు. వందలాది మంది కళాకారులు "అలాయ్ - బలాయ్" పేరుతో ఆట పాటలతో ఆబాల గోపాలాన్నీ చైతన్య పరిచారు. దాదాపు అన్ని పార్టీల నాయకులు, కార్య కర్తలు ఈ ఉద్యమంలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లె, పట్నం, నగరం అనే తేడా లేకుండా రాష్ట్రమంతా సభలు, సమావేశాలు నిర్వహించారు. అయితే అదే సమయంలో రాష్ట్రాన్ని విభ జించకూడదని సీమాంధ్రలోనూ ఉద్యమం జరిగింది. అయితే తెలంగాణలో ఆత్మార్పణలు ఎక్కువవుతూ వచ్చాయి. చివరికి కేంద్ర ప్రభుత్వం 2 జూన్ 2014 నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

### 3. కుల తత్వం :

భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య కుల సమస్య. ఈ కులం ఎలా రూపు దాల్చిందో సరియైన హేతువును ఎవ్వరూ చెప్పలేకున్నారు. చేసే వృత్తి అనేదే కులం పేరుగా పరిణామం చెంది ఉంటుందని పరిశోధకులు అంటున్నారు. అయితే ఆధ్యాత్మిక గ్రంథాలు మాత్రం యజ్ఞ పురుషుని తలనుంచి బ్రాహ్మణులు, భుజాలనుంచి క్షత్రియులు, తొడలనుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు జన్మించారని చెబుతున్నది. ఐతరేయ బ్రాహ్మణం ఈ విషయాన్ని ప్రకటించే విషయంలో ముందు భాగంలో ఉంది. ఇక ఈ సమాజం లోని కుల తత్వాన్ని గురించి కవి రావినూతల ప్రేమ కిషోర్ ఇలా పేర్కొన్నారు.

"కుల గజ్జి అతనికేకాదు
అతను చదివే పేపర్‌కి
చూసే ఛానెల్‌కి కూడా" (సియ్యు - పు : 22) అంటాడు కవి. ఈమాట అక్షరసత్యమనవచ్చు.

నేడు ఒక్కో పేపరు, న్యూస్ ఛానెల్ ఒక్కో పార్టీకి మద్దతుగా ఉంటున్నాయి. దాని ద్వారా వాళ్ళు చదివే పేపరు, న్యూస్ ఛానెల్‌ను బట్టి వాళ్ళు ఏ పార్టీకి చెందిన వారో కాస్త ఇంగిత జ్ఞానం ఉన్న వాళ్ళు ఎవరైనా గుర్తు పట్టవచ్చు. ఒకప్పుడు ప్రజలు రాజకీయ పార్టీ సిద్ధాంతాలు, పోటీ చేసిన నాయకులను చూసి ఒట్లేసేవారు. ఆ వ్యక్తి సజ్జనుడైతే చాలు పార్టీని చూసేవారు కాదు. నేడు ఆ పరిస్థితి లేదు. కులం, మతం, డబ్బు, మద్యం, మాంసం ఎన్నికల్లో విజయానికి చక్కగా దోహదపడుతున్నాయని చెప్పవచ్చు. ఇన్ని హంగులు ఉన్న వారు మాత్రమే నేడు రాజకీయాల్లో పాల్గొన గలుగుతున్నారు. వీటికి తోడు మంది మార్బలం వెంట ఉండాల్సిందే. కాబట్టి నిజాయితీ పరుడైన సామాన్యుడు నేటి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చట్ట సభల్లో అడుగు పెట్ట లేక పోతున్నాడు. ఇక నిరాడంబరుల సంగతి ఎలా ఉంటుందో చెప్పలేము.

### 4. ఓటుకు నోటు :

ఒకప్పుడు ఓటర్లు నిస్వార్థంగా తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసేవారు. నేడు అలా కాదు. ఓటర్లు తమకేంటి? అని ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే అభ్యర్థులు ఓటర్లకు తాయిలాలిస్తున్నారు. ప్రజలు కూడా నాయకులు డబ్బులు ఎప్పుడు ఇస్తారు? ఎంత ఇస్తారు? అని చర్చించుకుంటూ ఎదురు చూస్తున్నారు. నాయకులు కూడా తమ పార్టీకి ఓటు వేసే వారు ఎందరు? ఇతర పార్టీలకు ఓటు వేసే వారు ఎవ్వరు? అని బేరీజు వేసుకుంటున్నారు. ఆ క్రమం లోనే ఓటరుకు తాయిలాలు పంచుతున్నారు. ఆ విషయాన్ని కవి రావినూతల ప్రేమ కిషోర్ ఇలా తెలిపాడు.

"చీరె... చీప్ లిక్కరు
వాటితో బాటు వంద నోటు...
ఓటరుకి ఇంకేం కావాలి?"

(సియ్యు - పు : 22) అంటాడు కవి రావినూతల ప్రేమ కిషోర్. మద్యం, మాంసం, డబ్బు వెదజల్లితేనే ఓట్లు రాలే పరిస్థితి ఏర్పడింది. ఇలా ఓటును నోటుతో కొనుక్కోవడం లేదా అమ్ముకోవడం రెండూ క్షమించరాని నేరాలు. అది ఓటు నిబంధనలకు విరుద్ధం. అయితే అభ్యర్థులు తన స్వార్థంకోసం ఎదుటి పార్టీ అభ్యర్థిని

ఓడించడంకోసం ఓటర్లకు తాయిలాలు ఇస్తున్నారు. ఇలా ఇవ్వడమన్నది 1990లో ప్రారంభమైంది. అయితే ఆరోజు ఈస్థాయిలో లేదు. ఒక సారా ప్యాకెట్ ఇచ్చి పంపించే వారు. నేడు అది పెరిగి పెరిగి వేల రూపాయలకు చేరింది. అది 2014 నాటికి తారాస్థాయికి చేరిందని చెప్పవచ్చు. ఒక్కో ఓటరుకు ఒక్కో అభ్యర్థి ఐదునుంచి పది వేలు ఇస్తున్నట్లు చెబుతున్నారు. ఈదుష్ట సంస్కృతి ఇంకా పెరుగుతుందని చెప్పవచ్చు. ఇలా డబ్బులు పంచడం, ఉచిత తాయిలాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని దేశ అభివృద్ధికి అవి ఆటంకం కలిగిస్తాయని కోర్టులు, ఎన్నికల కమిషనర్వు, మేధావులు, రాజనీతిజ్ఞులు చెప్పినా రాజకీయ పక్షాల వారు లక్ష్య పెట్టడం లేదు. ఈ అంశాన్ని తెలిపే మరో హైకు ఇలా ఉంది.

" 'ఓటు' వెయ్యి
వెయ్యి ఇవ్వు
వేస్తానన్నాడు ఓటరు" - అని ఓటరు అభిప్రాయాన్ని కవి రావి నూతల ప్రేమ కిషోర్ కుండబద్ధలు కొట్టినట్లు తెలిపాడు. (సియ్యి - పు : 22)

ఓటుకు నోటు ఇవ్వడం ముందుగా అభ్యర్థి మొదలు పెట్టాడా! ఓటరు అడిగాడా! అనే విషయాన్ని నిర్ధారించడం వీలు కాదు. ఆ తర్వాత ఓటర్లు దాన్ని హక్కుగా భావించారు. నేడు అడిగి మరీ తీసికొని ఓటుకు వెళుతున్నారు. ఎందరు పోటీ చేస్తే అందరి వద్ద తీసికుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఓటర్లు గట్టిగా పట్టుబట్టి తీసికుంటున్నారు.

ఉన్నత చదువులు చదువుకున్నవారు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, వివిధ గౌరవ ప్రదమైన వృత్తుల్లో ఉన్నవారు కూడా డబ్బులు ఆశిస్తున్నారు. అది ప్రజల డబ్బే కదా! అంటున్నారు. కావచ్చు. ఆ డబ్బు ప్రజలకు సక్రమ పంథాలో అందాలి. అప్పుడు మాత్రమే ప్రజల సొమ్ము ప్రజలకు ఖర్చు చేసినట్లవుతుంది.

**5. విద్యార్థులు – ఆత్మ హత్యలు :**

నేడు ప్రైవేటు విద్యా సంస్థల్లో ముఖ్యంగా ఇంటర్మీడియట్లో విద్యార్థులు విపరీతమైన ఒత్తిడికి గురవుతున్నారు. మెడిసిన్లో సీటు సంపాదించాలని తల్లి దండ్రులు, ఎలాగైనా మంచి ర్యాంకు తేవాలని కాలేజి యాజమాన్యం తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నారు. ఆ ఒత్తిడికి తట్టుకునే వాళ్ళు తట్టుకుంటున్నారు, భరించలేనివాళ్ళు ఇటు తల్లి దండ్రులకు, అటు లెక్చరర్లకు సమాధానం చెప్పకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో మేధావులు ఆందోళన చెందుతున్నారు. ఆత్మ హత్యల నివారణకు పలు సూచనలు చేస్తున్నారు. అయినా వాటిని యాజమాన్యాలు తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. ఈ అంశాన్ని సమగ్రంగా అవగాహన చేసికున్న కవి రావినూతల ప్రేమ కిషోర్ ఒక హైకూలో ఇలా అంటారు.

"కష్టార్జితాన్ని ఫీజుగా కట్టాడు.
రిసీట్లో శవాన్నిచ్చారు
కంటి దీపాల ఆశల్ని చిదిమేసి" - అంటాడు కవి - రావి నూతల ప్రేమ కిషోర్. (తొలకరి స్వరం - పు : 38)

ఒక తండ్రి తన కష్టార్జితాన్ని పూజిగా కట్టాడు. అయితే కాలేజీ యాజమాన్యం వారు ఆ ఫీజుకు రసీదుగా ఆత్మహత్య చేసుకున్న బిడ్డను ఇస్తున్నారు.

తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని తీసికొచ్చి తమ పిల్లలకు ఫీజు రూపంలో కార్పోరేట్ కాలేజి యాజమాన్యానికి చెల్లిస్తారు. అక్కడ వారు పెట్టే ఒత్తిడి భరించలేక, తల్లిదండ్రుల ఆశలు తీర్చలేక విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో ఒక విద్యా సంస్థకు ఉండాల్సిన వసతులు ఏ ఒక్కటి ప్రైవేటు కాలేజీలకు ఉండవు. లైబ్రరి, ల్యాబ్ ఉండదు. క్రీడా పరికరాలు అస్సలు ఉండవు. అసలు పిజికల్ డైరెక్టరు ఉండరు. విశాలమైన గదులు ఉండవు. ఆటస్థలం ఉండదు. పని వేళలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండవు. కనీసం ప్రయోగ పరికరాలు ఎలా ఉంటాయో కూడా చూడకుండానే ప్రాక్టికల్స్లో వంద శాతం మార్కులు వస్తున్నాయని సామాజిక వేత్తలంటున్నారు. ఇదంతా బహిరంగ రహస్యమే. ఇందులో దాపరికం ఏమీ లేదు. వీరి విద్యాసంస్థల్లో ఎందరు ఆత్మ హత్య చేసుకున్నా ఎలాంటి చర్యలుండవు. ఎందుకంటే ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న వారివే ఆ కళాశాలలు అంటారు మరికొందరు.

**6. ముగింపు :**

ఇలా రావినూతల ప్రేమ కిషోర్ గారు చిరు కవితలైన హైకూ ద్వారా అనేక సాంఘిక అంశాలను పేర్కొని వాటిని చక్కగా విశ్లేషిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నాడు. ఈ హైకూలు నేటి సమాజానికి చాలా అవసరమని చెప్పవచ్చు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయాలు - ప్రయోగాలు - డా॥ సి. నారాయణరెడ్డి
2. రావినూతల ప్రేమ కిషోర్ హైకూలు
3. సమాజ శాస్త్రం - పి. రాజేశ్వరి
4. తెలుగు మౌళికాంశాలు - సం॥ ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి
5. నానీలు - ఆచార్య ఎన్. గోపి
6. తెలుగు సాహిత్య సమీక్ష - రెండోభాగం - ఆచార్య జి. నాగయ్య

★★★

Vol. 22 | Issue 11 | November 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# బోయి భీమన్న కవితా లక్ష్యం – పీడిత ప్రజల అభ్యుదయం



- బానోత్ అనిల్ కుమార్

పద్మ భూషణ్, కళా ప్రపూర్ణ బిరుదులు పొందిన శ్రీ బోయి భీమన్న ప్రధానంగా సాహితివేత్తగా పేరు గడించి నప్పటికి రాజకియవేత్తగా, సంఘ సంస్కర్తగా, సాంస్కృతికోద్ది పకులు గా కూడా ప్రశస్తమైన పాత్ర నిర్వహించారు.

భీమన్న సాహిత్యాన్ని పరిశీలించి చూస్తే వారి వారి సిద్ధాంతాలకు అనుగుణంగా భీమన్న దృక్పథాన్ని అంచనా వేసే అవకాశం ఉంది నాస్తికుడిగా హేతువాదిగా మానవ వాదిగా దళితవాదిగా గాంధేయవాదిగా అంబేద్కర్ వాదిగా భీమన్న దర్శనమిస్తారు భీమన్న సాహిత్యంలో పద్యం గద్యం గేయం శతకం నవల నాటకం వచనం వంటి ప్రక్రియలు ఉన్నాయి ఆయన సాహిత్యాన్ని భిన్న దృక్పథాల కూడలి అని సూత్రీకరించుకోవడం సముచి తంగా ఉంటుంది భీమన్న భిన్న దృక్పథాల్లో బలీయంగా కనిపించేది దళిత దృక్పదమే ఆ విషయంగా అనేక పరిశోధనలు జరిగాయి బోయి భీమన్న కవితా లక్ష్యం పీడిత ప్రజల అభ్యుదయం.

బోయి భీమన్న బాల్య యవ్వన కాలాల నాటికి సమాజంలో ఎక్కడ చూసినా గుడిసెలు పాకలు, పూరి కొంపలు కనిపించేవి వాటి చుట్టూ మురికి మూర?త్వం నిరుద్యోగం నిరాశ కనిపించేవి నేటికీ కనిపిస్తాయి భీమన్న వీటిని రూపుమాపేందుకు ఏ మతం ఏ దేవుడు ఏ ప్రణాళికలు వేశారు ఆ ప్రణాళికలు ఎందుకు సర్వజన శ్రేయస్కరాలు కాకపోయాయి దానికి ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు.

కాబట్టి -

“ప్రజలు తమ చెడ్డలను నక్కలకు
పులులకు వదిలేసి కూర్చున్నంతకాలం
ఏ సోషలిస్టు పథకం గతైనా ఇంతే!
ఆకలి లేకుండా వేటాడదు మృగమైన
ఏ ఫలసిద్ధి అయినా ఆత్మ ప్రేరణ తోడిదే
ఇరవై సూత్రాలే కానీ
అరవై నేత్రాలే కానీ
తెరచి చూసినప్పుడే వెలుగు
అమలు జరిపినప్పుడే అభ్యుదయం
అప్పుడే ఈ గుడిసెలు గృహాలు కావడం
ఈ శవాలే శివువై లేవడం” అన్నారు.

అందుకే జీవితానికి లక్ష్యం ఏమిటని కవి తనను తానే ప్రశ్నించుకుని జీవించడమే జీవిత లక్ష్యం, ఎలా జీవించినా సరే అన్నారు. కానీ ఇంతలోనే బ్రహ్మకే లేని లక్ష్యం నీకూ నాకూ ఎందుకు అంటాడు. ఈ ప్రశ్నకి

సమాధానం బ్రహ్మ చేతిలోనే లేదన్నాడు. ఆ బ్రహ్మకే ఏం చేయాలో తెలియదు. తెలియకుండానే తోచినట్లల్లా చేసేస్తున్నాడు. అందుకేనేమో "బియ్యపు గింజల కోసం బారులు తీరిన చీమలు/ బస్సు టికెట్టు కోసం కుప్ప పడ్డ కప్పలు/ అన్న సత్రం వరుసలో మూగిన ఈగలు/ ధర్మదర్శనం క్యూలో ముస్తాబైన కోతులు/ గులాబీ తీగల నీడల్లో ఆకు తేళ్లు/ గంధపు చెట్ల కొమ్మల్లో నాగుబాములు/ పదవుల చుట్టూ ఆబోతులు/ ఆబోతుల చుట్టూ ఆ బాల గోపాలం" ఇదీ కవి నిత్యం దర్శించే లోకం. కవే కాదు మనం కూడా చూస్తున్నది, ఈ లోకాన్నే, ఈ మనుషుల్నే కాబట్టే కొంతమంది ఆశతో ముందుకు అడుగేస్తే, మరికొంతమంది గతించిన స్మృతులతో గతంలోనే గడిపే స్తారు. గతాన్నీ, భవిష్యత్తునీ నమ్మని వారికి వర్తమానమే మిగులుతుంది. కవి సంపూర్ణ సమ సమాజం కోసం చేసే ప్రయత్నంలో తన చుట్టూ వున్న సమాజాన్ని దర్శించి విశ్లేషించి సమన్వయపరిచి విశ్వ శ్రేయస్సు, విశ్వశాంతి, పీడిత ప్రజల అభ్యుదయం తన కవితా లక్ష్యం అన్నారు.

ప్రజల జీవన సరళిలో ప్రముఖ స్థానాన్ని పొందింది మతం. ఒకప్పుడు మతం జాతిని శాసించింది. జాతి గమనాన్ని నిర్దేశించింది. ఈ శాసనాల నిరంకుశత్వం వల్లనే మూఢాచారాలు, అజ్ఞానం సంఘంలో చోటు చేసు కున్నాయి. ఒక్కొక్కప్పుడు ఈ మతమౌఢ్యం జాతిని నిర్వీర్యం చేస్తోంది. ఈ మతం ముసుగులో స్వార్థపరులు ఎన్నో గారడీలు చేస్తున్నారు కాబట్టే శ్రీ భీమన్న "పరమాత్మ వేరు మతం వేరు, మతం లౌకికమైనది ప్రజల్ని సదా మూర?త్వంలో అట్టే పెట్టి ఉంచడానికి కొంతమంది మేధావులు సృష్టించిన పాత్ర" అన్నారు.

అందుకనే మానవుడు మానవత్వానికి స్వస్తి చెప్పడమే మతం మానవునికిచ్చిన శాపం. బలహీనుణ్ణి గొర్రెలా, బలవంతుణ్ణి క్రూర మృగంలా తయారు చేసింది. కాబట్టి మతాన్ని నమ్మినవారికి స్మశానమే గతి అన్నారు. అంతేకాదు ఈ శాపానికి విరుగుడు లేదా? అని ప్రశ్నించారు. సాంస్కృతిక విప్లవమే ఈ శాపానికి విరుగుడు అని పరి ష్కారం చేశారు. ఈ మతపు మాయ పొరలను తెంచుకొని మనిషి "మనీషి" కాగలడని ఆశించినాడు.

మతానికి బదులుగా ప్రయత్నాన్ని ఆశ్రయిస్తే మానవుడు ముందడుగు వేసి అభ్యుదయ మార్గంలో పయనించగలడని కవి ప్రగాఢ నమ్మకం. అందుకనే కష్టించి పనిచేసే కష్టార్జితం తినడానికి సరిపోక పస్తులు ఉండే కార్మికుని కంటే దైవమెవరని ప్రశ్నించారు.

"క్షమయను గూనతో బ్రతుకు సారము బోదెలకెత్తి, కాయక
ష్టమునెటో సాగు చేసి ఫలసాయము తీసి తదన్నమెల్ల దే
శమునకుబెట్టి, తాను భృతి చాలక వస్తుపరుండు కార్మికో
త్తమునికి మించి వేరె యొక దైవము కల్గునే మాన మవనిన్"

దైవాన్ని గూర్చిన ఆలోచన కంటే ఆకలితో బాధపడే వారికి తిండి, నివసించడానికి ఆశ్రయాన్ని కల్పించాలని, పాపపుణ్యాల సంఖ్యను పుస్తకాలలో రాయడం వల్ల ఏం లాభం ఉండదన్నారు.

తన సంపద పోతుందేమో నన్ను భయంతో పేదవాడు, దారిద్రంతో బీదవాడు నశిస్తారు. కనుక నాశనం లేని నూతన సృష్టి కావాలంటే అందరిలో సమతా భావనలు నెలకొనాలనేదే కవి కోరిక. ఈ విధమైన సమసమాజ స్థాపన చేయలేకపోతే అవ్యవస్థ ఏర్పడి నడమాంసము నంజిన నాటి వారి సంతానముగా నిరూపణమొనర్చుచు నుందుము" అని నిర్ణయించారు.

కవి ఉద్దేశంలో

"వానపాముల్లా లుకలుక లాడుతూ
క్రిక్కిరిసిన ఆకలి జీవులు
భయంకర నరనారీ పిశాచాలు" లేని లోకం

"సామాజిక విధినిషేదాలు,
సుఖదుఃఖాలు, హాని వృద్ధులు
జరా మరణ వేదనలు లేకుండా" ఉండే లోకం

కావాలని కోరాడు. కానీ ఇంకోపక్క సుఖం లేదని, సుఖ మయ జీవితాన్ని కలుగనివ్వని వారూ ఉన్నారని విలపిం చారు.

సుఖమంటే...

"ఆశల్ని, బాధల్ని, బెంగల్ని, దుఃఖాన్ని
ఆశల ముసుగులో జోకొట్టి నిద్రపుచ్చే
నివురు కప్పిన నిప్పులు ఈ బ్రతుకులు

కగ్గి మగ్గి పోవడమేనేమో'' అంటూ భగవంతుడికేనా ఉందా ఈ సుఖం! నిజానికి ఎన్ని రకాల మతాలు, ప్రార్థనలు, ఫిర్యాదులు, ఎన్ని పోటా పోటీలు, కుట్రలు, హత్యలు, ఎంత నెత్తురు, కన్నీరు, బాధ అని భగవంతుని పైనే జాలిపడ్డారు.

మానవుడు యంత్రాన్ని నడపడం మానివేసాడని, యంత్రాలు మానవుడిని నడుపుతున్న రోజులువి కాబట్టి తాము తినరు ఇతరులను తిననివ్వరు, తాము తినలేరు, ఇతరులు తింటే ఏడుస్తారు అని విచారించారు. ఇంక ప్రపంచంలో భౌతికావసరాలు తప్ప 'ప్రేమలు, రసాలు' ఉండవని జీవితం సమరసిమ అవుతుందని, సంసారం నిస్సారం అవుతుందని నిస్పృహ చెందారు.

మతం మీద ఆధారపడ్డ ఈ సమాజము అనే భవనాన్ని ఆధునీకరించవచ్చునా? లేదా భవనాన్ని, పునాదిని కూడా బాగు చేయాలా? అని భీమన్న ప్రశ్నించుకోన్నారు. భగవంతుడి పేరు చెప్పుకొని బ్రతికే మతాచార్యులను వారిని బ్రతికించడానికి ఉపయోగించే మూఢాచారాలను వదిలి తన విద్యుక్త ధర్మంగా విశ్వసించి ఎవడే పని చేసినా మంచిది. అదే భగవంతుడని విశ్వసించారు.

'పనే ధర్మం, పనే వ్యక్తిత్వం, పనే సర్వస్వం
పనికన్నా అధికం మరేం లేదు
మానవుడికి పనే భగవంతుడు, భగవంతుడే పని
పని చేసుక బ్రతకడమే కర్మాద్వైత్వం'

అని ప్రపంచానికి ప్రవచించారు.

మతం పునాదులను గట్టిగా నిలిపేది కులం. ఈ కులాన్నే ప్రాచీనులు 'వర్ణం' అన్నారు. ఈ వర్ణాలు నాలుగే అయినా కులాలు అనేకం ఏర్పడ్డాయి. ఈ కులాలు గుణాన్ని ఆధారం చేసుకుని ఏర్పడ్డాయో, వృత్తిని గాని పుట్టుకొను గాని ఆధారం చేసుకున్నాయో స్పష్టంగా చెప్పడం కష్టమే. ఏ మహానుభావుని గాఢమైన ఆలోచనా శ్రమలోంచి ఏర్పడ్డాయో గాని సమాజాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అందుచేతనే -

''నరుడు కట్టిన కుటిల వర్ణ ప్రభౌద
ఘోర కారాగృహమ్మును కూల్చబోయి
దాని యిరుకున బడి తామే దగ్ధమైన
ముగ్ధ హృదయాల వాంచా ప్రబుద్ధి నేను'' అని కవి

వ్యంగ్యంగా పలుకుతాడు. అంతేకాదు ఏ కులమంచు నన్ను వివరింపుల గూడిన కుటిల ప్రశ్నలన్ వ్యాకుల పెట్టబోకుడని వ్యర్థమని హెచ్చరించారు.

ఈ కుల వ్యవస్థ ప్రాచీన కాలం నుంచి నేటి ప్రజాస్వామ్య కాలం వరకు దళితులకు ప్రత్యేక వాడలను ఏర్పరిచింది. ఆ విధమైన ధర్మవ్యవస్థను, ఒకసారి పరిశీలిస్తే, సత్యాన్ని బెదరగొట్టి జాతిని శిథిలావశేషం చేసినట్లు స్పష్టమవుతుంది. అందుచేతనే ఈ సమాజాన్ని ఒదిలి ఎందరో ఇతర మతాల్లోకి వెళ్తున్నారు. ఈ లోపాన్ని తొలగించి మళ్లీ ఈ జాతికి ప్రాణం పోయాలన్నదే ఈ కవి తపస్సు.

ఋగ్వేదం మనుషులందరినీ సమానంగా బతకమంటోంది. కానీ ఎన్ని నీతులు? ఎన్ని నియమాలు? ఎన్ని విధులు? ఎన్ని నిషేధాలు? ఎన్ని నిర్దేశక సూత్రాలు? వీటన్నింటి వల్ల జరిగింది ఏమిటి? జాతి జవసత్వాలు కోల్పోయి గతం కాళ్ళ కింద ఊపిరాడని మూలుగుతో గిజ గిజ తన్నుకుంటోంది. ఈ నియమాల శృంఖలాలతో బంధింపబడి చదువుకి దూరమైన నిమ్న కులస్తుని గూర్చి

''ఊరి చివరనున్న పూరిండ్లలో నొక్క
నూనె లేని ప్రమిదె నుండి వెలుగు
కొఱకు వెదుకుచున్న చిఱువృత్తియాతడు
చేరి తూముపై కూరుచుండే
పొట్ట కోసము పగలెల్ల మట్టి మోసి
రాత్రి పూటలనాత్మకోరకము నింత
వికసితము జేసికోనగోరి విప్పునతడు
ప్రాత:కాలుపుదొక పెద్ద బాలశిక్ష'' అని తెలియజేశారు.

ఇందులో జ్ఞానానికి సన్నిహితమై, అజ్ఞానాన్ని దూరం చేసుకోవాలనే తపన స్పష్టమవుతుంది. అంతేకాదు విజ్ఞానాన్ని ఊరి చివరనున్న పూరిండ్ల లోనికి కూడా తీసుకొని వెళ్ళగలిగిన నాడే అక్కడ నివసించే వారు ఆశతో ముందుకు సాగగలుగుతారు. అప్పుడే ఈ కుల వ్యవస్థను పెళ్లగించి సమ సమాజాన్ని స్థాపించడానికి అవకాశం కలుగుతుందని కవి ఆశించారు. ఆ క్రమంలోనే అంబేద్కర్

లాంటి మేధావులు చేసిన కృషి అనన్య సామాన్యమైనది. పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న రాసిన "జయ జయ అంబేద్కరా" గీతం తెలుగునేలలో దళితుల జాతీయ గీతంగా పేరొందింది.

భీమన్న రాసిన నాటకాలు ముద్రితాలు ఇరవై ఒకటి. అముద్రితాలు, అసంపూర్ణాలు మరో ఇరవై వరకు ఉన్నాయి. వాటిలో పాలేరు, కూలి రాజు, అసూయ, రాగవాసిష్టం సుప్రసిద్ధమైనవి.

భారతీయ సమాజంలోని హిందూ వ్యవస్థలో కర్మ సిద్ధాంతానికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. అనాదిగా హిందూ వ్యవస్థలో వర్ణ వ్యవస్థ మనుగడకు ఈ కర్మ సిద్ధాంతం అధికార ముద్రగా పనిచేస్తూ వస్తున్నది. "జన్మాంతర వైరమ్" కావ్యం లోని తేట తెలుగు పద్యాలలో భీమన్న దళితులకోక గొప్ప కార్యాచరణను అందించారు. అది "సంఘు చైతన్య ధృతి నెల్ల సంఘటిత పరచడం సమర్థ సాధింపు ఎంతటి సమరమైన" అనేవి. అంబేద్కర్ ప్రతిపాదించిన "చదివించు సమీకరించు పోరాడు" అనే సాధన త్రయాన్ని భీమన్న అందించారు.

బోయ భీమన్న ఈ సమాజాన్ని పులి, నక్క, గొర్రెలు అనే మూడు తరహాలుగా విభజించారు. గొర్రెలంటే కేవలం రైతులు, కూలీలు, పేద ప్రజలు మాత్రమే కాదు. బుద్ధిజీవులు, కళాకారులు మొదలైన పీడితులందరూ గొర్రెలేనని వీరి అభిప్రాయం. వీరందరూ కలిస్తే సమాజాన్ని పులి, నక్కల భారీ నుంచి తప్పించ వచ్చునన్నారు.

దేవుడు, దయ్యం, స్వర్గం, నరకం ఏవీ మానవుణ్ణి అతని లక్ష్యం నుంచి మరల్చలేవని భావించారు. అప్పుడే మానవుడి అవసరాలు తీర్చి, ఆనందంగా బతకటానికి కావలసిన మార్గాన్ని అభ్యుదయం-సోషలిజం ఏర్పరచ గలగటమే తన కవితా లక్ష్యమని శ్రీ బోయి భీమన్న గారు స్పష్టంగా చెప్పారు.

"గోరా" (గోపరాజు రామచంద్రరావు), బ్రహ్మర్షి వెంకట రత్నం నాయుడు మొదలైన మేధావులతో మైత్రి కలిగిన భీమన్నపై పోతన, వేమనలు అమితమైన ప్రభావం చూపారు. అందువల్లనే ఆయన హేతువాది, మానవతావాది అయ్యారు. బోయి భీమన్నకు మానవునిలోని అభ్యుదయంపై పూర్తి విశ్వాసముంది. "దేవున్ని నమ్మను, పరమాత్మను నమ్ముతాను. దేవుడు వ్యక్తిగతమైనది. పరమాత్మ ప్రపంచకమైనది. ప్రపంచకమైనదే సత్యం. సత్యమే భగవత్స్వరూపం" అని తన తాత్విక దృక్పథాన్ని ప్రకటించిన శ్రీ బోయి భీమన్న "తెలుగు సాహిత్య వినీలాకాశంలో మానవతా పతాక".

**ఉపయుక్త గ్రంథ సూచి :**

1. బోయి భీమన్న సాహితీ షష్టిపూర్తి సంచిక: జ్ఞానేశ్వర్ గనుమల (సంపా), హైదరాబాదు: సుఖేలానికేతన్, ఇర్రం మంజిల్ కాలనీ - 1983
2. హైమవతి. పాలేరు నుండి ప్రద్మశ్రీ వరకు బోయి భీమన్న, హైదరాబాదు: సుఖేలానికేతన్, ఇర్రం మంజిల్ కాలనీ - 1982
3. బోయి భీమన్న రచనలు

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# పాకాల యశోదరెడ్డి కథల్లో సాంస్కృతికాంశాల విశ్లేషణ



- దండెం రాజశేఖర్
పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**వ్యాస సంక్షిప్తి :**

తెలంగాణ ప్రాంతం సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక. ఈ ప్రాంతంలో సాయుధ పోరాటం, ఉద్యమాలు, భూమికోసం జరిగిన తిరుగుబాట్లు, దొరల దౌర్జన్యాలకు గురైన పేద ప్రజల నిస్సహాయతలు కన్పిస్తాయి. ఇవన్నీ కూడా తెలంగాణ కథలకు ప్రధాన వస్తువులైనాయి. పాకాల యశోదరెడ్డి కథా సాహిత్యం గమనించినట్లయితే గ్రామీణ జీవితం, స్త్రీ సమస్యలు, ప్రజల సామాజిక పరిస్థితులు, కుటుంబ జీవనం, వ్యవసాయం, రైతుల కష్టాలు, ఇలా ఎన్నో అంశాలు ఆమె కథలలో కనిపిస్తాయి. వీటితోపాటు సాంస్కృతిక అంశాల ప్రస్తావన ప్రతిబింబిస్తుంది. ఇలాంటి అంశాలను తెలియజేయడమే ఈ పరిశోధన వ్యాస ఉద్దేశ్యం.

**కీలక పదాలు :**

సంస్కృతి సంప్రదాయాలు, పండగలు, బక్కసిక్కినోడ, సామెత, జాతీయాలు, తెలంగాణ తల్లి, బతుకమ్మ పండుగ, వేషభాషలు, నమ్మకాలు, మర్రి ఊడలు మొదలైన పదాలు.

**పరిచయం :**

మానవుడు ఉన్నత జీవితం గడపడానికి భౌతికంగా, మానసికంగా చేసే నిరంతర ప్రయత్నమే సంస్కృతి వ్యవస్థ, రాజ్యం, మతం, జ్ఞానం, కళలు, వస్తుజాలం, వేషభాషలు ఆచార వ్యవహారాలు, అనుబంధాలు, ఆహార వ్యవహారాలు, పండుగలు, జాతరలు కట్టుబాట్లు, కష్టసుఖాలు, పెనుగులాటలు, పోరాటాలు, అన్నీ సంస్కృతి వ్యక్తీకరణలే. సంస్కృతి స్వరూప స్వభావాలు వికాసాలు ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులపై పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. స్థానిక సంస్కృతుల పునరుజ్జీవన ప్రయత్నంలో భాగంగా తెలంగాణ ప్రజలు పండుగలు మరింత వైభవంగా జరుపుకుంటున్నారు. బతుకమ్మ పండుగ, హోళీ పండుగ, పీర్ల పండుగ, కాముని పండుగ, దసరా పండుగలను, సంప్రదాయాలను యశోదారెడ్డి తమ కథల్లో స్పష్టంగా తెలియజేశారు.

**రచయిత్రి పరిచయం :**

ఆచార్య యశోదారెడ్డి మహబూబ్ నగర్ జిల్లా, బిజినేపల్లి గ్రామంలో 08-08-1929 న జన్మించారు. ఆమె తల్లి సరస్వతమ్మ, తండ్రి కాశిరెడ్డి. నెలన్నరకే తల్లి చనిపోయింది. ఏడు సంవత్సరాల వయస్సు వచ్చే సరికి తండ్రి కూడా చనిపోయాడు. ఆమెను పెంచిన తల్లి రుక్మిణమ్మ ఈమెను చిన్నప్పుడు 'ఎచ్చమ్మ' అని పిలిచేవారు. అందుకే కావచ్చు. 'ఎచ్చమ్మ కథలు' అనే పేరుతో కథా సంపుటిని

వెలువరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ తెలుగు ప్రథమ శ్రేణిలో పాసై, ఎం.ఏ సంస్కృతం కూడా పూర్తిచేశారు. డి.లిట్. ఆనర్స్ 1976 ఆగ్రా విశ్వ విద్యాలయం నుంచి పొందారు. జర్మనీ భాషలో డిప్లమా 1961లో పూర్తి చేశారు. జానపద విజ్ఞానం, భాషా శాస్త్రాలలో సర్టిఫికెట్లు సంపాదించారు. 1955లో హైదరాబాద్, కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి తరువాత రీడర్‌గా, ప్రొఫెసర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేసి, 1989లో పదవీ విరమణ చేసింది.

మావూరి ముచ్చట్లు కథా సంపుటి 1920-40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, 1950-70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు, ధర్మశాల ఎచ్చమ్మ కతలు, 1980-1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చి మార్పులకు దర్పణం పట్టింది. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేసంది. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే, ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగు భాషలో వ్రాసింది. యశోదారెడ్డి కథల నిండా తెలంగానా నుడికారపు సొపులకు పెద్దపీట వేశారు.

**యశోదారెడ్డి కథల్లో సాంస్కృతికాంశాలు :**

యశోదారెడ్డి కథా సంపుటాల్లో తెలంగాణ పల్లె సాంస్కృతిక అంశాలు ప్రతిబింబిస్తాయి. అచ్చ తెలుగు తెలంగాణ భాషను ప్రయోగించడంలో యశోదారెడ్డి అగ్రగణ్యులుగా చెప్పవచ్చు. తెలంగాణ భాష సొగసును గురించి 40 ఏళ్ల క్రితమే ప్రస్తావిస్తూ తెలంగాణ భాష సౌందర్య సొగసులను చూపించారు. భాషతో పాటు తెలంగాణ బతుకులను కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానాన్ని తెలిపారు. సంస్కృతి అంటే ఏమిటి అని ప్రశ్న వేసుకుంటే జాతి జీవన విధానాన్ని, ప్రత్యేక అస్తిత్వాన్ని నిలబెట్టేదే సంస్కృతి. అయితే తెలంగాణ చరిత్ర, సాహిత్యం, సంస్కృతి వివిధ పాలకుల కాలంలో ఉద్దేశ్య పూర్వకంగానో, వివక్ష కారణంగానో చాలాకాలంగా నిరాదరణకు, ఉపేక్షకు గురై అసలు తెలంగాణ చరిత్ర, సాహిత్యం, సంస్కృతి లేదనే స్థితికి చేరుకుంది. తెలంగాణ ప్రాంతం భౌగోళికంగా, చారిత్రకంగా, రాజకీయంగా, సామాజికంగా, సంస్కృతికంగా, సాహిత్యపరంగా ఒక ప్రత్యేకతను కలిగిన ప్రాంతం. ఆనాటి తెలంగాణ వాస్తవ స్థితిని తెలంగాణ రచయిత్రులు తమ తమ కథల్లో చిత్రించారు. ఇదే ఆధునిక సాహిత్యంలో భాగంగా కథా ప్రక్రియ తెలంగాణ ప్రాంతానికి గల ప్రత్యేక భూమికను నిలబెట్టింది.

యశోదారెడ్డి ఒక్కొక్కసారి కథా వస్తువుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకుండా తెలంగాణ ప్రాంతం జీవిత విధానం, సంస్కృతిని వర్ణిస్తూ కథలను రచించిందని పిస్తుంది. అంటే ఆమె కథల్లో కథకన్నా జీవిత చిత్రణ అదీ పల్లెటూరి అమాయకపు ప్రజల చిత్రణ ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ నుడికారం మాట్లాడే తీరు, వంటలు, నగలు, మనుషులు ఇండ్లు, చెట్లు పరిసరాలు, పల్లెటూళ్లు, పండుగలు, ప్రయాణాలు, ఆప్యాయతలు, చుట్టరికాలు, మర్యాదలు పలకరించే విధానాలు అన్ని యశోదారెడ్డి కథల్లో రమ్యంగా చిత్రించి కనిపిస్తాయి. అది ఆమె కథల్లోని శిల్ప విశిష్టత.

ఆచార్య పాకాల యశోదారెడ్డి కథల్లో వస్తువు, కథనం, కథన శైలి, పాత్రలు, సంభాషణలు, స్వగతాలు, ప్రకృత్యాది వర్ణనలు అన్నీ విలక్షణంగా ఉంటాయి. ఆమె "ఇతర ప్రాచీన మైనగాని సమకాలికమైనగాని కథా రచయితల రచనలను కథల తీరుతెన్నులను గమనించి నట్లుగాని వాటి చేత ప్రభావితమైనట్లుగా గాని కనిపించదు. ఆమె తనకు నచ్చిన. తను చూసిన తనకు తెలిసిన సమాజాన్ని, మనుషులను, సంఘటనలను, వృత్తాంతాలను తీసుకొని కథలుగా వ్రాశారు. ప్రతి పాత్రను ప్రతి సన్నివేశాన్ని పాఠకుల కండ్ల ముందు నిల్చేటట్లుగా వర్ణించింది. భర్త ప్రసిద్ధ చిత్రకారుడు పి.టి. రెడ్డి రంగులలో చిత్రాలు వేస్తే - యశోదారెడ్డి వర్ణాలు మాటలతో చిత్రాలు వేస్తారు. ఇద్దరివీ వర్ణచిత్రాలే. యశోదారెడ్డి భాష, శైలి, కథన శిల్పం ఆమెకే సొంతం. ఆమెను ఎవరితో పోల్చి చెప్పటం సాధ్యంకాదు. ఆ విధంగా యశోదారెడ్డి తెలుగు

కథా సాహిత్యంలో తనదైన ఒక ముద్రతో గుర్తింపుతో నిల్చారు. తెలుగు కథా సాహిత్యమున్నంత కాలం నిలుస్తుంది" ముదిగంటి సుజాతరెడ్డి గారి అభిప్రాయం.

పాకాల యశోదరెడ్డి గురించి చెప్పాలంటే తెలంగాణ మాండలిక భాష గురించి ప్రస్తావించకుండా ఆమె సాహిత్యాన్ని చెప్పలేము. ఒక్క జాతి సంస్కృతికి భాష ఆయువుపట్టు వంటిది. ఆ జాతి ప్రత్యేకత, ఆచారములు, వ్యవహారములు, ఆహార విహారాదులనన్నింటిని అద్దమునందువలె ప్రతిఫలింప చేయునది భాష. భాష జాతికొక భాండాగారము. ఆ భాండాగారములో జాతీయాలు, పదబంధములు, సామెతలు, నీతిబోధక వాక్యములు, సామ్యములు, స్త్రీల బాల వృద్ధుల నుడికారపు సొంపులు, ఉపమానములు, అలంకారోక్తులు, విశేషోక్తులు, ప్రౌఢోక్తులు ఎన్నియో చేరి ఉండును. ఆ విశిష్ట సంపత్తిని తాననుభవించి మఱికొంత చేర్చి భద్రముగా తన తరువాత తరముల కొప్పగించుట జాతీయుని కనీస ధర్మము. ఆ బాద్యతను మరచినప్పుడు పద బంధము మఱుగున పడి తన భాష పేదవడిపోవును. అప్పుడది పామరుల నోటియందు వర్తించి మాండలిక రూపమును పొందుటయో కాక తన్నాడు. వారు లేక నశించుటయో జరుగును. కావున అంత నష్టము జరుగు వరకు విజ్ఞులుపేక్షింపక కనీస మా భాషయందలి జాతీయపు సొంపును పలుకుబడి యింపునైన గమనించి, అవి జుణిగిపోక యుండునట్లు కాపాడుకోవాలి.

యశోదారెడ్డి రాసిన పెద్దమర్రికథలో పేదవారి బాధను చక్కగా వివరించింది. పెద్దవాళ్ళు రాజకీయంగా ఎంతైనా ఖర్చు చేస్తారు. వారికి పోయిన భూములకై ఆరాటపడే రైతుల ఆవేదన చూడరు. చివరికి గౌరయ్యకు మిగిలింది ఆవేదనయే. కర్ణపు రంగయ్య తన పొలంలోకి రాకుండా మర్రి ఊడలను నరికాడు. అయినా మంత్రి దగ్గర పెద్ద మనిషిగా చలామణి అయ్యాడు. న్యాయం ఎక్కడుంది?

కర్ణపు రంగయ్య మాదిరిగానే గౌరయ్య తన భూముల లోని మర్రిచెట్టును నరికితే ఈ రోజు ఆ వూరికి, ఆ చెట్టుకు అంత పేరు ప్రతిష్టలెక్కడివి. మంచితనంతో అతడు ప్రవర్తిస్తే అతనికి ఏం మంచి జరిగింది? అది పాఠకులకు తెలియజేయడమే ఈ కథలోని ఉద్దేశ్యమేమో అని పిస్తుంది. (పెద్దమర్రి, పుట : 110-115) ఇంకా ఈ కథలో మర్రిచెట్టు ప్రాముఖ్యం, ఊర్లలో చెట్ల క్రింది వన భోజనాలు, ఈతకల్లు తాగడం మొదలైన ఆచారాలు కనిపిస్తాయి. మర్రిచెట్టులోని ఔషధ విలువలు ఆకులు, వేర్లు ఊడలు, అన్ని ఉపయోగకరమైనవిగా ఈ కథలోని వివరణల వల్ల తెలుస్తుంది.

పెద్దమర్రి కథలో యశోదారెడ్డి అనేక పూర్వ సంప్రదాయాలను ఆచారాలను వివరించారు. మర్రిచెట్టు ప్రాముఖ్యాన్ని వివరిస్తూ చెట్టును వన దేవతగా తలచి చెట్టు క్రింద వనభోజనాలు ఈతకల్లు తాగడం మొదలైన ఆచారాలను ఈ కథలో వివరించారు. మర్రిచెట్టులోని అనేక ఔషద గుణాలను ఈ కథలో వివరించారు.

రచయిత తన అనుభవాలు నిశిత దృష్టితో చూసిన విషయాలను 'మెదడులో వో మూల స్థిరనివాసాన్ని ఏర్ప రచుకుంటాయి. ఆ అనుభవసారమే రచయితకు నిగూఢ నిధిలా ఉపకరిస్తుంది. అని ఆమె గుర్తించారు. అందుకే నేమో యశోదారెడ్డి చాలా కథల్లో ఆమె చిన్ననాటి పల్లెటూళ్లు అక్కడి మనుషులు, పేర్లు, అప్పటి జీవితం సంస్కృతి ప్రతిబింబించి కనిపిస్తాయి.

తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకతలను ప్రతిబింబించేవి యశోదారెడ్డి కథల్లో కన్పిస్తాయి. ఆటలు, పాటలు, పండుగలు, ఆచారాలు, వేషభూషణలు, నమ్మకాలు మొదలైనవన్నియు సంస్కృతిలో భాగాలైన వీటన్నింటిని తెలంగాణ రచయిత్రులు తమ కథలలో చర్చించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పరిశీలిస్తే వ్యక్తుల జీవనాధారంలో గల వ్యత్యాసాలన్నీ సామాజిక పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి.

పండుగలు సమాజ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలు. నైతిక, ఆధ్యాత్మిక, తాత్త్విక, చరిత్రాదుల భావనలు పండుగలతో ముడిపడి ఉన్నాయి. ప్రస్తుతం వీరి కథలలో చోటు చేసుకున్న పండుగలను గమనించినట్లయితే, గ్రామీణ జీవనంలో పండుగలకున్న ప్రాధాన్యత తెలుస్తుంది. గ్రామ ప్రజలు పండుగల్ని జరుపుకునే తీరుతెన్నులు స్పష్టమవుతాయి. పండుగలలో ఇంటింటా

పిండి వంటలు చేయడం సాధారణ విషయమే. అయినా, ఆయా ప్రాంతాల వారు చేసుకునే పిండి వంటల్లో వైవిధ్య కనబడుతుంది. రచయిత్రి గ్రామీణ జీవనంలో ప్రతిఫలించే పండుగలను, గ్రామీణులు ఏ విధంగా జరుపుతారో అట్లే వీరి కథల్లో ప్రతిఫలింపజేశారు.

ఎంతలేదన్నా లక్ష్మికి పదేండ్లొచ్చెగద నిరడు నేను బత్కమ్మ పండుగకు పోయినప్పడే పిల్ల అంబటిపై మీద పన్నెండుఏండ్లొలెగన్పడ్డది. అవును మరి! అందుట్ల ఆరేళ్లు మూడేళ్ళోళ్ళు ఏవరుండరని! అన్న నిలువెడు మణిషి గద! ఇగ వదినెమట్కు ఏం తక్కువదిన్నదని తండ్రి నెయ్యిగారంగ గార్వంగ బెంచె మరి!. అసలే పెద్దర్సాలు ఏమొ! ఏం సాలోఏమొ! తల్లిగారు తల్లి గారని నాకు గొట్కపోతదగని, ప్రాణర్తివాకం తోటి ఒక్క నాడన్న బండిదోలిందా? నన్ను దోల్కరమ్మని ఏందో కడ్పులలేంది కాగలిచ్చుకుంటె వస్తదా? అంట అల్లని పోకుండ ఉండెటట్ల లేకపాయె గద! చూస్త చూస్త మ్యానరికం ఏట్టావోగొట్టుకోవాలె? అందుట్ల పోరి ఏం కురూపిదా? దబ్బ నిమ్మపండసొంటిపిల్ల తోడపుట్టినతోడు మా అన్నమాత్రం బక్కసిక్కినోడా? ఇంటిబలం వొంటి బలం గల్లోడే. గిన్ని బిఙ్ఞులు జూసుకునే మా వొదినె దొరుసాని మిత్తెక్కికూసున్నది. లేకపోతే అడిపిల్లలున్నోళ్లకు ఇంతబింక మేందీ అంట? (మ్యానరికం, పుట : 23) ఇలా వీరి కథల్లో గ్రామీణ జీవన పండగ విధానం కన్పిస్తుంది.

అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలను ఎక్కువగా నమ్మే ఆచారం కనిపిస్తుంది. ముఖ్యంగా తల్లి దండ్రులు మగపిల్లలు పుట్టలేదనో లేదా ఆర్థిక వెనుక బాటుతనం వల్లనో తమకు పుట్టే ఆడపిల్లలను దేవతకు సమర్పిస్తామని మొక్కుకుంటారు. ముఖ్యంగా దళితుల్లో మొక్కుబడికి మాత్రం చాలా ప్రాధాన్య ంఉది.

"అబ్బ ఇంగ ఆపీరి సత్తెంజూడు పై నిండుతుండె సూసెటోల్ళకే ఊగబుద్ధి అయింది. ఇంతట్లకే పార్వ తమ్మ సంటోణ్ని గొండొచ్చి నాల్‌సావ్ ముందలేసి "సామి నా కొడ్కును సల్లంగ జూడు యాట యాట నా ఇంట్ల యిట్లనే కొత్తదట్టి గట్టుకొని పోవాలే" అని మొక్కుతుండది. రంగడు గుడ్డెలుగు ఏశం ఏసుకుని గుర్కు గుర్కు మనుకుంట దిర్గుతుండడు. బైండ్లోళ్ళు ఒగరి జోలి ఒగరికి దెవ్వకుండ తప్పెట్లు గొట్టుండరు. అయిందం బోపిచ్చు కొని పెద్దమంగలోడు దివిటీలకు కొత్త నూనెసుట్టలు దగిలిస్తుండడు. చిన్నా, పెద్ద అంతగల్సి లొల్లి లొల్లి జేస్తుండరు". (పీర్ల పండుగ, పుట : 38) కథలో మగ సంతానం కలగాలని వంశం నిలబడాలి అనే ఒక నమ్మకాన్ని తెలుపుతుంది.

ఎంకన్న అనే కథలో యశోదారెడ్డి జంతువుల మధ్య ఉండే ప్రేమను తెలుపుతూ తెలుపుతూ అవి ప్రేమగా పెంచుకున్న జంతువులు చనిపోతే వాటికి మనుష్యుల లాగానే స్మారకంగా అరుగు కట్టించి చెట్లను పెంచడం జరుగుతుంది. అక్కడికి వచ్చి అందరు ఎంకన్న, సీతక్కలా ప్రేమగా ఉండాలి అనే ఆచారం తెలియజేయడం కన్పిస్తుంది.

ఊళ్ళ ఏ తల్లి నీళ్ళాడినా, యా పిల్లకు కొత్తగ పెండ్ల యినా, పొలిమేరరాళ్లు గట్టినా, సీతక్క అరుగు లెక్క సీతక్క అరుగు సుట్టూ గున్నమామిళ్ళేసిన్రు కాతాపూతా నిండు గుంటవి ఆ చెట్టు ఆ వూళ్ళ ఎవ్వరివీగావు ఊరందరివీ ఆ చెట్లు. ఏరూరి నుండి వొచ్చిపొయ్యె బాటసార్లు సద్ది ముల్లెలు ఇప్పుకొని, సీతక్క అర్గుమీద గూసోని తిని, ఊరబాయినీళ్ళు దాగి సీతక్క ఎంకన్న కతలు సిత్రంగా జెప్పుకుంటరు. (ఎంకన్న, పుట : 85)

ఇలా ఒక ఆచారం పూర్వకాలంలో గ్రామీణ వాతావరణంలో కనిపించేది. ఇలాంటి సంస్కృతి ఇంకా నేడు కొన్ని ప్రదేశాల్లో కొనసాగడం చూస్తూనే ఉంటాం.

మొక్కుబడులు చెల్లించడం, ముడుపులు కట్టడం మొదలైన ఆచారాలతో పాటు శకునాలు కూడా ఆనాటి సమాజంలో ఎక్కువగా ఉండేవని తెలుస్తుంది.

అది మనస్పూర్తిగా చిత్రణ్ణి ప్రేమించింది. వాడికే తన సర్వస్వాన్ని ముడుపుగా ఎత్తుకట్టింది. ఏదో విధి వక్రించి వాడు ఆపదల్లో చిక్కితే మరో మగవాడు ఈ పిల్లకు మొగుడయ్యాడు. కాని అది ప్రతివ్రతండి సీతమ్మ లాంటి నిప్పుతునక పైగా దేముణ్ణి గట్టిగా నమ్మి కాపాడక ఎక్కడికి

పోతాడన్న ధీమాతో ఉంది. అట్లే భగవంతుడూ పలికాడు. దాని శీలాన్ని కాపాడి దాన్ని చిత్రనితో కలిపాడు అంటూ చెప్పకపోతూ ఉంటే పరంధామయ్య ఆనందంతో తన కాళ్లు తాకిన 'సుక్రిని' 'దీర్ఘసుమంగళీభవ' అంటూ దీవించాడు. ఆయన భార్య తాయారమ్మ దానికి పస్పూ, కుంకుమా వో కొత్త రవికె గుడ్డా ఇస్తూ గుమ్మడిపండు లాంటి కొడుకును ఎత్తుకొమ్మంది. (సంకుదేవుడు, పుట : 125)

ఇలాంటి ఆచారాలు మనకు ఆనాటి కాలంలో కనిపిస్తున్నాయి. మనం నేటికి కూడా ఏదైనా ఒక పనికి వెళ్ళేటప్పుడు ఎవరైనా తుమ్మితే అలాగే అక్కడే ఉండి పోవాలి. ముందుకు వెళ్ళకూడదు. ఆ తర్వాత ఎదురుగా ఒక పిల్లిగాని, భర్త చనిపోయిన విధవ కాని రాకూడదు అని ఇలాంటి అనేక రకాలైన అంశాలతో కూడిన శకునాలు మనకు కొన్నిచోట్ల ఎదురవుతుంటాయి. ఇలా యశోదారెడ్డి గ్రామీణ వాతావరణానికి సంబంధించిన జీవన విధానాన్ని చాలా స్పష్టంగా తెలియజేశారు.

**ముగింపు :**

యశోదారెడ్డి కథలన్నీ కూడా సమాజ గ్రామీణ జీవన చిత్రణకు ప్రతీక. ఎన్నో కట్టుబాట్లు ఆచారాలు, పండుగలు పబ్బాలు వంటి సాంస్కృతికాంశాలు వీరి కథల్లె కనిపిస్తుంటాయి. గత చరిత్రే నేటి చరిత్రకు పునాదిగా చెప్పవచ్చు. ఇవన్నీ కూడా భావి తరాలకు గత చరిత్రను అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంటాయి. ఇలా యశోదారెడ్డి కథలను అర్థం చేసుకోవడమంటే తెలంగాణ ప్రాంత జీవన విధానాన్ని అర్థం చేసుకోవడం అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు :**


1. యశోదారెడ్డి పాకాల, మావూరి ముచ్చట్లు, సుధర్మా పబ్లికేషన్స్, నారాయణగూడ, హైదరాబాద్, 1973.
2. యశోదారెడ్డి పాకల, యశోదారెడ్డి కథలు, మూడవ సంపుటం, ఎచ్చమ్మ కథలు, నవచేతన పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1992.
3. యశోదారెడ్డి పాకల, యశోదారెడ్డి కథలు, రెండవ సంపుటం, ధర్మశాల కథలు, నవచేతన పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద&, 1992.
4. దక్షిణామూర్తి పోరంకి, కథానిక స్వరూప స్వభావాలు, విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్, 1989.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# తెలుగులో అభ్యుదయ కవిత్వం – ఆవిర్భావ వికాసాలు



-ధర్మకారి అశోక్‌బాబు

కె.ఎస్.ఓ.యు., పరిశోధక విద్యార్థి, మైసూర్.

తెలుగులో ప్రాచీన లేదా సంప్రదాయ కవిత్వం ఆవిర్భవించిన కవిత్వమే ఆధునికాంధ్ర కవిత్వం. తెలుగులో నన్నయను 'ఆదికవి' అని వ్యవహరించడం పరిపాటి. నన్నయ కంటే ముందుగా చెదురుముదురుగా ఉన్న శాసనాల్లోని కవిత్వం కొంత మాత్రమే మనకు లభిస్తూ ఉంది. ఆ తర్వాత లభిస్తూ ఉన్న కవిత్వమే నన్నయ కవిత్వం అదే ఆంధ్ర మహాభారతం. ఆ తర్వాత శివకవులు; ఆ తరువాత తిక్కన, ఎఱ్ఱన, నాచన సోమన, శ్రీనాథుడు, పోతన, శ్రీకృష్ణదేవరాయలు, పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి, భట్టుమూర్తి, పింగళి సూరన, తెనాలి రామ కృష్ణుడు, రఘునాథ నాయకుడు, విజయ రాఘవ నాయకుడు, చేమకూర వేంకటకవి, అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్య, సారంగపాణి, వేమన లాంటి కవులు పురాణాల్ని, ఇతిహాసాల్ని, ప్రబంధాల్ని, శతకాల్ని, ద్విపద కావ్యాల్ని, ద్వ్యర్థి కావ్యాల్ని, ఉదాహరణ కావ్యాల్ని వెలువరించి తమ కవితా రీతుల్ని ఆవిష్కరించుకున్నారు. వీళ్ల కవిత్వమంతా వస్త్వాశ్రయ కవిత్వంగా కథా కథన దక్షతతో, పాత్ర చిత్రణా నైపుణ్యాలతో, నవరస పరిపోషణలతో, వర్ణనా విలసితంగా, అలంకార బంధురంగా, నానారుచిరార్థ సూక్తి నిధులతో, సంస్కృతాంధ్ర బాషా పాటవాలతో అలరారింది. అతులిత మాధురీమహిమల్ని, కవిత్వ పటుత్వాల్ని, భక్తి భావశబలత్వాల్ని విరజిమ్మింది, వేనోళ్ల కొనియాడబడింది.

ఇలా ప్రాచీన లేదా సంప్రదాయ కవిత్వం నన్నయతో ఒక రకంగా ప్రారంభమై క్రీ.శ. 11వ శతాబ్దం నుండి క్రీ.శ. 19వ శతాబ్దం దాకా విస్తృత రూపంలో పద్యరూపంగానూ, పద్య గద్యాత్మకంగానూ, సంకీర్తనల రూపంలోనూ, ద్విపద రూపంలోనూ కొనసాగింది. ఆ తర్వాత ప్రాచీన కవిత్వం లేదా సంప్రదాయ కవిత్వం కేవలం పాండితీ ప్రకర్షల ప్రాభవానికి లోనై వివిధ రకాలైన చిత్రవిచిత్ర కవిత్వాలకు, గర్భ కవిత్వం, విస్తర కవిత్వం, ఆశు కవిత్వం, బంధ కవిత్వం లాంటి కవిత్వాలకు ఆలవాలమై పోయి; రాజు మెచ్చిన సందర్భాల్లో విలాస కావ్యాల్ని రాజు మెచ్చని సందర్భాల్లో విలాప కావ్యాలను రాయడం, ప్రబంధాలకు నకళ్ళను సృష్టించడం లాంటి వివిధ క్షీణ ధోరణులపాలై క్షీణించడం ప్రారంభమైంది. తెలుగు సాహిత్య చరిత్రలో ఈ దశను క్షీణ దశగా సాహిత్య చరిత్ర కారులు అభివర్ణించారు. ఇది ఒక రకంగా 19వ శతాబ్దం ఉత్తరార్ధంలో జరిగింది.

ఇలాంటి పరిస్థితుల్లో క్రీ.శ. 1850 ప్రాంతం నుంచీ ప్రాచీన కవిత్వం లేదా సంప్రదాయ కవిత్వానికి క్రమేపీ

స్వస్తి పలికి నవ్య కవిత్వానికి, అతి నవ్య కవిత్వానికి, ఆధునిక కవిత్వానికి శ్రీకారం చుట్టారు. 1850 నుండి 1900 వరకు ఉన్న కాలాన్ని తెలుగు సాహిత్య చరిత్రలో ఉషఃకాంతుల్ని వెదజల్లిన ఉషఃకాలంగా సాహిత్య చరిత్రకారులు అభివర్ణించారు. ఈ కాలంలోనే తెలుగు సాహితీ క్షేత్రంలో నవ్య కవిత్వానికి లేదా ఆధునిక కవిత్వానికి బీజాలు పడ్డాయి. తెలుగులో నవ్య కవిత్వం లేదా ఆధునిక కవిత్వం ఆవిర్భావానికి నాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు బాగా దోహదం చేశాయి.

**ఆధునికాంధ్ర కవిత్వం–ఆవిర్భావ వికాసాలకు హేతువులు:**

భారతదేశంలోనూ, ఆంధ్ర ప్రాంతంలోనూ 20వ శతాబ్దానికి ముందున్న దేశ, కాల పరిస్థితులు నవ్య కవిత్వ ఆవిర్భావానికి కొంత వరకు దోహదం చేశాయి. అలాంటి పరిస్థితుల్లో విదేశీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతూ ఉండిన స్వాతంత్ర్య సంగ్రామ పోరాటం, దేశభక్తి, సంఘ సంస్కరణలు, ఆంగ్ల విద్యావ్యాప్తి, పత్రికా వ్యాప్తి లాంటి అనేక అంశాలు తెలుగులో నవ్య కవిత్వం ఆవిర్భవించ డానికి దోహదం చేశాయి.

**భారత స్వాతంత్ర్య సంగ్రామం – దేశభక్తి :**

భారతదేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటీష్ పాలన పట్ల భారతదేశ ప్రజల్లో వ్యతిరేకత పొడ చూపింది. భారతదేశం సకల సంపదలతో, భోగభాగ్యా లతో తులతూగుతూ ఉండగా విదేశీయులైన బ్రిటీష్ వాళ్లు వ్యాపారం కోసం భారతదేశంలో కాలుపెట్టి భారత దేశంలోని వివిధ రాజుల మధ్య స్పర్థల్ని, కలహాల్ని పెంచి, పోషించి క్రమేణా భారతదేశ పరిపాలనను తమ హస్తగతం చేసుకొన్నారు. రోడ్లు, రవాణా, రేల్వేలైన్ల నిర్మాణం, ఆనకట్టలు కట్టించడం, వివిధ భాషల్లో ముద్రణా సౌకర్యాల్ని కల్పించడం, విద్యావకాశాల్ని మెరుగు పరచడం, స్కూళ్ళని, కళాశాలల్ని లాంటి వివిధ రకాలైన సంఘసేవా కార్యక్రమాల్ని ఒక ప్రక్క చేస్తున్నా భారతదేశ ఏర్పాటు చెయ్యడం, ఆసుపత్రుల్ని నెలకొల్పడం, క్రైస్తవ మతాన్ని వ్యాప్తి చేయడం ప్రజల్ని హీనంగా చూడ్డం, తక్కువ ఉద్యోగావకాశాల్ని కల్పించడం, భారతదేశ సకల సంపదల్ని కొల్లగొట్టడం, సామ్రాజ్యవాదాన్ని విస్తరింప చేయడం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం జరిగే పోరాటాల్ని అణచివేయడం, పత్రికలిన మూసివేయడం లాంటి కార్యకలాపాల్ని వీరు విరివిగానే కొనసాగించారు.

వీటిని వ్యతిరేకిస్తూ భారతదేశంలో స్వాతంత్ర్య సంగ్రామం ఉవ్వెత్తున లేచింది. భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం, భారతదేశంలోకి కమ్యూనిస్టు పార్టీ ప్రవేశించడం లాంటి రాజకీయ సంఘటనలు జరిగాయి. క్రీ.శ. 1875 నాటికి భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ జాతీయ చైతన్యం, స్వాతంత్ర్య సంగ్రామ పోరాట ఆకాంక్షలు పెల్లుబికి ప్రవహించాయి. ఇదే సమయంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో రాజకీయ చైతన్యాలు భారతదేశ రాజకీయ చైతన్యానికి ఆజ్యం పోశాయి. చైనా, జపాన్, రష్యా, ఐర్లాండ్ లాంటి దేశాల స్వాతంత్ర్య సంగ్రామ పోరాట విజయాలు భారతదేశంలోని ప్రజలకు ప్రోత్సాహాన్నిచ్చాయి. మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, బాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలే, మహదేవ రణడే, సుభాష్ చంద్రబోస్, దాదాబాయ్ నౌరోజీ, బాబా సాహెబ్ డా॥. బి.ఆర్. అంబేడ్కర్, రాజాజీ, బకించంద్ర ఛటర్జీ, రాజారామ మోహన్ రాయ్, రాజేంద్రప్రసాద్, సరోజినీ దేవి, చంద్ర శేఖర్ ఆజాద్, భగత్‌సింగ్ లాంటి భారత దేశభక్తులు, రాజకీయ నాయకులు స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో తమ ప్రతిభల్ని ప్రదర్శించారు. భారతదేశ ప్రజల్ని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాల్ని నడిపారు.

భారతదేశంలోని రాజకీయ పరిస్థితులు ఆంధ్ర ప్రాంతాన్ని కూడా ప్రభావితం చేశాయి. ఆంధ్ర ప్రాంతంలో కూడా భారతదేశంలో ప్రారంభమైన స్వాతంత్ర్య సంగ్రామ పోరాట గాలులు వ్యాపించాయి. ఆంధ్రదేశంలో కూడా ఉజ్జ్వలంగా స్వాతంత్ర్య సంగ్రామ పోరాటాలు గాంధీ, నెహ్రూ పిలుపు మేరకు విస్తరించి వ్యాపించాయి. ఏనుగుల వీరాస్వామి, శ్రీనివాస పిళ్ళైలాంటి వాళ్లు దక్షిణ భారత దేశంలో స్వాతంత్ర్య సంగ్రామ పోరాటాన్ని ప్రారంభించగా అల్లూరి సీతారామరాజు లాంటి వ్యక్తులు నాయకత్వంలో ఆంధ్ర ప్రాంతంలో కూడా స్వాతంత్ర్య సంగ్రామ

పోరాటాలు కొనసాగాయి. వీటిని ప్రోత్సహించే దృక్పథంతో తెలుగులో దేశభక్తి ప్రభోదాత్మకమైన కావ్యాలు, ఖండకావ్యాలు, గేయాలు, కవితలు కోకొల్లలుగా వెలిశాయి. రాజశేఖర శతావధాని రచించిన రాణా ప్రతాప సింహ చరిత్ర, శివభారతం లాంటి కావ్యాలు వెలువడ్డాయి. దువ్వూరి రామిరెడ్డి, బసవరాజు అప్పారావు, రాయప్రోలు సుబ్బారావు, విశ్వనాథ సత్యనారాయణ, కొడాలి ఆంజనేయులు, గుఱ్ఱం జాషువా, తుమ్మల సీతారామమూర్తి చౌదరి, మంగిపూడి వేంకటశర్మ లాంటి కవులు భారత జాతీయతను, ఆంధ్రాభిమానాన్ని ప్రభోదిస్తూ ఖండ కావ్యాల్ని, కవితల్ని వెలువరించారు.

గురజాడ అప్పారావు "దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్" అని అంటూ తన దేశభక్తిని ప్రభోదించాడు. ఇలా దేశభక్తే కాకుండా రాష్ట్రభక్తి కూడా కావ్యగతం కావడం ఒక రకంగా ఇతివృత్తపరంగా దేవతల, రాజుల, చక్రవర్తుల స్థానంలో దేశభక్తి ఇతివృత్తంగా స్వీకరించడం జరిగింది. తెలుగు కవిత్వం వస్తునవ్యతకి ప్రారంభ వాక్యాల్ని పలికింది. వీళ్లననుసరిస్తూ ఎన్నో కావ్యాలు, ఖండ కావ్యాలు, గేయకావ్యాలు గేయ కవితలు, వచన కవితలు దేశభక్తిని ప్రబోధిస్తూ వెలువడి నవ్య కవిత్వ ఆవిర్భావానికి, వికాసానికి దోహదం చేశాయి.

**సంఘ సంస్కరణ :**

భారతదేశంలో మహాత్మ గాంధీ, రాజారామమోహన్ రాయ్, బాబా సాహెబ్ డా॥. బి.ఆర్. అంబేడ్కర్, జ్యోతిభా పూలే లాంటి సంఘ సంస్కర్తలు, ఆంధ్రప్రాంతంలో కందుకూరి వీరేశలింగం పంతులు, రఘుపతి వేంకటరత్నం నాయుడు, గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి పంతులు లాంటి వాళ్లు సంఘ సంస్కరణల్ని తదను గుణంగా సాహిత్య సంస్కరణల్ని, భాషా సంస్కరణల్ని చేపట్టారు. అస్పృశ్యతను, బాల్య వివాహాల్ని నిరసించారు. కులాంతర, మతాంతర, వర్ణాంతర వివాహాల్ని ప్రోత్స హించారు. స్త్రీ విద్యను కూడా ప్రోత్సహించారు. కన్యాశుల్కం, వరకట్నం లాంటి సాంఘిక దురాచారాల్ని ఎండ గట్టారు.

ఈ అంశాల్ని కూడా కవితా వస్తువులుగా గ్రహించి వివిధ కవులు తమ నవ్య కవితల్ని నవ్య దృక్పథాలతో వెలువరించారు.

గురజాడ అప్పారావు అస్పృశ్యతా నిరసనను చేస్తూ తన కవిత్వంలో తన దృక్పథాన్ని బహిర్గతం చేస్తూ మనువు ఏర్పరచిన కుల వ్యవస్థను ప్రశ్నించాడు. ఇలాగే గుఱ్ఱం జాషువా అస్పృశ్యతా నిరసనను తన ఖండకావ్యంగా తీర్చిదిద్దాడు. గుళ్లను, గోపురాలను, అందులోని దేవుళ్ళని మొక్కడానికి తగనివారుగా పేర్కొబడుతూ వెలికి, వెట్టికి గురై బాధపడిపోతూ ఉన్న హరిజనుల్ని, వాళ్ళ దీనగాథల్ని తమ కవితల్లో పొందుపరిచారు. పక్షుల్లోనూ, జంతువుల్లోనూ చేరకుండా రెంటికీ చెడ్డ రేవడిగా ఉన్న వెలివేయబడి ఉన్న గబ్బిలాన్ని తమ ప్రతినిధిగా భావించి కాశిలో వున్న శివుడికి తన బాధల్ని ఒక పంచముడు నివేదించుకొన్నట్లు తన ఖండకావ్యాన్ని తీర్చిదిద్దాడు. సంఘ సంస్కరణాభిలాషను వ్యక్తం చేస్తూ వెలువడిన కవిత్వం ఇతివృత్తపరమైన నవ్యతతో తెలుగులో నవ్య కవిత్వానికి శ్రీకారం చుట్టింది.

**పత్రికా వ్యాప్తి :**

ఆంగ్లేయుల పరిపాలనా పర్యవసానంగా, ఆంగ్ల విద్యా వ్యాప్తి వల్ల ముద్రణ కళ భారతదేశానికి, ఆంధ్ర ప్రాంతానికి తరలివచ్చింది. తెలుగులో ముద్రణ ప్రారంభమై బైబిల్లోని మత్తయి సువార్త, మార్కు సువార్త లాంటి భాగాలు, చిన్న చిన్న తెలుగు వ్యాకరణ గ్రంథాలు ముద్రించడం ప్రారంభమైంది. ఆ తరువాత సి.పి.బ్రౌన్ లాంటి పాశ్చాత్య పండితులు తెలుగులో అముద్రితంగా ఉండిపోయిన గ్రంథాల్ని ముద్రించడం లాంటి పనుల్ని విరివిగా కొనసాగించారు. తెలుగులో పత్రికలు కూడా వెలువడ్డం క్రమేపీ ప్రారంభమైంది. వర్తమాన తరంగిణి, వృత్తాంతి, సత్యదూత లాంటి పత్రికలు ప్రారంభకాలంలో వెలువడ్డాయి. ఆ తర్వాత శ్రీయక్షిణి, ఆంధ్రసంజీవని, పురుషార్థ ప్రదాయిని, చింతామణి, అముద్రిత గ్రంథ చింతామణి లాంటి పత్రికలు వెలువడ్డాయి. వీటితో పాటే ప్రబంధ కల్పవల్లి, వైజయంతి, శ్రీనారద, శ్రీ సరస్వతి, శ్రీకళావతి, శ్రీభారతి లాంటి సాహిత్య పత్రికలు వెలువడ్డాయి. వీటిల్లో కావ్య ప్రచురణలు జరుగుతూ ఉండేవి. ప్రాచీన

కావ్యాలతో పాటు ఆధునిక కావ్యాలను ప్రచురించే సంప్రదాయాల్ని కూడా ఈ పత్రికల పత్రికాధిపతులు కొనసాగించారు. ఇలా కొత్త కవ్యాల ప్రచురణల కోసం ఆ కావ్యాలు ప్రచురించేటప్పుడు కావ్య నిడివి విషయంలో కవులకి కొన్ని సూచనల్ని ఇస్తూ వచ్చారు. పత్రిక పుటల పరిమితి దృష్టిలో ఉంచుకొని ఒకటి రెండు ఆశ్వాసాలు కలిగిన లఘు రచనల్ని పత్రికల్లో ప్రచురణల కోసం పంపించమని ప్రకటనలు చేస్తూ వచ్చారు. దీన్ని కవులు అనుసరిస్తూ లఘురచనలు కావిస్తూ వచ్చారు. ఇలా ఆరేడు ఆశ్వాసాల కావ్యాల, ప్రబంధాల నిడివి పత్రికా వ్యాప్తి కారణంగా ఒకటి, రెండు ఆశ్వాసాల కావ్యాలుగా పరిణతి చెందింది. దీని ఫలితంగా పరిమిత మైన ఇతివృత్తాలతో, పరిమితమైన రసపోషణలతో, పరిమితమైన పాత్ర పోషణలతో వర్ణనలతో, అలంకారా లతో ఖండకావ్య రచనలకు నాందీ ప్రస్తావనలు పలుక బడ్డాయి. ఖండకావ్యం అనే ఒక నవీన కావ్య ప్రక్రియ ఆవిర్భవించింది. కావ్య రచనల్లో సంక్లిప్తత చోటు చేసుకుంది. ఇలా పత్రికా వ్యాప్తి కూడా ఒక రకంగా నవ్య కవిత్వం ఆవిర్భావానికి దోహదం చేసింది.

భావకవులుగా ప్రాశస్త్యాన్ని పొందిన వైతాళికులుగా పేరెన్నికగన్న కందుకూరి, గురజాడ, రాయప్రోలు, కృష్ణశాస్త్రి, నండూరి, గుఱ్ఱం జాషువా, విశ్వనాథ సత్య నారాయణ, దువ్వూరి రామిరెడ్డి లాంటి కవులు ఖండ కావ్యాలను విరివిగా వెలువరించారు అని నవ్య కవితా ధోరణుల్ని సంతరించుకున్నాయి. ఇలా భారతదేశంలోని ఆంధ్ర ప్రాంతంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాలు ఒక రకంగానూ, స్వాతంత్ర్య సంగ్రామం - దేశభక్తి, సంఘ సంస్కరణ, ఆంగ్ల విద్యావ్యాప్తి, పత్రికా వ్యాప్తి లాంటి అంశాలు మరొక రకంగానూ తెలుగులో నవ్య కవ్తివం ఆవిర్భవించడానికి బాగా దోహదం చేశాయి. తెలుగులో 1950 నుంచి నవ్య కవిత్వం ఆవిర్భావానికి ఇవి బాగా తోడ్పడ్డాయి.

**ఆధునికాంధ్ర కవిత్వ వికాసం :**

తెలుగులో వెలువడిన నవ్య కవిత్వాన్నే ఆధునికాంధ్ర కవిత్వం అని పిలవడం కూడా ఉంది. తెలుగులో నవ్య కవిత్వానికి ఒక రకంగా తిరుపతి వేంకట కవులు, కట్ట మంచి రామలింగారెడ్డి, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావు లాంటి వాళ్లు శ్రీకారం చుట్టగా; తెలుగులో భావకవిత్వ ఉద్యమానికి ప్రారంభంగా అమలిన శృంగారాన్ని ప్రతిపాదిస్తూ రాయప్రోలు సుబ్బారావు తన ఖండకావ్యా లైన తృణకంకణం, కష్టకమల, స్నేహలత, స్వప్న కుమారం లాంటి వాటిల్లో భావకవిత్వానికి బీజాలు వేశాడు. ఈ బీజాలు పెరిగి పెద్దవై విస్తరించి దేవులపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, నాయని సుబ్బారావు, వేదుల సత్య నారాయణ, బసవరాజు అప్పారావు, తల్లావఝుల శివ శంకరశాస్త్రి లాంటి కవులు భావ కవిత్వాన్ని రాయడానికి దోహదం చేశాయి. దీని పర్యవసానంగా తెలుగులో మొట్టమొదటి నవ్య కవిత్వ మహోద్యమంగా భావ కవిత్వోద్యమం వెలువడింది. ఆ తరువాత అభ్యుదయ కవిత్వోద్యమం, దిగంబర కవిత్వోద్యమం, విప్లవ కవిత్వో ద్యమం లాంటి కవిత్వోద్యమాలు; స్త్రీవాద కవిత్వం, దళిత వాద కవిత్వం, ముస్లింవాద కవిత్వం లాంటి కవిత్వాలు వెలువడ్డాయి. వీటితోపాటే ప్రాచీన సంప్రదాయ కవిత్వాన్ని అనుసరిస్తూనే నవ్య సంప్రదాయ కవిత్వం ఒకటి వెలు వడింది. ఇవన్నీ కవిత్వంలో వస్తుపరంగా వెలువడిన కవిత్వోద్యమాలు, కవితా వాదాలు, వీటితోపాటే రూప పరంగా పద్య కవిత్వం, గేయ కవిత్వం, వచన కవిత్వం, మినీ కవిత్వం, హైకూ కవిత్వం నానీ కవిత్వం, రెక్కలు కవిత్వం లాంటి కవితారూపాలు కూడా పుట్టి పెరిగాయి.

ఈ కవిత్వోద్యమాల్లో భావ, అభ్యుదయ, దిగంబర, విప్లవ కవిత్వోద్యమాలను ఆధునికాంధ్ర కవిత్వంగా పరిగనిస్తూ వచ్చాం. వీటి తరువాత వెలువడిన స్త్రీవాద, దళితవాద, ముస్లింవాద కవిత్వాలను ఆధునికానంతర ఆంధ్ర కవిత్వంగా పరిగణించాల్సిన ఆవశ్యతను గుర్తిస్తూ కొంతమంది సాహితీవేత్తలు, సాహిత్య విమర్శకులు ఆధునికానంతర ధోరణిని ప్రవేశపెట్టారు. ఈ ధోరణికి ప్రచారం, ఆదరణలు కరువై ఆధునిక కాలంలో వెలువడిన అన్ని రకాల కవిత్వాలను ఆధునికాంధ్ర కవిత్వంగానే పరిగణించడం జరుగుతూ ఉంది.

**ఆధార గ్రంథాలు :**


1. ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయము - ప్రయోగములు - సి. నారాయణరెడ్డి.
2. ఆధునికాంధ్ర కవితా సమీక్ష - కాకర్ల వెంకట రామనరసింహం.
3. స్వాతంత్ర్య యుగోదయంలో తెలుగు తీరుతెన్నులు - మహతి, సమీక్షా వ్యాస సంకలనం.
4. తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము - కొత్తపల్లి వీరభద్రరావు.
5. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం - వేల్చేరు నారాయణరావు.
6. ఆంధ్రజ్యోతి రజితోత్సవ సంచిక - రజిత కమలం.
7. 70వ జన్మదిన అభినందన సంచిక - మహాకవి శ్రీశ్రీ అభినందన సంచిక.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# కొలకలూరి ఇనాక్ నవలలు – శిల్పసమాలోచన



**– జి. రమేష్ బాబు**
పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

ఆధునికాంధ్ర సాహిత్యంలో విశిష్టమైన ప్రక్రియ నవల. సమాజాన్ని బహుళంగా ఆకర్షిస్తున్నది, అలరిస్తున్నది, ఆలోచింపజేస్తున్నది నవల. ప్రాచీన కాలంలో పురాణ ప్రక్రియకు ఎంత ప్రాధాన్యత ఉందో ఆధునిక కాలంలో నవలకు అంత ప్రాధాన్యత, ప్రజాదరణ ఉంది. విశ్వవ్యాప్తమైన విజ్ఞానాన్ని తనలో ఇముడ్చుకున్న ప్రక్రియ నవల Novel is a science of life నవల జీవిత విజ్ఞాన శాస్త్రం లాంటిది. మానవుడు తన అనుభవాలను, అనుభూతులను చెప్పుకోవడానికి విశాల వేదిక నవల. కాలానుగుణంగా వచ్చిన ఉద్యమాలను, ధోరణులను, వాదాలను తనలో ఇముడ్చుకుని నిత్యనూతనత్వం పొందింది. మానవుల జీవితాలలోకి అలలు అలలుగా ప్రవహించి అన్ని పార్శ్వాలను అధ్యయనం చేసి సమగ్రంగా చెబుతుంది. 16వ శతాబ్దంలో ఆంగ్ల సాహిత్యంలో ప్రభవించిన నవల 19వ శతాబ్దంలో భారతదేశంలో బెంగాల్‌లో అడుగుపెట్టింది. బంకించంద్ర ఛటర్జీ భారతీయ నవల రచనకు శ్రీకారం చుట్టారు. దేశభక్తి, సంఘ సంస్కరణ ప్రధాన లక్ష్యాలుగా తెలుగు నవల ప్రభవించింది. కథ, కవిత్వం, నాటకం ఈ మూడు లక్షణాలను కలగలసిన సమాహార కళగా వెలుగొందుతుంది. ఒక జీవనది ప్రవాహంలా నిరంతరం ప్రవహిస్తుంది తెలుగు నవల.

**కొలకలూరి ఇనాక్ నవల – సాహిత్యం :**

తెలుగు సాహితీ లోకంలో ప్రసిద్ధి పొందిన రచయిత కొలకలూరి ఇనాక్ స్వాతంత్ర్యానంతరం సాహిత్య సృజన చేసిన తొలితరం తెలుగు రచయితలలో ఒక్కరుగా అలుపెరుగని సాహిత్య కృషి చేస్తున్న సాహితీవేత్త. విశ్వనాథ సత్యనారాయణ తరువాత తెలుగు సాహిత్యంలో అన్ని ప్రక్రియలలో సాహిత్య సృజన చేసిన కృషీవలుడు ఇనాక్. కథ, నాటకం, విమర్శ, కవిత్వం, అనువాదం, పరిశోధ రంగాలలోనే గాకుండా, నవల రంగంలో కూడా 1961వ సంవత్సరం నుండి విశేషమైన కృషి చేస్తున్నారు. జ్ఞానపీఠ సంస్థవారి మూర్తిదేవి పుస్కారం ఇనాక్ గారు రాసిన అనంతజీవనం నవలకు వచ్చింది. జ్ఞానపీఠ తొలిమూర్తిదేవి పురస్కారం తెలుగు నవలకు రావడం తెలుగుజాతికీ గర్వకారణం. ఇప్పటి వరకు ఇనాక్ గారు 16 నవలలు రాశాలు అందులో 14 నవలలు ముద్రితాలు 2 నవలలు అముద్రితాలు ఇనాక్ గారి నవలలను ప్రముఖ సాహితీ విమర్శకురాలు రాశారు. అందులో 14 నవలలు ముద్రితాలు 2 నవలలు అముద్రితాలు ఇనాక్ గాని నవలలను ప్రముఖ సాహితీ విర్శకురాలు ఆచార్చ కాత్యాయనీ విద్మహే గారు మూడు రకాలుగా వర్గీకరించారు.

**అరవైయ్యవ దశకపు నవలలు :**

ఇవి మొత్తం ఐదు నవలలు 1. పులుల బోను - నేను (1959), 2. సమత (1960), 3. అనాథ (1961), 4. సౌభాగ్యవతి (1965), 5. రెండు కళ్ళు - మూడు కాళ్ళు (1969) తొలి నవల రాసేనాటికి ఇనాక్ గారు 19 సంవత్సరాల వయస్సు పులుల బోను - నేను ఇది ఆత్మ కథాత్మక నవల ఇందులో ఒక దళితునిగా బ్రాహ్మణులు చదువుకునే తెలుగు సాహిత్యాన్ని చదువుకోవడానికి ఎంత పోరాటం చేశాడో వుంటుంది. రెండవ నవల సమతలో రాజారావు పాత్ర కూడా ఇనాక్ వ్యక్తిత్వమే ఆధారం కుల, మతాలు లేని సమసమాజం ఏర్పడాలి అని అందుకు కులాంత, మతాంతర వివాహాలు జరగాలి అని దాని ద్వారానే సాధ్యం అని ఈ నవలలో చెప్పాడు. 3వ నవల అనాథ ఈ నవలలో విద్య ద్వారా సమాజంలో ఎంత గౌరవం పొందవచ్చు పోలితల్ల పాత్ర ద్వారా చెప్పారు. 4వ నవల సౌభాగ్యవతి ఈ నవలలో దాంపత్య జీవన సౌరభమును, విశిష్ఠతను తెలియజేశారు వసుమతి తన కాబోయే భర్త మాధవ్ కోసం ప్రాణత్యాగానికి సైతం వెనుకాడబోదు పసుపు కుంకుమల కోసం స్త్రీ మూర్తులు ఎంతటి పోరాటం చేస్తారో ఈ నవలలో తెలియజేశాడు. ఐదవ నవల రెండు కళ్ళు - మూడు కాళ్ళు (1969)లో ఈ నవల రాశారు. తెలుగు సాహిత్యంలో అంగ వైకల్యంతో బాధపడుతూ దుర్భరమైన జీవితం అనుభవిస్తున్న వికలాంగు జీవితాలను ఆధారంగా చేసుకొని రాసిన నవల వికలాంగులను నాయక నాయకులుగా చేసుకొని రాసిన తొలి తెలుగు నవల ఇదే. రాం, సీతా ఇందులో నాయకా నాయకులు. వీళ్లు తమ జీవితాలను దర్భరం చేసిన వాళ్ళమీద తిరుగుబాటు చేస్తారు. బానిసత్వం నుండి బయటపడతారు.

**డెబ్బయ్యవ దశకపు నవలలు :**

డెబ్బయ్యవ దశకంలో ఇనాక్ వ్రాసిన నవలలు మూడు 1. ఎక్కడుండి ప్రశాంతి? (1970), సౌందర్యవతి (1971), ఇరులలో విరులు (1972). ఎక్కడుంది ప్రశాంతి నవల ఇనాక్ రాసిన ఆరవ నవల. ఇందులో 1959 నాటి ఆహార సంక్షోభం వలన సామాన్య ప్రజలు ఆకలితో పడే బాధ, వేదన మనకు తెలియజేశాయి. దేశీయ సామాజిక ఆర్థిక నేపథ్యం ఇందులో ప్రతిబింబిస్తుంది. రామయ్య పాత్ర ద్వారా అసలు మనిషికి ప్రశాంతి ఎక్కడ లభిస్తుంది అనే ప్రశ్నను వేస్తాడు. ఇది జీవన తాత్వికతను ప్రబోధించే నవల బుచ్చిబాబు చివరికి మిగిలేది నవలలాగ, సౌందర్య వతి నవల ఇనాక్ రాసిన ఏడవ నవల ఇది. మానసిక సంఘర్షణను చిత్రిస్తుంది. శమంత తనను ఇష్టపడిన వ్యక్తి తన అక్కను పెళ్ళి చేసుకోవడంతో తట్టుకోలేక తన జీవితాన్ని ఎలా నరకప్రాయం చేసుకుంది ఇందులో తెలియజేశారు. జీవితంలో సర్దుకుపోయే తత్వం ఉండాలి అని ప్రబోధించాడు. ఇరులలో ఎంవిరులు అనే ఎనిమి దవ నవల విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువు కునే విద్యార్థుల ఆర్థిక హార్థిక సంబంధాల చుట్టూ అల్ల బడింది. రమ దళిత విద్యార్థిని. పేదరికం అనే చీకటినీ విద్య అనే వెలుగుతో ఎలా పారద్రోలిందో ఇందులో మనకు తెలియజేస్తారు రచయిత. అంతేగాకుండా తెలుగు సమాజాలలో క్రైస్తవమత జీవన విధానం గురించి తెలియజేసిన తొలి నవల కూడా ఇదే.

**నూతన సహస్రాబ్ది నవలలు :**

నవలా రచనలో పాతికేళ్ల విరామం తరువాత నూతన సహస్రాబ్దంలో ఇనాక్ గారు ఆరు నవలలు రాశారు. సర్కారు గడ్డి (2006) అనంత జీవనం (2007) రంధి నవల (2018) కన్నతల్లి (2020) పై మెట్టు (2020) వలస (2020) సర్కారు గడ్డినవల తొమ్మిదవ నవల రాయలసీమలో ఏర్పడిన అతివృష్టి నేపథ్యంలో వచ్చిన నవల ఒక గడ్డి నవలను పెట్టడం పశువుల మేత కోసం ప్రభుత్వం వారు పంపించే గడ్డిని దళితుల పశువులకు అందకుండా అగ్రవర్ణాల వాళ్ళు ఎలా దోపిడీ చేస్తారో దళితుల కులం వాళ్ళ పశువులకు కూడా ఎలా వర్తి స్తుందో ఈ నవలలో వివరించారు రచయిత.

పదవ నవల అనంత జీవనం ఎడారి ప్రాంతంగా మారడానికి సిద్ధంగా వున్న అనంపురంలో రాజస్థాన్‌లోని జైసల్మీర్ తరువాత అంతటి కరువు తిష్ట వేసిన అనంపురంలో తుఫాను రావడం ప్రకృతిని ఆక్రమించి కాలువ ప్రవహించే మేరవలలో కట్టుకున్న ఇళ్లను

కూల్చివేయడం అతివృష్టి కలిగించిన బీభత్సం నేపథ్యంలో రాశారు. వర్షాన్ని విస్తృతంగా వివరిస్తూ సాగిన నవల అనంత జీవనం. రంధీ నవల ఇనాక్ గారి పదకొండవ నవల పూర్తిస్థాయి దళిత నవల సువ్వి దళిత యువతి చదుకొని, ఉద్యోగం తెచ్చుకొని గౌరవంగా బ్రతకాలని కవలలు కంటుంది దానికీ ఆటంకాలు ఎదురైతే పోరాటం చేస్తుంది. చివరకు విజయం సాధిస్తుంది. మూగవాడైన చందిరి ఇందుకు సహాయం చేస్తాడు. కన్నతల్లి పన్నెండవ నవల సృష్టిలో అన్నింటి కంటే ఉన్నతమైన అమ్మకోసం సదాశివం చేసే అన్వేషణ ఈ నవలలో కనిపిస్తుంది. పై మెట్టు పదమూడవ నవల మాదిగలకు ఆశ్రిత కులం ఆయన చిందుభోగం స్త్రీ అయిన రవ్వ తన జీవితంలా తన కూతరు జీవితం కాకూడదు అని చేసిన పోరాటంపై మెట్టు నవలకు మూలం. వలస పద్నాల్గవ నవల కరోన వైరస్ వల్ల లాక్‌డౌన్ విధించినప్పుడు ఉపాధి అవకాశాలు లేక వలస కార్మికులు కాలినడకతో తమ సొంత గ్రామాలు చేరుకోవడానికి చేసిన ప్రయాణం ఈ నవల. హైదరాబాద్ నుండి బీహార్ వరకు చేసిన ప్రయాణం ఇందులోని వస్తువు.

**కొలకలూరి ఇనాక్ నవల శిల్పం :**

శిల్పంను ఆంగ్లంలో Technique అని అంటారు. దీనికి అర్థం నైపుణ్యం. అంపశయ్య నవీన్ గారు చెప్పినట్లు రచయిత తాను చేసే రచనలో ఏ విషయాన్నయితే చెప్ప దలచుకుంటాడో ఆ విషయాన్ని ఒక ప్రత్యేకమైన పద్ధతిలో చెప్పడాన్ని శిల్పం అంటారు. చెప్పదలచుకున్న అంశాన్ని అందంగా శక్తివంతంగా స్పష్టంగా ఉత్కంఠను రేకెత్తించే విధంగా చెప్పడంలోనే రచయిత ప్రతిభ వెల్లడవుతుంది. భవనానికి ఇటుకలు ఎంత బలాన్ని ఇస్తాయో రచనకు శిల్పం అంత బలాన్ని ఇచ్చి వెన్నుముఖగా నిలుస్తుంది. ఇనాక్ గారి శైలీ, శిల్పలకు చాలా విశిష్టమైన స్థానం ఉంది. తొణకని భావోద్వేగం. వస్తువుకు తగ్గట్టుగా పాత్ర చిత్ర నవల ప్రారంభం, ముగింపులు పాఠకులను మరువ నివ్వవు.

నవలల్లో వస్తు నిర్వహణ శిల్పం, శీర్షకా శిల్పం, ఎత్తుగడ శిల్పం, వర్ణనా శిల్పం సంఘటనా శిల్పం, సంఘర్షణా శిల్పం, కథకథన శిల్పం, ముగింపు శిల్పం, ముగింపు శిల్పం అన్నింటికనీ చాలా గొప్పగా నిర్వహించి మంచి నవలలను నిర్మాణం గావించారు. త్రిపురనేని మధుసూదనరావు గారు చెప్పినట్లుగా వస్తువును ఆశ్ర యించుకొని శిల్పం వుంటుంది. అందుకే ఇనాక్ తన నవలల్లో మంచి వస్తువులను ఎన్నుకున్నారు. సమత నవలలో సమతామయ సమాజ నిర్మాణం కోసం కులాంతర వివాహాలు, అనాథ నవలలో విద్యద్వారా చైతన్యం వస్తుందని, చెప్పడం కోసం పోలితల్లిని విద్యా వంతురాలుగా తీర్చిదిద్దినాడు పులుల బోనులో నేను నవలలోను, ఇరులలో విరులు నవలలో, సౌభాగ్యవతి సౌందర్యవతి నవలలులోను విద్యయొక్క ప్రాధాన్యతను ప్రధాన వస్తువుగా ఎన్నుకున్నాడు రంధీ నవలలో దాని కోసం పోరాటం చేశారు. దీనికి అనుగుణంగానే శిల్ప నిర్మాణం చేశారు. రెండు కళ్ళు మూడు కాళ్ళు నవలలో వికలాంగుల జీవన పోరాటం, సర్కారు గడ్డిలో గడ్డి కోసం దళితులు చేసే పోరాటం, అనంత జీవనంలో కూడా నేలగల్లు సంస్థానాధిపతుల నుండి సామాన్యులు చేసే పోరాటం కనిపిస్తుంది. గడ్డి, తుఫాను ప్రధాన వస్తువులుగా సర్కారు గడ్డి, అనంత జీవనం నవలలు కనిపిస్తాయి. కన్నతల్లి నవలలో మాతృత్వపు అన్వేషణ, పై మెట్టు నవలలో నిచ్చెన కుల వ్యవస్థలో తన బిడ్డను పై మెట్టుకు ఎక్కించేందుకు చేసే పోరాటం ప్రధాన వస్తువు. వలస నవలలో కరోనా వైరస్ దాని నుండి బ్రతికి బయటపడే పోరాటం వస్తువులుగా తీసుకొని చక్కగా వస్తువును నిర్వహణ చేస్తూ నవల నిర్మాణం చేశారు. శీర్షిక శిల్పంలో నవలలో తాను చెప్పదలచుకున్న అంశాలకు అను గుణంగా పేరు పెట్టినారు. ఇది శిల్పంలోని భాగమే. సమతామయ సమాజమే ధ్యేయంగా సమతా అనే పేరు ఉంచారు. అనాథ నవల మూఢాచారాలు, క్రూర పరిస్థితులు కారణంగా అనాథగా మారిన పోలేరమ్మను ఆధారంగా పేరు అనాథ పేరు ఉంచారు. సౌభాగ్యవతి - వసుమతి క్షయక్రిమితో పోరాడి తన పసుపుకుంకాలు కాపాడుకుంటోంది అందుకే ఈ పేరు ఉంచారు. సౌందర్యవతి - అనంత శరీరంలోని సౌందర్యం

మానసికంగా లేకపోవడం మానసికంగా ధృడత్వం లేక జీవితం నాశనం చేసుకోవడం పెరుగుతుంది. మానసిక సౌందర్యం అవసరమని తెలుపుతూ ఈ నవలను ఈ పేరు ఉంచారు. ఎక్కడుంది ప్రశాంతి? రామయ్య ప్రశాంతత కోసం చేసే పోరాటం ఈ నవలకు మూలం. డబ్బులు, ఆస్థి, భార్యాబిడ్డలు ప్రశాంతతనివ్వరు. మనలోనే మనం శాంతిని వెదుక్కోవాలి అని చెప్పడం ఈ నవల. ఇరులలో విరులు పేదరికం, చీకట్లు, విద్యాజ్యోతులను వెలిగించి పారద్రోలాలి అని చెప్పడం.

సర్కారు గడ్డి - రాయలసీమలో పశుగ్రాసం కొరత వస్తే సర్కారు ప్రాంతం నుండి పంపించడం, అనంత జీవనం - అనంతపురం ప్రజల జీవన నేపథ్యం, తుఫాను భీభత్సం, రంధి - దళిత యువతి చదువుకోవాలని కోరిక రాముడు నాశనం చేయాలి అని కోరిక. ఈ రెండింటి మధ్య నవలా నిర్మాణం చేశారు రచయిత. కన్నతల్లి అమ్మకోసం అన్వేషణ, పైమెట్టు - వర్ణ వ్యవస్థలో క్రింది కులం నుండి పై కులానికి ఎగబాకడం, వలసలో కరోనా క్రిమి వలన కార్మికులు వలసపోవడం ఈ శీర్షిక ఆధారం గానే శీర్షికా శిల్పంను నిర్మించారు. రచయిత ఎత్తుగడ శిల్పంకు ముగింపు శిల్పంకు మధ్య చక్కని సమన్వయం చూపించారు. అనాథ నవలలో బీభత్స వాతావరణంలో నవల ఎత్తుగడ వుంటుంది. నవల ముగింపు కూడా దేవళ్ళ చెరువు కట్ట తెగిపోవటంతో ముగుస్తుంది. సర్కారు గడ్డిలో ఎత్తుగడలోను రావుడు లచ్చువుడు ఒకరి మీద ఒకరు పడిపోవడం కనిపిస్తుంది. ముగింపులో కూడా అలానే ఒకరిమీద ఒకరు పడి మరణించడం చూస్తాము. రంధీ నవలలో కుక్కలు పందులను తరిమి రైలు పట్టాల మీదకు తరిమి అవి మరణించేలా చేస్తాయి. ఎత్తుగడలో ముగింపులో పందులే ఆ కుక్కలను ఎత్తి రైలు పట్టాల మీద వేయడం చూస్తాము. అగ్రవర్ణాలవాళ్ళు అట్టడుగు వర్ణాలవాళ్ళ మధ్య పోరాటంను ఎత్తుగడ, ముగింపు శిల్పాలతో చక్కగా ప్రదర్శించారు. ఇనాక్ వర్ణనా శిల్పంలో కూడా సూర్యోదయ వర్ణన, వ్యక్తుల వర్ణన స్త్రీ సౌందర్య వర్ణన, దుర్భరమైన జీవనం అనుభవించే వికలాంగుల వర్ణన, తుఫాను వర్ణన ఇలా చాలా అంశాలను వర్ణనా శిల్పంలో పేర్కొన్నారు. ఇనాక్ సంఘటనలు, అందులో నుండి జనించే సంఘర్షణ మనకు చాలా చక్కగా శిల్పంను నిర్వహించారు. అనాధ నవలలో పోలేరమ్మ మదిలో ఓ జనించిన సంఘర్షణ ఊరినీ శ్మశానం చేస్తే పై మెట్టు, రంధీ, వలస, కన్నతల్లి నవలల్లోని సంఘర్షణాలు జీవితా లలో వసంతాలను పూయించాయి. పాత్రలకు ప్రదేశా లకు అనుగుణంగా చక్కని భాషను, మాండలిక పదాలను ఉపయోగించి నవల నిర్మాణం చేశాడు రచయిత. ఇనకాం యొక్క శిల్ప నైపుణ్యం వలన అతని నవలలు సాహితీ లోకంలో చిరకాలం నిలిచిపోయాయి.

**ముగింపు :**

పైన వివరించిన విధంగా ఇనాక్ తన నవలల్లోని సరికొత్త వస్తువ్లను ఎన్నుకొని నవల నిర్మాణం చేసినారు. అందుకు శిల్ప నైపుణ్యంను చక్కగా ఉపయోగించు కున్నారు. రచయిత హృదయం నుండి పాఠకుల హృదయాలకునవలలోని అంశాలను చేరవేసే వాహికగా శిల్పంను ఉపయోగించుకొన్నారు రచయిత. కులమతాల అడ్డుగోడలు కూల్చివేయాలి అని కోరుకున్నారు. సమ సమాజ నిర్మాణం ధ్యేయం అన్నారు.

**ఆధార గ్రంథాలు :**


1. ఇల్యా ఎగ్రెహెన్ బర్గ్ - రచయితా - శిల్పమూ
2. కృపాచారి గుజ్జర్లమూడి - ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సమాలోచనం
3. చిట్టెమ్మ ఎం - కొలకలూరి ఇనాక్ నవలా సాహిత్యం - ఒక పరిశీలన
4. వెంకట సుబ్బయ్య వల్లంపాటి - నవలా శిల్పం
5. వెంకట సుబ్బయ్య వల్లంపాటి - విమర్శా శిల్పం
6. సుబ్బారావు చందు - శిల్ప దృష్టి
7. సుబ్బారావు పులికొండ - తెలుగులో కుల పురాణాలు


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# మద్దూరి నగేష్ బాబు దళిత కవిత్వం – 'మీరేవుట్లు'



– జి. గిరి ప్రసాద్

తెలుగుశాఖ, పరిశోధక విద్యార్థి, యోగి వేమన విశ్వవిద్యాలయం, వేమనపురం, కడప.

**వ్యాస సంగ్రహం :**

మద్దూరి నగేష్‌బాబు పదాలను ఆయుధాలుగా మార్చిన కవి సమాజంలోని అన్యాయం, అసమానత, అణచివేతలపై ఆయన కలం ఎప్పుడు మౌనంగా ఉండలేదు. దళిత దృక్పథంతో రాసిన ఆయన కవిత్వం, కేవలం భావ వ్యక్తీకరణ మాత్రమే కాదు ఒక చైతన్య యాత్ర. చిన్నప్పటి నుంచి అనుభవించిన కఠిన సత్యాలు, చూసిన అన్యాయాలు, విన్నరోధనలు ఇవన్నీ ఆయన పదాలతో ప్రతిధ్వనిస్తాయి. ఆయన కవితలు అణగారిన వారికి ఓదార్పు, పోరాట యోధులకు ప్రేరణ, యువతకు చైతన్యం. మద్దూరి నగేష్ బాబు గారి కవిత్వం మనసును కదిలిస్తుంది. ఆలోచనలనురగిలిస్తుంది. సమాజాన్ని మార్పు వైపు నడిపిస్తుంది. ఆయనకు కవిత్వం అంటే కేవలం కల కాదు. అది ఒక బాధ్యత, ఒక ప్రతిజ్ఞ, ఒక న్యాయ యాత్ర.

**కీ వర్డ్స్ :** దళిత కవిత్వం, అన్యాయం, ధిక్కారస్వరం, అణచివేత, ధైర్యం, గౌరవం లేని వారు, పాలేర్లు, కూలీలు, తెలుగు సాహిత్యం, దళిత స్త్రీ.

**పుస్తక పరిచయం :**

మద్దూరి నగేష్ బాబు 'మీరేవుట్లు' అనే కవిత్వ పుస్తకాన్ని 1998 మేలో మొదటి ముద్రణ జరిగింది. ఈ పుస్తకాన్ని శ్రీజ పబ్లికేషన్ వారు నరసరావుపేటలో ప్రచురించడం జరిగింది. ఈ కవిత్వ సంపుటికి కవర్ డిజైన్ నగేష్ బాబు గారే చేసుకున్నారు. మీరేవుట్లు కవిత్వ పుస్తకాన్ని నగేష్ బాబు పుల్లరావు మామయ్యకి, చిట్టెమ్మ అత్తయ్యకి అంకితం చేశారు.మీరేవుట్లు అనే కవిత్వ పుస్తకంలో మొత్తం 51 కవితలు ఉన్నాయి.128 పేజీలు కలిగి ఉన్నాయి ఏదైనా పుస్తకం తెరిచి చూడగానే ముందు మాట ఉంటుంది. కానీ ఈ కవిత్వ పుస్తకంలో అలాంటి ముందుమాట అనేది లేదు కవి కూడా ఎక్కడ ఏమి రాసుకోలేదు కేవలం కవి ఇందులో కవిత్వం గురించి తెలియజేశారు. ఈ కవితా సంపుటి దళిత సాహిత్యంలో ఒక దృఢమైన స్వరం భవిష్యత్ తరాలకు ఒక స్ఫూర్తి, ఒక ఆత్మ గౌరవం.

**కవి పరిచయం :**

మద్దూరి నగేష్ బాబు గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం రుద్రారం గ్రామంలో 1963 ఆగస్టు 15న అనసూయమ్మ, జకరయ్య దంపతులకు పుట్టారు. తల్లి దండ్రులు ఉపాధ్యాయులు నరసరావుపేట లూథరన్ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్నారు. ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల గుంటూరులో ఇంటర్, బి.ఏ. డిగ్రీలు పూర్తి చేశాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖపట్నంలో

ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఏ చదువుకున్నారు.'తెలుగు, మరాఠీ దళిత కవిత్వం - ఆఫ్రికన్ బ్లాక్ కవిత్వం - తులనాత్మక పరిశీలన' అనే అంశంపై పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో యం. ఫిల్ పూర్తి చేశారు.ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో అనౌన్సర్ ఉద్యోగం సంపాదించి, అక్కడ 1993 నుండి 1995 వరకు ఎనౌన్సర్ గా సేవలందించారు. 1995లో గ్రూప్ 2 సర్వీసెస్కుఎంపికై డిప్యూటీ తాహసిల్దార్ గా, మండల రెవెన్యూ ఆఫీసర్గా10 సంవత్సరాల పాటు రెవెన్యూ శాఖలో సేవలందించారు. 2005 జనవరి 10న మరణించారు. నగేష్ బాబు భార్య మద్దూరి విజయశ్రీ రెవెన్యూ శాఖలో ఉన్నత ఉద్యోగిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.నగేష్ బాబుకు ఇద్దరుకుమార్తెలు శ్రీజ, అస్మిత వీరిద్దరూ కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు.

**స్థూల వస్తు విభజన :**

కవిత్వం అనేది కేవలం పదాల అలంకారం కాదు. అది ఒక ధిక్కారస్వరం. నిశ్శబ్దంగా ఉన్న వారి కేక, అణచి వేతకు లోనైన వారి ఆవేదన, స్వేచ్ఛ కోసం తపించే వారి కల. మద్దూరి నగేష్ బాబు 'మీరేవుట్లు' కవిత్వ పుస్తకం దళిత దృక్పథంతో రాసిన కవితల సమూహారం. ఇది ఒక వ్యక్తిగత అనుభవం మాత్రమే కాదు అది ఒక సమాజపు చరిత్ర ఒక వర్గపు ఆత్మగౌరవగాథ.ఈ కవిత్వంలో మీరు అణగారిన వారి కన్నీరు చూస్తారు. పోరాట జ్వాలలు అనుభవిస్తారు. భవిష్యత్తు కోసం కలలు కనేవారి ఆశలని చదువుతారు. ప్రతి పాదం, ప్రతిరూపకం, ప్రతిభావం సోషణకు వ్యతిరేకంగా ఒక ప్రకటన అణచి వేతను ఢీకొనే ఒక ప్రతిజ్ఞ. మద్దూరి నగేష్ బాబు గారి పదాలు కేవలం పాఠకుడి హృదయాన్ని అవి ఆలోచనలను కదిలిస్తాయి. మనసులో ధైర్యాన్ని నింపుతాయి. ఒక న్యాయ సమాజం కోసం మనల్ని కట్టుబడేలా చేస్తాయి.

**వస్తు విభజన :**

ప్రతి కాలంలో కూడా కొంతమంది వ్యక్తులు ఈ భూమి మీదనే ఉంటారు. కొన్ని అద్భుతాలు సృష్టిస్తారు. మెరుపులాగ వచ్చి ఈ సమాజానికి కాంతిని ప్రసరింప జేస్తారు. అంతే మెరుపు వేగంతో కనుమరుగైపోతారు. అలాంటి వారే మద్దూరి నగేష్ బాబు. సాహిత్యంలో చోటు లేని వారి కోసం సుస్థిరమైన ఒక గొప్ప స్థానాన్ని పదిలపరచి పోయినవాడుసాధించినవాడు. మద్దూరి నగేష్ బాబు కులం లేని వారు, ఇల్లు లేని వారు, చదువు లేని వారు, సమాజంలో విలువ లేనివారు, గౌరవం లేనివారుఉన్న అందరి కోసం పేదలు, కూలీలు, పాలేరుల కోసం ఒక కవిత్వ వాక్యం అయినటువంటి వారు మద్దూరి నగేష్ బాబు. మద్దూరి నగేష్ బాబుని మనం ప్రజాకవి అని పిలుచుకుంటున్నాం. అలాంటి ప్రజాకవి, ప్రజా మహాకవి, అయిన మద్దూరి నగేష్ బాబు గురించి ఈరోజు మనం తెలుసుకుంటున్నాం.

**దళిత స్త్రీలు :**

మద్దూరి నగేష్ బాబుకుమనం ఇచ్చే చిన్న నివాళి మద్దూరి నగేష్ బాబు కవిత్వానికి మనం ఇచ్చే టీకా, అర్థం, తాత్పర్యం, ఇవన్నీ అవసరం ఉండదు. ఎందుకంటే చాలా సులభమైన మాటలతో అందరూ మామూలుగా మాట్లాడే భాషలోనే తన కవిత్వం ఉంటుందని చెప్ప వచ్చును. మద్దూరి నగేష్ బాబును కొంతమంది అమ్మ మీద ఒక కవిత రాయమని అడిగారు. అప్పుడు ఆయన యొక్క స్పందనను కవిత రూపంలో చెప్పారు. ఆ కవితను అడిగిన వ్యక్తి శిఖామణి గారు వారిని ఉద్దేశిస్తూ చెప్పిన కవిత. ఈ కవితకు మద్దూరి నగేష్ బాబు పెట్టిన పేరు 'అలగా తల్లి'.

"ఏ ప్రభుత్వ ఆసుపత్రి శవాల కొట్టు ముందైనా
ఒక కన్నీటి మడుగుని చూశారా - అది మా అమ్మే
ఏ సమాధుల దొడ్లోనయినా కనీసం చావు బండకి నోచుకోని
బొంద మీద మొలచిన ఏకాకి శిలువని చూశారా -
అదీమా అమ్మేనండీ
మా అమ్మ యశోద కాదు
అలాగని కౌసల్య కాదు" (పుట - 338)

అంటూ వాళ్ళ అమ్మ గురించి ఈ కవిత్వం ద్వారా వివరించారు. నగేష్ బాబు గారు రాసిన కవిత తెలుగు సాహిత్యంలో పెద్ద అంశం ఏమిటి అంటే తల్లి గురించి రాసిన కవిత్వం అని చెప్పవచ్చును. మద్దూరి నగేష్ బాబు

తన తల్లి గురించి కవిత్వం చెప్పినప్పుడు ఒక పేద, సాదాసీదాగా ఉన్న తల్లి గురించి ఉన్నది ఉన్నట్టుగా వివరించి చెప్పారు. కూలి పని చేసుకునే తల్లి ఎలా ఉంటుందో అలా ఉండే తల్లి గురించి చెప్పినట్టుగానే చెప్పారు. కొంతమంది తల్లి గురించి చెప్పమంటే ఉన్నది లేనిది కల్పించుకొని చెబుతారు. కానీ నగేష్ బాబు వాస్తవాన్ని, నిజాన్ని, అందులో ఏమి దాచకుండా నా తల్లి యశోదలాగా, కౌసల్య లాగా ఉంది అని చెప్పకుండా తన తల్లి నిజ జీవితాన్ని వివరించారు. అసలు నా తల్లి లాంటి వారిని వివరించడానికి కవిత్వం రాస్తే ఒప్పు కుంటారా! అక్షరాలు అంగీకరిస్తాయాఅసలు నాతల్లి గురించి రాయడానికి నాకు భాష సరిపోదు అని చెబు తున్నారు. ఇంకా ఏమన్నారంటే చివరిలో ఒక మాట చెప్పారు. నా తల్లి గురించి చెప్పాలంటే ఈ భాష, ఈ కవిత్వం ఎప్పటికీ సరిపోవు సార్ అని చెప్పారు. ఈ కవిత్వంలో ఎవరైతే తల్లి మీద కవిత్వం రాయమన్నారో ఆయనను ఉద్దేశించి చెప్పినట్టుగా సార్ అని సంబోధించి ఈ కవిత్వం చెప్పారు.

**దేవుడి పెళ్ళాం :**

మనువాదం చేసిన వాటిలో అతి పెద్ద కుట్ర జోగిని, మాతంగి, బస్విని వ్యవస్థలు. ఇందులో దళితులను దోచుకోవడానికి చేసిన అతి పెద్ద కుట్ర. అయితే జోగిని వ్యవస్థ పేరుతో దళిత స్త్రీలను లేదా క్రింది స్థాయి కులాలలో స్త్రీలను బస్విని లాగా చేసిన సంఘటనలు భారతదేశంలో చాలా కనిపిస్తాయి.కొన్ని గ్రామాలకు ప్రతిష్ట పొందిన దేవాలయాలకు వెళితే మనకు కనిపిస్తాయి. గ్రామంలో రోగాల బారిన పడిన, వర్షాలు సరిగ్గా రాక పోయినా దేవుడికిచ్చి దళిత స్త్రీలను పెళ్లి చేయమని దేవతలు, లేదా దేవుడు చెప్పినట్లుగా చెప్పి వీళ్లకు దేవుడితో వివాహం చేసినట్టుగా చేస్తారు. అప్పటినుంచి వాళ్లను దేవుడి భార్యగా పిలవబడతారు. అలా చేస్తే మీకు అన్ని నెరవేరుస్తాను అన్నట్టుగా చెబుతుంటారు. అలాంటి దేవుడి పెళ్ళాం మీద కూడా మద్దూరి నగేష్ బాబు ఒక కవిత రాశారు.

" ఏంది బాబు అట్టా సూత్తారూ?
అప్పుడే మర్సిపోయారా?
నేనయ్యా! సజ్జలగూడెం మహదేవమ్మని
మీ పురులూ గాదెలూ గొడ్రాళ్లయిపోతే
జుట్టు ఇరబోసుకోని - వేపమండలు కట్టుకోని
వీధి వీధినా సిందేసుకుంటూ తిరిగి
నా బండ బతుకునిచూపించి - మబ్బుల్ని కరిగించి
మీ నెర్రెలిచ్చిన పొలాలకి వానలు మోసుకొచ్చానే
ఆ బసవిని బాబు!" (పుట - 298)

ఇది సజ్జలగూడెం మహాదేవమ్మ అనే జోగినికి జరిగిన కథ ఇందులో ఆమె తీసుకున్న మూడు రూపాయలు అప్పుతీర్చలేదనే నెపంతో తన కొడుకు ముందే ఆమెను చెరచారు అని తెలుస్తుంది. ఈ కవిత్వంలోని జానికి దళిత స్త్రీలది అదమస్థానం అని చెబితే దళిత స్త్రీలలో మరింత దళిత స్త్రీ ఎవరు అంటే 'జోగిని' స్త్రీగా చెప్పవచ్చును. ఇందుకు ముఖ్యకారణం ఏమిటి అంటే భర్తలేకపోవడం. సమాజంలో అంతో, ఇంతో గౌరవం అనేది భర్త ఉంటేనే ఆ స్త్రీకి గౌరవ, మర్యాదలు ఉంటాయి అని ఈ జోగిని చూస్తే మనకు తెలుస్తుంది. భర్త లేకపోవడం అంటే విడిచి పెట్టడమో,లేదా చనిపోవడమో కాదు. భర్త లేకుండా జోగినిగా, దేవుడి పెళ్ళాం గా ఉండటం అనేది చాలా ఇబ్బందిగా ఉండటం. ఇలా ఉన్న వాళ్లకు వావి, వరుసలు లేకుండా అందరూ ఆమెను కోరుకుంటారు. వారి శారీరక అవసరాలకు ఉపయోగించుకుంటారని మనం జోగిని వ్యవస్థను చూస్తే తెలుస్తుంది. మతపరంగా జరుగుతున్నఇంత పెద్ద ఘోరాన్న మనకు తెలియజేశారు నగేష్ బాబు గారు. ఇందులో కొన్ని పదాలు, మాటలు తెలుగు సాహిత్యంలో రాని పదాలు మొత్తం ఇందులో వచ్చాయి. అందుకు దళితుల మీద జరుగుతున్న దాడులు ఏవైె ఉన్నాయో అదేవిధంగా దళితుల కవిత్వంలో కూడా మద్దూరి నగేష్ బాబు మరియు పైడి తేరేష్ బాబు రాసిన దళిత కవిత్వాలపై కూడా దాడులు ఎన్నో జరిగాయి.

**కులం వివక్ష :**

ప్రస్తుత సమాజంలో విద్యావ్యవస్థలో కూడా అగ్రకుల టీచర్లు దళితుల విద్యార్థులతో ఎలా ప్రవర్తించారో ఈ

కవిత్వం ద్వారా తెలియజేశారుమద్దూరి నగేష్ బాబు. అంతకంటే ముందు పంచమ వేదంలో సతీష్ చంద్ర గారు రాశారు. తరువాత సన్నాఫ్ మాణిక్యంలో సీతారాం గారు కూడా బ్యాడ్ టీచర్స్ గురించి వివరించారు.

**ఒంటికంటి కల :**

"గర్భిణీ స్త్రీలు గ్రహణాన్ని చుస్తే
వంకర పిల్లలు పుడతారని విని నమ్మలేకపోయాను
జన్యువులు వికటిస్తే
అష్టావక్ర శిశువులు పుడతారని చదివి కలత పడ్డాను
కానీ - పుట్టడం ఎంత చక్కగా పుట్టినా
పంతులుగారికి కోపమొచ్చిందంటే మాత్రం
విద్యార్థులు వికలాంగులౌతారని ఇదిగో పాపా...!
నిన్ను చూశాకేనమ్మా...." (పుట - 386)

ఇది జరిగిన కథ దీనిపై కవిత్వం రాశారు కవి. ఒక పాఠశాలలో పిల్లల కోసం రెండు నీటి కుండలు పెట్టి ఉంచారు. ఒకటి అగ్రకులాల పిల్లల కోసం మరొకటి దళితుల పిల్లల కోసం పెట్టారు. ఒక దళిత చిన్న పాప పొరపాటున అగ్రకుల నీటి కుండలో నీటిని తీసుకునే ప్రయత్నం చేస్తే ఆ పాపను నిర్దాక్షణ్యంగా కొట్టాడు ఆ బడిపంతులు. దాని దెబ్బతో ఆ పాపకు ఒక కన్ను పూర్తిగా పోతుంది. ఆ గురువు ఆ పాపకు ఒంటి కన్ను మిగిల్చాడు. అందుకే కవిఈ కవిత్వానికి 'ఒంటి కంటి కల' అనే పేరు పెట్టారు. అప్పటినుంచి దళితుల పిల్లలు బడికి వెళ్లాలంటే భయపడి బడికి వెళ్లడం మానేసారు. అది చూసి వారి తల్లిదండ్రులు కూడా మనకు 'కన్ను ముఖ్యం' కానీ చదువు ముఖ్యం కాదు అని చెప్పడంతో చదువుకు దూరం అయ్యారు. దాన్ని ఉద్దేశించి చివరిలో ఒక మాట అంటారు కవి.

"నా ఒక్కగానొక్క బిడ్డ ఒక్కగానొక్క కంటితో
నేనిప్పుడో మహాసంగ్రామాన్ని కలగంటున్నాను
నీళ్లడిగితే నెత్తురిచ్చినచోట
నెత్తురు తాగటం తప్పదని చెప్పడానికి సాహసిస్తు న్నాను." (పుట - 388)

మీరేవుట్లూ...?
"నెత్తురు గడ్డ కడుతుంది
నూనైనాలేనిపెనంమీద గుండెకాయనెవరో తిరగేసి బోర్లేసి వేపుతుంటారు
వేళ్ళ చిగుళ్లలో మొనదేరిన విషపు సూదుల చొరబాటు
పేడరెక్కలిరిసి కట్టేసి గుండెల్లో సిరంజీల్తో ఎండ్రీన్ ఇంజెక్షన్లివ్వటం
సరక్కున పొట్టచీల్చి, పేగులు తీసి ముళ్ళ కర్రకి బిర్రుగా లాగి చుట్టినట్టు" (పుట -413)

మద్దూరి నగేష్ బాబు ఈ కవితను ఎంతో బాధతో రాసినట్టుగా ఉంది. ఇందులో కవి యొక్క ఫీలింగ్ ను చెడుతున్నాడు. మొదట బాధతో చెబుతూ తర్వాత చాలా ఇబ్బందికి గురైనట్టుగా ఆ తర్వాత ఆవేశంతో, మరి ఆ తర్వాత ఆగ్రహంతో, నిష్ఠూరంతో, తిరుగుబాటుతో చివరికి ఆత్మగౌరవాన్ని ప్రకటిస్తూ, చిట్టచివరికి ఒక హెచ్చరికతో చెబుతున్నట్టుగా కవిత్వం రాశారు. ఇన్ని విధాలుగా రాసినటువంటి కవిత్వం తెలుగు సాహిత్యంలో చాలా తక్కువగా ఉంటుందని అది కేవలం నగేష్ బాబు గారి లాంటి వాళ్ళకే సాధ్యమనిచెప్పవచ్చును. అగ్రకులాల వారు మీది ఏ కులం అని అడిగినప్పుడు చాలా బాధకు గురై ఉంటారు. అదే ఆధిపత్య కులాల వారు హుందాగా ఫలాన కులం మాది అని చెప్పుకుంటారు.చెప్పుకోవడమే కాక ఏదో ఒక సందర్భాన్ని సృష్టించి మరి వాళ్లే తన కులం గురించి తెలియ పరుస్తారు. ఇలాంటి అంశాలలో దళితులు ఏ విధంగా బాధపడేవారో వారి మాటగా చాలా చక్కగా 'మీరేవుట్లూ' అనే కవిత్వం పేరుతో చక్కగా చెప్పారు. ఇక్కడ ముఖ్యంగా నగేష్ బాబు గారు తన కవిత్వంలో ఏమి కనబడుతుంది అంటే మనకు తెలుగు సాహిత్యంలో లేని పదాలను కొత్తగా చూడవచ్చు. కొన్ని పదాలు కేవలం దళిత వాడలకు, వారి జీవితంలో మాత్రమే ఉండే పదాలను ఆయన కవిత్వంలో ఉప యోగించడం జరిగింది.

**అంబేద్కరిజం :**

మద్దూరి నగేష్ బాబు గారు అంబేద్కర్ దృష్టి కోణాన్ని, దృష్టిలో పెట్టుకొని దళితుల పట్ల చూపిన తన మార్గాన్ని అనుసరిస్తూ 'ప్రామిసరీ నోటు' అనే పేరుతో మరో కవిత్వాన్ని కొత్తదైన నిర్మాణంలో రాసారు. చరిత్రాల

తరతరాలుగా అప్పు పడినట్లుగా ఇందులో ప్రస్తావించారు. ఇందులో అందరికీ సంబంధించిన అంశాల గురించి వివరించారు. ఈ కవిత్వం చెప్పేటప్పుడు కవి తన ఆయుధాలను దగ్గర పెట్టుకొని చెప్పినట్టుగా మనకు కనిపిస్తుంది. ఆత్మగౌరవంతో చేస్తే తిరుగుబాటు, ఒక ప్రకటన ఇన్నాళ్లు తమ బ్రతుకులని పిల్లలను, పొలాలను, తమ ఇళ్ళను ఒకబాండు పేపరు మీద రాసి వాళ్లు తాకట్టు పెట్టుకునేవారు దాన్ని ఉద్దేశించి నగేష్ బాబు ఇప్పుడు కొత్తగా ప్రామిసరీ నోటును రాస్తున్నారు.నగేష్ బాబు గారు M.R.O గా పని చేసేవారు కాబట్టి రెవెన్యూ భాషలో ఈ ప్రామిసరీ నోటును రాయడం జరిగింది.దీని తర్వాత ఇంకొక కవిత ఉంది. ఇది ఒక క్లిష్టమైన అంశాన్ని, చాలా సామాన్యులకు కూడా సులభతరమైన విధంగా అర్థమయ్యేలా భావజాలానికి సంబంధించిన అంశాన్ని అందరికీ అతి సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా వివరించారు. ఆ కవిత పేరుదెయ్యనాగరి.

"ఒక విసర్గ ఎమ్మట బడతంది
ఒక ఛందస్సు చెండకతింటంది
నా చుట్టూ దేవతలు గుమికూడి
పచ్చిబూతులు స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారు
సరిగ్గా ఆ శబ్దాలకే ప్రతిధ్వనులైన పిలకలు
లోలోపల పగలబడి నవ్వుకుంటున్నాయి"
(పుట -378)

ఇందులో మనం తెలుసుకోవలసిన విషయం ఏమిటి అంటే చివరికి మనం మన నుడికారాన్ని, మన జీవితంలో ఉన్న బతుకును, గౌరవాన్ని, తిరిగి సంపా దించుకోవాలి అని నగేష్ బాబు గారు ఈ కవిత్వం ద్వారా మనకు తెలియజేస్తున్నారు. అదేవిధంగా చివరిలో ఇలా అంటున్నాడు కవి.

"విరిగిపోయిన సరస్వతి వీణలోంచి
ఇప్పుడు తప్పెట వరసలు విన్పిస్తున్నాయి
పాలిపోయిన భారతి నొసటమీద
ఇప్పుడు అలీసమ్మ ఒక కొత్త పొద్దుపొడుపుని
అక్షరమాలగా చెక్కుతుంది" (పుట-380)

ఈ భావజాలం నుంచి కొంతమంది బయటపడలేక పోతున్నారు. ఎందుకంటే అంతలా ఆభావజాలం వారిని చుట్టు ముట్టుకొనిఉంటుంది.

**ముగింపు :**

మద్దూరి నగేష్ బాబు దళిత కవిత్వం సాహిత్య ప్రపంచంలో ఒక కొత్త దిశను చూపిస్తుంది. ఆయన కవిత్వం అణగారిన వర్గాల జీవన వాస్తవాలను మాత్రమే కాదు, వారి ఆవేదన, ఆగ్రహం, ఆశలు, ఆత్మగౌరవం వంటి భావజాలాలను సజీవంగా చిత్రిస్తుంది. అంబేద్క రిజం స్ఫూర్తితో ఆయన కవిత్వం న్యాయం, సమానత్వం, స్వాభిమానానికి పునాది వేస్తుంది. స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలపై ఆయన కవిత్వం ఘటైన ప్రశ్నలకు లేవ నెత్తుతుంది. అలాగే కుల వివక్షను ఆయన నిర్భయంగా బహిర్గతం చేస్తూ, సమాజంలో మార్పు అవసరాన్ని పాఠకుల ముందుకు తీసుకొస్తాడు. మద్దూరి నగేష్ బాబు కవిత్వం కేవలం కవితలసమాహారం మాత్రమే కాదు. అది ఒక ఉద్యమ స్వరం, సమాజాన్ని ముందుకు నడిపించే దిశగా స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. కవిగా, ఆలోచన పరుడిగా ఆయన మనలోమనిషితనాన్ని,సమానత్వాన్ని, న్యాయాన్ని విలువైనవిగా మనకు గుర్తు చేస్తున్నాడు. అందువల్ల మద్దూరి నగేష్ బాబు దళిత కవిత్వం సమాజ మార్పుకు మార్గదర్శకంగా, సాహిత్య చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఉంటుంది.

**ఆధార గ్రంథాలు :**

1. మద్దూరినగేష్ బాబు సమగ్రకవిత్వం - డా. ఖాజా, డా. కోయికోటేశ్వరరావు
2. దళిత సాహిత్యం - స్వరూపం స్వభావం - డా. కంచఐలయ్య
3. దళిత కవిత్వం - ఒక సమీక్ష - డా. యి. శేషుబాబు
4. దళిత సాహిత్య ధోరణలు - డా.బి. శోభ
5. తెలుగు దళిత కవిత్వంలో విప్లవ ధోరణులు - డా. ఎస్. కృష్ణమూర్తి

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# డాక్టర్ మన్నవ భాస్కర నాయుడు గారి శతక సాహిత్యం – విలక్షణత



– ఎరికంబట్లు రాజేష్
పరిశోధక విద్యార్థి, ద్రావిడ విశ్వ విద్యాలయం, కుప్పం.

తొలినుంచి తెలుగు సాహిత్యంలో శతక వాంగ్మయానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇప్పటివరకు తెలుగులో కొన్ని వేల శతకాలు వెలువడిన విషయం మనకు తెలుసు. శతక సాహిత్యం ప్రధానంగా పద్య రూపంలో భక్తి, ఆధ్యాత్మికత నేపథ్యంగా సాగుతూ ఉంటుంది. అయితే వేమన వంటి వారు సామాజిక అంశాలను తమ శతకాలలో పొందుపరిచారు.

డాక్టర్ మన్నవ భాస్కర నాయుడు కల్యాణగీతి, శ్రీ వేంకటేశ్వర సుమాంజలి, ముత్యాలసరాలు అనే మూడు వైవిధ్యమైన శతకాలను ప్రచురించారు. ఇందులో శ్రీ వేంకటేశ్వర సుమాంజలి అన్నది సీసపద్య శతకం. 112 సీసపద్యాలను ఇందులో ఆయన పొందుపరిచారు. శతక పద్యంలో మకుటం కూడా ఒక ప్రధానమైన లక్షణం. ఇందులో వారు 'మన్నవ సుమాంజలింగొను మధుర మూర్తి, విమల భావప్రకాశ శ్రీ వేంకటేశ' అనే రెండు తేటగీతి పద్యపాదాలను మకుటంగా ఎన్నుకున్నారు. సాధారణంగా సీస పద్యం తర్వాత వచ్చే తేటగీతి, ఆటవెలది పద్యాలలో చివరి పాదాన్ని మకుటంగా ఎంచుకుంటారు. అయితే ఇందులో భాస్కరనాయుడు గారు ఎంచుకున్న తేటగీతిలో పద్యంలోని చివరి రెండు పాదాలనూ మకుటంగా ఎంచుకున్నారు. గతంలో అంధ్ర నాయక శతకంలో కూడా ఇలా రెండుపాదాల మకుటం ఉంది.

ఈ శతకం రచయిత మన్నవ భాస్కర నాయుడు గారి ఇలవేల్పైన శ్రీ వేంకటేశ్వర స్వామికి ఆత్మాశ్రయ ధోరణిలో తన హృదయ నివేదనను పొందుపరచిన శతక పుష్పం. ఈ శతకంలో కేవలం భక్తిని మాత్రమే కాకుండా వేంకటేశ్వర స్వామితో రచయిత సంభాషించడం విలక్షణమైనటువంటి అంశం. ఆయన తను నమ్మిన భగవంతుడిని తనకు వరాలిమ్మని కోరుకోకుండా, ఆనాటి సామాజిక సమస్యలు అనేకము ఇందులో ప్రస్తావిస్తారు. వాటికి పరిష్కారమేమిటని ఆవేదన చెందుతారు. సమకాలీన సమాజం ఎదుర్కొంటున్న ఆకలి, బాధ, పేదరికము, వివక్షత, దోపిడీ, మోసము, కుట్రలు, వంచన, స్వార్థం, దుర్మార్గము వంటి అనేక సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత, గుణగణాలను గురించి ఈ శతకంలో మన్నవ భాస్కర నాయుడు గారు ప్రస్తావిస్తారు. అలాగే రచయిత తన మనసు ఏమిటో కూడా భగవంతునికి విప్పి చెబుతారు. ఈ శతక పద్యాలలో ఒక పద్యం రచయిత మన్నవ భాస్కర నాయుడు గారి వ్యక్తిత్వానికి చక్కగా సరిపోయే విధంగా ఉంటుంది. రచయిత తన జీవన పర్యంతము, ఎలా జీవించారో ఈ పద్యం చూస్తే మనకు తెలుస్తుంది.

ఈ పద్యంలో చెప్పిన విషయాన్ని తూచా తప్పకుండా ఆచరించినవారు మన్నవ భాస్కర నాయుడు గారు. అంటే భగవంతుని ముందు ఆయన ఆవిష్కరించుకున్న హృదయ నివేదనను ఆజన్మాంతము అనుసరించిన వారు. ఇది ఈ శతకంలోని మరో విలక్షణమైన అంశం. ఆ పద్యం ఇలా ఉంటుంది...

సీ. కపటపాటక కళాకౌశలమునుకోరి
చిత్తమ్ములో నిన్ను చేర్చలేదు,
ఏ పూటకా పూట సాపాటునేకోరి
చేజేత నిన్ను పూజించలేదు,
లాభాల శోభల వైభవమ్మును కోరి
ఇరువేళ నిన్ను దర్శింపలేదు,
ఎన్నికలందు గెల్పించగా నినుకోరి
తలబోడి చేసినిన్ కొలచలేదు,

తే. కోట్లు, బసురూట్లు పదిరెట్లు కోరలేదు,
నీదుపాదాల కడనాకు నీడచాలు
మన్నవ సుమాంజలి గొను మధురమూర్తి
విమలభావ ప్రకాశ! శ్రీవేంకటేశ!

అలాగే ఈ శతకంలో భగవంతుని స్తుతి ఉంది, నిందా స్తుతి ఉంది. ఎంతో లలితమైన, అలతి అలతి పదాలతో చక్కటి సీస పద్య పుష్ప మాలను మన్నవ భాస్కర నాయుడు గారు ఈ శతకం రూపంలో ఆ దేవదేవునికి అర్పించారు.

శతకంలో ప్రధానంగా మకుట నియమము పద్య సంఖ్యతో పాటు కొన్ని ప్రధానమైన లక్షణాలు ఉంటాయి. అవి, మకుట నియమం (ఏకపద, అర్థపాద, ఏకపాద, ద్విపాద మకుటాలు), రస నియమం (భక్తి, వైరాగ్యం, నీతి, శృంగారం), ముక్తక నియమం : ఏ పద్యానికి ఆ పద్యమే స్వతంత్ర భావం ఉండటం, ఛందోనియమం : వృత్త, జాతి, ఉపజాతి ఛందస్సు, ఆత్మాశ్రయభావన నియమం ఈ ప్రాథమిక లక్షణాలన్నీ కూడా మన్నవ భాస్కర నాయుడు తన రచనలలో పాటించారు. పూర్వ నియమాలను గౌరవిస్తూనే ఆధునిక శతక రచన కూడా చేపట్టారు.

డాక్టర్ నాయుడు గారు మూడు శతకాల శిల్పము వినూత్నంగా ఉంటుంది. ఒకటి గేయము, ఒకటి సీస పద్యము, మరొకటి ముత్యాలసరం కావడం విశేషం.

ఈ ముత్యాలసరం శతకాన్ని ఆచార్య చేకూరి రామారావు గారు ఎంతగానో మెచ్చుకున్నారు. పుస్తకానికి రాసిన ముందుమాటలో అనేక అంశాలను ఆయన కూలంకషంగా చర్చించారు. మన్నవ వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. దాదాపు ముత్యాల సరం ఛందస్సులో ఒక శతకాన్ని రాయడం అన్నది ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక వినూత్నమైన చర్యగా ఆచార్య చేకూరి రామారావు గారు ప్రస్తావించారు. ఇందులో 'మన్నవా' అన్నది మకుటం. తరువాత కాలంలో నది మాసపత్రిక లోకూడా ఈ ముత్యాల సరాలను వరుసగా ప్రచురించారు. అందులో ఒకటి, రెండు చూద్దాం...

భారతీయ ప్రజాస్వామ్యం
భారమెంతో కొలువగలవా?
నర్సరీ విద్యార్థి వొంగిన
నడుము చూడుము మన్నవా!

బాలలే మన దేశ గలమున
మాలలై - భాగ్యోదయాక్షయ
లీలలై - చైతన్య భావ
జ్వాలలవుదురు మన్నవా!

ఇటువంటి రచనలను చూచినప్పుడు రచయితగా మన్నవ భాస్కర నాయుడు లోని విలక్షణత ప్రముఖంగా కనిపిస్తుంది. వారిలోని సున్నితమైన హృదయము, ఎదుటి వారిని నొప్పించకుండా సమస్యలు మాత్రమే ప్రస్తావించే సుగుణాన్ని పట్టిచూపుతుంది.

**కల్యాణగీతి లోని నడక చూడండి...**

పచ్చని ఆకులు ప్రాకారములుగ
పసిడిరేకులే ప్రాసాదములుగ
తమ్మి గద్దియ పురముగా
ధాత కది కాపురముగా
సత్య లోకమది - సార్ధ శ్లోకమది
నిత్యనాక మది- నిహత శోకమది...

అది పరమేష్టి నికేతనం

అదియే సృష్టికి కేతనం...

అని సాగుతుంది బ్రహ్మలోక వర్ణన.

మొదటి చెప్పుకున్నట్టు ఈ కల్యాణగీతి శతకం పూర్తి గేయరూపంలో సాగుతుంది. పద్యంగా కాకుండా గేయంగా శతకాన్ని నడపడంలోని విలక్షతను మనం ఇందులో గుర్తించవచ్చు. ఇది పాడుకోవడానికి ఎంతో అనువుగా ఉన్న మాత్రా ఛందస్సులో రూపొందించ బడింది. చక్కటి వర్ణనలు, ఉపమానాలు ఉన్న అందమైన రచన కల్యాణ గీతిని గేయ కావ్యంగా చెప్పవచ్చు. కలియుగంలో తిరుమల కొండపై శ్రీ వేంకటేశ్వరస్వామి అవతరించడానికి ఉన్న నేపథ్యం కథావస్తువు. ఆహ్లాద కరమైన రచన.

**ఆధార గ్రంథాలు :**


1. శ్రీ వేంకటేశ్వర సుమాంజలి - మన్నవ భాస్కర నాయుడు
2. మన్నవ ముత్యాల సరాలు -మన్నవ భాస్కర నాయుడు
3. కల్యాణగీతి - మన్నవ భాస్కర నాయుడు
4. సాహిత్య వ్యాసరించోళి - చేకూరి రామారావు
5. తెలుగు సాహిత్య సమీక్ష, రెండవ సంపుటము - జి. నాగయ్య
6. శతక వాఙ్మయ సర్వస్వము - వేదం వేంకటకృష్ణశర్మ
7. ఆంధ్ర శతక వాఙ్మయ పరిణామ చరిత్ర - శ్రీ నిడదవోలు వెంకటరావు
8. ఆంధ్ర శతక వాఙ్మయం - ఉత్పత్తి వికాసాలు - కె. గోపాలకృష్ణ రావు


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# ఆదివాసి జీవనం – సమస్యలు – పరిష్కార మార్గాలు



– కొప్పిశెట్టి కుశరాజు
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్,
విశాఖపట్టణం.

– ఆచార్య జర్రా అప్పారావు
తెలుగు శాఖ,
ఆంధ్రవిశ్వకళాపరిషత్,
విశాఖపట్టణం.



**ఉపోద్ఘాతం :**

గిరిజనులు శారీరక, భౌతిక లక్షణాలలో, భాష, మత విధానాల్లో సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలలో నాగరికుల కంటే ఎంతో వ్యత్యాసాన్ని కలిగి ఉంటారు. అనాదికాలం నుంచి అడవులు, కొండ ప్రాంతాల్లో సహజ వనరులతో కూడిన ప్రదేశాలలో నివసిస్తున్నారు. వేట లేదా వ్యవసాయం మరియు అడవి వీరికి ప్రధాన జీవనాధారం. నాగరిక సమాజానికి పూర్తిగా దూరంగా ఉంటూ తమ కంటూ ప్రత్యేకమైన సంప్రదాయాలు, ఆచారాలు, కట్టు బాట్లు, మత విశ్వాసాలు, బలమైన బంధుత్వాలతో సాగుతున్న సహజీవనం. ప్రకృతి అంటే అపారమైన ప్రేమ. జంతువులపై అంతులేని మమకారం అదే అమాయకులైన అడవి బిడ్డల చారిత్రక బ్రతుకు చిత్రం. వారి జీవన విధానం ఆదర్శనీయం. వారి సంస్కృతి సామాజికం, సహజసిద్ధం, స్థానికం, పరిణామ క్రమాల ఫలితం. అందుకే ఆ ఆదివాసీలు అసలైన భారతీయ మూలవాసులు.

నాగరిక సమాజానికి దూరంగా కొండ ప్రాంతాలలో అడవులలో నివసిస్తూ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు కలిగి వున్న వారిని గిరిజనులు / ఆదివాసీలు అంటారు.

"కొండ ప్రాంతాలలో చిన్న చిన్న సమూహాలుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న మానవ సమాజాన్ని గిరిజనులు అని చెప్పవచ్చు అని ఆచార్య జర్రా అప్పారావు గారు నిర్వచించారు".

ఆది అంటే మొదలు. వాసి అంటే నివాసం. అంటే మొట్టమొదట నివాసం ఏర్పరచుకున్న వారు అని అర్థం ఆర్యుల దండయాత్ర వల్ల వీరు అడవుల్లోకి పోయి తలదాచుకున్నారు. ఆర్యుల నుండి తమ ప్రాణాలను రక్షించుకోవడానికి వీరు అక్కడే స్థిరనివాసం ఏర్పరచు కున్నారు. క్రమేపి వీరిని ఆటవికులుగా, గిరిజనులుగా పిలవసాగారు. కానీ ఆది నుండి ఉన్న వీరు ఆదివాసులని కావున వీరిని ఆదివాసులని పిలవడమే సమంజసమని మేధావుల అభిప్రాయం. ఆదివాసులని ఆంగ్లంలో "ట్రైబ్" అనే పదం "ట్రైబస్" అనే రోమన్ పదం నుంచి వచ్చింది. గిరి అంటే కొండ కాబట్టి కొండ ప్రాంతాల్లో నివసించే వారిని గిరిజనులుగా పిలుస్తారు.

**గిరిజనుల లక్షణాలు :**

- వీరు కొండ అటవీ ప్రాంతాలలో భౌగోళికంగా దూరంగా ఒంటరి జీవనం.
- ఆదివాసీలు ప్రకృతిని తమ దైవంగా భావించి పూజిస్తారు.

- వీరు ప్రధానంగా పోడు వ్యవసాయం, వేట మరియు అడవి ఉత్పత్తులను సేకరించి జీవనం సాగించడం.
- ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా వెనుకబాటు తనం.
- అడవిపై అపారమైన ప్రేమ, మమకారం.
- ప్రతి తెగకు ప్రత్యేకమైన సంస్కృతి.
- సహజ వనరుల ఆధారంగా ఆహార సముపార్జన చేయడం.
- బలమైన బంధుత్వాలు కలిగి ఉండటం.
- తెగల్లో రాజకీయ పరిషత్తులు, పంచాయితీలు వంటి అనేక రాజకీయ విభాగాలు ఉండటం. వాటి నిర్ణయాలకు వారు కట్టుబడటం.
- అంతర వివాహం - ఒక తెగవారు ఆ తెగలోని వారిని వివాహం చేసుకోవడం.
- ఒక ప్రాంతంలోని గిరిజనులంతా ఒక రకమైన వృత్తిలో ఉండటం.
- గిరిజనులు తమదైన ప్రత్యేకమైన మాండలికం లేదా భాషను కలిగి ఉంటారు.

**గిరిజనుల సంస్కృతి – సంప్రదాయాలు :**

మైదాన ప్రాంతవాసులతో పోలిస్తే ఆదివాసీలు తమదైన ప్రత్యేక సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, సామాజిక విలువలను కలిగి ఉంటారు. పుట్టుక, పెళ్లి, చావు ఇలా అన్నింటా వారికి ప్రత్యేక జీవనశైలి ఉంది. సాధారణంగా ఎవరైనా కాలం చేస్తే కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తెలిసిన వారితో కలిసి అంతిమ వీడ్కోలు పలికి ఇల్లు చేరుతుంటారు. కానీ అదిలాబాద్ జిల్లాలో గొండ తెగ సంప్రదాయం వేరు. మృతదేహం చితిలో పూర్తిగా కాలిపోయి బూడిదగా మారే వరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. అర్థరాత్రి తర్వాత కాష్టం చుట్టూ తిరుగుతూ సంప్రదాయ వాయిద్యాలు, డబ్బులు మోగిస్తూ, ప్రత్యేక గీతాలు, నృత్యాలు చేస్తారు. చనిపోయిన వ్యక్తికి స్వర్గ ప్రాప్తి కలగాలని ఈ పాటలో కీర్తిస్తారు. ఈ విధంగా ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీలు 5 వేల భిన్న సంస్కృతులను కలిగి ఉన్నారని పరిశోధకులు తెలియజేశారు.

ఆదివాసులకు హారాలంటే చాలా ఇష్టం. మెడ చుట్టూ పూసల హారాలు ధరిస్తారు. ప్రకృతిలో లభించే రాళ్లతోను, ఆల్చిప్పలతోను అలాంటి హారాలను తయారు చేసు కుంటారు. పచ్చబొట్టు పొడిపించుకునే సంప్రదాయం గిరిజనుల్లో అధికంగా కనిపిస్తుంది. గిరిజనులు వేటా డడంలో ఆరితేరిన వారు. తేనె పట్టడం కొంతమందికి వృత్తిగా కనిపిస్తుంది. వైద్య విషయంలో సవరలు, చెంచులు, కోయలు పరిజ్ఞానం, అనుభవం ఉన్నవారు. నాగరికులు కూడా వీళ్ళు ఇచ్చే మందుల్ని ఉపయోగిస్తారు. గిరిజనుల్లో శకునాల మీద నమ్మకం, విశ్వాసం కని పిస్తుంది. వేటకు బయలుదేరేటప్పుడు స్త్రీలు ఎదురుగా రాకూడదు. భార్య రుతుమతిగా ఉన్నప్పుడు భర్త వేటకు వెళ్ళకూడదు. గుడ్లగూబ అరుపు అశుభం. చిరుతపులి ఎదురైతే శుభసూచకం.

ఆదివాసీలు సంవత్సరం పొడుగునా ఏదో ఒక పండుగను జరుపుకుంటూ ఐక్యమత్యంగా జీవిస్తారు. గిరిజనుల పండుగల్లో కమ్మరులు గంగాదేవి పండుగ లేక ఇటుకల పండుగ, నంది పండుగ, కొర్రకోత పండుగ, బుడుమ కోత పండుగ జరుపుకుంటారు. అలాగే కొండ దొరకు పూస పండోయి పండుగ, గదవజాతి వారు చైత్రపర్వం, బులిజత్ర, పుష్య పండుగలు చెప్పుకోతగ్గవి. వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు పాడి పంటలకు రక్షణ కల్పించమి వనదేవతలకు భక్తిశ్రద్ధలతో కొందరు ఆదివాసీలు అకాడ పండుగ జరుపుకుంటారు. మరికొంతమంది ఆదివాసీలు భూమి పండుగను తమ మొదటి పండుగగా జూన్ నెలలో ఊరంతా కలిసి సమిష్టిగా జరుపుకుంటారు.

గిరిజనులు జరుపుకునే మరొక పండుగ కాడిములు పండుగ. ఇది వినాయమ చవితిని పోలి ఉంటుంది. వివిధ రకాలైన ధాన్యాలు, అలసందలతో చేసిన కుడుము లను గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పిస్తారు. వీరి పండుగలలో వివిధ రకాలైన కళలు, నృత్యాలు, పురాతన సంప్రదాయ పరికరాలు, పాటలు, వాయిద్య ప్రదర్శనలు

దర్శనమిస్తాయి. ఇలా ఆదివాసీలలో వివిధ తెగల వారు వివిధ రకాలైన పండుగలను జరపుకుంటూ నేటికీ సంస్కృతిని కాపాడుకుంటూ ఐకమత్యంగా జీవించడం ఎంతో గొప్ప విషయం.

ఆదివాసీల ఆహారం విషయానికొస్తే వీరి ఆహారపు అలవాట్లు, వారి జీవనశైలి అటవీ ప్రాంతాలపై ఆధారపడి ఉంటాయి. వీరు అడవి ప్రాంతాలలో నివసించడం వల్ల వారి ఆహార పానీయాలు బయట మైదాన ప్రాంతం కంటే భిన్నంగా ఉంటాయి. ఆదివాసీల ఆహార పదార్థాలు ఎక్కువ శాతం ప్రకృతిపై ఆధారపడి ఉంటాయి. అడవిలో పెరిగే ఆకులు, దుంపలు, జంతువులపై ఆధారపడి పండిన పంటలను అతి జాగ్రత్తగా వాడుకొని జీవితాన్ని సాగిస్తారు. వీరి ఆహారంలో చిరుధాన్యాలు అయిన జొన్నలు, రాగులు, సాములు, కొర్రలు, సజ్జలు వంటి వాటిని ఎక్కువగా తీసుకుంటారు. వేట ద్వారా లభించే జంతువుల మాంసం తింటారు. వీరు సంప్రదాయ పద్ధతిలో మట్టి పాత్రలలో ఆహారం తయారు చేసుకుంటారు. ఆదివాసీలు రుచులు గురించి ఆలోచించరు. ఏదో రకంగా కడుపునింపుకుంటారు. వీరి ఆహారం ఎలాంటి కల్తీ లేకుండా పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. వీరు శారీరకంగా ధృడంగా ఉండటానికి ఇది ఒక కారణం. ఒక గ్రామం వారికి ఇంకో గ్రామం వారు అతిథ్యమిస్తూ ఎంతో ఆత్మీయతతో వారి బంధాలను బలపరుచు కుంటారు.

ఆదివాసీల జీవనం గురించి ఒక కవి తన కవిత్వంలో చక్కగా తెలియజేశారు.

"ఆకుపచ్చని సముద్రం వంటి
వన్నెతరగని వనంలో
జీవన సమర గీతాలు వాళ్లు
విత్తనాల్ని వెదజల్లి
అపరిమితమైన ధాన్యరాశులకు
ప్రాణం పోసే సృష్టికర్తలు వాళ్లు
బతకడానికి అనుగుణమైన
బహు రకాలైన పనులు చేసే
విరామ మెరుగని శ్రామికులు వాళ్ళు
గూడులపై పచ్చని పందిళ్లతో
సహవాసం చేస్తారే తప్ప
భవనాలు కావాలని ఆశించరు వాళ్ళు
అత్యంత ఆప్తులైన వాటిని
ఊపిరితో పెనవేసుకుపోయిన చెట్లను
కూల్చుతుంటే ఉద్యమిస్తారు వాళ్ళు
సహజ సంపదలను
కొల్లగొట్టాలని ప్రయత్నించే వారిపై
ఉగ్రులై తరుముతుంటారు వాళ్ళు
భూమిని తమ గుప్పిట్లో పెట్టుకొని
పెత్తనాలు చేయాలనే
కోరికలు లేనివారు వాళ్ళు
సాగు కోసం కొంత నేల కావాలని
తరతరాలుగా పోరాడుతున్న
అతి సామాన్యులు వాళ్ళు
అడవితోనే సహవాసమని
తెలిసి మసలుకునేది వాళ్ళు
క్రూర మృగాలకు సైతం
జీవించే హక్కు ఉందని
గుర్తించి సాహసవంతులు వాళ్ళు
కుట్రలు కుతంత్రాల వ్యూహాలతో
నవ నాగరికతతో మిడిసి పడుతున్న
మానవులకే ఆదర్శ వంతులు వాళ్ళు
రేలా పాటల రాగాలతో
దండారి నృత్య గీతాలతో
అలరారుతున్న అడవి మల్లెలు వాళ్ళు
భూమికోసం భుక్తి కోసం
ఇంద్రవెల్లిలో రక్త తర్పణ చేసిన
అమరుల పిడికెళ్ళు వాళ్ళు
వాళ్ళంటే ఎవరో కాదు
అడవి తల్లి వారసులైన ఆదివాసులు
మనందరికి మూలవాసులు
సమిష్టి జీవన విధానానికి
సజీవ సాక్ష్యం వాళ్ళు
మన చుట్టూ అల్లుకుపోయిన"

నిజమైన జాతి జీవనాన్ని ప్రకృతి అందాలను పై కవితలో కవి చక్కగా వర్ణించారు. అడవితల్లి నిత్యం పచ్చదనంతో ఆహ్లాదాన్ని కలిగిస్తూ ఎన్నో జీవరాశులకు ప్రాణాధారమై నిలుస్తుంది. అలాంటి పచ్చని వనంలో నిరంతరం శ్రమిస్తూ ఎన్నో రకాల పంటలను పండిస్తూ ఒకరి పంటలను మరొకరు మార్పిడి చేసుకొని వారి వారి అవసరాలు తీర్చుకుంటూ ఐక్యమత్యంగా జీవిస్తారు. ఆదివాసీలు సర్వసామాన్యమైన జీవనాన్ని సాగిస్తారే తప్ప విలాసవంత మైన, సౌకర్యవంతమైన భవనాలు, వస్తువులను వారు ఆశించరు. ప్రకృతి సిద్ధమైన సహజ సంపదలను ప్రాణా ధారమైన అడవిని నాశనం చేయాలనుకునే వారిపై పిడుగులై గర్జిస్తారు. వారి అస్తిత్వాన్ని ఉనికి కాలరాయా లనుకునే వారిపై ఉద్యమిస్తారు. క్రూర జంతువులను సైతం ప్రేమతో ఆదరించే భూత దయ కలిగిన సున్నితమైన మనసు వారిది. సహజమైన జీవన విధానాన్ని, విలువలను, ఆలోచన సంప్రదాయాలను విస్మరించి నాగరికతకు అర్థం మరచి అభివృద్ధే ధ్యేయం అనుకునే ఆధునిక నగరవాసులకు ఆదర్శనీయం వీరు. తరతరా లుగా వస్తున్న సంప్రదాయ గీతాలను, నృత్యాలను, కళలను కొనసాగిస్తూ, స్వచ్ఛమైన, ప్రశాంతమైన జీవనం సాగిస్తున్న అడవి మల్లెలు ఆదివాసీలు. పక్కింటిలో జరిగే శుభాశుభాలను పట్టింపు లేకుండా వ్యష్టి జీవితమే ముఖ్యమని బ్రతికే నగరవాసులకు సమిష్టి జీవన విధానం యొక్క గొప్పతనాన్ని, వసుదైక జీవనం యొక్క విశిష్టతను చాటి చెప్పిన మన అందరి మూలవాసులు ఈ ఆది వాసులు. ఈ విధంగా అడవిని, సహజ సంపదలను, గిరిజనులను వారి యొక్క మనస్తత్వాన్ని, శ్రమను, వారు సహజమైన జీవన విధానాన్ని, వారి ఉద్యమాలను, ప్రకృతితో వారికి గల అనుబంధాన్ని, సమిష్టి జీవన విధానం గురించి కవితలో హృద్యంగా వర్ణించారు.

**ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు :**

కొండకోనల్లో అడవుల మధ్య బతుకుతూ ప్రకృతితో మమేకమైన జీవనం వారిది. కల్మషం లేని మనసు వారి సొంతం. ఇతరులకు సహకరించడం వీరి సంస్కృతికి ఉన్న గొప్పతనం.

అ = అడవి

ఆ = ఆయుధం

అడవే తల్లిగా, ఆయుధమే రక్షణ కవచంగా దండ కారణ్యం కొండలపైన పండు వెన్నెలై కాసిన అడవి తల్లి ముద్దుబిడ్డలు ఈ ఆధునిక కాలంలో కూడా అంధ కారంలో అలమటిస్తున్నారు. అడవి మీద హక్కుదారులై ఉండి కూడా నాగరిక సమాజ క్రూర మృగాలకు బలవుతున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్స రాలు అవుతున్న ఆదివాసీలు జీవన స్థితిగతుల్లో చెప్పుకో దగిన అభివృద్ధి లేదు. నేటికీ వైద్యం, విద్య మౌలిక వసతుల కల్పన వంటి వాటికీ గిరిజనులు దూరంగా ఉన్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిపై మరియు అటవీ సంపదపై హక్కు కోల్పోవడం బాధాకరం. రోడ్లు, రైల్వేలు, ప్రాజెక్టులు, పరిశ్రమల కోసం ఆదివాసీల నుండి భూమికి లాక్కోవడం మరియు వారి నివాసాలను బ్రతుకులకు ప్రశ్నార్ధకంగా మారుస్తున్నాయి. దేశంలో అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నవారు ఆదివాసులే. రాజ కీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఆహార, ఆరోగ్య విషయంలోనూ, తక్కిన పేద తరగతుల స్థాయికి కూడా వీరు నోచుకోలేదు. ఆదివాసీలలో అతి తక్కువ శాతం మంది గిరిజనులు సాధారణ పేదవారికంటే ఎంతో హెచ్చుస్థాయిలో దారిద్ర్యరేఖకు దిగువన జీవనం సాగిస్తు న్నారు. వీరిని సమాజానికి దూరంగా ఉంచుతూ అట్టడుగు వర్గాలుగా ముద్ర వేసి వివక్షతకు గురిచేస్తున్నారు. మానవాళి ప్రకృతికి వ్యవస్థ నుంచి నేటి నాగరికతకు చేరుకోవడానికి తొలి అడుగులు నేర్పిన ఆదివాసి సమాజం నేడు ఎన్నో సమాజాలకు మైళ్ళ దూరం వెనుక బడి ఉంది. నడక నేర్పిన చేతులనే విరిచేసినట్టు, దారి చూపిన కండ్లనే పొడిచి వేసినట్లు నాగరికతకు నడక ఆది వాసీల బతుకులను అడవి సరిహద్దులకు లోపలనే బంధించి ఉంచింది మన పరి(ఉరి)పాలక సమాజం.

**ఆదివాసీల సంరక్షణ కోసం జాగ్రత్తలు :**

అడవి చరిత్రను అడవి గుప్పెటనే దాచి ఉంచింది ఈ నాగరిక సమాజం. ఆ బంధనాన్ని తెంచుకొని, ఆ గుప్పిటని విప్పుకొని తమ కాంతిరేఖలను తామే

ప్రపంచానికి ప్రసరింపచేయడం కోసం ప్రతీ ఆదివాసీ నడుం బిగించాలి.

అడవుల సంరక్షణ అంటే దేశంలోని ధనిక వర్గాల అవసరం తీర్చడం కోసం అనే ధోరణిలో ప్రభుత్వాలు దళారీ పాలకవర్గాలకూ కొమ్ము కాస్తున్నాయి. ఈ దళారీ వర్గాలపై, వాళ్ళకు వత్తాసు పలికే ప్రభుత్వాలపై ఆది వాసులు చేస్తున్న పోరాటాలకు సకల వర్గాల ప్రజలు అండగా నిలవాలి. ఆదివాసులు తమ అస్తిత్వాన్ని, మనుగడను కోల్పోతే, ఈ సమాజానికీ, చరిత్రకీ, సంస్కృతికీ, సంప్రదాయాలకూ చాలా ప్రమాదం.

ఆదివాసుల రక్షణకు ఐరాస తీర్మానించిన విధానాలను వివిధ దేశాల ప్రభుత్వాలు పూర్తిగా ప్రక్కన పెడుతు న్నాయి. మన దేశంలోనూ ఆదివాసీల హక్కులు, రాజ్యాంగపరమైన రిజర్వేషన్లను అమలు చేయడంలో మన పాలకవర్గాలు తీవ్రంగా విఫలమయ్యాయి. ఆన కట్టలు, ప్రాజెక్టులు, మైనింగ్ ఇలా దేశంలో ఏ భారీ నిర్మాణాలకు పూనుకున్నా బలవుతున్నది ఆదివాసీలే. నిత్యం వీరు ఎదుర్కొంటున్న ప్రాణాంతక వ్యాధులకు చికిత్స లేదు. వీరి భాషకు గుర్తింపు లేదు. ప్రానాలకు విలువ లేదు. వారి చరిత్రకు గౌరవం లేదు. ఈ విధ్వంస కర అభివృద్ధి నుంచి తమ రక్షణకు ఆదివాసీల తెగలు ఏకమవ్వాలి. మైనింగ్ మాఫియా, బహుళజాతి కంపెనీ లకు, వారికి నీడగా నిలుస్తున్న ప్రభుత్వాలను కూల దొయ్యాలి. ఆదివాసులను పూర్తిగా అంతరింపజేసి వారి సమాధులపై సామ్రాజ్యాల నిర్మాణం చేస్తున్న ఆధునిక చరిత్ర నేటికాలంలో సాగుతుంది. అమాయక అడవి బిడ్డల ఆత్మఘోషకు కారణం అయిన గుండూ ఆ నేతల గుండెలలో గునపాలు దింపడానికి ఏజెన్సీలో ఎర్ర జెండాలు నిలపాలి. అస్థిత్వ ఉద్యమాల పట్ల ఆదివాసీ తెగలకు ఆసక్తి కలిగించాలి.

ఆదివాసీల పట్ల తమకుండే బాధ్యతలను ఉద్దేశ్య పూర్వకంగా విస్మరించేవారికి ప్రజల హక్కుల కోసం, సాధన కోసం ప్రయోగించే హింసను విమర్శించే నైతిక హక్కు ఏమాత్రం లేదు.

ఆదివాసులు పౌరాణికంగా, చారిత్రకంగా ఎటువంటి చైతన్యాన్ని కలిగి ఉన్నారో నేడు ఆధిపత్య వర్గాల ప్రభావంతో మరుగునపడిన ఆదివాసీల చైతన్య కిరణా లను బాహ్య ప్రపంచానికి ప్రసరింపజేయవలసిన అవసరం ఉంది.

ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఉద్దేశింపబడిన పంచాయితీరాజ్ షెడ్యూల్ ప్రాంతాల విస్తరణ చట్టం - 1996 వంటి చట్టం అమలులో ఉన్న లోపాలు సవరించి వాటిని పగడ్బందీగా అమలు చేయాలి. ఆదివాసీల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులపై, వారికోసం చేయబడిన చట్టాలపై వారికి అవగాహన కల్పించాలి. వారిపై వివక్షను చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వారికి విద్య, ఉద్యోగాలలో సమాన అవకాశాలు కల్పించాలి.

ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి విద్య, వైద్య, మౌళిక సదుపాయాలు కల్పించడం. సంస్కృతి, సంప్రదాయాలు, కలలు పరిరక్షణకు ప్రభుత్వాలు తగు చర్యలు తీసు కోవాలి. అలాగే ఆదివాసీల విద్యాభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి మరియు సామాజిక న్యాయం జరిగేలా ఇంకా వారు ఏ విధమైన శ్రమదోపిడికి గురవకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

**పాద సూచికలు :**

1. ఆదివాసి విజ్ఞానం, పుట - 1. 2. ఆదివాసి విజ్ఞానం, పుట - 2.

**ఆధార గ్రంథాలు :**

1. భారతదేశం గిరిజన సముదాయాలు - తెలుగు అకాడమీ.
2. ఆదివాసి విజ్ఞానం - ఆచార్య జర్రా అప్పారావు.
3. ఆదివాసుల వైద్యం, సంస్కృతి, అణచివేత - కే. బాలగోపాల్.
4. అంతర్జాల వివిధ కథనాలు.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# కర్నూలు జిల్లా క్షేత్ర స్థల పురాణాల ఐతిహ్యాలు



- కె. రంగనాయకులు
తెలుగు అధ్యయన విభాగం,
పరిశోధక విద్యార్థి, కె.ఎస్.ఓ.యు
మైసూరు, కర్నాటక.

- ఆచార్య ఎం. రామనాథం నాయుడు
తెలుగు అధ్యయన విభాగం,
కె.ఎస్.ఓ.యు
మైసూరు, కర్నాటక.



**ప్రవేశిక :**

కర్నూలు జిల్లా చారిత్రక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో కర్నూలు విశేష ప్రాముఖ్యతను సంతరించు కున్నది. కర్నూలు నామౌచిత్యము గురించి రెండు విధాలుగా చెప్తున్నారు.

మొదటిగా ఇక్ష్వాకు వంశ రాజులలో మొదటివాడైన బహుబల శాంతమూలిని కాలంలో మహాతల వరస్కం దన నాగుడు అనే రాజు ఈ ప్రాంతంలో తన రాజధానిని నిర్మించాడని అతని పేరు మీద ఈ పట్టణానికి 'స్కందన ప్రోలు' అనే పేరు ఏర్పండిందన చెప్పడం జరిగింది. ఆ పేరే కాలక్రమంలో జన వ్యవహారంలో స్కందనప్రోలు, కందనపూలు, కందనవోలు వివిధ రూపాంతరాలు చెంది చివరగా 'కర్నూలు'గా మారిందని చెప్పడం జరిగింది. ఇక్కడ స్కందన అనే సంస్కృత శబ్దము కందనగా మారిందని చరిత్ర తెలుస్తోంది. ఒక మరొక వాదన 11వ శతాబ్దంలో పశ్చిమ చాళుక్య పాలన కాలంలో తుంగభద్ర నదీ తీరాన ఉన్న ఆలంపూర్ దేవాలయ నిర్మాణానికి అవసరమైన రాళ్లను కర్నూలు పట్టణ సమీపంలో జగన్నాథ గట్టు నుండి ఎద్దుల బండ్ల మీద రాళ్లను ఆలంపూర్‌కు తోలేవారట. ఆలంపూర్‌కు వెళ్లే దారిలో కర్నూలు మీద నుంచి తుంగభద్రా నదిని దాటవలసి ఉన్నది. నదిని సులభంగా దాటడానికి ఎద్దుల బండ్లకు ఉన్న బండి చక్రాల గడారలకు కందెన లను పట్టించవలసి ఉండేది. ఈ కందెనలను కర్నూలులో తుంగభద్రా నదీ సమీపంలో బండ్లమెట్టనే వీధి కందెన అమ్మటానికి అప్పట్లో పేరు పొందింది. ఆ కందెనను బండ్లమెట్ట ప్రాంతంలో రాళ్లు ఎత్తుకొని వెళ్లే ఎద్దుల బండ్లను అక్కడ నిలిపి బండి గడారకి కందెనను బాగా దట్టంగా పట్టించే వారట. అందువలన ఆ ప్రాంతానికి కందెనవోలు అన్నారు. వోలు అంటే వీధి లేదా సందు అని వ్యవహారకములో ఉన్నది. ఈ విధంగా కందెన వోలును కర్నూలుగా రూపాంతరము చెందింది. ఈ విధంగా ప్రసిద్ధి చెందిన కర్నూలు జిల్లాలో పుణ్యక్షేత్రాలు వాటి స్థల పురాణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ముఖ్యాంశాలు (కీలక పదాలు) :**

శ్రీ లక్ష్మిమద్దిలేటి నరసింహస్వామి, తర్వాతు శ్రీరంగనాథ స్వామి, కౌలుట్ల చెన్నకేశవ స్వామి, శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కొనకొండ వెంకటేశ్వరస్వామి.

**విషయ విశ్లేషణ :**

## 1. శ్రీ లక్ష్మి మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రం :

ఈ క్షేత్రం కర్నూలు జిల్లా బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మిమద్దిలేటి

స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. శ్రీలక్ష్మి మద్దిలేటి నరసింహస్వామి వారిది కదిరి ప్రాంతం. ఈ కలియుగంలో ఒక దివ్య స్థలంలో కొలువై భక్తులకు మోక్షం ప్రసాదించాలన్న సంకల్పంతో కదిరి నుంచి నేరుగా యాగంటి క్షేత్రానికి స్వామి వారు వచ్చారంట. అక్కడ వెలసిన ఉమామహేశ్వరుడు మద్దిలేటి స్థల పవిత్రతను గూర్చి వివరించాడు. మోక్ష పట్నం అనే మహానగరం మద్దిలేరుకు రంగాపురం గ్రామానికి మధ్య ఉండేదట. ఈ పట్టణాన్ని కన్నప్పనే రాజు పరిపాలించేవాడు. విష్ణు భక్తుడైన ఈ రాజుకు స్వామి కలలో ఉడుము రూపంలో కనిపించి నేను నరసింహస్వామిని మద్దిలేరులో ఉండ దలచుకున్నానని చెప్పారట. మీరు మీ ప్రజలు మొగలి వాగు సమీపంలో ఉన్న పుట్ట దగ్గర పూజలు చేస్తే 10 సంవత్సరాల బాలుడి రూపంలో దర్శనమిస్తానని చెప్పాడు. స్వామి చెప్పిన స్థలానికి కన్నప్ప రాజు వెళ్లి బాలుడిని తన భుజాలపై కూర్చోబెట్టుకొని మద్దిలేరుకు తీసుకొని వచ్చాడు. ఆయన వెంటే గంగాభవాని ప్రవహించింది. స్వామి ఆజ్ఞానుసారంగా పీఠంపై దించగా కరిగి శిలగా మారాడట. స్వామికి ఆకారం లేదు. శిల్పి నిర్మిత దేవుడు కాదు. స్వయంభూ ప్రతిష్ట అని చెప్పడం జరుగుతుంది. అప్పటినుంచి ఇప్పటి వరకు స్వామి మద్దిలేరులో వెలసినందున స్వామిని మద్దిలేటయ్యా అని భక్తులు పిలుస్తున్నారు. స్వామి వారికి ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి రోజు నుంచి మూడురోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో స్వామివారిని కొలిచేటువంటి భక్తులు వారికి కలిగిన సంతానానికి మొక్కుబడిగా దైవభక్తితో తమ బిడ్డలకు మద్దిలేటి, మద్ది, మధు అనే పేర్లు పెట్టుకుంటు న్నారు.

## 2. తర్తూరు శ్రీ రంగనాథ స్వామి క్షేత్రం :

కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం తర్తూరు గ్రామంలో ఈ ప్రసిద్ధ క్షేత్రంలో శ్రీ రంగనాథ స్వామి కొలవై ఉన్నాడు.

ఈ గ్రామంలో ప్రతి సంవత్సరం చైత్రమాసంలో ఉగాది పండుగ ఏ వారం అయితే తర్వాత వచ్చే వారం శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తుంది. స్వామి వారి మహిమను తెలిపే కథను గ్రామస్తులు చెప్పడం జరిగింది. పూర్వం తెలంగాణ రాష్ట్రంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ఒక రెడ్డి గారికి చాలాకాలం నుంచి సంతానం లేకపోవడంతో ఎన్నో వ్రతాలు, పూజలు చేయడం జరిగింది. అయినా వారికి సంతానం కలగలేదు. గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి మహిమలు విని ఆ దంపతులు ఇద్దరు స్వామివారి ఉత్సవంలో పాల్గొని తమ నివాసానికి వెళ్లడం జరిగింది. కొన్ని రోజుల తర్వాత రెడ్డి గారి భార్య గర్భం దాల్చింది. వీరికి ఒక అమ్మాయి కలిగింది. ఈ పాపకు రంగమ్మ అనే పేరు పెట్టారు. రంగమ్మకు దైవభక్తి మెండుగా ఉండేది. ఈమె యుక్త వయసుకు రాగానే వివాహం చేయాలని తల్లిదండ్రులు బంధుమిత్రులు సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. ఇలా చూస్తున్న క్రమంలో కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం తర్తూరు గ్రామంలోని ఉలుపాల వంశీకులైన తారుట్ల గోత్రికులైన రాజన్న గురించి తెలుసుకొని అతనితో వివాహం నిశ్చయం చేశారు. పెళ్లి తర్వాత జరిగే సంప్రదాయం ప్రకారం పుట్టింటి వారు రంగమ్మకు ఒడిబియ్యం వేయడానికి పిలుచుకొని వెళ్ళారు. పుట్టింటి వారు సంప్రదాయం ప్రకారం బిడ్డ, అల్లుడికి కొత్త బట్టలు తెచ్చారు. రంగమ్మకు ఒడిబియ్యం నింపడం జరిగింది. ఒడిబియ్యంలో ఆచార, సంప్రదాయాల ప్రకారం ఆకు, వక్క, పూలు, పండ్లు వీటితోపాటు పసుపు, కుంకుమ, ఒక దువ్వెన, ఒక రంగనాథ స్వామి చిన్న చెక్క బొమ్మ, అద్దం పెట్టడం జరిగింది. ఇలా కార్యక్రమం ముగిసిన తర్వాత రంగమ్మను తీసుకొని అత్తగారింటికి వచ్చారు. వీరింటికి చేరుకునేసరికి సాయంత్రం చీకటి పడింది. రంగమ్మ, రాజన్నలకు విపరీతమైన ఆకలి వేసింది. నీరసంగా ఉన్న రంగమ్మ, రాజన్న ఇంటి గడప దగ్గరకు వచ్చారు. రంగమ్మ నెత్తి మీద పెట్టుకున్న వడిబియ్యం మూటను తీసి ఇంటి గడపకు నమస్కారం చేసుకుంటుండగా ఒడి బియ్యం మూట కింద పడింది. ఆమె కూడా స్పృహ తప్పి పడి పోయింది. మెలకువ వచ్చి ఒడిబియ్యంతోపాటు ఒడిబియ్యంలో పెట్టిన మంగళకర వస్తువులన్నీ కూడా

చెల్లాచెదురుపడి పోయిన వాటిని చూసి జాగ్రత్తగా అన్నిటినీ ఒక చోటికి పెట్టింది.

ఆ తర్వాత చెక్క రూపంలో ఉన్న రంగనాథ స్వామిని బొమ్మే కదా! అని పశువుల కొట్టంలోని ఎద్దుల గాడిలోకి విసిరింది. అప్పటినుంచి వారి ఇంట్లో కష్టాలు చుట్టు ముట్టాయి. ఒకరోజు ఎరుకలసాని సోది చెప్పింది. స్వయంగా స్వామి వారు మీ ఇంటికి వచ్చారని చెప్పింది. వెంటనే రంగమ్మ ఆ చెక్కబొమ్మను వెతికి తీసుకొని ఇంట్లోని దేవుడు గుడిలో పెట్టి పూజలు చేయడం ప్రారంభించింది. ఆ తర్వాత కొన్ని రోజులు ఆ చెక్కబొమ్మ కనిపించలేకపోయింది. అది ఎద్దుల గాడిలో కనపించింది. ఇక ఇలా కాదు అని అక్కడే ఒక చిన్న మండపాన్ని కట్టి పూజించడంతో ఆర్థికంగా వారు నిలదొక్కుకోవడం ప్రారంభించారు. అలా క్రమంక్రమంగా చిన్న మండపం కాస్త పెద్ద దేవాలయంగా అభివృద్ధి చేయడం జరిగింది. వీరి వంశస్తులే నేటికీ దేవాలయంలో పూజలు చేస్తున్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం చైత్రమాసం ఉగాది నుంచి పది రోజులపాటు శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ఈ ఉత్సవాలకు చుట్టప్రక్కల గ్రామాలకు చెందిన భక్తాదులు విశేషంగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు.

### 3. శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవస్థానం :

కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల గ్రామంలో శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి కొలువ తీరాడు. కప్పట్రాళ్ల పేరు వెనుక కథలను గ్రామస్తులు పలు విధాలుగా చెబుతున్నారు. కౌలుట్ల అనే వ్యక్తి ఆవులను మేపేవాడు. ప్రతిదినం ఆవులను మేపడానికి అడవికి వెళ్లేవాడు. ఒకరోజు ఆవులను మేపుతున్న కౌలుట్లకు ఒక ఆవు కనపడలేదు. ఎక్కడికి వెళ్లిందో అని వెతకడం ప్రారంభించాడు. ఆవు ఒక పుట్టకు పాలు ఇవ్వడం చూశాడు. చూసి ఈ పుట్టలో ఏదో మహిమ ఉందనుకున్నాడు. వెంటనే పుట్టను త్రవ్వడం ప్రారంభించాడు. ఆ పుట్టలో స్వయంభువుగా వెలిసిన శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని చూసి కౌలుట్ల ఆశ్చర్యపోయి ఆ విగ్రహాన్ని బయటకు తీసి అక్కడే ప్రతిష్టించడం జరిగింది. అప్పటినుంచి స్వామి వారికి విశేష పూజలు చేయడం ప్రారంభించారు. ఒకరోజు కౌలుట్లయ్య చెన్నకేశవస్వామి వారిని ఒక చిన్న కోరికను అడిగాడు. భక్తులు నీ పేరును పిలచే ముందు నా పేరు కూడా పిలవాలని కోరుకున్నాడట. అలాగే భక్తులు నీ పేరు పలికిన తర్వాతనే నా పేరు కూడా పలుకుతారని చెప్పి శ్రీ వెంకటేశ్వర స్వామి అదృశ్యమైనాడని స్థానికులు ఈ కథ చెప్పడం జరిగింది. ఆ విధంగానే కౌలుట్ల చెన్నకేశవస్వామి స్వయంభువుగా వెలిసిన విధానాన్ని బట్టి చూస్తే స్వామి వారు గొప్ప మహిమ గల వారిని ఇక్కడి భక్తులు విశేషంగా నమ్ముతున్నారు. చెన్నకేశస్వామి వారిని పూజించి ఆశీర్వాదాలు పొందినట్లయితే ఏ విధమైన కష్టాలు ఉండవని భక్తులు విశేషంగా నమ్ముతున్నారు. అలా కౌలుట్ల చెన్నకేశవస్వామి వారికి పూజలు చేసి జాతరలు కూడా జరపడం ప్రారంభించారు. ఇలా ఆగమా పంచాంగం ప్రకారం బ్రహ్మోత్సవాల సమయంలో దేవాలయంలో శ్రీ చెన్నకేశవస్వామి వారికి విశేష పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఏ రోజు ఏ పూజ చేయాలనేది ఈ ఆగమ శాస్త్రాల ప్రకారం పూజారులు తెలుసుకొని పూజలు నిర్వహించడం జరుగుతుంది. కప్పట్రాళ్ల గ్రామాన్ని పూర్వం 'మండూక శిలాపురం' అని పిలిచేవారట. చెన్నకేశవస్వామి ఆలయం అడవిలో ఉండటంతో ఊరు ప్రజలంతా కూడా నివాసాలు ఏర్పాటు చేసుకొని అక్కడే జీవిస్తూ వస్తున్నారట. పారుగూరు రాజులు ఈ గ్రామంపై దాడి చేయడానికి వచ్చినప్పుడు అక్కడ ఉన్న చెరువును దాటే సమయంలో చెరువును దాటినివ్వకుడా కప్పవారిని అడ్డగించిందని ప్రతీతి. ఇంకో విషయం ఏమిటంటే ఈ గ్రామంలో రాళ్లు అధికంగా ఉన్న కారణంగా రాళ్లు అనే పదమే ఈ గ్రామానికి సార్థక మైందని చెప్పడం జరిగింది. అలా కప్పట్రాళ్ల అనే పేరు వచ్చిందని చెప్తున్నారు. పూర్వం నామం 'మండూక శిలా పురం' అనే సంస్కృత పదం నుంచే కప్పట్రాళ్ల ఏర్పడింద నేది మరొక వాదన అని చెప్పారు.

ఇక్కడ వెలిసిన కౌల్లు చెన్నకేశవస్వామి ఆలయంలో నిత్య పూజలు విశేషంగా జరుపుతున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో

జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలు మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. అలాగే ఐదు రోజులపాటు అంకురార్పణం, పల్లకి సేవ, కళ్యాణ మహోత్సవం, గరుడ వాహనం, రథోత్సవాలు విశేషంగా జరిపించి భక్తులకు కనువిందు చేస్తున్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులే కాక చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు కూడా విశేషంగా పాల్గొని స్వామి వారికి పూజలు చేసి స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు.

### 4. శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం :

కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ మండలంలో అహోబిల క్షేత్రం కలదు. ఈ క్షేత్రం చాలా ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రంలో ఎగువ, దిగువలలో స్వాముల వారు వెలిసి ఉండడంతో ఇక్కడ ఎగువన వెలిసిన స్వామి వారిని ఎగువ అహోబిలం అని, దిగువ వెలిసిన స్వాముల వారిని దిగువ అహోబిలమని అంటారు. దీనికి మరొక పేరు ఎగువ దిగుమతి, దిగువ తిరుపతి అని, వేదాచలం, గరుడాచలం అని కూడా భక్తాదులు కొనియాడుతున్నారు. ఈ క్షేత్రాన్ని 'వీరక్షేత్రం' అనే పేరుతో కూడా పిలుస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆదిమ చెంచులు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ గిరిజనులు ఈ నృసింహ దేవునికి నైవేద్యంగా తేనె అడవి మాంసం తెచ్చి పూజించడం ఆనవాయితీగా వారి ఆచారంగా, సంప్రదాయంగా చెప్తున్నారు. నృసింహ స్వామిని తమ ఇంటి అల్లునిగా భావించి నేటికి సకల మర్యాదలు చేస్తుంటాయి. ఈ చెంచు జాతులు వారు.

ఈ క్షేత్ర స్థల పురాణం ప్రకారం నరసింహస్వామి చెంచులక్ష్మిని వివాహం చేసుకున్నాడని వీరి విశ్వాసం. ఇక్కడ ఉన్న పెద్ద అహోబిలాన ఈ చెంచులక్ష్మి అమ్మ వారికి ఒక ప్రత్యేక ఆలయం కూడా ఉంది. స్వామి వారు ప్రహ్లాదుని తపస్సుకు మెచ్చి స్వయంభువుగా ఒక బిలంలో దర్శనమిచ్చాడని అందుకే దానిపేరు మీదుగా అహోబిలం అంటారు. అహో అంటే ఆశ్చర్యకరమైన, బిలం అంటే గుణ అని అర్థాలు. వాటి పేరుమీద గానే 'అహోబిలం' అనడం ప్రాశస్త్యంగా భావిస్తున్నారు.

పూర్వం నరసింహస్వామి హిరణ్య కశ్యపుని సంహరించిన ఉగ్ర నరసింహుని స్వరూపం చూసి దేవతలు అహో వీర్యం, అహోశౌర్యం, పరాక్రమం, నారసింహం, పరం దైవం, అహోబిలం, అహోబలం అని స్తుతించారు. ఇలా నిరంతరం ఈ క్షేత్రాన్ని అహోబిలం నామధేయంతో భగన్నామ స్మరణ చేయడంతో భక్తులకు ఇలవేల్పుగా కొనసాగుతున్నారు. గరత్మంతుని తపస్సుకు మెచ్చి శ్రీ మహావిష్ణువు నరసింహ అవతారంలో ఆ కొండను అధిరోహించాడని దానిల్ల ఈ కొండుకు 'గరుడాద్రి' అనే పేరు కలిగిందట. మహాలక్ష్మి తపస్సు చేసిన కారణంగా ఈ ఉద్యానవనాన్ని 'లక్ష్మీ వనమని' దేవతలు కీర్తించారని ప్రతీతి. శివుడు బ్రహ్మ గురించి పొగడబడినది అహోబిలం అని అన్నమాచార్యుల వారు భావించారని చెప్తున్నారు.

ఈ క్షేత్రంలో ప్రధానంగా ప్రవహించేటువంటి నది భవనాశిని శ్రీ నరసింహ స్వామి పాదాలను కడిగి సేవ చేయడానికి దివి నుండి గంగ భూమికి దిగి వచ్చిందేమోనని అంటున్నారు. అలా భవనాశిని అని పేరు ప్రసిద్ధి పొందింది. ఈ భవనాశినిలో స్నానం చేయడం వల్ల సకల పాపాలు తొలగిపోయి పుణ్యం కలుగుతుందని భక్తులు విశ్వాసంగా చెప్తున్నారు. ఈ క్షేత్రం సకల రోగాలకు ఔషధం లాంటిదని భక్తుల నమ్మకం. అహోబిల క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మార్చి నెలలో ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఇక్కడ జరిగే పూజా కార్యక్రమాలు ఎగువ అహోబిలం, దిగువ అహోబిలంలో ఒకే విధంగా జరపడం విశేషం.

అహోబిలంలో పార్వేట ఉత్సవాలు చాలా ఘనంగా జరుపుతారు. ఇవి 45 రోజులపాటు 33 గ్రామాలలో స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తారు. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి తలపాగా చుట్టి ఒక చేత్తో కత్తి ధరించి సామాన్య వేటగాడి అలంకరణలో భక్తాదులకు కనువిందు చేస్తాడు. ఈ విధంగా స్వామివారు గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహించడం వల్ల తమ గ్రామాలకు ఎలాంటి కీడు అపశకునాలు అలాగే కరువు కాటకాలు రావని ప్రజలు నమ్మకంగా చెప్పారు ఇలా సంచరించడం స్వామి వారి స్వయంగా మా గ్రామాలకు కాపులా దారుడుగా ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఊరేగింపు అనంతరం స్వామి వారు కొండకు చేరే వరకు విగ్రహాలను

దర్శించకుండా భక్తులకు శఠగోపం పెట్టరు. భక్తాదులందరికీ కేవలం తీర్థ ప్రసాదాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఈ ఉత్సవాలలో భక్తులు కులమతాల కతీతంగా వర్గ భేదాలు లేకుండా భక్తులందరూ పాల్గొంటారు. స్వామివారి పల్లకి మోసే వారందరూ బోయ కులస్తులు. వీరు కటిక చీకట్లో ముళ్ల పొదల్లో కాళ్లకు చెప్పులు లేకుండా స్వామివారి పల్లకిని తమ భుజస్కందాలపై మోస్తారు. స్వామి వారు ఏ రోజు ఏ గ్రామానికి వెళితే ఆ రోజు ఆ రాత్రికి ఆ గ్రామంలో జానపద కథలు, నృత్యాలు, హరికథలు, పౌరాణిక నాటకాలు వేయడం జరుగుతుంది.

### 5. శ్రీ కొనకొండ వేంకటేశ్వర స్వామి దేవాలయం :

కర్నూలు జిల్లా సి.బెళగల్ గ్రామంలో కలదు. ఈ గ్రామ సమీపంలో ఒక కొండ ఉంది. ఆ కొండ అంచున స్వామి వారి విగ్రహం దొరకడంతో కొనకుండా వేంకటేశ్వర స్వామిని పిలుస్తున్నారు. ఈ క్షేత్ర మహత్యము గురించి ఒక కథ ఉంది. అదేమిటంటే కోడుమూరు కొండల రాయుడి గుడి దగ్గర ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని సి.బెళగల్ గ్రామ ప్రజలు దొంగతనంగా స్వామివారి విగ్రహాన్ని తీసుకొని సి.బెళగల్ గ్రామంలో ప్రతిష్ఠించారు. స్వామివారి విగ్రహంతో తృప్తి పడక గ్రామ ప్రజలు ఇంకా విలువైన వస్తువులు, సామాగ్రి కోసం దొంగతనాలు చేయడం అలవాటు చేసుకున్నారు. ఇలా దొంగతనం చేసేటప్పుడు ఒకరోజు స్వామివారు వారికి కలలో కనిపించి మీరు ఎక్కడైతే ఉంటారో నేను అక్కడ మీకు అండగా ఉంటానని చెప్పి అదృవ్యమయ్యారు. స్వామి వారు చెప్పడంతో వీరు మరింత దొంగతనాలు చేయడం ప్రారంభించారు. గ్రామస్తులందరూ ఒకసారి బాగా ఆలోచించారు. ఎప్పుడూ మనం దొంతగనాలు చేస్తూనే బతకాల అని స్వామివారిని తమ మనుసులో వేడుకున్నారు. స్వామి మాకు దొంగతనం కాకుండా మరి ఏదైనా బతకడానికి దారి చూపాలని కోరుకున్నారట. అప్పుడు స్వామివారు ప్రత్యక్షమై నాకు నిరంతరం పూజా కార్యక్రమాలు చేయాలి అలాగే నాకు గుడి కట్టించి అభివృద్ధి చేస్తే మీకు ఏ అపాయాలు రాకుండా కాపాడుకుంటూ వస్తానని చెప్పి అదృవ్యమయ్యారట. ఆ విధంగానే గ్రామస్తులంతా స్వామి వారికి గుడి కట్టించి నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూ వచ్చింది. ప్రతి శనివారం కానుకలు సమర్పించుకుంటున్నారు. అంతేకాక స్వామివారికి జాతర కూడా జరిపిస్తున్నారు. ఈ జాతర మూడు రోజులపాటు చాలా ఘనంగా చేస్తున్నారు. ఈ జాతరకు గ్రామస్తులే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామస్తులంతా పాల్గొని స్వామివారి దీవెనలు పొందుతున్నారు. ఒకవేళ ఎవరైనా స్వామివారి ఉత్సవాలకు రాకపోతే మరి ఏదైనా ఒకరోజు వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఒకవేళ అక్కడ రాకపోతే స్వామివారు తమ కుటుంబంలో ఎవరికో ఒకరికి అపశకునాలు జరుగుతాయని నమ్ముతారు.

### ముగింపు :

కర్నూలు జిల్లాలో ప్రసిద్ధి చెందిన క్షేత్రాలైన శ్రీ లక్ష్మీ మద్దిలేటి నరసింహస్వామి, తత్తూరు శ్రీ రంగనాథ స్వామి, కౌలుట్ల చెన్నకేశవస్వామి, అహోబిలం శ్రీ వేంకటేశ్వర స్వామి మొదలైన క్షేత్రాల స్థల పురాణాలు, ప్రాశస్త్యం గురించి వివరించడం జరిగింది. భక్తులలో దేవునిపట్ల భక్తి, బయం, అలాగే వాళ్లు నిర్వహించే పూజ కార్యక్రమాలు, ఆచారాలు, సంప్రదాయాలు విశేషంగా ఉన్నాయని చెప్పడం జరిగింది. ఇలా పుణ్య క్షేత్రాల దర్శనం కోసం కర్నూలు జిల్లా వాసులే కాకుండా ఇతర ప్రాంతాల భక్తాదులు కూడా తండోపతండాలుగా తరలివచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామి వారికి మొక్కుబడులు చెల్లించుకోవడం జరుగుతుంది.

### ఆధార గ్రంథాలు :

1. క్షేత్ర పర్యటన
2. డాక్టర్ వి.డి. వెంకటరమణమూర్తి, కర్నూలు జిల్లా వైష్ణవ క్షేత్ర సాహిత్యం.
3. డాక్టర్ మల్లెపోగు వెంకట లక్ష్మమ్మ, కర్నూలు జిల్లా జానపద సాహిత్యం - సంస్కృతి.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# దేవులపల్లి కృష్ణశాస్త్రి - సాహిత్య సౌందర్య అనుశీలనం



**- పెందోట వీణ**
పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**వ్యాస సంగ్రహం :**

పిఠాపురంలో (1-11-1897) చంద్రపాలెంలో జన్మించి తన సాహిత్య కవితా సృష్టితో ఆంధ్రషెల్లీగా ప్రసిద్ధి చెందిన దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి కృష్ణపక్షము, ప్రవాసము, ఊర్వశి, ఖండకావ్యాలు ప్రసిద్ధి. కన్నీరు, ఋగ్వేధి బ్రహ్మ సమాజానికి సంబంధించిన గేయాలు, కార్తీకి, ఆకలి జాతీయ భావ ప్రేరణ గేయాలు, మహతి అనే మధుర కవితా సంపుటి, ఆకాశవాణిలో అప్పుడు పుట్టి ఉంటే, పుష్పలావికలు, బహుకాల దర్శనం వ్యాసాలు, జయ జయ జయ ప్రియ భారతి జనయిత్రి.. ఎన్నో దేశభక్తి గేయాలు, చలనచిత్రాల కోసం ఆయన రాసిన ఆ పాత మధుర గీతాలు ఇలాంటి ఆయన కవిత్వంలోని సౌందర్యాన్ని ఆవిష్కరించే వ్యాసం ఇది.

**ముఖ్యాంశాలు :**

కృష్ణపక్షము - భావగాడత, ఊర్వశి - విశిష్టత, కృష్ణశాస్త్రి - కవిత తత్వము, కృష్ణశాస్త్రి సాహిత్య సేవ - సామాజిక సేవ.

**కృష్ణపక్షము - భావగాడత :**

సాహితీ సమితి సభాపతి తల్లావజ్ఝల శివశంకర శాస్త్రి ఆధ్వర్యంలో 1925లో మొదటిసారి కృష్ణపక్షము అచ్చయింది. తరువాత 1929లో రెండవ ముద్రణ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత 1975లో కృష్ణపక్షము ఊర్వశి ప్రవాసము ఈ మూడింటిని కలిపి 74 పుటలుగా స్వర్ణ ఉత్సవాల సందర్భంగా మళ్లీ ప్రచురించారు.

(ఆకులో ఆకునై పువ్వులో పువ్వునై కొమ్మలో కొమ్మనేనును లేత రెమ్మనై ఈ అడవి సాగిపోనా..) శాస్త్రి గారు ప్రకృతిలో తాను మళితమై పరవశించి పలికినవి.

(ఇదే వచ్చుచున్నాను ప్రియురాలా.. ఇక నిలువలేను పొరలి పొంగెడు దుఃఖ ఝురులపై పరువెత్తి.. శూన్య లోకము దాటి శుష్క దేహము దాటి..) తన ఊహ ప్రేయసికై ప్రేమావేశం పెల్లుబికి ఉప్పొంగిన భావతరంగాలివి (ఈ నిశీధి మధ్యమ్మున నేనొకండ ఘోర కాంతార కుటిల కఠోర వీధులందు తిరగాడుదును.. ఇంచుకేనీయు వెరవ స్వామి త్వదీయ పాణి నిర్గత నిర్ఘాత పాదమునకు.. హృదయము చెలించు భవదీయ వదనసీమ ప్రణయ దరహాస కౌముది పరమళింప..) భావాశ్రయ రీతిలో తిరుగుబాటుతనం ధీర గంభీర భావం ప్రవాసిగా ప్రకటించినవి. ప్రేమ సౌందర్యములు కృష్ణశాస్త్రి గారి కవిత్వమునకు జీవనాధారములు. కవిత్వంలోనూ కమ్మని తేనెను ప్రవహింపజేసిన మధుర కవిత మూర్తులు రసస్వరూపులు

కృష్ణశాస్త్రి గారు. అతిలోకమైన సౌందర్యమును ఆదర్శంగా గ్రహించి దాని కొరకై తహతహలాడి తపించిన కవి హృదయులు. వీరి కవిత్వంలో సౌందర్యం అణువణువునా తొలగిసలాడుతుంది. నిత్య యవ్వనోద్భాసితమై నవనవ లాడుతూ అపర సౌందర్యవతారమలె ఉంటుంది కృష్ణశాస్త్రి గారి కవిత్వం.

(కన్నీటి కెరటాల వెన్నెలేలా? నిట్టూర్పు గాడ్పులో నెత్తావి యేల? ఆశానిపాతమ్ములో నంబ వేల? హలా హలమ్ములోన నమృతవేల? శిథిల శిశిరమ్ములో చిగురేలా?..) కవి తనలో వేదనను ఆశావాదమును ఒకేసారి ఒక్క భావములోనే ఆవిష్కరించెను.

మహాకవి గురజాడ అప్పారావును స్మరిస్తూ (గుత్తు నాయని జాతి ముత్యాల్, గుచ్చినాడే మేల సరముల, ఇత్తునాయుని తెలుగుతల్లికి ఇచ్చినాడే భక్తి.. నవ వసంతము నవ్యవనరమ మావి కొమ్మల కమ్మ చిగురులు పాట పాడెడి పవబ్రృతంబును ఎవ్వరావుదురో..) ముత్యాలసరములు అనే నూతన మాత్రాఛందస్సులో సామాజిక స్పృహతో గురజాడ అప్పారావు చేసిన రచనలు కన్యక, పూర్ణమ్మ, దేశం అంటే మట్టి కాదోయ్ దేశం అంటే మనిషిలోయనే దేశాభిమానాన్ని తలుచుకున్నాడు శాస్త్రి.

(క్రౌర్య కౌటిల్య కల్పిత కఠిన దాస్య శృంఖలములు తమంతనే చెదిరిపోవ గగన తలము మర్మోగగా కంఠమెత్తి జగము నిండ స్వేచ్ఛగాన ఝురులనింతు..) సమాజంలో వెట్టిచాకిరికి దాస్యత్వంకు దోపిడీకి వ్యతిరేకంగా గొంతె ఎత్తి తన ప్రతిఘటనను తెలుపుతూ తన స్వాతంత్ర్య కాంక్షను చాటుతున్నాడు.

(నన్నుగని మీరు జాలి జెందంగవలదు, ఎవ్వరని ఎంతురో నన్ను? ఏననంత శోక భీకర తిమిరలోకైక పతిని..) మీరేమీ నన్ను చూసి బాధపడకండి. మీరు నన్ను ఎవరు అనుకుంటున్నారో నేను అనంతమైన తీవ్రశోకంతో నిండిన చీకటి లోకానికి అధిపతిని అని తనను తాను ప్రకటించుకున్నాడు.

తన భావ తీవ్రత ఎలా ఉందంటే "తెలిమబ్బు తెరచాటు చెలి చందమామ జత గూడి దోబూచి సరసాల నాడి దిగిరాను దిగిరాను ధివి భువికి" అంటాడు.

కృష్ణశాస్త్రి యొక్క సరసమైన ప్రేమ చిలిపితనంతో కూడిన మనసు "శీకరంబుల తోడ చిరుమీలతోట, నవ మౌక్తికములలో నాట్యమ్ములాడి, జలధి గర్భమ్ములోపల మునిగిపోదు, పరువెత్తి పవనని తోడ, తరుశాఖ దూరి పత్రములగుజేరి, ప్రణయ రహస్యములు పలుకుచు నుందు" వానజల్లు తుంపరలో మంచు బిందువులతో కలిసిపోతానని, నీటి ముత్యాలతో నాట్యం ఆడుతానని సముద్రంలో మునిగిపోతానని, గాలితో సమంగా కలిసి పరిగెత్తుతానని పువ్వుల్లో ఆకుల్లో చేరి వాటి ప్రణయ రహస్యాలు తెలుసుకుంటానని ప్రకృతితో తను కూడా అణువణువై కలిసి తన్మయించిపోతాడు కవి.

నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు నా ఇచ్చేయగాక నాకేటి వెరపు? నింగి తారల్లో తాను ఒక నక్షత్రమై మెరిసిపోతా నంటాడు, పక్షులతో కలిసి గగనవీధిలో తాను ఒక పక్షిగా విహరిస్తానంటాడు, తన మధురగానంతోనే మాయ మవుతూ తేలిపోతానంటాడు.

(అలరు పడితి చెక్కిలిగింత పెట్టి, విరిచేరి పులకింప సరసను బాడి, మరియొక్క ననతోడ మంతనంబాడి, వేరొక్క సుమకాంత వీడ బో గొట్టి, క్రొందేనే సోనల గ్రోలి సొలుటకు పూవుపూవునకు పోవుచునుందు..)

కవి తాను పువ్వులలో తేనామృతాన్ని తాగడానికి ఒక పవ్వుతో ముచ్చటలాడి స్నేహము చేసి, మరో పువ్వుకు సిగ్గుని పోగొట్టి, ఇంకో పువ్వుతో సరసములాడి, ఇంకో పువ్వుని పులకింపజేసి, తానొక తుమ్మెదగా ప్రతి పువ్వు దగ్గరికి పోతానంటాడు.. పక్షినవుతానంటాడు నక్షత్రమైతా నంటాడు.. కవి తన ప్రతి కవితా పంక్తిలో ప్రకృతి అణు వణువునా కలిసిపోతాను అంటాడు.

ఆంగ్ల కవులైన వర్డ్స్ వర్త్ - ప్రకృతి వేదన, కీట్స్ - విరహవేదన, షెల్లి - మరణ వేదన కలగలిపిన మహా వేదన కృష్ణశాస్త్రి గారిది అని అంటాడు సినారే గారు.

**కృష్ణశాస్త్రి – కవితా తత్వము :**

కృష్ణశాస్త్రి యొక్క కవిత్వమును విశ్లేషిస్తూ తల్లావజ్ఝల శివశంకర శాస్త్రి మొత్తం కవితా స్వరూపము చతుర్విధ వేణికలుగా ప్రవహించునని తెలిపారు. 1. స్వతంత్ర బుద్ధి,

2. దుఃఖము వేదన, 3. ప్రీతి మరియు ప్రేమాంకుర వర్ణనం, 4. ఈశ్వర ఆరాధన.

మనము ఈ నాలుగు అంశాలను ప్రవాసము కృష్ణ పక్షము ఊర్వశి కవిత ఖండికలలో చూడవచ్చు. ఇవి కాక సామాజిక స్పృహ చైతన్యము దేశభక్తి భావాలను వారు ఇతర గేయాలలో చూడవచ్చు (జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్యధాత్రి జయ జయ శత సహస్ర నరనారి హృదయనేత్రి..) మృదు మధురమైన పదాల కూర్పుతో కొత్త పదబంధాలతో భావ చిత్రాలను సృష్టిస్తూ అర్ధనవనీత మార్దవమైన కవితా సౌందర్యంతో దేశభక్తిని చాటిన కృష్ణశాస్త్రి (భారత జనని స్వేచ్ఛ గగన వీధి విహారిని - స్వతంత్ర కిరణ స్వర్ణ అరుణ కిరణ స్వర్ణ అరుణ కిరణ కంకణకట కలాపిని..) తన దేశభక్తిని స్వతంత్ర కాంక్షను చాటుకుంటాడు.

తన తండ్రి పెదనాన్నలు కవీశ్వరులు కావడంచే తన కవిత్వంలో వారి తండ్రి గారి లిరికల్ ఫ్లేవర్ మరియు పెదనాన్న గారి జిగి వచ్చాయి అని చెప్పుకుంటాడు.

కృష్ణశాస్త్రి గారి భక్తి, మధురభక్తికి సంబంధించిన గేయాలను (ఏమాయెనో గాని ఆ పిల్లనగ్రోవిని విని, ఏదీ ఆ యమున - యమున హృదయమున గీతిక - ఏదీ బృందావనమిక - ఏది విరహ గోపిక... నీ కన్నుల తోడు, నీ కలిమి నవ్వుల తోడు, నీకోసం ఎంత వేగిపోయానో కృష్ణ..)

తన ఏడవ ఏటనే (నందనందన ఇందిరా నాథ వరద) అనే ఆశు పద్యాన్ని, సామర్లకోటలో పదవ ఏటనే ఆశు కవితను చెప్పాడు ఆశుశాస్త్రి గారు.

సినిమాలకు రాసిన ఎన్నో గేయాలు అప్పటి తరాన్నే కాదు ఇప్పటికీ మధురానుభూతితో ఓలలాడిస్తారు. పంతులమ్మ చిత్రం కోసం (సిరిమల్లె నీవే, విరిజల్లు కావే, వరదల్లే రావే, మదినిండి పోవే..) ఆ పాత మధురము ప్రకృతి భరితము.

మల్లీశ్వరి చిత్రం కోసం ''నెలరాజ వెన్నెల రాజా''.. పాట, ఎందుకే నీకింత తొందరపాట భాగ్యరేఖ చిత్రంలో ''నీవుండేదా కొండపై'' ఇలా చిత్రరంగంలో తన సాహిత్యంలో శ్రోతల హృదయంలో పదిలమైన స్థానాన్ని ఏర్పరచుకున్నాడు.

భక్తిపరంగా అన్నమయ్య కీర్తనలను తలపించేలా (అసలే ఆనదుచూపు.. ఆపై ఈ కన్నీరు.. తీరా దయచేసిన నీ రూపు తోచదయ్యయో..) శబరి ఆవేదన.

(శ్రీరంగ మందిర నవసుందరాపర ''కొలువైతివా రంగ సాయి..) ఎన్నో వేదికల మీద నృత్య ప్రదర్శన జరిగేది ఈ పాటపై. దీనిని అన్నమయ్య కీర్తన అనుకునేవారు.

జిలిబిలి పడగల శేషాహి తెలి మల్లెశయ శయనించి.. భక్తి, మధురభక్తి భావ లోతులలో ''సత్యం శివం సుందరాన్ని'' దీపిస్తూ మహతి కీర్తనలు రాశాడు.

**కృష్ణశాస్త్రి సాహిత్య సేవ – సామాజిక సేవ :**

కృష్ణశాస్త్రి తన కవిత్వంలో ఆత్మశ్రయ, ప్రకృతి ప్రీతి, స్వేచ్ఛ ప్రియత్వం, వేదన, భక్తి, అన్వేషణ, మధుర భక్తి, మార్మికత, సౌందర్య పిపాస, మానవతావాదం, సామ్య వాద ధోరణి, దేశభక్తి, స్వాతంత్ర కాంక్ష ఇలా అన్ని కోణాలలో సాహిత్యాన్ని అందించి సమాజాన్ని చైతన్య పరిచారు, రాయప్రోలు పేర్కొన్న ఆధునిక కవిత లక్షణా లతో కవితా ప్రపంచాన్ని తన భావ మాధుర్యంతో నింపే శారు. క్షీరసాగర మధనం, విప్రనారాయణ చరిత్ర, మాళ వికాగ్నిమిత్ర యక్షగానాలు అందించారు. కృష్ణాష్టమి శర్మిష్ఠ, ధనుర్దాసు, గుగుడు, శివక్షేత్ర యాత్ర వంటి నాటకలు కూడా అందించారు. ఒక ఉపాధ్యాయుడిగా కళాశాలలో పాఠశాలలో విద్యార్థులకు మానవతా విలువలతో పాటు తమ భావ పరంపరను బోధించాడు. ఆకాశవాణి హైదరా బాద్ కేంద్రంగా సంచలకులుగా అనేక గేయాలను, నాటికలను, ఉపన్యాసాలను అందించి అఖిలాంధ్ర హృదయానలు అలరించారు. బ్రహ్మ సమాజ సిద్ధాంతము, వ్యవహారిక భాషా ఉద్యమము, జాతీయ ఉద్యమాలలో తనదైన శైలిలో పాల్గొన్నారు ఉత్సాహాన్ని నింపారు.

1963లో అనారోగ్యంతో శాస్త్రి గారి గొంతు మూగ బోయింది. ఊర్వశి ఒంటరి అయిపోయింది, మావి చిగురు తినకుండా కోయిల కుంగిపోయింది. కార్తీక వెన్నెల రాతిరి కూడా కారు చీకటి కమ్ముకుంది. 1975లో కృష్ణశాస్త్రి

గారి సాహిత్యమును ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాపూర్ణ అందించింది.

**ముగింపు :**

రసములన్నింటిలో కరుణ రసమే రసమని భవభూతి పేర్కొన్నటుల "ఏ నొక వియోగ గీతిక" గా తను జన్మించానని చెప్పుకున్న శాస్త్రి. మనకు తన కవిత్వానికి మధ్య అదే వియోగాన్ని ఏర్పరిచారు. కానీ అతను అందించిన "భావకవితానది జలాలతో" మన కవిత్వ దాహాన్ని తీర్చుకోవచ్చు. దేవులపల్లి కృష్ణశాస్త్రి తెలుగు వాడైనందుకు యావత్ తెలుగు ప్రజలు గర్విస్తారు. కృష్ణశాస్త్రి గారిని కవి శ్రేష్ఠులు, శ్రోతలు పాఠక లోకమంతా తమ హృదయాల్లో పదిలంగా నిలుపు కుంటారు.

**ఆధార గ్రంథాలు :**

1. కృష్ణశాస్త్రి సాహిత్యం - సౌందర్య తత్వం - నండూరి రామ్మోహనరావు.
2. తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య యాదగిరి వ్యాసముల.

★★★

Vol. 22 | Issue 11 | November 2025 | BHAVAVEENA | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# చిత్తూరు జిల్లా కళలు - సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబాలు



- యస్. రాజేంద్రుడు
పరిశోధకులు, కర్నాటక స్టేట్ ఓపన్ యూనివర్సిటి, మైసూరు.

### 1. ప్రవేశిక

ఆదిమ మానవుని దశలోనే కళలు సృజించబడి ఉంటాయని చెప్పవచ్చు. మానవుడు తన వినోదం, ఆనందం, సంతోషం కోసం ఈ కళలను ఆదరిస్తూ వచ్చి ఉంటాడు. అలా తన విజ్ఞానం పెరిగే కొలది కొత్త కొత్త కళలు పుట్టుకొచ్చి ఉంటాయి. ఈ క్రమంలో చూచినపుడు నేడు ఆంధ్ర దేశంలో దాదాపు రెండు వందలకుపైగా కళలున్నా యని చెప్పవచ్చు. అయితే చాలా కళలు తెరమరుగయ్యా యనవచ్చు. దీనికి కళాకారులు గతించడం, పల్లెప్రజలు పట్టణాలకు వలస వెళ్ళడం వంటి వాటిని కారణాలుగా చూపవచ్చు. అయినా వివిధ వేడుకలపుడు ఆ కళలు ప్రదర్శింపబడుతూనే ఉన్నాయి.

### 2. చిత్తూరు జిల్లాలో జనపద కళలు

కళ అంటే ఆనందాన్ని కలిగించేది. వాత్స్యాయనుడు తన కామశాస్త్రంలో 64కళలను పేర్కొన్నాడు. వాటిలో చాలా వరకు జానపదుల కళలే ఉన్నాయనవచ్చు. అసలు సకల కళల సృష్టికర్తలు జానపదులేనంటే అతిశయోక్తి ఉండదు. వారికి ఆనందం కలిగినా, విషాదం కలిగినా కళలను ప్రదర్శించి ఆనందించడమో లేదా విషాదం నుంచి ఉపశమనం పొందడమో చేస్తారు. ఈ కళలకు అంతటి బలమైన మూలాలుండటం వల్ల నేటికీ రాణిస్తున్నాయి. సమాజంలో వస్తున్న మార్పులకు తట్టుకొని నిలుస్తున్నాయి.

చిత్తూరు జిల్లా అనేక కళలకు నిలయం. ఈ జిల్లా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలు సరిహద్దులుగా కలిగి ఉంది. అందువల్ల ఆంధ్రదేశంలోని కళలతోబాటు పొరుగు రాష్ట్రాల కళలు కూడా చిత్తూరు జిల్లాపై ప్రభావం చూపాయి. ఈ కళలు గంగ జాతర, తిరునాళ్ళ సందర్భంగా విశేషంగా ప్రదర్శింపబడుతున్నాయి. వీధి నాటకాలు, పులి వేషాలు, గరిగెనృత్యాలు, దేవరెద్దు కోపులు, మలెదారి కుక్కలు (గొరవయ్యలు), మోడి, దొమ్మరాటలు, కోలాటం, పండరి భజన, చెక్కభజన, పగటి వేషాలు వంటి అనేక కళలున్నాయి. ఇలాంటి కళలు దాదాపు వంద వరకు ఈ జిల్లాలో ఉండేవని చెప్పవచ్చు. అయితే జానపదులు నగరాలకు వలస వెళ్ళడం, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పెరగడం వంటి అనేక కారణాల మూలంగా అనేక కళలు తెరమరుగయ్యాయని చెప్పవచ్చు.

ఆంధ్రదేశం జానపద కళలకు పెట్టింది పేరు. ఈ కళలు మన జీవన సంస్కృతిలో ప్రధాన భాగాలుగా చెప్పుకోవచ్చు. ఇవి మానవునికి ఒక విధంగా ఉత్సాహాన్ని వినోదాన్ని కలిగించడానికి ఎంతగానో దోహదపడ్డాయి, పడుతున్నాయి, భవిష్యత్తులో కూడా ఉపయోగ పడతాయి.

సాంప్రదాయ బద్ధంగా తరతరాలుగా మనకు సంక్రమిస్తున్న సౌందర్య నిధులు ఈ జానపద కళలు. అక్షర జ్ఞానం లేని జానపదుడు తాను చేస్తున్న పనిలోని కష్టాన్ని మరచిపోవడానికి తీసిన కూనిరాగం పాడిన పాటలు జానపద కళగా అభివృద్ధి చెంది ఉండవచ్చు. ఈ జానపద కళలకు వేదిక ప్రకృతి. మనస్సుకు గానీ, బుద్ధికిగానీ ఆనందాన్నిచ్చే దృశ్యంలోని ఒక భావం వల్ల కళాస్వరూపం ఆవిర్భవిస్తుంది. కళ అన్న విస్తృతార్థ ద్యోతకమైన పదం జానపద విజ్ఞానంలో పరిమితార్థంలో వాడబడుతున్నది. సంగీతం, నృత్యం, రూపకం అనే మూడింటికి సంబంధం ఉన్న వాటిని జానపద కళలుగా విమర్శకులు పేర్కొంటున్నారు.

జానపద కళారూపాలు మానవుల అనుభూతులకూ, మానసిక చైతన్యానికి, విజ్ఞాన వినోదాలకూ ప్రతీకలుగా చెప్పవచ్చు. ఈ జానపద కళలు మానవుడు భూమి మీద అవతరించిన నాటి నుంచే ఏర్పడి ఉంటాయని భావించవచ్చు. ఈ క్రమంలో చూసినపుడు ఆంధ్రుల సాంఘిక చరిత్రకు రెండువేల సంవత్సరాల నేపథ్యం ఉంటుంది. నాటి వరకు నేటి దాకా విజయనగర రాజులు, కాకతీయులు, రెడ్డిరాజులు, మధుర తంజావూరు నాయక రాజుల కాలం వరకు ఈ కళలు ఎంతగానో వర్ధిల్లాయనవచ్చు. అందుకు సాక్ష్యంగా తంజావూరు సరస్వతీ మహలులో వున్న నాలుగు వందల యక్షగానాలను పేర్కొనవచ్చు. అలాగే పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రలోనూ, బసవపురాణంలోనూ, తిక్కన భారతంలోనూ ఇంకా ఇతర గ్రంథాల్లో ఆనాటి జానపద కళారూపాలను గురించి ఆయా కవులు ప్రస్తావించారు, వర్ణించారు.

ఈ జానపద కళలు ఎన్నో రూపాల్లో ఉన్నాయి. ఒక్కొక్కటి ఒక్కొక్క శైలిలో ఆనందాన్ని కల్గిస్తుంది. గ్రామాల్లో జానపద ప్రదర్శనలు సాధారణంగా రచ్చబండల దగ్గర, నడివీధుల్లో, నాలుగు బాటల కూడలిలో ప్రదర్శిత మవుతుంటాయి. చిత్తూరు జిల్లాలో ప్రదర్శింపబడే ముఖ్యమైన జానపద కళారూపాలు ఇవి : కోలాటం, చెక్కభజన, పండరిభజన, రాంభజన, గరిగ నృత్యం, గొబ్బినృత్యం, జక్కీనృత్యం, కొయ్యబొమ్మలాట, తోలు బొమ్మలాట, దొమ్మరాట, గంగిరెద్దులాట, మోడి, పగటివేషాలు, ఎలుగుబంటివేషం, పులివేషం, కీలుగుర్రాలు, నెమలాట, నక్కలోళ్లవేశం, తప్పెటగతులు, కావడి నృత్యం, వీధి నాటకాలు మొదలైనవి. ఇంకా కొన్ని కళలు మరుగున పడ్డాయనవచ్చు. మనుగడలో ఉన్న ఈ కళలను క్లుప్తంగా ఇక్కడ పేర్కొని వివరించడం జరిగింది.

### 3. కోలాటం

పల్లె ప్రజలకు ఉత్సాహాన్ని కలిగించే జానపద కళారూపాల్లో కోలాటం ఒకటి. "కోలాట అనే పదానికి 'కోలం ఆట' అనేది వ్యుత్పత్తి. తమిళంలో కోలం ఆట్టం = కోలాటం అనేది వ్యుత్పత్తి. కోల అనే పదానికి చేతికర్ర, బెత్తం, చెరుకుగడ, దండం, పుల్ల, పుడక అనే అర్థాలను నిఘంటువులు చెబుతున్నాయి. 'ఆట' అంటే నటనం, నర్తనం, నృత్యం, నాట్యం, లాస్యం అనే అర్థాలున్నాయి. ' కోలాటం ' అంటే కర్రపుల్లలతో చేసే నర్తనం అనే అర్థం వస్తుంది. కోలలు ప్రధాన పాత్ర వహిస్తాయి కాబట్టి 'కోలాటం ' అనేపేరు సార్థకమైంది." మువ్వలు కట్టిన మూరడేసి బచ్చెన కోలలతో తాళం వేస్తూ గుండ్రటి కక్ష్యల్లో తిరుగుతూ పాటలు పాడే జానపదుల ప్రాచీన జాతీయ క్రీడా విశేషాన్ని కోలాటంగా పేర్కొనవచ్చు. ఈ కోలాటాన్ని స్త్రీ, పురుషులు కూడా ప్రదర్శిస్తాడు.

ఈ కోలాటంలో ఎన్నో నృత్య రీతులున్నాయి. వాటిని 'కోపులు' అంటారు. 'కోపుణ' అంటే ఒకరకమైన అడుగు లేదా నర్తన అని అర్థం. ఒక్కో పాటకు ఒక్కో రకమైన అడుగు వుంటుంది. పాటను బట్టి కోపు మారుతూ ఉంటుంది. చిత్తూరు జిల్లాలో - 1, చిత్తూరు కోపు, 2, బండి చిత్తూరు కోపు, 3, తెల్ల గట్ల కోపు, 4, శరభ శ్రీధర కోపు, 5. గీరు కోపు 6. చెలియకట్ల కోపు, 7. వీపుల మీద కోపు, 8. ఉయ్యాల కోపు 9. చేపల కోపు 10. జడకోపు. 11. ఉద్దిరి గడకోపు 12. కూసాల కోపు. 13. కూర్చొని చెరిగే కోపు లాంటివి పదమూడు కోపులున్నట్లు చెప్పవచ్చు.

ఒక్కొక్క కోపు వేసేటప్పుడు పాటలను బట్టి గతులు మారుతూ ఉంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే పాటకు తగిన అడుగు, అడుగుకు తగిన లయ, వీటి రెండింటికీ తగిన సంగీతం కోలాట పుల్లలు చేకూరుస్తుంటాయి. కోలాటం పాటలు చాలా వరకు శృంగార హాస్యరస ప్రధానాలే. అయితే పారమార్థిక సంబంధాలు, భక్తి రస

ప్రధానాలు, పురాణ సంబంధాలు, చారిత్రక గేయాలు కూడా సందర్భోచితంగా పాడుతారు. ఉదాహరణకి ఒక యువతి తన ప్రియుని కోసం ఎదురు చూస్తూ విరహంతో తన బాధను దీనంగా ఎలా చెబుతుందో కింది కోలాట పాటలో చూడవచ్చు.

"సింతమాను సిలకలారా
కొమెర మీద జాణలార
సందమామ వంటి దాన్నిరా....... నా సామిరంగ
సందుకాడు ఏమి సేతురా

ఏటిగడ్డ గుట్టలోన
ఇప్పపూలు ఏరబోతే
కావరించిన కందిరీగరా......... నా సామిరంగా
కణత మిద కాటువేసెరా

- అంటూ శృంగార భావాన్ని వెల్లడిస్తుంది. వివిధ వస్తు వైవిధ్యమున్న ఇలాంటి గేయాలు అనేకం జానపదుల నోటి వెంట అవలీలగా పాడబడుతున్నాయి.

### 4. చెక్క భజన

చిత్తూరు జిల్లాలో చెక్క భజన చాలా ప్రాచుర్యం పొందిన జానపద కళ. దీనికే పలకల భజన, చిడతల భజన చిరుతల రామాయణం అనే పేర్లూ ఉన్నాయి. అని మూరడేసి తాళపు చెక్కలతో వలయాకారంగా తిరుగుతూ చెక్కలు వాయిస్తూ తాళానికి అనుగుణంగా పాటలు పాడి నృత్యం చేస్తారు. అయితే ఈ కళారూపంలో ఉద్దులు ఉండాలనే నియమం కనిపించదు. అవసరానికి తగినట్టుగా వలయాకారంలో ఉన్న కళాకారుల్లో ఉద్దులు, వెలుద్దులుగా మారి ఎదురెదురుగా అడుగు మార్చి వేస్తూ ఉద్దిమార్చి ఉద్ది తిరుగుతూ నృత్యం చేస్తారు. కోలాటం లాగానే పెనుద్దిగాడు (అంటే భజన గురువు) పాట అందిస్తే మిగతా చెక్క భజన ప్రదర్శన కారులు ఆ పాట అందుకొని పాడుతూ నృత్యం చేస్తారు. సుమారు ఇరవై ముప్పైమంది దాకా ఈ బృంద నృత్యంలో పాల్గొంటారు. కొన్ని బృందాల్లో ఇంకా ఎక్కువ మంది కూడా ఉంటున్నారు. ఇక్కడ మందితో సమస్య లేదు.

ఈ నృత్యాన్ని ఎక్కువగా పురుషులే ప్రదర్శిస్తారు. వీరు ఒకే రంగు పంచల్ని కీపాస్ లాగాకట్టి కాళ్లకు గజ్జల్ని కట్టుకుంటారు. తలకు రిబ్బను నడుముకు గుడ్డ కట్టుకుంటారు. మెడలో దండను కూడా వేసుకుంటారు. ఈ చెక్క భజనలో సాలెడుగు లేదా ఆది అడుగు, ఇసుర డుగు, కప్పడుగు, పోటడుగు, కులుకడుగు, మెరకడుగు ప్రధానమైనవిగా పేర్కొనవచ్చు. దీనికి హార్మోనియం, డోలు, తబల, కంజీర, మద్దెల మొదలైనవి వాయిద్యాలు కూడా ఉపయోగిస్తారు. గురువు వాయిద్య గాళ్లు భజన బృందం మధ్యలో ఉంటాడు. భజన ప్రారంభించే ముందు గురువు శ్రీమద్ రమా రమణ గోవిందా అంటాడు. మిగిలిన వాళ్లంతా గోవిందా అంటూ చెక్కలతో శబ్దం చేస్తారు. ఇక భజన ప్రారంభించే ముందు వినాయకుణ్ణి ప్రార్థించడం కళాకారుల ఆనవాయితిగా వస్తున్నది.

చెక్క భజనలో కేవలం పురాణ సంబంధమైన పాటలే కాకుండా శృంగారం హాస్య సంబంధమైన గేయాల్ని కూడా పాడతారు. ఉదాహరణకి పౌరాణిక సంబంధమైన ఒక చెక్క భజన పాటలో సీతారాములు అరణ్యవాసం చేస్తూ పర్ణశాలలో ఉండగా అక్కడికి వచ్చిన మాయలేడిని చూసిన సీత దానిని ఎలాగైనా సొంతం చేసుకోవాలనే ఆసక్తితో శ్రీరామునితో ఏమంటుందో ఈ గేయంలో చెప్ప బడింది.

నా మనోహర రామచంద్రా
నాదుకోర్కెలు తీర్చుమా
పరణశాలకు వచ్చెను
బంగారు లేడిని చూడుమా

అదిగో చూడు ప్రాణనాథా
బెదురు కొనుచు ఉన్నది
పరణశాలా చుట్టు తిరుగుచు
పరుగులెత్తు చున్నది

సుందరంగా దాని కన్నులు
సుక్కలట్లా మెరిసెను
చెవులు శృంగారంబులే దాని
కొంబులే విలనంబులే

ప్రాణనాథా దానిదేహము
పంచరంగుల ఛాయలు
మించియున్నది దాని రూపము
గంతులేయు చున్నది.

పదిలముగా బంగారులేడిని
పట్టితెమ్ము మనోహర
చిక్కకుంటే దాని చర్మము
చీల్చితెమ్ము మనోహర
- అని సీత రామున్ని కోరినట్లు ఈ గేయం చెబుతున్నారు.

వారిద్దరి సంభాషణ చాలా రసవత్తరంగా సాగింది. ఈ చెక్క భజనలో రామాయణ వృత్తాంత గేయాలే ఎక్కువగా ఉన్నాయి.

**5. పండరి భజన**

పండరిపురంలోని పాండురంగని మీద భక్తితో పాటలు పాడుతూ రకరకాల అడుగులు వేస్తూ చేసే బృంద నృత్యమే పండరి భజన. అయితే ఈ భజన పండరి క్షేత్రంలో నుంచి పండరి భక్తుల ద్వారా దేశమంతా వ్యాపించిందని చెప్పేవాళ్లు ఉన్నారు. ఈ నృత్యంలో ఇరవై నుంచి ముప్పైమంది దాకా పిల్లలు పెద్దలు పాల్గొంటారు. వీళ్లందరూ పసుపు పచ్చని జెండాలు కుడిచేత్తో పట్టుకుంటారు. ఈ జెండాలపై " ఓం" అనిగాని, "విఠల్" అనిగాని ఉంటుంది.

ఈ నృత్యాన్ని ప్రదర్శించే వాళ్లందరూ గుండ్రంగా నిలబడతారు. వాళ్ల మధ్యలో గురువు ఉంటాడు. ఇతను కాషాయ వస్త్రాల్ని ధరించి మెడలో రుద్రాక్ష మాలను వేసుకొని కాళ్లకు గజ్జలు, తలకు గుడ్డ కట్టుకొని నుదట విబూది బొట్టుపెట్టి చేతిలో తాళాలు పట్టుకొని ఉంటాడు. గురువు ప్రక్కనే మారంగికుడు హార్మోనియం వాయించే వ్యక్తి ఉంటారు. భజన ప్రారంభించే టప్పుడు గురువు 'బోలో పండరిపుర వాసునికే' అంటాడు. తక్కిన వారంతా జై అంటారు. గురువు పాట మొదలుపెట్టి అతడు చూపించే భంగిమలకు అనుగుణంగా అందరూ అతన్ని అనుకరిస్తారు. వీరంతా గుండ్రంగా తిరుగుతూ పండరి నాథుని పాటలు పాడుతారు. కాబట్టి దీన్ని పండరి భజన అంటారు. ఉదాహరణకి ఈ సందర్భంలో పాడే ఒక పాటను పరిశీలిద్దాం

1. రంగ ఎంత దూరామో ఎరుగామే పండారి
కోరస్ : ఎరుగామే పండారి
ఇకనైనా దయరాదా - స్వామి పండరి నాథా
ఇక నెంత దూరామో ఆ పండరీ పురమూ ॥ రంగ ॥
2. అన్నా ప్రాణము లేకా అలసీ వున్నది దేహము
కో : అలసి వున్నది దేహము సొలసి వున్నది దేహము
3. పాండు రంగా మేము పరుగెత్తా జాలాము
పరుగెత్తా జాలము ॥ ఇక ॥ ॥ రంగా ॥
4. కటి నంపు రాళ్లపై కదలాలేకున్నాము
కదలా లేకున్నాము మెదలాలేకున్నాము ॥ రంగా ॥
5. రాళ్లూ తాకిన ఏళ్లూ గోళ్లల్లో రగతామూ
కో : గోళ్లల్లో రగతాము,
కారుచున్నది రంగా సిందుచున్నది ॥ఇక॥ ॥ రంగా ॥

- అంటూ భక్తులు భజన చేస్తూ తమ కష్టాలు తొలగించమని పాండురంగని ప్రార్థిస్తారు. ఇది పూర్తిగా భక్తి తత్త్వంతో కూడిన భజన.

**6. ముగింపు**

కళలు మన సంస్కృతికి ప్రతిబింబాలు. సామాజిక చరిత్రకు వాహకాలు. మన జీవన విధానాన్ని భావి జీవితానికి తెలిపే దృశ్య కథనాలు. మానసిక శారీరక ఆరోగ్యాన్ని పంచే ఆకరాలు. అందువల్ల వాటిని ఆదరించడం మనందరి బాధ్యత.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. తెలుగు జానపద సాహిత్యం - ఆచార్య నాయని కృష్ణకుమారి
2. తెలుగు జానపద గేయగాథలు - ఆచార్య బిరుదరాజు రామరాజు
3. సాహిత్య శిల్ప సమీక్ష - ఆచార్య పింగళి లక్ష్మీకాంతం
4. సాహిత్య భావలహరి - ఆచార్య యస్వీ జోగారావు.
5. ఆంధ్రుల జానపద విజ్ఞానం - ఆర్వీయస్ సుందరం.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# నందమూరి తారక రామారావు సాంఘిక పాత్రలు–ఒక పరిచయం



- టి. కరుణాకర్

పరిశోధక విద్యార్థి, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

తెలుగు సినిమా మూకీ దశనుంచి బయటపడి టాకీ దశలో అడుగుపెట్టి పౌరాణిక చిత్రంలో నెట్టుకొచ్చింది. కానీ 1949 నుంచి నవల ఆధారంగా చలనచిత్రాల్ని నిర్మించే ఒక చక్కని సాంప్రదాయం తెలుగునాట ఊపందుకుంది. విప్రదాసు నవలను ఏ.ఎం.ఆర్. ప్రొడక్షన్ అధినేత్రి సి.కృష్ణవేణి గారు. మనదేశం చిత్రంగా తెరకెక్కించడంతో ప్రారంభమైన నవలాచిత్రాల ఒరవడి కొన్ని దశాబ్దాలపాటు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కొనసాగింది.

'మనదేశం' చిత్రంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్టీఆర్ మొదటిసారి వెండితెరపై కనిపించాడు. ఇందులో పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా గంభీరంగా నటించాడు.

రామనాథం (చిత్తూరు వి.నాగయ్య), తమ్ముడు మధు (సి.హెచ్. నారాయణరావు) దేశసేవలో నిమగ్నమై ఉంటాడు. క్రిప్స్ ప్రతిపాదన వైఫల్యం, క్విట్ ఇండియా ఉద్యమం గాంధీజీ మొదలైన అగ్రనాయకుల అరెస్టులు, వీటిమూలంగా దేశంలో అల్లకల్లోలం జరిగిన సమయంలో ఎవరెన్ని చెప్పినా వినక మధు ఒక సభ ఏర్పాటుచేసి ఉపన్యసిస్తాడు. ఈ ఉపన్యాసాన్ని నిరోధించడానికి వచ్చిన పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా మొదటిసారి తెరపై ఎన్టీఆర్ ప్రవేశిస్తాడు.

వచ్చీ రాగానే 'ఈ మీటింగ్ జరగడానికి వీల్లేదు. మీరంతా పొండి' అంటూ రౌద్రాకృతితో కాఠిన్యం ధ్వనించే గొంతుతో ఎన్టీ రామారావు గంభీరమైన నటనను ప్రదర్శించాడు.

మధును గాలిస్తూ రామనాథం ఇంటిని సోదా చేయడానికి వచ్చిన సన్నివేశంలో కూడా ఎన్టీఆర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలో జీవించాడు. వాస్తవంగా ఈ చిత్రంలో ఎన్టీఆర్ ప్రతిభావిశేషాలు వ్యక్తమయ్యే అవకాశం లేకపోయినా అతని పాత్రకు న్యాయంచేసి బాగా నటించారు.

ఇలా అవకాశాన్ని తనకు అనువుగా మలచుకున్న ఎన్టీఆర్ స్వతహాగా అందగాడు, పొడగరి, నిర్దుష్టమైన రూపురేఖల ముఖం, పైపెచ్చు విద్యాధికుడు. ఇన్ని ప్రత్యేకతలతో మొదట్లోనే విజయాసంస్థకు శాశ్వత కథానాయకుడయ్యాడు.

షావుకారు చిత్రంలో మొదటి కథానాయకుడిగా ఆధునిక యువకుడు సత్యంగా మెప్పించాడు. పట్నంలో చదువుకుంటూ సెలవుల్లో పల్లెకు రావడంలో ఈ సత్యం పాత్ర తెరపైన మనకు కనిపిస్తుంది. అచ్చమైన తెలుగు యువకుడిలా ధోవతి, పైపంచెతో చూడముచ్చటగా ఉంటుంది. ఈయన ఆహార్యం నిజజీవితంలో గ్రామసీమ

నుండి వచ్చిన ఎన్టీఆర్ తెరమీద కూడా అలాంటి పాత్రలోనే నటించాల్సి రావడంతో ఆ పాత్రలో ఇట్టే ఒదిగిపోయాడు.

పొరుగింటి సుబ్బుతో నిశ్శబ్ద ప్రణయాన్ని కొనసాగించడంలో ముగ్ధప్రణయాన్ని, ధీర లాలిత్యాన్ని ముఖ కవలికల ద్వారా అత్యద్భుతంగా ఎన్టీఆర్ ఆవిష్కరించారు. ఒకసారి ధర్మసత్రంలో "మా తాతలాంటి దాత రావాలంటే మాటలా" అని సంభాషించిన తీరు పాత్రలోని ఉదాత్తతకు అద్దం పడుతుంది. ముఖ్యంగా పొరుగింటి నారాయణ (వి. శివరాం)ను తన తండ్రి అన్యాయంగా ఖైదు చేయించాడని తెలుసుకున్న సన్నివేశంలో ఒక రకమైన పశ్చాత్తాప భావాన్ని ప్రదర్శించి, మెప్పించడం అంత తేలికైన విషయం కాదు. అయితే ఈ అసాధ్యాన్ని ఎన్టీఆర్ సుసాధ్యం చేశాడు. ఆంగికాభినయంలోను, ముఖకవలికల ప్రదర్శనలోను, వాచికాభినయంలోనూ ఆయనకు ఆయనే సాటి అన్న తీరుగా నటించాడు. తండ్రి తనతో మాట్లాడడానికి వచ్చిన సన్నివేశంలో ఒక రకమైన అయిష్టతను వ్యక్తపరుస్తూ ముఖకవలికలలో మార్పును అత్యంత వేగంగా ఎంతో సహజసిద్ధంగా ప్రదర్శించారు. చైతన్యంతో కూడుకున్న పాత్రల్ని నిర్వహించడంలో ఎన్టీఆర్ రాణించగలడు అనడానికి ఈ పాత్ర ఉదాహరణ.

'పలుకవేలనే చిలుకా ఏమనెనే' పాటల్లో ధీర లాలిత్యాన్ని బాగా ప్రస్ఫుటం చేశాడాయన. చిరునవ్వును పెదవులపై, ముఖంపై చిందిస్తూ ఎంతో సమ్మోహనంగా కనిపించాడు ఎన్టీఆర్.

'సంసారం' చిత్రంలో మధ్యతరగతి కుటుంబీకుడుగా ఎన్టీఆర్ కలెక్టర్ ఆఫీసులో పనిచేసే ఒక సాధారణ గుమస్తా రఘు పాత్రలో నటించాడు.

మాయామర్మం లేని మనిషి రఘు పాత్రలో అట్టే ఒరిగిపోయాడు. మితిమీరిన ఖర్చులతో సంసారాన్ని ఎదురీద లేక రఘు నలిగిపోయే సన్నివేశంలో ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది ఎన్టీఆర్ నటన.

పెళ్ళిచేసి చూడు చిత్రంలో ఆదర్శవాది వెంకట రమణగా మెప్పించాడు. అమ్మాయికి పెళ్ళి చేయడం ఎంత కష్టసాధ్యమో, కట్నాల దురాచారంతో కుటుంబాలు కూలిపోవడం లాంటి ఇతివృత్తం గలిగిన ఈ చిత్రంలో అభ్యుదయ భావాలు గల యువకుడిగా ఎన్టీఆర్ ఉదాత్తంగా నటించాడు.

తండ్రి మనసును మార్చాలని పిచ్చివాడుగా నటించిన సన్నివేశంలో ఎన్టీఆర్ ముఖంలో నవరసాలు అద్వితీయంగా పలికాయి. కొడుకు ఆడిన నాటకం పసిగట్టిన తండ్రి ఇంట్లోనుండి వెళ్ళిపొమన్న సన్నివేశంలో ఎన్టీఆర్ ధైర్యసాహసాల్ని చక్కగా అభినయించి, కట్నాల మోజులో కాపురాల్ని కూల్చే ఘనులకు శాస్తిచేసి భార్యను ఏలుకునే ఆదర్శ యువకుడిగా, విద్యాధికుడైన యువకుడిగా, తండ్రికి బుద్ధి చెప్పిన కొడుకుగా రాణించాడు.

ఎన్టీఆర్ నటజీవితంలో దాసి చిత్రంలో జట్కా రామయ్య పాత్ర సాహసోపేతమయింది. సినీనటుడిగా ప్రస్థానం ప్రారంభించిన తొలి రోజుల్లోనే ప్రతినాయక స్పర్శ ఉన్న పాత్రను పోషించడం ఒక సాహసం అనే చెప్పాలి.

ఈ చిత్రంలో భార్యను అనుమానించే పాత్రలో సహజ సిద్ధంగా నటించి, ఆ కోపం, అనుమానంతో రెండో పెళ్ళి చేసుకొనే సన్నివేశంలో పురుషాధిక్య భావనను ముఖ కవలికల ద్వారా చక్కగా వ్యక్తీకరించారు. రెండో భార్య నాటకాలు, సినిమాల పిచ్చితో ఒక నటుడితో లేచిపోయే సన్నివేశం అలాగే మొదటి భార్య నిర్దోషి అని తెలిసిన సన్నివేశం తెలుసుకుని విచారించి చివరకు సన్యాసుల్లో కలిసే సన్నివేశాల్ని ఎన్టీఆర్ తన సహజసిద్ధ నటనతో రక్తి కట్టించాడు.

తన రెండో భార్య హత్య గావింపబడడం, ఆ నేరం తనపై పడడం ఈ సన్నివేశంలో గుర్తుండిపోయే నటనను నటించి తన తండ్రికే తన కొడుకని తెలియక పోయినా తనను రక్షించిన న్యాయవాదికి పరిచారకుడిగా ఎన్టీఆర్ ఈ చిత్రంలో సాత్వికంగా నటించాడు.

సమాజ పరిస్థితులపై వ్యంగ్యపూర్వకమైన విసుర్లతో హాస్యప్రధానంగా రూపొందించబడ్డ 'యమగోల' చిత్రంలో ఆదర్శవాది సత్యంగా నటించాడు. యముడు కేంద్ర

బిందువుగా సోషియోఫాంటసీ నిర్మాణ పద్ధతిలో నాంది పలికిన ఈ చిత్రంలో ఎన్టీఆర్ తన వయసును రెండు పదులు తగ్గించుకొని యువతరంతో పోటీపడుతూ కథా నాయిక జయప్రదతో కలిసి చేసిన నృత్యాలు, ప్రతి నాయకులతో సన్నివేశాలు పతాకస్థాయిలో చేర్చినది ఈ చిత్రం. యమగోలలో చనిపోయినవాడిలా నటిస్తూ, నిద్ర పోయినపుడు కన్న కలలో మొదట స్వర్గంలోకం వెళ్ళి దేవనర్తకీమణుల్ని, ఇంద్రుడ్ని గడబిడచేసి, ఆపై యమ లోకంలో యమకార్మిక లోకాన్ని ఉత్తేజితులను చేసి, వారికి చైతన్యం కలిగించి, యముడ్ని, చిత్రగుప్తున్ని భూలోకం లోకి తీసుకొచ్చి సందడి చేస్తూ కథ ముగింపుకు రాగానే కలలో నుంచి మేల్కొని రుద్రయ్యకు బుద్ధిచెప్పి కథ సుఖాంతం చేసే యువజన నాయకుడు ఎన్టీఆర్ అభినయం అమోఘం. ఆ పాత్రలో చలాకితనంతో ఎన్టీఆర్ శక్తిసామర్థ్యాలు ఆశ్చర్యం కలిగిస్తాయి.

ధీరోధాత్తుడైన తండ్రిగా, ధీరలలితుడైన కొడుకుగా రెండు పాత్రల వైవిధ్యాన్ని ఎన్టీ రామారావు ఏకకాలంలో సర్దార్ పాపారాయుడు చిత్రంలో పోషించారు.

ప్రతినాయకులలో స్వరస్థాయిని పెంచి ఎన్టీఆర్ సంభాషణల్ని పలికిన తీరు విప్లవప్రీతి ప్రకటితమయ్యేలా కాఠిన్యంతో కూడిన ముఖకవలికలు ప్రేక్షకులకు ఒళ్ళు గగుర్పొడిచేలా చేస్తాయి.

సమరయోధుడు పాపారాయుడుగా, అతని కొడుకు ఇన్‌స్పెక్టర్ రామ్‌మోహన్‌గా నందమూరి తారక రామారావు పతాకస్థాయి నటనావిశ్వరూపం. పాపారాయుడు అనే కల్పిత పాత్రకు అమరత్వం తెచ్చి ఆ పాత్రను ఓ సజీవ చారిత్రక పాత్రగా చరిత్రలో ఎన్టీఆర్ నిలిపారు. అల్లూరి బుర్రకథలో ఎన్టీఆర్ అల్లూరి సీతారామరాజుగా కన్పించిన వైనం రోమాంచిత ఉద్రేగభరితంగా సాగి అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. వీర, రౌద్ర, బీభత్సాది రసాలకు ఆలవాలమైన పాపారాయుడు పాత్రకు నూటికి నూరు పాళ్ళు తన నటనతో ఎన్టీఆర్ చిరంజీవత్వాన్ని కల్పించాడు.

జస్టిస్ చౌదరి చిత్రంలో ఎన్టీఆర్ చట్టానికి, న్యాయానికి జరిగిన సమరంలో, ధర్మానికి రక్తానికి జరిగినసంగ్రామంలో కడుపుతీపికి కట్టుబడకుండా, కన్నీటికి కరిగిపోకుండా న్యాయాన్నే దైవంగా భావిస్తూ తీరులిచ్చే న్యాయమూర్తి ఆర్.కె. చౌదరి పాత్రలో నటనా విశ్వరూపానికి తెలుగు ప్రజలు అఖండ నీరాజనం పట్టారు.

బొబ్బిలిపులి చిత్రంలో, అలాగే మరో దేశభక్తి చిత్రంలో ఎన్టీఆర్ మేజర్ చక్రధర్‌గా, బొబ్బిలిపులిగా పలికిన సంభాషణలు తెలుగుజాతి ఎప్పటికీ మర్చిపోదు. శత్రువుల సరిహద్దులో శత్రువుల భరతంపట్టి పరమవీరచక్ర బిరుదు పొందిన మేజర్ చక్రధర్ సంఘంలో అరాచకాలను ప్రతి ఘటించే క్రమంలో బొబ్బిలిపులిగా మారినవైనాన్ని బొబ్బిలి పులిగా కోర్టులో చేసిన సింహగర్జన, బందిపోటుగా వేషంలో మెప్పించిన తీరు అనిర్వచనీయం.

మరో దేశభక్తి చిత్రం మేజర్ చంద్రకాంత్. ఈ చిత్రంలో దేహానికి విరమణ ఉంటుంది గాని దేశభక్తికి పదవీ విరమణ ఉండదనే సిద్ధాంతాన్ని, దేశంకోసం ప్రాణత్యాగం చేసిన రిటైర్డ్ మేజర్ చంద్రకాంత్‌గా నందమూరి చేసిన అభినయం వెండితెర చరిత్రను తిరగరాసింది. ఆయన అద్వితీయ జీవనటనాచాతుర్యంతో ఈ పాత్ర అజ రామరంగా నిలిచిపోయింది. మేజర్ చంద్రకాంత్ పాత్రలో ఎన్టీఆర్ వీరవిహారం చేశారు. దేశసంక్షేమం కోసం తపించి పోయే మహామనిషి చంద్రకాంత్. దేశద్రోహులతో తలపడి సాగించిన పోరు చిత్రమంతా కన్పిస్తుంది. పదవీవిరమణ తర్వాత స్మగ్లర్ చేతిలో కీలుబొమ్మగా ఉన్న కొడుకును సంస్కరించి, స్థానిక పార్లమెంటు సభ్యుడి సంఘవిద్రోహక చర్యలను ఎదుర్కొని ప్రజాచైతన్యం తెచ్చి వారిని ప్రజా కోర్టులో శిక్షింపజేసిన పాత్రలో ఎన్టీఆర్ నటన, ఆ పాత్ర కీర్తి కిరీటంలో కోహినూర్ వజ్రంగా చెప్పవచ్చు.

'పుణ్యభూమి నా దేశం నమో నమామి' పాటలో ఛత్రపతి శివాజిగా, వీరపాండ్య కట్టబ్రహ్మణగా, అల్లూరి సీతారామరాజుగా, సుభాస్ చంద్రబోస్‌గా కన్పించిన ఈ చిత్రంలో ఆ వీరులను కళాత్మకంగా, రసాత్మకంగా ఆవేశ పూరిత అభినయంలో ఎన్టీఆర్ వెండితెరపై ఆవిష్కరింప జేశారు.

పాకశాస్త్ర ప్రవీణుడికి ఏ పాకమిచ్చినా తన నేర్పరి తనంతో రుచిగా వండేరీతిలో అభినయ చాతర్యం గల

ఎన్టీఆర్ ఎలాంటి పాత్ర ఇచ్చినా తన సమర్థతతో ప్రేక్షకులను మంత్రముగ్ధులుగా చేయగలడు.

తెలుగు చలనచిత్ర ప్రభావానికి కారకుడు, భాషా సంస్కృతులకు ప్రతిరూపుడు మహోన్నత చరిత్రుడు, నయనానందకరుడు, సర్వప్రేక్షకామోదకుడు అయిన ఎన్టీఆర్ సాంఘిక పాత్రలను ఈ వ్యాసంలో ముఖ్యమైనవి కొన్ని విశ్లేషించడం జరిగింది. చిత్రాలన్నీ కొన్ని వాటిని ఇక్కడ విశ్లేషించడం జరిగింది. వెండితెర ప్రస్థానం సాగినంతకాలం ప్రథమస్థానంలో నిలిచి తాను నిష్క్రమించిన అనంతరం ప్రజల హృదయాల్లో కొలువైన మహానటుడి నటనను ఒక్క వ్యాసంలో ఎన్టీఆర్ సాంఘిక పాత్రలను విశ్లేషించడం అసాధ్యం. నటనతో ప్రజలకు దగ్గరై, నిజజీవితంలో ఎన్టీఆర్‌ని దైవంగాను, కారణజన్ముడిగాను, ఆరాధ్య నాయకుడిగాను కీర్తించడానికి ప్రధాన కారణం తనలోని అద్వితీయ నటనాచాతుర్యం అని చెప్పక తప్పదు.

**ఆధార గ్రంథాలు :**


1) యుగానికి ఒక్కడు : వినాయక రావు
2) ఎన్టీఆర్ నా దైవం : డా॥ పరుచూరి గోపాలకృష్ణ
3) అందనివాడు : లంకె నాగేంద్ర రావు
4) తెలుగు సినిమా చరిత్ర : చలసాని వేంకటేశ్వర రావు
5) తెలుగు సినిమా చరిత్ర : వెంకటేశ్వర్లు


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# Culture of Banjara Wome : A case study



*- Gugulothu Lalitha*

Research Scholar, Suravaram Pratap Reddy Telugu University, Telangana.

**Abstract :**

The Banjara community of Telangana, historically nomadic traders, maintains a rich cultural heritage despite pressures from modernization, urbanization, and education. This study examines the socio-cultural practices, language use, and gender dynamics among Banjara women, highlighting their central role in preserving cultural and linguistic traditions. Employing ethnographic methods, including participant observation, interviews, and textual analysis of oral narratives, the research documents festivals, rituals, crafts, and Gor Boli dialects across rural and urban settlements. Findings reveal that women serve as custodians of heritage through crafts, storytelling, ritual management, and household practices, ensuring intergenerational transmission of collective memory. Simultaneously, Gor Boli exhibits adaptive features, including code-switching and regional variation, reflecting contact with Telugu, Hindi, and English. The study underscores the dynamic balance between tradition and modernity, illustrating how cultural continuity is maintained through women's agency, education, and adaptive strategies. Recommendations include digital documentation of oral traditions, integration of cultural education, and support for women-led craft initiatives to sustain heritage and economic resilience.

**Keywords :** Banjara women, Gor Boli, cultural preservation, oral traditions, Telangana, ethnography, language variation

## 1. Introduction

### 1.1 Background of the Study

Human society is a mosaic of traditions, customs, and values shaped over centuries. Communities preserve distinct identities through language, oral traditions, rituals, and artistic expression. For the Banjaras of Telangana, culture and language are inseparable. Songs, stories, and rituals function not only as modes of communication but also as repositories of collective wisdom, encapsulating historical memory, social norms, and ethical values. Studying their cultural and linguistic practices provides insight into lived experiences, social organization, and identity formation.

The Banjara community, once renowned as itinerant traders, now resides across Telangana and neighboring states. While integration into mainstream society has influenced lifestyle and

language use, the community continues to maintain **distinct dialectal forms, folk traditions, and socio-cultural practices**. Understanding how these practices evolve under modernization, migration, and policy interventions is essential for preserving heritage that faces the risk of erosion.

### 1.2 Significance of the Study

This research contributes to **sociolinguistics, folklore studies, and cultural anthropology** by documenting the intersection of language and socio-cultural phenomena. It highlights the role of women as key custodians of cultural knowledge and offers insights into the adaptive strategies employed by the Banjara community in response to contemporary challenges. Moreover, the study addresses a gap in regional studies by focusing specifically on Telangana, where local socio-cultural conditions uniquely shape language and traditions.

### 1.3 Objectives of the Study

**The study aims to:**

1. Document the varieties of Banjara language (Gor Boli) particularly rayaparthi mandal of warangal district, Telangana.
2. Examine how socio-cultural practices influence linguistic expression.
3. Analyze the impact of modernization, migration, and education on language use and cultural practices.
4. Identify domains of linguistic vitality and areas of decline.
5. Propose strategies for preserving Banjara oral traditions and dialects.

### 1.4 Scope of the Study

The study is confined to Banjara-speaking populations particularly **Rayaparthi mandal of Warangal district of Telangana**, both rural and urban settlements. It focuses on cultural practices such as festivals, rituals, storytelling, and crafts, and their connection to language. While acknowledging regional comparisons with other states, the primary emphasis is on the **linguistic and socio-cultural dynamics within** particularly rayaparthi mandal of warangal district, **Telangana**.

### 1.5 Methodology

The study adopts an ethnographic and linguistic approach. Fieldwork involved participant observation during festivals, rituals, and daily life; semi-structured interviews with elders, women, and storytellers; and textual analysis of songs, proverbs, and narratives. Comparative linguistic methods were used to examine dialectal variation, and attention was paid to the role of women in cultural preservation.

## 2. Methodology

### 2.1 Research Design

An ethnographic-linguistic approach was employed to explore cultural and language practices among Banjara women. This design allowed for **in-depth immersion** into the community's social life while capturing linguistic diversity.

### 2.2 Sampling and Participants

The study focused on **Banjara settlements across Telangana**, particularly rayaparthi mandal of warangal district, Telangana, including both rural and urban areas. Participants were selected using purposive sampling to include:

- Elder community members for historical knowledge and oral narratives.
- Women actively involved in crafts, rituals, and household management.
- Youth for understanding contemporary language use and code-switching practices.

### 2.3 Data Collection Methods

1. **Participant Observation:** Festivals, rituals, marriages, and community gatherings were observed to document socio-cultural practices.
2. **Semi-Structured Interviews:** Conducted with elders, women, and youth to gather narratives, personal experiences, and perspectives on language and culture.

3. **Textual Analysis:** Folk songs, proverbs, and oral histories were transcribed, analyzed, and compared across regions.
4. **Comparative Linguistics:** Dialectal variation was examined, noting phonetic, lexical, and grammatical differences influenced by regional languages.

### 2.4 Data Analysis

Data were analyzed using **thematic and content analysis**, focusing on recurring cultural motifs, gender roles, language practices, and adaptation strategies. Findings were triangulated across observation, interview, and textual data to ensure validity.

### 2.5 Limitations

Challenges included limited access to certain settlements, reluctance among youth to use Gor Boli, and transcription difficulties for oral traditions. Despite these limitations, the research provides robust insights into socio-cultural and linguistic dynamics.

## 3. Results/Findings

### 3.1 Socio-Cultural Practices

Festivals, rituals, and social gatherings play a central role in community cohesion. Holi, Teej, Diwali, and Seetala Mata Jatra combine religious observance with group singing, storytelling, and dance, ensuring the transmission of cultural memory. Agricultural rituals such as Pola reflect the community's enduring connection to livestock and agrarian life.

### 3.2 Women's Role in Cultural Preservation

Women act as **custodians of heritage** through :

- Craft production (embroidery, beadwork, weaving).
- Oral storytelling and performance of folk songs.
- Ritual and household management, reinforcing ceremonial purity.

These activities sustain both cultural and economic vitality.

### 3.3 Language Use and Variation

Gor Boli remains the primary intra-community language. However, younger generations exhibit **code-switching** with Telugu, Hindi, and English. Dialectal variation across Telangana reflects regional influences and education levels. Oral traditions are critical to maintaining linguistic continuity.

### 3.4 Education and Modernization

Formal education and urban exposure have shifted occupational patterns and social roles. Despite these changes, festivals, rituals, and craft practices continue, often adapted to contemporary contexts such as staged performances and exhibitions.

### 3.5 Health, Spirituality, and Adaptation

Traditional medicinal knowledge, administered mainly by women, coexists with modern healthcare. Ritual specialists perform exorcisms, divinations, and healing ceremonies, reflecting a **syncretic approach** to wellness.

### 3.6 Intergenerational and Gender Dynamics

Elders guide decisions, and gender roles exhibit flexibility. Men manage external affairs, while women oversee crafts and rituals. Children acquire skills through observation, play, and storytelling, ensuring continuity of knowledge.

## 4. Discussion

- Women's central role in cultural and linguistic preservation aligns with previous research on marginalized communities (Narayan, 2006; Basu, 2001).
- Gor Boli demonstrates resilience through oral traditions despite modernization and code-switching pressures (Fishman, 1991; Patel, 2010).
- Festivals and rituals serve as sites of cultural reinforcement, social cohesion, and adaptive innovation (Kothari, 1995; Geertz, 1973).
- Modernization provides opportunities for

economic and educational advancement while necessitating adaptive cultural strategies.
- Health and spirituality integrate traditional and modern approaches, reinforcing women's role as custodians of indigenous knowledge.

## 5. Conclusion

Banjara women are **pivotal agents of cultural continuity**. Gor Boli, crafts, festivals, rituals, and oral traditions persist through their active engagement, balancing tradition with modernization. Recommendations for heritage preservation include:

- Digital documentation of oral narratives.
- Integration of cultural education into formal curricula.
- Support for women-led craft and storytelling initiatives.

The study highlights the **resilience and adaptability** of the Banjara community, providing insights into the intersection of language, culture, and gender in a changing socio-economic landscape.

## References


- Basu, S. (2001). *Women and Cultural Transmission in Tribal Communities of India*. New Delhi: Sage Publications.
- Braun, V., & Clarke, V. (2006). Using thematic analysis in psychology. *Qualitative Research in Psychology, 3*(2), 77–101.
- Fishman, J. A. (1991). *Reversing Language Shift: Theoretical and Empirical Foundations of Assistance to Threatened Languages*. Clevedon: Multilingual Matters.
- Geertz, C. (1973). *The Interpretation of Cultures*. New York: Basic Books.
- Hammersley, M., & Atkinson, P. (2007). *Ethnography: Principles in Practice* (3rd ed.). London: Routledge.
- Kothari, R. (1995). *Rituals and Social Cohesion in Indian Communities*. Jaipur: Rawat Publications.
- Narayan, K. (2006). *Dislocating Cultures: Identities, Traditions, and Modernity*. London: Routledge.
- Patel, R. (2010). *Language Contact and Change: A Study of the Banjara Language*. Hyderabad: Orient BlackSwan.
- Rao, P. (2004). *Education and Cultural Continuity among Indian Tribes*. Delhi: Commonwealth Publishers.
- Thakur, S. (2002). *Gor Boli: Linguistic Identity and Regional Variation*. Mumbai: Popular Prakashan.
- Vijayalakshmi, K. (2010). *Women, Culture, and Social Change in Nomadic Communities*. Chennai: Macmillan India.


★★★

భావవీణ
November 2025

**BHAVA VEENA**
Journal of Arts, Literary, Culture & Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. 2456-4702 | RNI No. APTEL/2003/12253




భారత రాష్ట్రపతి శ్రీమతి ముర్ము గారి చేతుల మీదుగా నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు - 2025 అందుకుంటున్న డా॥. మెండా దేవానంద్ కుమార్ గారు

ఎస్.పి.ఎల్.టి.ఓ ఆధ్వర్యంలో గుంటూరులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారం అందుకుంటున్న డా॥. మెండా దేవానంద కుమార్ గారు.





ఎస్.పి.ఎల్.టి.ఓ ఆధ్వర్యంలో గుంటూరులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారం అందుకుంటున్న డా॥. రేచర్ల శ్రీలక్ష్మి గారు.

Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002.
Andhra Pradesh, Cell : 7386529274, 7989781963, E-mail : parisodhanatelugu@gmail.com,
Printed at : GLS Enterprises, Guntur - 522 002. Ph. 9494 660 509.